గత వారం వార్తలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 54, పేజీలు : 10+6 వెల : 8.00



నన్ను అరెస్టు చేస్తే అమెరికాలో విధ్వంసమే: ట్రంప్

హత్య కేసులో చిలుక సాక్ష్యం.. దోషులకు జీవిత ఖైదు




## మొదటి సారి.. మోడీ కళ్లలో భయాన్ని చూశా

### రూ. 20వేల కోట్ల పెట్టుబడులు ఎవరివి?

### అదానీకి డొల్లకంపెనీలు లేవా?: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 25:** సూరత్‌కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విదిస్తూ చెప్పిన తీర్పు వెలువడిన మరుసటిరోజే రాహుల్ గాంధీని వాయనాడు ఎంపిగా అనర్హతవేటు పడిన తర్వాత ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మొదటిసారిగా మీడియా ముందుకువచ్చారు. అదానితో ప్రధాని మోడీకి, బిజెపికి ఉన్న సంబంధాలను స్పష్టంచేయాలన్న తన పోరాటం ఇంతటితో ఆగదని, ప్రజలకోసం పోరాడుతూనే ఉంటానన్నారు. అందువల్లనే మోడీ ప్రభుత్వం ఇలాంటి పద్ధతులను అవలంభిస్తోందన్నారు. మొదటిసారిగా మోడీ కళ్లల్లో భయం కనిపిస్తున్నదని రాహుల్ పేర్కొన్నారు. అంతేకాకుండా తనను ఓబిసి కులాల వ్యతిరేకిని అని చిత్రించడం కూడా ఆదాని వ్యవహారంనుంచి ప్రజలను పక్కదారిపట్టించడానికేనని అన్నారు. తనపేరేమీ వీర్‌సావర్కర్ కాదని రాహుల్ గాంధీ అని క్షమాపణ చెప్పేప్రసక్తేలేదని ఆయన స్పష్టంచేస్తూ అదానికి డొల్లకంపెనీలున్నాయని తాను ఒక్కటే ప్రశ్న వేసానని, 20వేల కోట్లు పెట్టుబడులుపెట్టారని, ఈ సొమ్ము అదానిది కాదాని, ఈ సొమ్ము ఎవరిదన్నదే తానుప్రశ్నించినట్లు రాహుల్ తెలిపారు.

అంతేకాకుండా పార్లమెంటులో తాను ఆధారాలను ప్రస్తావించానని అదానికి ప్రధాని నరేంద్రమోడీకి ఉన్న సాన్నిహిత్యంపై రుజువులు చూపానని ఆయన అన్నారు. అయితే తన వ్యాఖ్యలు, ప్రసంగాలను రికార్డులనుంచి తొలగించారని స్పీకర్‌కు తాను సమగ్ర లేఖను కూడా రాసినట్లు తెలిపారు. ≫2



## నేడు షార్ నుంచి 'ఎల్‌వీఎం3' రాకెట్ ప్రయోగం

### వన్‌వెబ్ ఉపగ్రహాలు కక్ష్యలోకి

### తర్వాత మరిన్ని కమర్షియల్ రాకెట్లు: చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), మార్చి 25 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో వాణిజ్య ప్రయోగానికి సిద్ధమైంది. ఆదివారం ఉదయం 9 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం3-ఎం3 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా యుకెకి చెందిన వన్‌వెబ్ కంపెనీ వారి 36 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి చేర్చడం భారత్ లక్ష్యం. జిఎస్‌ఎల్‌వి మార్క్3 సిరీస్‌లో ఇది 6వ ప్రయోగం. ఉపగ్రహాలను ఈ తరహా రాకెట్ల ద్వారా ప్రయోగించడం ఇది మూడోసారి. జిఎస్‌ఎల్‌వి మార్క్3 అంటే భారత్ ప్రయోగించిన అతిపెద్ద రాకెట్లలో ప్రథమ స్థానంలో ఉంటుంది. అందుచేతనే దీనికి ఇటీవల బాహుబలిగా ప్రచారం ఉంది. ఈ సారి ఎల్‌విఎం3-ఎం3 పేరుతో ఈ రాకెట్‌ను శాస్త్రవేత్తలు రూపొందించారు. లాంచ్ వెహికల్ మిషన్-3, మోడల్-3గా ఈ పేరు పెట్టారు. శ్రీహరికోట నుంచి గత అక్టోబర్ 23న ఎల్‌విఎం3, ఎం2 పేరుతో నిర్మించిన రాకెట్ ద్వారా వన్‌వెబ్‌కు చెందిన 36 ఉపగ్రహాలను కక్ష్యకు చేర్చి ఉన్నారు. ప్రస్తుతం అదే తరహాలో ఈ రాకెట్‌ను రూపొందించి అదే సంస్థకు చెందిన ఇంకో 36 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. అప్పటి, ఇప్పటి రాకెట్ నిర్మాణానికి, ఉపగ్రహాల అమరికకు పెద్ద తేడాలేదు. అయితే ఇప్పటిదాకా న్యూ స్పేస్ ఇండియా ≫2



సభా వేదిక మీద సిఎం జగన్‌తో సెల్ఫీలు దిగుతున్న రాష్ట్ర మంత్రులు

## మహిళా సాధికారతే లక్ష్యం

### 2.25లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందించాం

### బ్యాంకుల ద్వారా మహిళల ఆర్థిక పరిపుష్టికి పూర్తి సహకారం

### దెందులూరులో వైఎన్ఆర్ ఆసరా పథకాన్ని ప్రారంభించిన సిఎం జగన్

**ప్రభాతవార్త-ఏలూరు:** రాష్ట్రంలో మహిళల పొదుపు సంఘాలకు వివిధ రూపాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భారతదేశంలో మరే రాష్ట్రంలో కుడా అమలు కావడంలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అన్నారు.వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 45నెలల్లో మహిళలకు వివిధ సంక్షేమ,అభివృద్ది రూపంలో ఇప్పటి వరకు 2లక్షల 25వేల కోట్లరూపాయలు అందించామని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,పొదుపు సంఘాల అభివృద్ది చూసి యావత్తు భారతదేశం ఆంధ్రప్రదేశ్ వైపు తొంగి చూస్తుందని అన్నారు.

ఏలూరు జిల్లాలో దెందులూరులో జరుగతున్న సభకు భారీ స్థాయిలో మహిళలు హాజరుకావడం, మహిళ సాధికారతకు అద్దం పడుతుందని అన్నారు. శనివారం ఏలూరుజిల్లా దెందులూరు గ్రామంలో జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన భారి బహిరంగ సభలో సిఎం జగన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ముడోవ విడతగా దెందులూరు సభ వేదిక నుండి అధికారికంగా బటన్ నొక్కి నిధులను విడుదల చేసారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లడుతూ గత ప్రభుత్వ హాయంలో డ్వాక్రా మహిళలకు అప్పటి సిఎం చంద్రబాబు రూణమాఫి చేస్తామని గాలికి వదిలేసారు.

అదే విధంగా 2016సం. అక్టోబరు నెల నుండి పొదుపు సంఘాలకు అందించే సున్నా వడ్డి పథకాన్ని సైతం నిలిపివేసరాన్నారు.అయితే నా పాదయాత్ర సమయంలో ఎంతో మంది మహిళలు తమ గోడు ఆవేదన చూసి ≫7

## రైతులకు మేలుచేసే 'ఇ-క్రాపింగ్'

### చిన్న, మధ్యతరహా రైతులకు 1.5 లక్షలు పైగా పంప్‌సెట్లు

### ఆధునిక సాంకేతికతతో రైతు భరోసా కేంద్రాలు

### వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లు అందుబాటులోకి: సిఎం జగన్



**విజయవాడ.మార్చి25 ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఇ-క్రాపింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,500లకు పైగా రైతు భరోసా కేంద్రాలతో పాటుగా హైరింగ్ సెంటర్లోను ఇంటర్నెట్,ఇతర టెక్నాలాజీని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రైతులతో ఏర్పడ వ్యవసాయ సలహామండళ్ల సమావేశాలు రెగ్యూలర్‌గా జరగాలన్నారు. ఎప్పటికప్పుడు సమావేశ అంశాలను జిల్లా కలెక్టర్లు దృష్టికి తీసుకుని వెళ్ళాలన్నారు. రైతుల వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా తొమ్మిది గంటల పాటు ఉచితం అందజేయాలన్నారు. పోలం బడి షేడ్యూల్‌ను ఆర్బీకెల్లో ఉంచాలన్నారు, వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబులను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణను ఇవ్వాలన్నారు. సిఎం యాప్ వినియోగంపై గ్రామ సచివాలయాల్లో సిబ్బందికి పరిజ్ఞానం ఉండాలన్నారు. ఉద్యానశాఖకు సంబంధించి గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 2038 పోస్టులను భర్తీ చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల కోరిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు నిర్దేశిత సమయంలోగా అందాలని స్పష్టం చేసారు. నేచరల్ ఫార్మింగ్‌పైన రైతులకు అవగాహన కలిగించాలన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు, బోరుబావుల ఏర్పాటు ఇతర ప్రయోజిత అంశాలపై సిఎం జగన్ ఆయా విభాగాల అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.

తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఇప్పటికే అమలులోకి వచ్చిన ఈ వాగ్దానాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకుని పోతామన్నారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విజ్ఞానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తునే సేంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో వర్షపాతం, పంటల సాగు, ఇ- క్రాపింగ్, వ్యవసాయ మండళ్ల సమావేశాలు, ఎరువుల పంపిణీ, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలపై సిఎం జగన్ వివరిస్తూ ఈ ≫2

## 'స్కిల్' స్కాంలో జివిఎస్ భాస్కర్ అరెస్టు

**విజయవాడ, మార్చి25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో సీమెన్స్ మాజీ ఉద్యోగి జివిఎస్ భాస్కర్‌ను అరెస్ట్ చేసినట్లు సిఐడి అధికారికంగా వెల్లడించింది. భాస్కర్‌ను సిఐడి తన అదుపులోకి తీసుకుంది. ఆయ నను ట్రాన్సిట్ వారంట్‌పై విజయవాడలోని కోర్టులో సిఐడి ప్రవేశపెట్టనుంది.స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రాజెక్టు ధరను కృతిమంగా పెంచడంలో భాస్కర్ కీలక పాత్ర వహించారని సిఐడి అభియోగించింది.సిమెన్ సంస్థ రూపొందించిన ప్రోగ్రామ్ అసలు ధర రూ.58 కోట్లు ఉంటే దానిని రూ.3300 కోట్లుగా ప్రభుత్వానికి చూపించినట్లు భాస్కర్, ఆయన అనుచరబృందంపై ఆరోపణలు న్నాయి. గత ప్రభుత్వంలోని పెద్దల సహాయంతో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్టులో మోసాలకు పాల్పడినట్లు సిఐడి కథనం,రూ.3300 కోట్ల ప్రాజెక్టు ధరగా నిర్ణయించి ప్రభుత్వానికి వాటా కింద రూ.371 కోట్లు కొట్టేసి ≫2


## పోలీసు వలలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా

### రూ.2 కోట్ల విలువైన బంగారు, వెండి నగలు స్వాధీనం



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, మార్చి 25 ప్రభాతవార్త:** కరుడుగట్టిన ఏడు మంది అంతర్రాష్ట్ర దొంగలను వి.కోట పోలీసులు పట్టుకొన్నారు. వారి నుండి 2 కోట్ల రూపాయల విలువైన బంగారు, వెండి నగలతో పాటు 3 కార్లు, 6 ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి శనివారం చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ముఠా పుట్టు పుర్వోత్తరాలు, వీరు సాగించిన దోపిడిలను వివరించారు. ఈ ముఠా సభ్యులు డబ్బులను సులభంగా సంపాదించాలని భావించి దొంగతనాలను ప్రారంభించి ఇప్పటికే అధిక మొత్తంలో ప్రజల నుండి దోచుకొన్నారన్నారు. ముఠా సభ్యులు ప్రజల నుండి దోచుకొన్న సొమ్ముతో సుమారు 60 లక్షల రూపాయల విలువైన భూమిని సైతం కొనుగోలు చేశారన్నారు. ఈ ముఠాలో తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లాకు చెందిన ఎం.తిరుపతి అలియాస్ సంతోష్(35) ముఠాకు నాయకుడన్నారు. ఇతని ముఠాలో తిరపత్తూరు జిల్లా సహదేవన్‌కోటకు చెందిన సుధాకర్(33), కుప్పం మండలం నిమ్మకారుపల్లి గ్రామంకు చెందిన కె.చిన్నస్వామి(57), తమిళనాడు తిరపత్తూరు జిల్లాకు చెందిన ఎస్.అరవింద్(24), పలమనేరు గంటావూరు గ్రామంకు చెందిన శివ(45), కృష్ణగిరి జిల్లా నాటంకొటైకు చెందిన ఎస్.చంద్రప్రకాష్ (23), తిరున్నామళై జిల్లాకు చెందిన సెల్వన్(37)లు ముఠాగా ఏర్పడి 2021 ≫2



## మళ్లీ కోరలు చాస్తున్న కరోనా

### ఒక్క రోజులోనే 1590 కేసులు

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారత్‌లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 146 రోజుల్లో ఎన్నడూలేనంతగా ఒక్కసారిగా కొత్తకేసులు నమోదవుతుండటంతో కేసుల ఉధృతి ఉన్న రాష్ట్రాలను కేంద్రం మరింత అప్రమత్తంచేసింది. గడచిన 24 గంటల్లో 1590 కొత్తకేసులు నమోదయ్యాయి. దీనికితోడు దేశరాజధానిలో కేసులు మరింతగా పెరుగుతున్నాయి. ఎక్స్‌బిబి.1.16 వేరియంట్ కేసులే ఎక్కువ నమోదవుతున్నట్లు తెలుస్తోంది. అందువల్లనే ప్రజలు విధిగా కొవిడ్‌ప్రమాణాలను పాటించాలని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అంతేకాకుండా కొవిడ్ బూస్టర్ డోసులను వేసుకోవాలనికూడా మార్గదర్శకాలు జారీచేసింది. ఇందుకోసం వచ్చేనెల 10,11 తేదీల్లో దేశంలోని ఆసుపత్రులన్నింటినీ వైరస్‌పై సన్నద్ధతకోసం మాక్‌డ్రిల్‌చేయించాలని కేంద్రం భావిస్తోంది. ఇదిలా ఉంటే ఈ వైరస్ కారణంగా ఆరుగురుచనిపోయారు. మహారాష్ట్రలోముగ్గురు, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లలో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారు. ఇక రోజువారి పాజిటివిటీరేటు 1.33శాతం కాగా వారం ప్రాతిపదికన పరిశీలిస్తే 1.23శాతంగా ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మొత్తం దేశంలో వైరస్‌రోగులు 5,30,824మంది చనిపోయారు. కొత్తకేసులతో భారత్‌లో కొవిడ్‌రోగుల సంఖ్య 4,47,02,257కి చేరినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. అలాగే క్రియాశీల కేసులు 0.02శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.79శాతంగా ఉంది. ఇక రికవరీ అయిన వారి సంఖ్య 4,41,62,832 మందివరకూ ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది.

## గ్రూప్-4 మెయిన్ పరీక్ష ఏప్రిల్ 4న

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖలో 670 జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్ -గ్రూప్ 4 పోస్టులకు సంబంధించి మెయిన్స్ పరీక్ష తేదిని ఎపిపిఎస్సీ ప్రకటించింది.జిల్లా కలక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ 670 జూనియర్ పోస్టులకు సంబంధించి మెయిన్స్ పరీక్షతేదిన ఎపిపిఎస్సీ ప్రకటించింది. జిల్లా కేంద్రాల్లో ఏప్రిల్ 4న రెండు షిఫ్టుల్లో మెయిన్స్ పరీక్షను ఆన్‌లైన్ విదానంలో నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఎపిపిఎస్సీ ఇందుకు సంబంధించి అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ పరీక్షకు సంబంధించిన అన్ని వివరాలను మార్చి 27 నుంచి కమిషన్ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుకోవచ్చునన్నారు. ఎపిపిఎస్సీ గ్రూప్-4 ప్రిలిమినరీ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2,11,341 మంది హాజరయ్యారు.వీరిలో మెయిన్స్ పరీక్షకు 11,574 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. అర్హత సాధించిన అభ్యర్థులందరికి ఏప్రిల్4వ తేదిన మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నారు. హాల్ టిక్కట్లు,పరీక్షకు సంబంధించిన పలు వివరాలను ఎపిపిఎస్సీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది.ఈ పరీక్షలకు సైతం అభ్యర్థులు నిర్దేశిత వ్యవధికి కచ్చితంగా ఎటువంటి ఆలస్యం కాకుండా పరీక్షలకు హాజరు కావాల్సివుంటుంది.పరీక్షల నిబంధనలను అనుసరించి నిర్దేశిత వ్యవధికి పరీక్షకు హాజరు కాకుంటే వారిని అనుమతించరు.

## కలకలం రేపుతున్న 'గంజాయి'!

### అలిపిరి తనిఖీకేంద్రం ఎలా దాటారనే విస్మయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలకొండపై తాజాగా 130గ్రాముల గంజాయి పట్టుబడటం కలకలం రేపుతోంది. టిటిడిలో సులభకాంట్రాక్టు ఏజెన్సీలో వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ లగేజీకేంద్రంలో కార్మికుడుగా పనిచేస్తున్న గంగాధరం కాలికి గంజాయితో ఉన్న ప్యాకెట్లును కట్టుకుని ఉండటం విజిలెన్స్‌అధికారులు గుర్తించి పట్టుకోవడం విదితమే. నిత్యం గోవింద నామస్మరణలతో వేలాదిమంది భక్తుల తాకిడితో కిటకిటలాడే వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోకే గంజాయిని తీసుకుని రావడం వెనుక అసలు సూత్రధారులు ఉంటారనే అనుమానాలను అటు టిటిడి విజిలెన్స్ ఇటు ప్రజాసంఘాలు బలంగా వ్యక్తంచేస్తున్నాయి. లక్షలాదిమంది భక్తుల మనోభావాలతో ముడిపడిన పవిత్రమైన తిరుమలకొండపై ఏకంగా గంజాయి వ్యాపారం జరగడం ఆందోళన కలిగించే విషయం. ఈ అక్రమరవాణా వెనుక రాకెట్‌ను చేధించాలని కార్మికసంఘాల నాయకులు, ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నాయి. కొండపైకి దర్జాగా గంజాయి తీసుకువస్తుండటంపట్ల ఆందోళన చెందుతున్నారు. తిరుమలకు చేరుకునే ప్రధాన ప్రవేశద్వారం అలిపిరి సప్తగిరితనిఖీకేంద్రం దాటుకుని ఎలా దీన్ని తీసుకువచ్చారనేది విజిలెన్స్,పోలీసు వర్గాలను కుదిపేస్తోంది. అందులో లగేజీ కేంద్రంలో పనిచేసే కార్మికుడు గంజాయిప్యాకెట్‌లతో వచ్చినా అలిపిరి తనిఖీ కేంద్రంలో ఎందుకు తనిఖీ చేసి పట్టుకోలేకపోయారనే విస్మయం కూడా ఉన్నతాధికారులు వ్యక్తం చేస్తున్నారు. దేశవిదేశాల నుంచి వాహనాల్లో, కాలినడకన తిరుమలకు చేరుకుంటున్న భక్తులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత అనుమతిస్తున్న భద్రత సిబ్బంది తిరుమలలో సులభ ఏజెన్సీతో బాటు పలురకాల ఔట్‌సోర్సింగ్, సొసైటీల క్రింద కార్మికులుగా పనిచేస్తున్న వారిని తనిఖీ చేయడం లేదా?!అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తిరుమలలో అనేక విభాగాలలో,పలు కార్యాలయాల్లో, చివరకు విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగంలోనూ, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు 1, 2లలోనూ కాంట్రాక్టు కార్మికుల అవసరం ఉంటుంది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు కార్మికులు అక్రమ మార్గంలో సులభంగా సంపాదనకు అలవాటుపడ్డారు. ఇలా చేతివాటం చూపెట్టి యధేచ్ఛగా గంజాయి, మాంసం,మద్యం కూడా కొండపైకి చేర్చుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రెండునెలల క్రిందట తిరుమలలో షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజి మార్గంలో ఓ షికారి కుటుంబం ఏకంగా కోడిమాంసం వండుకుని భోజనం చేయడం విజిలెన్స్ కంట పడింది. దీంతో వారిని పట్టుకుని విచారణ చేయగా తప్పు జరిగిందనే క్షమాపణతో శ్రీవారికానుక కట్టించుకుని వదలిపెట్టేశారు. అయితే వీరికి ఈ మాంసం ఎలావచ్చిందనేది ఆరా తీయకపోవడం ఇప్పుడు ఏకంగా గంజాయి తిరుమలకు ≫2



శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

# రాకెట్ ప్రయోగం

≫లిమిటెడ్ వారితో వన్‌వెబ్ కంపెనీ వారు 72 ఉపగ్రహాలను వారి అంతరిక్ష కక్ష్యకు చేర్చడానికి ఒప్పందం కుదుర్చుకొని ఉన్నారు. శనివారం దీనిపై ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ ఈ పరంపర ఇంకా కొనసాగే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. ఆదివారం నాటి ప్రయోగంలో వన్‌వెబ్‌కు చెందిన ఉపగ్రహాలను మనం విజయవంతంగా ప్రవేశపెట్టగలిగితే మరిన్ని వారి ఉపగ్రహాల శ్రేణిని మన రాకెట్ల ద్వారా ప్రయోగించి వాణిజ్య లాభాలను ఆర్జించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఒకేసారి 36 కెవి మరియు కెయు బాండ్ ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యకు చేర్చడం ఇది కొత్త కాకపోయినప్పటికీ ఇవి విదేశీ ఉపగ్రహాలైనా మనకూ ఇందులో వాటా ఉంది. భారతీలో ప్రైవేటు సంస్థలకు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగ పడనుంది. ముఖ్యంగా యుకెకి చెందిన వన్‌వెబ్ కంపెనీతో భారత ప్రైవేటుసంస్థ భారతి ఇండియాకి భాగస్వామ్యం ఉంది. మన భారతీయ ప్రైవేటు సంస్థ భారతి ఇండియా ఈ కమ్యూనికేషన్ ఉప గ్రహాలను స్వయంగా వినియోగించుకోవడంతో పాటు అవసరమైతే ఇతర సంస్థలకు కూడా వాణిజ్యం కోసం అందుబాటులోకి తీసుకురావచ్చు. ఈ కారణంగా 5జి వంటి అత్యున్నత టెలికాం సాంకేతిక వ్యవస్థ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఈ ఉపగ్రహాల డేటా భూమికి అతి దగ్గర నుంచి అందుతున్న కారణంగా డిజిటల్ రంగంలో స్పష్టమైన సాంకేతిక వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని పలువురు నమ్ముతున్నారు.

**9 గంటలకు రాకెట్ ప్రయోగం**

శ్రీహరికోట నుంచి ఆదివారం ఉదయం ముందుగా ప్రకటించినట్లుగానే 9 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. శనివారం ఉదయం 8.30 గంటలకు మొదలైన కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, వన్‌వెబ్ నిర్వాహకులు ఈసారి శాస్త్రవేత్తలు షార్‌ని చేరుకుని ప్రయోగ ఏర్పాట్లలో పాలుపంచు కుంటున్నారు. షార్‌లో పటిష్టమైన నిఘాఉంచారు. ఈ ప్రయోగానికి వీక్షకులకు సైతం అవకాశం లభించడంతో లాంచ్ ప్యాడ్‌కు సమీపంలోని విజిటర్స్ గ్యాలరీ వద్ద చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రైతులకు మేలుచేసే 'ఇ-క్రాపింగ్'

≫దశలోనే నాణ్యమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితరఅంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సిఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేశారు. 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పనులు వేగవంతం కావాలన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655 కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. పగటి పూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు మోటారు గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రాన వేల రైతులకు అదనంగా ఒక్క రూపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగాచెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు. అవసరమైతే కేంద్రప్రభుత్వ ఏజెన్సీ(ఐఎస్ఎల్)తో మాట్లాడాలన్నారు. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కెపాసిటర్లు కుడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. మీటర్లు ఏర్పాటుకు సంబంధించి లైన్‌మెన్లు అందరికి శిక్షణను ఇప్పించాలన్నారు. ఉచిత విద్యుత్తు, మీటర్లు ఏర్పాటుకు సంబంధించి అన్ని స్థాయిల విద్యుత్తు శాఖాధికారుల్లో స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్ల అమరిక తదితర అంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. 10వేల మెగా వాట్ల సోర్విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక, ఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు. మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల రైతు భరోసా భానలద్వారా వ్యవసాయ రంగంలో నూతన సాగుపద్ధతులు, సస్యరక్షణ శాఖద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహనరెడ్డి వ్యవసాయాన్ని కీలక దాయ వనరుగా తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. ఇదే సందర్భంలో అనుబంధ సేద్యపు పద్ధతులను అందు బాటులోకి తీసుకుని వస్తున్నారు. అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్న సందర్భంలో సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తుందన్నారు. వ్యవసాయ బావులకు ఉచిత విద్యుత్తును అందించే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తోందని సిఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఆయా సీజన్లో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తు సరఫరాకు ఎటువంటి ఆటంకం ఉండకూడదన్నారు. చిన్న, మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు. 5లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా, ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు. అందుకోసం ఎస్‌ఓపీ ఖరారు చేయాలన్నారు. ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు. బోరు వేయడంతోనే సరిపోదన్నారు. నీరు పడిన తరువాత ఖచ్చితంగా నెల రోజులలోపు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి, పంపుసెట్ బిగించాలన్నారు. సొంతంగా బోర్లు వేసుకున్న రైతులు ఎవరైనా పంప్‌సెట్లు కోరితే వారికి ఇవ్వాలన్నారు. ఆ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంధన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. బోర్లు లోతుపై ఉన్న నిబంధనలు సడలించి, జియాలజిస్టులు పరీక్ష చేయాలన్నారు. ఎంత లోతు వరకు బోరు వేయవచ్చు అంటే, అంత వరకు వెళ్లండన్నారు. ప్రతి నియోజకవర్గంలో నెలకు కనీసం 20 బోర్లు వేయాలన్నారు. అదే అధికారులు లక్ష్యంగా తీసుకోవాలన్నారు. గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థలో జల్‌జీవన్ మిషన్(జెజెఎం) ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీల్లో కుడా మంచినీటి వసతి ముఖ్యం కావాలన్నారు. వ్యవసాయాన్ని రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తోందన్నారు. నానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.



హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నుంచి సంసద్ రత్న అవార్డును స్వీకరిస్తున్న విజయసాయి

# విజయసాయిరెడ్డికి సంసద్ రత్న అవార్డు

**విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యుడు టూరిజం, ట్రాన్స్‌పోర్ట్ కల్చర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ విజయసాయిరెడ్డి ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. స్థాయి సంఘం ఛైర్మన్ హోదాలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నుంచి ప్రతిష్టాత్మకమైన సంసద్ రత్న అవార్డును విజయసాయిరెడ్డికి అందజేశారు. తాను ఛైర్మన్‌గా ఉన్న స్థాయి సంఘానికి అవార్డురావడం సంతోషంగా ఉందని, అవార్డు గౌరవం సభ్యులందరికీ అలాగే పూర్వపు ఛైర్మన్లకు దక్కుతుందని అన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ప్రజలతో సంతోషాన్ని పంచుకున్నారు.

# కలకలం రేపుతున్న 'గంజాయి'!

≫రావడం పెద్ద విస్మయం కాదనేది భక్తుల వర్గాల్లోనే విమర్శలు. ప్రపంచంలోనే పవిత్ర పుణ్యక్షేత్రంగా, పవిత్రమైన, శక్తివంతమైన దేవుడుగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని కొట్లాదిమంది భక్తులు ఏటా దర్శించుకుంటున్నారు. తిరుమల పేరు చెప్పగానే ఆధ్యాత్మికత ఉట్టిపడుతుంది. అలాంటి తిరుమలకొండకు మద్యం, మాంసం, ధూమపానం, గంజాయి వంటి నిషేధిత వస్తువులు తీసుకు రావడం నియంత్రిస్తూ రెండుదశాబ్దాల క్రిందటే దేవాదాయశాఖ చట్టం తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం తిరుపతి అలిపిరి వద్ద తనిఖీ చేస్తుంటారు. అలాంటిది కొండకు అక్రమార్కులు ఏకంగా మద్యం, మాంసం, బీడీలు, సిగరెట్లు ఏకంగా గంజాయి కూడా తీసుకువచ్చేస్తున్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో ఉద్యోగులు, స్థానికులు, యాత్రికులపై ఎంతైనా బాధ్యత ఉంది. అలాంటిది కొందరు కాంట్రాక్టు కార్మికులే ఇలాంటి అక్రమమార్గాల్లో సంపాదనకు పాల్పడుతున్నారనేది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. అంతేగాక తిరుమలలోని జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ప్రతిరోజూ చేయడుతున్న తనిఖీల్లో మద్యం సేవించి వస్తున్న టిటిడి సిబ్బంది, ట్యాక్సీ డ్రైవర్లు, కార్మికులు పట్టుబడుతుండటం మరో విశేషం. ఇలా పట్టుబడిన వారిని ఐదుసంవత్సరాలవరకు తిరుమలకు రానీయకుండా చూడాలని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు గంజాయి 130గ్రాములు పట్టుబడటం వెనుక లోతుగా విచారణ చేయాలనే డిమాండ్ ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు వ్యక్తంచేస్తున్నారు.

# భాస్కర్ అరెస్టు

≫నట్లు గుర్తించినట్లు సిఐడి తెలిపింది. ప్రైవేటు సంస్థలు మిగిలిన వ్యయం భరించాల్సి వుంది. ప్రైవేటు వాటా డబ్బుకు సంబంధించి ఎంఒయులో ఎలాంటి ప్రస్తావన లేకుండా కేవలం ప్రభుత్వం వాటా రూ.371కట్లు వర్క్ ఆర్డర్ రిలీజ్ చేసే విధంగా ఎవోయూను భాస్కర్ మార్చేసారు. యూపి క్యాడర్ ఐఎఎస్ అయిన తన భార్య అపర్ణను స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డిప్యూటీ సిఇఒగా నియమించుకునేందు అప్పటి సిఇఒ ఘంటా సుబ్బారావుతో లాలూచి పడినట్లు ఆరోపణ లున్నాయి. ప్రభుత్వ నిధులు విడుదలయ్యేందుకు ప్రాజెక్టు విలువను థర్డ్‌పార్టీ ద్వారా నిర్ధారించు కునేందుకు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్ ద్వారా ప్రాజెక్టు స్టడీ చేయించారు. సెంట్రల్ ఇనిస్టిటూ ఆఫ్ టూల్స్ డిజెన్ అధికారులను ప్రభావితం చేయడం ద్వారా ప్రాజెక్ట్ విలువను పెంచుకున్న భాస్కర్. నిధులను దారి మళ్లించేందుకు ఆప్షన్ హెల్త్‌కేర్ అనే డొల్ల కంపెనీని ఏర్పాటు చేసినట్లు సిఐడి అధికారులు తెలిపారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
**DrawDate on:25/03/23**

| DAY - SINGAM SERIES Dr No:179 | DAY - KUIL SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 172136 | 1st Prize Rs.100000/- 589872 |
| 2nd Prize Rs.7000/- 74172 | 2nd Prize Rs.7000/- 46988 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22362 36094 48966 65434 66551 | 09719 13130 14791 16515 29871 |
| 68808 69832 72988 90743 99536 | 38237 38253 66657 91381 99581 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1159 1395 1625 3670 4236 5292 5465 | 0264 1590 3120 3248 4587 5065 6196 |
| 6590 7186 7503 | 7603 8000 9653 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2226 2397 2559 2919 4369 4683 5727 | 0159 1005 3202 3554 5154 5427 7082 |
| 7026 7965 9002 | 7303 8916 9434 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0089 1489 2714 4487 6201 7876 9016 | 0293 2249 3531 4631 5822 7771 9228 |
| 0111 1606 2850 4760 6577 7885 9059 | 0432 2294 3623 4775 5854 8014 9231 |
| 0116 1665 3013 4769 6715 7905 9098 | 0446 2460 3816 4855 5858 8227 9282 |
| 0195 1678 3128 4846 7044 7943 9323 | 0503 2469 3822 5019 5930 8274 9334 |
| 0207 1813 3225 4917 7121 8031 9350 | 0552 2544 3844 5079 6112 8293 9341 |
| 0290 1909 3601 5239 7189 8090 9475 | 0737 2585 3852 5168 6187 8330 9572 |
| 0345 1953 3612 5240 7222 8117 9767 | 1028 2690 3876 5226 6481 8340 9583 |
| 0424 2338 3641 5277 7325 8291 9913 | 1121 2780 4186 5233 6666 8400 9680 |
| 0597 2419 3658 5318 7419 8460 9938 | 1137 2784 4205 5238 6867 8528 9817 |
| 0773 2421 3703 5483 7437 8466 9972 | 1483 2785 4234 5281 6904 8669 9834 |
| 0884 2491 3725 5509 7540 8573 | 1748 2852 4293 5364 7092 8898 |
| 1204 2504 4179 5657 7631 8706 | 1992 2863 4447 5436 7116 8983 |
| 1273 2678 4255 5957 7704 8758 | 2090 3152 4460 5458 7142 9040 |
| 1294 2688 4296 6041 7834 8918 | 2092 3218 4552 5577 7612 9145 |
| 1357 2708 4354 6177 7840 8927 | 2102 3300 4563 5651 7759 9167 |

**ROSA DEAR DIAMOND SATURDAY**
**DrawDate on:25/03/23**

| DAY - ROSA SERIES Dr No:179 | DAY - DEAR SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 185638 | 1st Prize Rs.100000/- 433693 |
| 2nd Prize Rs.7000/- 24577 | 2nd Prize Rs.7000/- 55758 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03053 08402 11176 24778 33775 | 00551 04623 11656 23185 47608 |
| 35847 40505 51095 77911 82424 | 55095 79396 80927 85596 95596 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0057 0198 1673 2240 3226 4282 4710 | 0498 1501 1897 2890 3070 4074 5246 |
| 4844 6666 7178 | 8380 9255 9792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1135 1168 3035 4456 6158 6528 7080 | 0170 0202 0565 0761 2195 2255 3535 |
| 7227 9013 9396 | 4173 5972 9616 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0153 1472 3688 4693 6199 7831 9204 | 0039 1293 2840 5072 6669 8447 9257 |
| 0399 1580 3767 4702 6414 7841 9233 | 0143 1340 2931 5147 6698 8502 9373 |
| 0498 1691 3903 4928 6488 7870 9235 | 0189 1383 3492 5216 6836 8520 9446 |
| 0599 1775 3943 5044 6839 7893 9263 | 0342 1389 3563 5534 7276 8548 9497 |
| 0641 1844 4049 5109 6903 8015 9348 | 0586 1390 3566 5603 7316 8603 9683 |
| 0672 2206 4060 5112 6948 8018 9366 | 0624 1484 3796 5729 7329 8663 9732 |
| 0772 2612 4068 5121 6992 8081 9407 | 0632 1585 3802 5892 7345 8670 9740 |
| 0824 2759 4171 5463 7002 8249 9489 | 0722 1662 3979 5904 7495 8762 9741 |
| 0856 2858 4317 5509 7135 8340 9491 | 0789 2053 4097 6275 7535 8874 9894 |
| 1151 3104 4354 5522 7147 8411 9827 | 0824 2103 4107 6278 7632 8890 9986 |
| 1154 3117 4355 5542 7162 8474 | 0860 2254 4517 6475 7824 8903 |
| 1195 3139 4470 5608 7296 8655 | 0956 2466 4545 6498 7827 8946 |
| 1264 3223 4515 5652 7317 8708 | 1025 2525 4685 6524 7874 9007 |
| 1285 3531 4671 5816 7368 8822 | 1034 2622 4864 6543 8082 9021 |
| 1373 3653 4685 5837 7819 9172 | 1172 2793 4939 6564 8409 9073 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
**DrawDate on:25/03/23**

| DAY - THANGAM SERIES Dr No:179 | DAY - VAIRAM SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.100000/- 321359 | 1st Prize Rs.50000/- 526318 |
| 2nd Prize Rs.7000/- 00517 | 2nd Prize Rs.7000/- 70756 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 26817 30029 39874 45137 46141 | 01671 14433 29924 35553 37907 |
| 70291 70852 73461 81975 84052 | 53911 55565 59834 64799 66568 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0900 1771 2000 2942 2958 3240 3296 | 1178 1349 3791 5832 6171 6263 6605 |
| 3671 7499 9401 | 7014 7920 9316 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0413 1537 3655 4144 4542 4622 5375 | 0133 1126 2290 3373 5459 6688 7575 |
| 5795 6546 9049 | 9089 9426 9492 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0166 1319 2475 3896 5179 7032 8803 | 0023 1976 3307 4770 6120 8166 9306 |
| 0346 1449 2629 4084 5198 7133 8805 | 0027 2379 3386 4998 6224 8333 9416 |
| 0384 1514 2782 4094 5213 7197 9062 | 0062 2633 3517 5195 6366 8351 9436 |
| 0432 1524 2851 4198 5253 7263 9236 | 0088 2707 3832 5291 6384 8391 9670 |
| 0482 1596 2979 4211 5444 7464 9354 | 0148 2713 3907 5322 6690 8515 9731 |
| 0500 1732 3019 4256 5931 7582 9391 | 0153 2722 4072 5402 6730 8638 9790 |
| 0560 1892 3053 4260 6250 7602 9396 | 0495 2770 4104 5424 6918 8675 9806 |
| 0782 1949 3140 4482 6308 7941 9622 | 0678 2772 4326 5659 6964 8769 9959 |
| 0792 2126 3431 4536 6400 7989 9747 | 0843 2854 4523 5865 7299 8828 9961 |
| 0798 2138 3608 4597 6465 8171 9979 | 0941 2949 4596 5897 7301 8858 9967 |
| 0822 2232 3630 4689 6521 8345 | 1266 2985 4610 5901 7530 8997 |
| 0833 2267 3719 4840 6613 8437 | 1417 3117 4643 5935 7604 9156 |
| 0997 2278 3733 4898 6666 8525 | 1623 3125 4726 5958 7763 9166 |
| 1006 2395 3769 4959 6688 8602 | 1624 3201 4756 6069 7812 9176 |
| 1115 2425 3830 5153 6951 8785 | 1937 3202 4763 6073 8009 9249 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
**DrawDate on:25/03/23**

| DAY - NALLANERAM SERIES Dr No:179 | DAY - MANI SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 673548 | 1st Prize Rs.50000/- 249361 |
| 2nd Prize Rs.7000/- 29540 | 2nd Prize Rs.7000/- 14410 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05487 13279 14058 16350 17971 | 13912 26327 30018 42668 46016 |
| 21956 55749 68012 84007 92407 | 51708 62033 72701 82358 84009 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0260 0368 1383 3462 3497 3942 6121 | 2102 2385 2652 4147 5651 5918 6912 |
| 7064 7598 9158 | 6965 7262 9966 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0169 1874 3967 4411 5179 6315 6571 | 0240 1724 4114 5902 6863 6999 8185 |
| 8385 9051 9661 | 8898 9102 9933 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0085 1278 2656 4206 5868 7958 9011 | 0162 1234 2563 4037 5869 7290 9055 |
| 0141 1567 2732 4279 6001 7970 9281 | 0190 1272 2584 4171 5872 7383 9138 |
| 0143 1576 2852 4324 6113 7994 9344 | 0212 1438 2696 4302 6048 7510 9227 |
| 0146 1593 2893 4415 6187 8025 9372 | 0228 1465 2706 4746 6083 7723 9273 |
| 0224 1653 3074 4866 6549 8047 9408 | 0250 1583 2772 4783 6264 7774 9376 |
| 0252 1721 3140 4931 6691 8049 9524 | 0304 1631 2859 4869 6386 7995 9446 |
| 0297 1728 3210 5096 6890 8160 9651 | 0339 1702 2865 5057 6395 8026 9873 |
| 0359 1878 3328 5267 6942 8250 9687 | 0582 1759 2949 5120 6621 8283 9900 |
| 0493 1879 3413 5275 7067 8260 9931 | 0598 1822 2954 5197 6790 8317 9926 |
| 0633 1914 3487 5278 7115 8292 9947 | 0644 1994 3069 5345 6802 8437 9942 |
| 0647 2176 3709 5285 7123 8321 | 0870 2119 3083 5399 6831 8467 |
| 0687 2414 3853 5308 7138 8583 | 0891 2174 3291 5581 6936 8517 |
| 0696 2490 3924 5473 7233 8593 | 0991 2235 3580 5721 6997 8887 |
| 1036 2557 4065 5680 7526 8653 | 1014 2467 3595 5768 7086 8905 |
| 1237 2588 4168 5732 7636 8878 | 1227 2527 3655 5776 7104 9020 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
**DrawDate on:25/03/23**

| DAY - KUMARAN SERIES Dr No:179 | DAY - VISHNU SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.50000/- 469394 | 1st Prize Rs.50000/- 134467 |
| 2nd Prize Rs.7000/- 29716 | 2nd Prize Rs.7000/- 73648 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14526 16001 21267 60530 67814 | 19787 35579 56981 57737 58132 |
| 68038 79449 80210 82305 99027 | 69300 77253 86106 87523 88445 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1066 3690 3932 4909 5673 5744 5813 | 0515 0536 1044 2212 2621 3569 6604 |
| 7216 7626 9317 | 7371 7476 7754 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1107 2594 4182 4313 4820 6472 6662 | 1197 1618 1960 3651 4375 4873 6321 |
| 7485 8540 9794 | 7527 8129 9816 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1139 2707 4274 5768 7472 9041 | 0046 1277 3309 5140 6299 7685 8685 |
| 0057 1161 2747 4458 5943 7584 9441 | 0069 1282 3374 5202 6319 7703 8790 |
| 0121 1266 2885 4477 5952 7721 9687 | 0093 1472 3464 5280 6391 7718 8854 |
| 0127 1271 3171 4709 6138 7980 9718 | 0104 1727 3580 5305 6428 7751 9115 |
| 0141 1443 3229 4948 6177 8021 9753 | 0145 1933 3586 5331 6558 7830 9287 |
| 0543 1467 3271 4966 6305 8046 9766 | 0368 2218 3771 5397 6608 7834 9425 |
| 0616 1559 3382 5048 6516 8180 9809 | 0464 2246 3839 5677 6793 8010 9525 |
| 0731 1609 3491 5050 6664 8332 9824 | 0646 2615 3841 5731 6825 8012 9661 |
| 0810 1672 3536 5070 6964 8396 9930 | 0740 2712 4033 5936 6858 8059 9796 |
| 0869 1735 3809 5271 6966 8572 9996 | 0850 2770 4053 5941 6953 8396 9828 |
| 0871 1932 3813 5277 7011 8611 | 0860 2822 4626 6022 7016 8420 |
| 0934 2017 4010 5343 7029 8669 | 0957 2963 4868 6045 7113 8446 |
| 0936 2075 4091 5668 7242 8795 | 1121 3233 4908 6076 7407 8474 |
| 1028 2081 4101 5719 7287 8827 | 1224 3238 5037 6145 7545 8502 |
| 1125 2344 4237 5766 7392 8847 | 1232 3245 5114 6168 7604 8621 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
**DrawDate on:25/03/23**

| SWARNALAXMI SERIES Dr No:179 | DAY - LION SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 685852 | 1st Prize Rs.50000/- 449793 |
| 2nd Prize Rs.7000/- 46439 | 2nd Prize Rs.7000/- 57942 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15796 16429 18598 26890 36857 | 13685 15789 24854 36278 42705 |
| 68904 69681 75279 89534 98368 | 51352 67955 71259 85679 90632 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0211 1673 1942 1955 2276 3520 6320 | 0959 1940 2380 2530 4331 5089 6094 |
| 9331 9538 9691 | 6525 8519 9102 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1742 2261 2505 2650 3029 3497 3664 | 0225 0293 0349 0956 1541 4326 4914 |
| 6185 7742 8807 | 7332 7427 9278 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0092 1281 2981 4507 5614 7525 9147 | 0192 2132 4055 5248 6762 8098 9236 |
| 0112 1308 3043 4528 5624 7573 9151 | 0255 2181 4193 5361 6861 8153 9269 |
| 0158 1804 3140 4529 5656 7622 9183 | 0417 2185 4294 5410 6864 8297 9475 |
| 0253 1990 3203 4600 5671 7629 9199 | 0500 2231 4299 5613 6899 8339 9526 |
| 0493 2022 3332 4677 5755 7694 9440 | 0742 2464 4315 5812 6957 8390 9530 |
| 0513 2095 3396 4836 5877 7790 9502 | 0784 2552 4325 5942 6973 8457 9563 |
| 0613 2147 3469 4863 6139 7799 9657 | 0925 2805 4381 5985 7282 8545 9653 |
| 0615 2207 3492 4890 6297 7929 9810 | 0961 2879 4399 6095 7352 8686 9698 |
| 0655 2371 3527 4981 6328 8008 9813 | 1647 3751 4541 6135 7497 8866 9893 |
| 0728 2375 3625 5004 6580 8254 9994 | 1662 3764 4783 6180 7498 8930 9905 |
| 0768 2380 3635 5128 6681 8271 | 1665 3792 4797 6218 7562 8950 |
| 0802 2491 3688 5141 6722 8322 | 1856 3807 4833 6302 7600 9009 |
| 0963 2592 3722 5181 6791 8546 | 1906 3828 4906 6501 7652 9041 |
| 0988 2754 4115 5225 7020 8652 | 1926 3899 5058 6529 7834 9042 |
| 1114 2855 4379 5334 7192 8758 | 2022 3927 5063 6567 8067 9120 |

# దొంగల ముఠా

≫సంవత్సరం నుండి ఇప్పటి వరకు 50కు పైగా దోపిడిలు, దొంగతనాలకు పాల్పడి పోలీసులకు పట్టుబడకుండా భారీగా ఆర్జించారన్నారు. గత నెలలో వి.కోటలోని ఓ ఇంట్లో దొంగలు పడి 10 లక్షల విలువైన నగలు, వస్తువులు దోచుకొని వెళ్లడంతో వి.కోట సిఐ ప్రసాద్‌బాబుకు వచ్చిన సమాచారంతో వి.కోటలోని జవునుపల్లి బస్టాప్ వద్ద పోలీసులు వాహన తనికీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి రెండు ద్విచక్రవాహనాల్లో పారిపోవడానికి ప్రయత్నించిన తిరుపతి, సుధాకర్, ఆరవింద్, కళైసెల్వన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. వీరిని విచారించగా తమ ముఠా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని తాళాలు పగులగొట్టి ఇళ్లలోకి ప్రవేశించి నగదు, డబ్బులు, కార్లు, ద్విచక్రవాహనాలు దొంగతనం చేసుకొని వెళ్లేవారమన్నారు. 2022 డిసెంబర్ నెలలో ఎస్ఆర్ పురంలో మామిడి తోపులో జరిగిన హౌస్ బ్రేకింగ్, 2023 ఫిబ్రవరిలో వి.కోటలో జరిగిన మరో హౌస్ బ్రేకింగ్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా జరిగిన హౌస్ బ్రేకింగ్ కేసుల్లో ఈ ముఠా పాత్ర కీలకంగా వుందని ఎస్పీ వివరించారు. ఈ మేరకు జిల్లాలో పలు చోట్ల జరిగిన హౌస్ బ్రేకింగ్‌కు సంబంధించిన వివరాలను ముఠా సభ్యులను విచారిస్తే ఆ మేరకు ఆ హౌస్ బ్రేకింగ్‌లకు పాల్పడింది తామేనని ముఠా సభ్యులు అంగీకరించినట్లు ఎస్పీ వెల్లడించారు. పట్టుబడిన నలుగురిని విచారించడంతో వెల్లడైన వివరాలతో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వి.కోట ఇన్స్‌పెక్టర్, గంగవరం ఎస్ఐ, బంగారుపాళ్యం ఎస్ఐ, గుడుపల్లి ఎస్ఐలతో నాలుగు టీమ్‌లు ఏర్పాటుచేసి తమిళనాడులోని పలు ప్రాంతాల్లో గాలింపులు జరిపితే ఈ ముఠా సభ్యులు దొంగలించిన సొమ్ముతో పాటు ఈ ముఠాలోని ఇతర సభ్యులను పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. ఈ ముఠా సభ్యుల్లో ఒకరిపై ఆరు హత్యా కేసులు వున్నాయని, అలాగే ఒకొక్కరిపై 10 నుండి 50 వరకు దోపిడి, దొంగతనాల కేసులు నమోదై వున్నాయని ఎస్పీ వివరించారు. ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# పేపర్ లీక్ స్కాంలో మరొకరి అరెస్టు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరో వికెట్ పడింది. ఈ కేసులో శనివారం నాడు ఇంకో నిందితుడిని అరెస్టు చేశారు. దీంతో ఈ స్కాంలో అరెస్టయిన వారి సంఖ్య 13కు చేరింది. ఈ కేసుకు సంబంధించి మొదట టిఎస్‌పిఎస్‌సి కా ర్యదర్శి అనితా రామచంద్రన్ పిఎగా వున్న జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్, మహబూబ్‌నగర్‌లో గురుకుల పాఠశాలలో హిందీ టీచర్‌గా వున్న రేణుక, ఆమె సోదరుడైన రాజేందర్ నాయక్, వికారాబాద్ జిల్లాలో డిఆర్‌డిఎ ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్, వీరి బంధువులైన కేతావత్ నీలేష్ నాయక్, కేతావత్ రాజేశ్వర్, పతివత్ గోపాల్ నాయక్, కేతావత్ శ్రీనివాస్‌లను అరెస్టు చేయగా గురువారం గ్రూప్ 2 అధికారిణి షమీం (43), అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రమేష్ (30), సురేష్ (34)లను అరెస్టు చేశారు.

# భయాన్ని చూశా

≫అదానికి ఎయిర్‌పోర్టులు ఇవ్వడానికి నిబంధనలను ఎలా సవరించారని కోరానని అయితే స్పీకర్‌నుంచి స్పందన లేదని ఆయన చెపుతూ తన మొత్తం ప్రసంగాన్నే రికార్డులనుంచి తొలగించారన్నారు. అందుకు బదులుగా మంత్రులు తనపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను ఈ కల్లబొల్లి ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు అనుమతించాలని స్పీకర్‌నుసైతం కోరానని, అయితే తనకు అనుమతివ్వలేదన్నారు. తర్వాత తాను ఆయన్ను కలిసానని, తనను మాట్లాడేందుకు అనుమతించాలని కోరానని, చిరునవ్వే సమాధానంగా స్పీకర్ చెప్పారన్నారు. అంతేకాకుండా తనను మాట్లాడేందుకు అనుమతించలేమని కూడా చెప్పారన్నారు. లండన్‌లో భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై తాను చేసిన వ్యాఖ్యలపట్ల రాహుల్ స్పందించారు. విదేశీ శక్తుల ప్రమేయం జోక్యంచేసుకోవాలని తానెప్పుడూ ప్రస్తావించలేదని వాస్తవానికి ఇది భారత్‌లో సమస్య అని మేం పరిష్కరించుకోగల సత్తా ఉందని చెప్పానన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ తాను ప్రశ్నలుసంధిస్తూనే ఉంటానని, 20 వేల కోట్లు పెట్టుబడులు అదానికి ఎవరిచ్చారని, ఎక్కడివని ఆయన ప్రశ్నించారు. తనను అనర్హుడిగా ప్రకటించడమే వారి లక్ష్యమని, అయినా కూడా వెనకడుగు వేసే ప్రశ్నేలేదని, తానేమీ పిరికిపందను కానని అన్నారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులపరిరక్షణకు తానెప్పుడూ సిద్ధంగానే ఉంటానని, జైలుశిక్షలకు భయపడేదిలేదన్నారు. ఓబిసి కులాలను కించపరిచారన్న గుజరాత్‌నేతల వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ అన్ని కులాలు తనకు సమానమేనని భారత్‌ఝోడో యాత్రలో తన ప్రసంగాలు పరిశీలించుకోవచ్చన్నారు. ప్రతి చోటా కూడా అన్ని కులాలు తనకు ఒక్కటేనని అన్నారు. ఇది ఓబిసి సమస్యకాదని, అసలు ప్రశ్న 20 వేల కోట్లు ఎక్కడివన్నదేనన్నారు. ఆదాని అంశానికి సంబంధించి ప్రధానిమోడీ కలవరపాటుకు గురయ్యారని, ఆయన కళ్లల్లోభయంచూసానని రాహుల్‌పేర్కొన్నారు. ముందు విధ్వంసం సృష్టించారని, ఆ తర్వాత అనర్హత వేటు వారి వ్యూహంలో భాగమేనన్నారు. అనర్హతవేటు నోటిఫికేషన్ తర్వాత స్పందించిన అన్ని విపక్ష పార్టీలకు రాహుల్ ధన్యవాదాలు చెపుతూ సమిష్టిగా కలిసి ముందుకుపోదామని పిలుపునిచ్చారు.

**వారం - వర్జ్యం**

**26-3-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
పంచమి సా.06-52; కృత్తిక సా.04-21
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

**వార్తాఫలం**

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొం టారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**వృషభం:** దీర్ఘకాలిక సమస్యలు పరి ష్కారం. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**మిథునం:** రుణాలు తీరుస్తారు. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**కర్కాటకం:** ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించండి. ఓర్పు చాలా అవసరం.

**సింహం:** రుణాలు లభిస్తాయి. శుభ కార్య చర్యలు ఫలించే సూచనలు.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ధన లాభ సూచన.

**తుల:** సమస్యలు పరిష్కారమవుతాయి. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుపుతారు. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** ఆకస్మిక ధన ప్రాప్తి. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మకరం:** వివాదాలకు దూరంగా ఉండడం మంచిది. ఆచి తూచి వ్యవహరించండి.

**కుంభం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుం టుంది. ఉద్యోగులకు శుభ యోగం.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఆసరా లబ్ధిదారులకు రూ.7.2కోట్లు సహాయం

**శ్రీకాళహస్తి,మార్చి 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో శనివారం మెప్మా సభ్యులకు మూడవ విడత ఆసరా పథకంలో రూ.7.2కోట్లు సహాయాన్ని అందజేసారు. శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా దెందులూరులో ఈ పథకాన్ని ప్రారంభించారు. వర్చువల్ కార్యక్రమం ద్వారా మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాలు హాజరయ్యారు.శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సాధించటంలో స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో చొరవ చూపు తుందన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో అక్క చెల్లెల కష్టాలను ప్రత్యక్షంగా చూసారు. వారు నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ భరోసా ఇచ్చారు. మహిళల ఆర్థికాభివృద్ధియే లక్ష్యంగా ధ్వాక్రాసంఘాల రుణభారాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని ఇచ్చిన హామీని అమలు పరుస్తున్నారు. నాడు అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీనే వైయస్‌ఆర్ భరోసా కార్యక్రమం అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు సార్లు ఆసరా సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారన్నారు. శనివారం శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం మహిళా సభ్యులతో నిండిపోయింది. కళ కళ లాడింది.మూడవ విడత వైయస్‌ఆర్ ఆసరా సొమ్ములను వారి ఖాతాల్లో జమ చేయటానికి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినిపించుటకు కార్యక్రమాలు రూపొందించారు.ఈ నేపధ్యంలో 836 మెప్మా సంఘాల్లోని7570 మంది లబ్దిదారులకు రూ.7.2కోట్ల మొత్తన్ని జమ చేయటం జరిగింది.ఈ సందర్భంగో ధ్యాంక్యూ ముఖ్యమంత్రి గారూ'అంటూ నినాదాలు చేసారు.అలాగే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి ధ్యాంక్యూ అంటూ తమ అభివాదాన్ని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సిటి మిషన్ మేనేజర్ ఎన్ ప్రసాద్, మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్ ఎం.కావమ్మ, అమ్మాజి, అజీజిన్నిసా,అన్ని వార్డు మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఆర్‌పియస్, సమాఖ్య పదాధికారులు, టిఎల్ఎఫ్ ఆర్‌పి ముంతాజ్‌బేగంలు పాల్గొన్నారు.



ఆసరా మూడవ విడత పథకంలో సొమ్ములు జమ చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

# మానవ వనరుల వినియోగంలో సమన్వాయం అవసరం

## - జాతీయ సదస్సులో ఏఎన్‌యు విసి రాజశేఖర్ వెల్లడి



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి25, ప్రభాతవార్త:** ఏసంస్థ అయినా వృద్ధి సాధించాలంటే మానవ వనరుల వినియోగంలో సమన్వాయం అంతర్భాగమవ్వాలని ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని మానవ వనరుల నిర్వహణా విభాగం ఆధ్వర్యంలో మానవ వనరుల నిర్వహణలో వైవిధ్యం-సమన్వాయం- అంతర్భాగం' అనే అంశంపై రెండు రోజుల జాతీయసదస్సు శనివారం ప్రారంభమైంది. ప్రారంభసభకు సదస్సు డైరెక్టర్ డా॥బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ దేశంలో ఉన్న అనేక సంస్థలలో మానవ వనరుల నిర్వహణ ఎలా ఉందో వివరించారు. అన్నిరంగాలలోనూ సమన్వాయం అవసరంగా పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలని, వాటి ఆధారంగా స్థిరపడాలని సూచించారు. దీనికి కృషి, పట్టుదల, కష్టించేతత్వం అవసరమన్నారు. మానవ వనరుల సద్వినియోగంపై ప్రతీ హెచ్.ఆర్ దృష్టిసారించి ఆయా సంస్థల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న రాజమండ్రిలోని ఓఎన్‌జిసి మానవవనరుల విభాగాధిపతి రాఫ్ నవేద్ మాట్లాడుతూ మానవ వనరులు ఉద్యోగి ఉత్పాదకతను గరిష్టస్థాయికి పెంపొందించే వ్యాపార రంగమన్నారు. ఆయా సంస్థలలోని ఉద్యోగులను నిర్వమించడంతో పాటు విధివిధానాలను, పద్ధతులను మానవ వనరుల నిర్వాహకులు రూపొందిస్తారన్నారు. ఉద్యోగుల శిక్షణ, సంబంధాలు, జీతబత్యాలలో నిపుణులై ఉంటారని తెలిపారు. సంస్థకు కావలసిన ప్రతిభాపాటవాలను గుర్తించి వాటిని కలిగిఉన్న నిపుణులను గుర్తించడం హెచ్‌ఆర్‌ల బాధ్యతగా పేర్కొన్నారు. గౌరవ అతిధులుగా పాల్గొన్న శ్రీలక్ష్మీ ఆగ్రో పేపర్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువులేకపోయినా ఉన్నత లక్ష్యాలతో, పట్టుదలతో వ్యాపారం చేసి ఉన్నతస్థాయిలో ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు నైపుణ్యాలు ముఖ్యమని, వాటిని సరైన పద్ధతిలో నిర్వహిస్తే విజయాలు సాధిస్తారని సూచించారు. సదసు ్స డైరెక్టర్ డా॥ బట్టు నాగరాజు మాట్లాడుతూ సదస్సు లక్ష్యాలను వివరించారు. మానవ వనరులను సక్రమంగా వినియోగించేందుకు, ఆయా సంస్థల్లో ఉన్న లోటుపాట్లును అవగాహన చేసుకునేందుకు, వాటికి పరిష్కారమార్గాలు కనుగొనేందుకు ఇటువంటి సదస్సులు దోహదపడతాయన్నారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, హైద్రాబాద్‌కు చెందిన వై ఫౌండేషన్ సిఇఓ టి.విశ్వేశ్వర, గుంటూరు జయ కాటన్ ఇండస్ట్రీస్ ఎండి ఎస్.సందీప్, ఇందిరాఫుడ్స్ ఎండి మండవ విశాల్, గణపవరంకు చెందిన సీనియర్ హెచ్ డా॥బి.బాబూరావు, జె.ఎస్.డబ్ల్యూ సిమెంట్స్ నుంచి టి.వి.సాంబశివరావు, రాజమండ్రి గైట్ విద్యాసంస్థల నుంచి ఆచార్య పి.ఆర్.కె.రాజు, విట్‌ఏపి నుంచి ఆచార్య శామ్యూల్ జాన్సన్, హిందూ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎస్.వి.రమణ, డా॥అనిత, ఆచార్య సరస్వతీరాజు అయ్యర్‌లు పాల్గొన్నారు. సదస్సుకు కోశాధికారిగా డా॥వి.తులసీదాస్ వ్యవహరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రలోభాలు పెట్టుంటే 50మంది ఎమ్మెల్యేలు మాతోనే!

### ఎమ్మెల్సీ రామ్మోహన్



**తిరుమల,మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేలను టిడిపి ప్రలోభపెట్టి ఉంటే 50 మందివరకు మావైపే వచ్చేవారని, అలా చేయకుండా అధినేత చంద్రబాబు నిజాయితీగా మా అభ్యర్థిని గెలి పించు కోగలిగారని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తెలిపారు. తెలుగుదేశంపార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుం దని, అప్పుడే రాష్ట్ర సర్వతోముఖాభ్రిద్ధి, పూర్వ వైభవం వస్తుందన్నారు. యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చంద్రబాబునాయుడు పనితీరును,ఆయన పై విశ్వాసం ప్రజలకు ఉందన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని జోస్యం చెప్పారు. శనివారం ఉదయం ఆయన తిరుమలేశుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వినియోగదారులకు అదనపు కరెంటు చార్జీలు ఉండవు

### ఇఆర్సీచైర్మన్, జస్టిస్ సివి నాగార్జునరెడ్డి



**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు వినియోగదారులకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి అదనపు చార్జీలు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఏపీ ఈఆర్సీ చైర్మన్, జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి 2023-24కి సంబంధించిన విద్యుత్తు టారిఫ్‌ను విడుదల చేసారు,ఆర్థిక అవసరాలపై డిస్కంలు ఇచ్చిన టారిఫ్ ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయసేకరణ చేపట్టిన టారిఫ్‌పై నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.రైతులకు ఫ్రీ కరెంటు, ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్లు వరకు ఇస్తున్న రాయితీ, ఆక్వారంగం,నాయీ బ్రాహ్మణులకు ఇస్తున్న విద్యుత్తు రాయితీలతో కలిపి మూడు డిస్కంలకు ప్రభుత్వం ఇచ్చే రాయితీ విద్యుత్తు వల్ల రూ.10,1135 ఆదాయ లోటు వచ్చిందన్నారు.సాధారణ, పారిశ్రామిక వినియోగదారుల కేటగిరిలో ఎవరిపై అదనపు చార్జీలు ఉండబోవన్నారు.ఈ ఏడాది విద్యుత్తు వినియోగదారులు ఎటువంటి భారం మోపడం లేదన్నారు.ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ కంపెనీలకు ఇచ్చే హెచ్‌టీ వినియోగదారులకు మాత్రం కిలో వాట్‌కు రూ.475 అదనపు డిమాండ్ చార్జీల ప్రతిపాదనను అంగీకరించామన్నారు. వీటి టారిఫ్ దేశంలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో తక్కువేనన్నారు. మిగతా పెంపు ప్రతిపాదనలను తిరస్కరించామన్నారు.

## బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చాలన్న అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

### గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు

**రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త:** బోయి వాల్మీకిలను ఎస్టీల జాబితాల్లో చేర్చుతూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలంటూ అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శనివారం గిరిజన సంఘ రాష్ట్రఅధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో అల్లూరి జంక్షన్ వద్ద ఆదివాసీలు, ప్రజాప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని చేసారు. ఈ సందర్భంగా గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి (ఏ)కు చెందిన 40 లక్షలు జనాబా గల బోయివాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేస్తుంటే ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఎందుకు మాట్లాడలేదన్నారు. అన్ని గిరిజన తెగలు కలిపి రాష్ట్రంలో 20 లక్షలు ఉంటే 6 శాతం రిజర్వేషను ఉండగా మరో 40 లక్షలు చేరితే భవిష్యత్‌లో గిరిజనులకు విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోతాయని అన్నారు. ఏడుగురు ఎమ్మెల్యేలు, ఒక యంపి స్థానాలలో వైసిపి పార్టీని గెలిపించిన గిరిజనులు పట్ల ముఖ్యమంత్రి జగనోహ్మన్‌రెడ్డికి ఎందుకంత అక్రోశమన్నారు. నాన్ షెడ్యూల్ ఏరియాలో గిరిజన గ్రామాలను 5వషెడ్యూల్ ఏరియాలో చేర్పించాలని, జివో నెంబరు 3కి చట్టభద్రత కల్పించడంపై కనీసంనముఖ్యమంత్రి దృష్టి సారించలేదన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చిన బోయి వాల్మీకిల తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘ రాష్ట్రఅధ్యక్షులు లోతా రామారావు, గిరిజన సంఘ నేతలు కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, పాండవుల సత్యనారాయణ,పొత్తూరి రాంబాబు, బుడమ బాబూరావు, పెయ్యల పాపారావు, జనుమూరి శ్రీను, వెంకటరమణ పాల్గొన్నారు.





## అందరికీ శుభాలు కలగాలి

### - హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

**తిరుమల,మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ తెలిపారు. శనివారం ఉదయం న్యాయమూర్తి ఆలయంలోకి ధ్వజస్తంభం మొక్కారు. ఆనంద నిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను, చిత్ర పటాన్ని అందించారు.

## అడ్డ దారులపై కఠినంగా వ్యవహరించాలి

### క్యూలైన్లను పరిశీలించిన ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,మార్చి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం రోజుకు రోజుకు భక్తుల తాకిడి పెరుగుతుంది.ఈ నేపధ్యంలో వచ్చిన భక్తులకు సుదర్శనం సత్వర దర్శనం కోసం పాలకులు పరుగులు తీస్తున్నారు. సంస్కరణలను అమలు చేయటానికి ఆదేశిస్తున్నారు.కానీ ఎందుకో సంస్కరణలు అమలు జరగటం లేదు.దాంతో నిత్యం అధికారులు, సిబ్బంది,పాలకులు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది.ముఖ్యంగా శుక్రవారం నుంచి మంగళవారం వరకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ఈ సమయంలో దళారుల పండగ సాగుతుంది. వ్యాపారులు అడ్డదారుల్లో అమ్మకాలు నిర్వహిస్తున్నారు. శని,ఆది,సోమవారాల్లో కనీసం పాతికవేల మంది భక్తులకు తక్కువ కాకుండా వస్తున్నారు.రాహుకేతుదోష నివారణ పూజలు కనీసం 5 నుంచి 6వేలు దాటుతున్నాయి.ఈ సమయంలో దళారులు పక్కా ప్రణాళికతో భక్తుల్ని దోచుకుంటున్నారు. సన్నిధివీధిలోని కార్‌పార్కింగ్ వద్ద తిష్టవేసి వచ్చిన భక్తులకు సుదర్శనం కల్పిస్తామని కాంటాక్టు చేసుకుంటున్నారు. శివయ్యకు శఠగోపం పెడుతున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం కూడా సుమారు పాతిక వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఫుట్ ఫాల్ చెబుతుంది. వచ్చిన భక్తులకు దర్శనాలు, పూజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. శనివారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయంలోని క్యూలైన్లను పరిశీలించారు. ఇక్కడ అడ్డదారుల్లో వెళ్లేదళారుల మీద సెక్యూరిటి,హోంగార్డులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు.సామాన్యభక్తులకు ఎలాంటి అసౌకర్యంకల్గకుండా ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.క్యూలైన్లను క్రమబద్దీకరించాలని సూచించారు.భక్తులకు అడ్డంగా వచ్చే దళారుల ఆట కట్టించాలని సిబ్బందికి సూచించారు. దళారుల పట్ల కఠినంగావ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా స్వామి అమ్మవార్ల గర్భగుడి వద్ద ప్రతి సామాన్య భక్తుడు దర్శనం చేసుకునేటట్లు సిబ్బంది చూడాలని చైర్మెన్ సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సిహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్ కుటుంబసభ్యులతో విచ్చేసారు. వారికి దక్షిణగోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించుటకు ఆదేశించారు. వారితో పాటుతిరుపతి 2వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వై.వీరరాజు,సీనియర్ సివిల్‌జడ్జి కోటేశ్వరరావుజడ్జిలు బి.బేబీరాణి,కృష్ణప్రియ తదితరులు ఉన్నారు. వారికి ఎఇఓ సతీష్‌మాలిక్ టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,పర్యవేక్షించగా శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ అంజూ యాదవ్ పర్యవేక్షించారు.



## గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారించిన జమ్మలమడుగు కోర్టు

### - ముగ్గురు వాంగ్మూలాలను నమోదు చేసిన న్యాయమూర్తి

**కడప క్రైం, మార్చి 25, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో 3వ నిందితుడిగా ఉన్న గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతి, ఆయన తల్లి సూరమ్మ, సోదరుడు జగదీష్‌రెడ్డిలు శనివారం జమ్మలడుగు కోర్టులో హాజరయ్యారు. ఉమామహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతిరెడ్డిని ఇటీవల కాలంలో పులివెందులకు చెందిన కొమ్మ పరమేశ్వర్‌రెడ్డి, కొమ్మ సునీల్‌కుమార్‌రెడ్డిలు ఆమె వద్దకు వచ్చి ఆమెను బెదిరించడంతో పాటు నీ భర్తను వివేకాను చంపినట్లే చంపుతామని భయబ్రాంతులకు గురి చేయడంతో వారిరువురిని పులివెందుల పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం పరమేశ్వర్‌రెడ్డి, సునీల్‌రెడ్డిలు జైలులో రిమాండ్ ఖైధీలుగా ఉన్నారు. అయితే శనివారం ఉమా మహేశ్వర్‌రెడ్డి భార్య స్వాతి, ఆయన తల్లి కాంతమ్మ, సోదరుడు జగదీష్‌రెడ్డిలు జమ్మలమడుగు కోర్టులో విచారణకు హాజరయ్యారు. జడ్జీ ముగ్గరిని విచారించి 164 సీఆర్‌పీసీ కింద వారి వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే జడ్జి ఎదుట హాజరైన వీరిని విచారణ ముగిసిన తరువాత పోలీసులు ప్రత్యేక బందోబస్తుతో పులివెందులకు తతీసుకెళ్లారు. వివేకా హత్య కేసులో గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి 3వ నిందితునిగా సీబీఐ తన దర్యాప్తులో రుజువైందని ఏడాది క్రితం సీబీఐ అరెస్టు చేసింది. ప్రస్తుతం ఉమామహేశ్వర్‌రెడ్డి జైలులో రిమాండ్‌లో ఉన్నారు. తనకు బెయిల్ ఇవ్వాలని ఉమామహేశ్వర్‌రెడ్డి కడప జిల్లా కోర్టుతో పాటు ఏపీ తెలంగాణ హైకోర్టులో బెయిల్ పిటీషన్ దాఖలు చేసినప్పటికీ బెయిల్ ఇవ్వడానికి కోర్టు తిరస్కరించింది. ఉమామహేశ్వర్‌రెడ్డి బెయిల్ పిటీషన్ దాఖలు చేసిన సమయంలో వివేకా భార్య సౌభాగ్యమ్మ అతనికి బెయిల్ ఇవ్వరాదని ఇస్తే కేసులో సాక్షులను బెదిరించి తారుమారు చేసే అవకాశం ఉందని ఆమె తన తరుపు న్యాయవాది ద్వారా పిటీషన్ దాఖలు చేసింది.
అప్పట్లో గజ్జల ఉమామహేశ్వర్‌రెడ్డి వేసిన బెయిల్ పిటీషన్‌ను కోర్టు వేసింది. తాజాగా ఉమా మహేశ్వర్‌రెడ్డి భార్యను బెదిరించిన పరమేశ్వర్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డిలు ముదా ్దయిలుగా ఉన్న నేపథ్యంలో అతని కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని జడ్జీ నమోదు చేయడం గమనార్హం.

## రేపు రూ.300 దర్శనటిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల

### - ఏప్రిల్ నెలకోటాకు డిమాండ్

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా ప్రతినెలా దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో టిక్కెట్లు, టోకెన్‌లను విడుదల చేస్తోంది. అయితే రానున్న ఏప్రిల్,మే,జూన్‌నెలలకు సంబంధించి కొంత ప్రత్యేకత ఉంది. దేశవ్యాప్తంగా వేసవిసెలవులు మొదలుకానుండటం, పది,ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ముగిసి ఫలితాలు వెలువడటం వంటివాటితో సెలవుల్లో ఏడుకొండల వెంకన్న దర్శనాలకు భారీగా భక్తులు తిరుమలకు చేరుకోవడం పరిపాటి. అనాదిగా వస్తున్న ఈ రద్దీని తట్టుకునేలా టిటిడి అధికారులు కూడా ముందుగానే ఊహించి తగిన ఏర్పాట్లు చేస్తుంటారు. ఇప్పుడు రానున్న ఏప్రిల్‌నెలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటాను 27వతేదీ (రేపు)సోమవారం ఉదయం 11గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. రోజుకు 25వేల టిక్కెట్లు లెక్కన 30రోజులకు ఈ టిక్కెట్లు కోటాను జారీచేయనున్నారు. ఈ దర్శన టిక్కెట్లు అందుకోవడానికి దేశవిదేశాల్లోని భక్తులు ఎదురుచూస్తున్నారు. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు విడుదల చేస్తోంది. రానున్న ఏప్రిల్ నెలకు సంబంధించి భక్తులకు ఈ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతుంది. భక్తులు ీ ుతిరుపతి బాలాజీ.ఏపి.జివోవి,ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. టిక్కెట్లు అందుకున్న భక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుంటే సాఫీగా, సంతృప్తిగా నాలుగుగంటల్లో ఇష్టదైవాన్ని దర్శించుకునే వీలు కలుగుతుంది.



## ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### -కేంద్రసహాయమంత్రి డాక్టర్ మురుగన్

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయమంత్రి డాక్టర్ మురుగన్ తెలిపారు. కుటుంబసమేతంగా శనివారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఆలయం వద్దకు రాగానే టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు.రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు.

## వెంకన్న సేవలో అల్లుఅర్జున్ సతీమణి స్నేహారెడ్డి



**తిరుమల,మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం సినీనటుడు అల్లుఅర్జున్ సతీమణి స్నేహారెడ్డి శ్రీవారిని దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.స్వామివారి తీర్థ ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు. ఆలయం వెలుపల ఆమెను చూసేందుకు అభిమానులు ఆసక్తిచూపారు.

## ఇంటర్ పరీక్షల్లో ముగ్గురు డిబార్

**రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త:** శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో స్లిప్పులుతో ఉన్న ముగ్గరు విద్యార్థులను స్పెషల్ స్కాడ్, ఫ్లయింగ్ స్కాడ్ యంఇఒ కె,.తాతబ్బాయిదొర పట్టుకుని డిబార్ చేసినట్లు చీఫ్ సూపరిండెంట్ ఆర్ విజయ్ మోహన్‌రావు తెలిపారు. జనరల్, ఒకేషనల్ కలిపి 350 మంది విద్యార్థులకు 13 మంది గైర్హాజరయ్యారని అన్నారు.

## ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### - రాష్ట్ర సహాయక కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు


జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్న వెంకటేశ్వరరావు,తదితరులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 25 ప్రభాతవార్త:** భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) జాతీయ మహాసభలు ఏప్రిల్ 16,17,18 తేదీలలో తిరుపతిలో జరగనున్నాయని, కార్మికులు,విద్యార్థులు,మహిళలు,ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయక కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ-షాల ప్రభుత్వంలో కార్మిక వర్గంలో తీవ్రమైన దాడులు జరుగుతున్నాయని,ముఖ్యంగా మహిళా కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని మండిపడ్డారు.దీనిని అరికట్టడానికి బదులు కార్మిక వ్యతిరేక,పారిశ్రామిక వేత్తల,కార్పొరేట్ కంపెనీల అనుకూల చట్టాలను చేస్తూ,నిరంకుశ విధానాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు.అలాగే ఆంధ్రప్రదేశ్ లోనూ ప్రభుత్వ విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్రమైన ఆటుపోట్లకు గురవుతోందని వాపోయారు.పెరుగుతున్న నిత్యవసర ధరలతో పెరగని వేతనాలు,సకాలంలో అందని జీతాలతో ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు అవస్థల పాలవుతున్నారని అన్నారు.

# దేవస్థానంకు 80 శాతం టోల్‌గేట్ నిధులు

## - 8 వేల మందికి నిత్యాన్నదానం పెంపు - వేసవిలో భక్తులకు మజ్జిగ పంపిణీ - పాలకమండలి తీర్మానం

**కాణిపాకం, మార్చి 25 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు కాణిపాకం గ్రామ పంచాయతీకి సంభందించి టోల్‌గేట్ నిధుల్లో 80 శాతం కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని పాలకమండలి తీర్మానించినట్లు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. శనివారం పాలకమండలి ఛైర్మన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి సంభందించి పలు అంశాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. గతంలో గ్రామ పంచాయతీ టోల్‌గేట్‌కు సంభందించి దేవస్థానంకు 40 శాతం గ్రామ పంచాయతీకి 60 శాతం నిధులు అందుతుండేవని తెలిపారు. అయితే గ్రామ పంచాయతీకి సంభందించి పార్కింగ్ స్థలం, వాహనాలు రాకపోకలు సాగించే 100 అడుగుల రోడ్డు దేవస్థానం పరిధిలో వుండడంతో పాటు పార్కింగ్ స్థలంలో పారిశుద్య నిర్వహణకు పెద్దఎత్తున దేవస్థానం నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కావున గ్రామ పంచాయతీ నిర్వహించే టోల్ గేట్ నిధులలో దేవస్థానంకు 80 శాతం కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని పాలకమండలి తీర్మానించినట్లు తెలిపారు. ఈమేరకు ఉన్నతాధికారులతో చర్చించి వచ్చేనెల నుండి ఈపద్దతి అమలయ్యేలా చూడాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. అలాగే మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కూడా పాలకమండలిలో తీరా ్మనించినట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు.అలాగే ప్రస్తుతం దేవస్థానం అన్నదాన భవన్‌లో ప్రతి రోజూ సుమారు రెండున్నర వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు. అయితే దేవస్థానం సామూహిక కళ్యాణ మండపంలో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి మేనెల 1 నుండి 8 వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత వేసవి దృష్ట్యా భక్తులకు ఏప్రిల్ 1 నుండి భక్తులకు మజ్జిగ, త్రాగునీరును పంపిణీ చేయాలని తీర్మానించినట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. అలాగే భక్తులకు అందించే ఉచిత ప్రసాదాలను పంపిణీని పెంచుతున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు,సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు ఉచిత ప్రసాదాలను అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దేవస్థానంలో వివిధ విభాగాల్లో మంజూరైన పోస్టులను ఇప్పటి వరకు భర్తీ చేయకపోవడంతో ఆలయంలో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో మంజూరైన పోస్టుల్లో సిబ్బందిని వెంటనే భర్తీ చేసేందుకు కమీషనర్‌ను కోరనున్నట్లు తెలిపారు. దీనితో పాటు ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరిగిన వివిధ టెండర్లును పాలకమండలి అమోదం తెలిపినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు నరసింహులు శెట్టి, మారుతీశ్వరరావు, ప్రతిమ, రామసుబ్బమ్మ, సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి,హేమమాలిని, ఎస్వీ.కృష్ణారెడ్డి,,సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, ఎక్స్ అఫిసియో సభ్యుడు సోమశేఖర్ గురుకుల్ ,అర్చకులు వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.


ఆలయ పాలకమండలి సమావేశంలో ప్రసంగిస్తున్న ఆలయ ఛైర్మన్, ఈఓలు

ఆంధ్రరాష్ట్ర ప్రజల కలల సాకారం.. పోలవరం ప్రాజెక్టు... కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేస్తూ ఏలూరుజిల్లా, పోలవరం సమీపంలో నిర్మాణంలో ఉన్న బహుళార్థ సాధక నీటిపారుదల పథకం. విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈపథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిన విషయం విదితమే. అయితే నేటికీ



కూడ ఈ ప్రాజెక్టు కలసాకారం కాలేదంటే.. పోలవరం విషయంలో ఎక్కడ దోషం ఉంది. ఎక్కడ పాపం ఉంది అన్నది ఎవరికీ అర్థంకావటం లేదు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తున్నారని చాలా కాలంగా ప్రచారం సాగుతోంది. ఎత్తు తగ్గిస్తే పోలవరం బహుళార్ధ సాధక ప్రాజెక్టు కానేకాదు. అదే సమయంలో దీనిపై ఆంధ్రప్రదేశ్ పెట్టుకున్న ఆశలు నెరవేరవు. అస్సలు పోలవరం జీవనాడి కూడ కాదు.

# పోలవరం..'ఎత్తులు..పైఎత్తులు'

**కంచి సురేష్ బాబు**

పోలవరం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ జీవనాధారంగా ప్రజలు కలలు కంటున్నారు.. సర్ అర్ధర్ కాటన్ భారతదేశపు నదుల అనుసంధానం గురించి ప్రాథమిక సూచనలు చేసినప్పటికీ, 1930-40 కాలం వరకు పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు.. 1941లో మద్రాసు రాష్ట్ర ప్రధానఇంజనీరు, దివాన్ బహుద్దూర్ ఎల్.వెంకటకృష్ణ అయ్యర్, గోదావరి నదిపై పోలవరం వద్ద జలాశయాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు.. 1946-47లో ప్రఖ్యాత ఇంజనీర్ కెఎల్‌రావు ఇచ్చిన నివేదిక భద్రాద్రి రాముని పేరునే రామపాద సాగరం'గా పిలవబడ్డ ప్రాజెక్టు ఇది..

**ప్రాజెక్టు వివరాలు:** 130.0 మీటర్ల గరిష్ట ఎత్తు ఉన్న ఆనకట్ట, ఎడమవైపు విశాఖపట్నం ఓడరేవు వరకు 209 కిమీ. పొడవైన కాలువ, కుడివైపు కృష్ణానది వరకు 200 కి.మీ పొడవైన కాలువ... అటుపైన గుండ్లకమ్మ నది వరకు మరో 143 కి.మ పొడవైన కాలువ. 150 మెగావాట్ల సామర్ధ్యం కలిగిన విద్యుదుత్పత్తి కేంద్రం..

అప్పట్లో రామపాద సాగర్‌గా పిలవబడ్డ ఈ పథకాన్ని ప్రస్తుతం పోలవరం సాగునీటి ప్రాజెక్టు అనే పేరుతో వ్యవహరిస్తున్నారు. పోలవరం జలాశయం,, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు చత్తీస్‌గఢ్, ఒరిస్సాలోకి కూడ విస్తరించి ఉంది.. ఈ పథకం పూర్తయిన తర్వాత విశాఖపట్నం, ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాల సాగునీటి అవసరాలే కాక , విశాఖ మహానగరం మంచినీటి అవసరాలు , విశాఖపట్నం చుట్టు పక్కలనున్న తీరప్రాంత పరిశ్రమల పారిశ్రామిక అవసరాలు తీరుస్తుందని అంచనా.. అంతేకాకుండా విద్యుత్ ఉత్పాదన, జలరవాణాలోని ఇబ్బందులను అధిగమించటానికి, చేపల పెంపకానికి దోహదపడనుంది.. ఈ పథకంలో భాగంగా 80 టిఎంసిల గోదావరి నీటిని కృష్ణానదిలోకి మళ్లిస్తారు.. మిగులు జలాలు అధికరంగా ఉన్న నదుల నుంచి నీటికొరత ఉండే నదులకు నీటిని మళ్లించే బృహత్ పథకరో గంగా-కావేరి నదుల అనుసంధానం'లో పోలవరం ఒక భాగమైంది.. ఇక్కడ గోదావరి మిగులు జలాల ఉన్న నది.. కృష్ణానది నీటి కొరత ఉన్న నది.. పశ్చిమ గోదావరి జిల్లాలోని రామాలపేట గ్రామం వద్ద (రాజమండ్రి-కొవ్వూరు రోడ్డు నుంచి 34కి.మీ,దూరం. ధవళేశ్వరంలోని కాటన్ ఆనకట్టకి 42 కి.మీ ఎగువన) నిర్మిస్తున్న ఈ పథకం అంచనాలు విలువ గడచిన లెక్కల ప్రకారం 16,716కోట్లుగా ఉంది.

**నేపథ్యం ఇలా:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయాధారితమైంది.. భారతదేశంలోని సగటు సాగుభూమి 22 శాతంగా ఉంది.. ఉత్తరప్రదేశ్ సాగుభూమి 22శాతంగా ఉంది.. కాగా పంజాబ్ సాగుభూమి 35శాతంతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్



సాగుభూమి 14శాతం మాత్రమే.. చాలా తక్కువ కాలువల ద్వారా నీటి లభ్యత ఉన్న కృష్ణా-గోదావరి డెల్టాల్లోని 22 లక్షల ఎకరాల్లోనూ ,నాగార్జునసాగర్ ద్వారా నీటిలభ్యత ఉన్న నల్లగొండ, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని 20 లక్షల ఎకరాల్లోనే సాగుజరుగుతోంది.గోదావరికి ఎడమవైపు ఉన్న తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలోని మెట్ట ప్రాంతాలు, కుడివైపున్న పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు గోదావరి తప్ప మరో నమ్మకమైన నీటివనరు లేదు.. కాగా వర్షాలు సరిగా కురవని సమయాల్లో కరువుకి గురవుతూ ఉండటం మనం గమనించిందే.. ఈ ప్రాంతాల్లో ప్రవహించే ఏరులు, నదులు పూర్తిగా వర్షాధారాలు అయినందున ఆధారపడిదగినవి కావు. అందువల్ల ఈ ప్రాంతాల్లో సాగుని ఆధారపడదగిన నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించటం ద్వారా పరిరక్షించాల్సి ఉంది.. అది పోలవరం వలన మాత్రమే ఈ అనిశ్చిత పరిస్థితులు, ఈ ప్రాంతాల వెనుకబాటుతనాన్ని పోగొట్టగలదు..

**ఎత్తిపోతల పథకాలు:** పోలవరం పూర్తికావటానికి చాలా కాలం పట్టనుంది.. అందుకే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో పట్టిసీమ, పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకాలను చేపట్టింది..పట్టిసీమ ఎత్తిపోతల పథకం,పోలవరం మండలంలోని పట్టిసీమ వద్ద పోలవరం కుడికాలువకు నీరు తరలించటానికి నిర్మించారు. 2015లో దీని నిర్మాణం రూ.1299 కోట్లు ఖర్చుతో పూర్తయింది.. రూ.1,638 కోట్ల అంచనా వ్యయంతో పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకం 2017 ఆగస్టులో తొలివిడత పూర్త యింది.. దీన్ని ద్వారా ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను ఏలేరు జలాశయానికి తరలించనున్నారు.

**జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు :** పోలవరం ప్రాజెక్టును 2014లోనే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. 2017 జనవరినాటికి పోల వరంపై రూ.8,898 కోట్లు ఖర్చుపెట్టారు. జాతీయప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత 2014 నుంచి 2017 వరకు ఖర్చుపెట్టిన నిధులు రూ.3,349.70కోట్లుగా లెక్కలు చెబుతున్నాయి.. కాగా 2014 మార్చి నుంచి 2017 జనవరి నాటికి పోలవరం అథారిటీ ద్వారా కేంద్రం ఇచ్చిన నిధులు పరిశీలిస్తే రూ, 2,918.54 కోట్లుగా ఉంది.. పోలవరం నిర్మాణానికి అయ్యే నిధులను నాబార్డు కేంద్రానికి రుణంగా ఇవ్వనుంది.. కాగా వీటిని పోలవరం ప్రాజెక్టు అథారిటీ ద్వారానే ఖర్చుచేస్తున్నారు. 2014 జనవరి 1 నాటి అంచనాల ప్రకారమే ప్రాజెక్టు వ్యయాన్ని పూర్తిగా భరిస్తామని కేంద్రం ప్రకటించింది.. అయితే ఈ అంచనాల కంటే అదనంగా ఖర్చు అయితే దాన్ని రాష్ట్రమే భరించాల్సి ఉందనే సంగతి తెలిసిందే.

**ఇపుడేం జరుగుతుందంటే..?:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.. పోలవరం ప్రాజెక్టు నీటినిల్వపై లోక్‌సభలో జలశక్తి శాఖ ఆశ్చర్యకరమైన సమాధానం ఇచ్చింది.. పోలవరం ఎత్తు ప్రస్తుతానికి 41.14 మీటర్లకే పరిమితం అని తేల్చింది.. తొలి దశలో 41.15 మీటర్ల మేరకు పోలవరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయనున్నట్టు పేర్కొంది.. కాగా తొలిదశ సహాయ, పునరావాసం అంతవరకే అని జలశక్తి శాఖ తేల్చిచెప్పేసింది.. ఇదిలా ఉండగా తాజా పార్లమెంట్ సమావేశాల్లో వైకాపా ఎంపి సత్యవతి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయమంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ లిఖితపూర్వక సమాచారంతో వివరాలు వెల్లడిం చారు..తొలిదశ సహాయ, పునరావాసం 2023 మార్చినాటికే పూర్తికావాల్సి ఉందని పేర్కొన్నారు..

**ప్రాజెక్టు నిర్మాణం మరింత ఆలస్యంపై కేంద్రం కీలక ప్రకటన**

తొలిదశలో 20,946 నిర్వాసిత కుటుంబాలకే సహాయ, పున రావాసం ఖారారైనట్టు వెల్లడించింది.. ఇప్పటి వరకు కేవలం 11,677 నిర్వాసిత కుటుంబాలకే సహాయ, పునరావాసం కల్పించినట్టు పేర్కొంది. సహాయ, పునరా వాసం మార్చి నాటికే పూర్తికావాల్సి ఉన్నా అందులో కూడ జాప్యం జరినట్టు తెల్చిచెప్పింది.

**ప్రస్తుతానికి 41.15మీటర్ల ఎత్తుకే పరిమితి: ఏపి సిఎం జగన్ :** పోలవరం విషయానికొస్తే ప్రస్తుతం దాని ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం చేసినట్టు ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో పేర్కొ న్నారు.. ఇది తొలిదశ మాత్రమే అని స్పష్టం చేశారు. ఇక పోలవ రం పూర్తిగా 45.7 మీటర్ల వెడల్పు వరకూ కడతామని సిఎం జగన్ పేర్కొన్నారు.. ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని అన్నారు. పోలవరంలో ప్రవహించే ప్రతినీటిబొట్టు వైఎస్సార్ పేరుతోనే ఉంటుందని ఆయన కష్టం ఆయన కలల ఫలితమే పోలవరం ప్రాజెక్టు అంటూ సిఎంజగన్ పేర్కొన్నారు. పోలవరం విషయంలో చంద్రబాబు అబద్ధాలు తప్పా చేసిందేమీ లేదని ఏపి సిఎం జగన్ దుయ్యబట్టారు..

**తెలుగుదేశం సహా విపక్షాల ధ్వజం:** ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్టు విషయంలో ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు అంటే కేంద్రం నిధులు ఇస్తే తప్ప కుదిరేది కాదు.. ఏపి సర్కార్ అది పెట్టుకోవటం అసాధ్యం,,, పోలవరం పునరావాసం ఖర్చుని తగ్గించుకోవాలంటే ఎత్తుని తగ్గించటమే మార్గం అని భావిస్తే,, మాత్రం 41.14 మీటర్ల వద్దనే ఈ ప్రాజెక్టు ఆగిపోతుంది.. దీని మీదనే తెలుగుదేశం సహా విపక్షాలు అంతా ధ్వజమెత్తుతున్నాయి. చూడబోతే ఏపి అసెంబ్లీలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిందీ,, కేంద్రం చెప్పింది ఒక్కటిలాగే అన్పిస్తోంది. నిత్యం ఇది తొలి దశ మాత్రమే అంటున్నారు.. కానీ మలిదశ ఉంటే అది 45.7 మీటర్ల ఎత్తు రియల్ డిజైన్ ప్రకారం పూర్తిచేస్తేనే పోలవరంకు సార్ధకత ఉంటుందని అంటున్నారు. ఏదెలా ఉన్నా పోలవరంచుట్టూ ఎత్తులు పైఎత్తులు అల్లుకుపోతున్నాయి. అంతిమంగా ఇం దులో నిజమెంతో జరిగేది అనే ప్రశ్న తల్లెత్తుతోంది..అసలు పోలవరం ఎత్తు విషయంలో ఎత్తులు, పల్లాలు, వ్యూహాలు ఎవరిని అన్నది తెలియాలంటే కొన్నాళ్లు వేచిచూడాల్సిందే మరి. ●

# చిక్కడు.. దొరకడు!

ఓ చిత్రమైన

పంజాబ్

**ఎ.వి.వి ప్రసాద్**

దేశంలోని పోలీసులను, నిఘా విభాగం అధికారులను నిద్రపోనివ్వకుండా ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్న వ్యక్తి ఇప్పుడు ఒకడున్నాడు. మూడు పదుల వయసు దాటకుండానే అనేక రాష్ట్రాల అధికార యంత్రాంగాన్ని ముప్పుతిప్పలు పెడుతున్నాడు. వారం రోజులుగా అతడొక సంచలన వార్త. సిక్కులను సార్వభౌమాధికార దేశం కావాలన్న ఖలిస్థానీ జెండాను చేతపట్టుకొని, ఆ ముసుగులో ప్రజలను భయభ్రాంతులను చేస్తూ 'ఉగ్రముద్ర' వేయించుకున్నాడు. నెల రోజుల క్రితం అమృత్‌సర్‌లో ఓ పోలీసు స్టేషన్‌పై అతడి బృందం దాడి చేసినప్పటి నుంచి వార్తల్లోకి ఎక్కువగా వస్తున్నాడు. అతడి కోసం గాలింపు కూడా ఉధృతమైంది. చిక్కినట్లే చిక్కి తప్పించుకొంటున్నాడు. అతడు చేసిన హెచ్చరికలు అందరిలో గుబులు పుట్టిస్తున్నాయి.ఏక్షణాన ఎక్కడ, ఎవరిపై దాడులు జరుపుతాడో అనేభయం అందరిలో పెరిగిపోతోంది. ముఖ్యంగా రాజకీయ నాయకులు గుండెలు భద్రంగా పట్టుకొని తిరుగుతున్నారు. ఒకవర్గం రాజకీయ నాయకులు, అధికారులు అతడి పేరు చెప్తేనే హడలిపోతున్నారు. అతడే అమృత్‌పాల్ సింగ్. ఇప్పుడు పంజాబ్‌లో మళ్లీ పెరుగుతున్న వేర్పాటువాదానికి అతడే కేంద్రబిందువు. 'వారిస్ దే పంజాబీ' (పంజాబ్ వారసులం) అనే వేర్పాటువాద సంస్థను స్థాపించి, ఆ సంస్థ మాటున ప్రత్యేక వాదంతో అమృత్‌పాల్ గత కొంతకాలంగా చెలరేగుతున్నాడు.అతడి పేరు,అతడి కదలికలు,అతడి వ్యవహారాన్ని బట్టి పంజాబీగానే అనుకోవాలి. కానీ అతడి మూలాలు పాకిస్థాన్‌లో ఉన్నాయని కూడా వినిపిస్తోంది. నటుడు, ఖలిస్థాన్ ఉద్యమానికి బహిరంగ మద్దతు ప్రకటించిన సందీప్‌సింగ్ సిద్ధూ స్థాపించిన 'వారిస్ పంజాబ్ దే'కు ప్రస్తుతం అమృత్‌పాల్ నాయకత్వం వహిస్తున్నాడు. అచ్చం భింద్రన్‌వాలే తరహాలో వేషం వేసుకొని 40యేళ్ల క్రితం నాటి వేర్పాటు వాదాన్ని మళ్లీ రగిలిస్తూ ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తున్నాడు. పాకిస్థాన్ ఐఎస్ఐ నుంచి, కొన్ని పాశ్చాత్య దేశాల్లోని ఉగ్రసంస్థల నుంచికూడా అతడికి మద్దతు లభిస్తున్నట్లుగా తెలుస్తోంది. దుబాయ్‌లోని తమ బంధువుల ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో చాలా కాలం ట్రక్కు డ్రైవర్‌గా పనిచేసిన అమృత్‌పాల్ హఠాత్తుగా ఉగ్రరూపం దాల్చడమే అందరిని ఆశ్చర్యపరుస్తోంది. అక్కడి నుండి భారత్‌కు తిరిగిరాగానే ఖలిస్థాన్ ఉగ్రవాదిగా మారిపోయాడు. పోలీసు స్టేషన్లపై దాడులు జరుపుతూ తుపాకులు, తూటాలు పోగుచేసి ఓ పెద్ద మిత్రబృందాన్ని తయారు చేసుకొని వారి సాయంతో చెలరేగిపోతున్నట్లుగా చెబుతున్నారు.1984లోఅమృత్ సర్ స్వర్ణాలయంలో జరిగిన ఆపరేషన్ బ్లూస్టార్ అందరికి గుర్తుండే ఉంటుంది. ఖలిస్థానీఉగ్రనేత భింద్రన్‌వాలేను అక్కడే హతమార్చారు.ఆతర్వాత నాటి ప్రధాని ఇందిర, పంజాబ్ సిఎంబియాంత్ సింగ్‌లకు ఎటువంటి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడిందో,ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు కూడా అదే గతిపడుతుందంటూ అమృత్‌పాల్ ఇటీవల ఒకహెచ్చరిక చేయడంతో అధికారయంత్రాంగ మంతా అప్రమత్తమైంది. నిజంగానే అతడినుంచి ఏదో ప్రమాదం ముంచుకురావచ్చని మొత్తం నిఘా విభాగాన్నం తటిని గాలింపులోకి దించారు. గతవారం పంజాబ్‌లో అతడు దొరికినట్లేదొరికి తప్పించుకొనడంతో ఇప్పుడు మరింతగా అందరూ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పంజాబ్‌లో 80వేలమంది పోలీసులున్నా అమృత్ పాల్‌ను పట్టుకోలేకపోవడం నిఘావర్గాల వైఫల్యమేనని పంజాబ్,హర్యానా హైకోర్టు రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యలు కూడా ఆలోచింపతగినవే. ఎంతో పకడ్బందీగా ప్రణాళిక రూపొందించినా నిందితుడు తప్పించుకోవడంపై కోర్టుఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టువ్యాఖ్యల నేపథ్యంలో చూస్తే అతడు తప్పించుకొనడం వెనుక రాజకీయం ఉన్నదా? అనే అనుమానం కూడా కలుగుతుంది. ఎందుకంటే పోలీసులు లేదా నిఘా అధికారులు నిజంగా తలచుకొంటే భింద్రన్‌వాలే వంటి వారినే మట్టుపెట్టగలరు.అఫ్జల్‌గురు వంటివారినిసైతం పట్టుకోగలరు. కానీ వారి ప్రయత్నాలపై రాజకీయ నీడపడితే ఓ చిన్న దొంగకూడా వారికి దొరకకుండా తిరుగుతాడు. అంటే వారే చూసీచూడనట్టు వదిలేస్తారని అర్థం. అమృత్‌పాల్ ఏకోవ లోకి వస్తాడో తేలవలసిఉంది.ఆయుధాలతో ఉన్న పోలీసులు ఓ కత్తితప్ప ఇతర మారణాయుధాలు లేని అమృత్‌పాల్‌ను ఎలా పట్టుకోలేకపోయారనే ప్రశ్నకు సమాధానం లభించవలసిఉంది. నిందితుడు తప్పించుకోడానికి సహకరించిన ఓ నలుగురిని అరెస్టు చేయగలిగారట. ఇది మరింత చోద్యం.ఆ నలుగురు అమృత్‌పాల్‌కు సహకరించిన వారే అనడానికి ఏ ఆధారాల్లేవు.ఏవో కొన్ని అరెస్టులు జరపాలి గనుక జరిపినట్లు ఉందిగానీ పోలీసులు చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లుగా మాత్రం కనిపించదు.అతడు గత ఆదివారం కురుక్షేత్ర ప్రాంతంలో ఒక మహిళతో పాటు ఉన్నట్లుగా కనుగొన్నామని పోలీసులు అంటున్నారుగానీ ఎందుకు పట్టుకోలేకపోయారన్నది మాత్రం చెప్పడంలేదు. అతడికి చాలామంది మహిళలతో సంబంధాలున్నట్లుగా కూడా చెబుతున్నారు. వారందరు కూడా ఖలిస్థాన్ సానుభూతి పరులేకావచ్చు.ఆతర్వాత అతడు ఉత్తరాఖండ్‌లో కనిపించినట్లుగా వార్తలు వచ్చాయి. అక్కడ కనిపించాడు, ఇక్కడ కనిపించాడు అనేవారేగాని, అతడిని పట్టుకొన్నామని మాత్రం ఒక్కరూ చెప్పలేకపోతున్నారు. అమృత్‌పాల్ వార్తలు వెలువడుతున్నప్పటి నుంచి లండన్, మరికొన్ని చోట్ల కూడా ఖలిస్థాన్ మద్దతుదారుల ఆందోళనలు పెరిగిపోయాయి. ఇది పంజాబ్ విషయమనుకొని వదిలేయకుండా అన్ని రాష్ట్రాల నిఘా విభాగాలు, పోలీసులు పకడ్బందీగా వలపన్నితేనే అతడు దొరుకుతాడు. అతడిని పట్టుకొనడంలో ఆలస్యం చేస్తే అది చాలా ప్రమాదకరమనే చెప్పాలి. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అతడికి మద్దతుదారులు ఏర్పడుతున్నారు. ప్రభుత్వాలు మెలకువతో వ్యవహరించాల్సి ఉంది. ●



అమృత్‌పాల్ సింగ్

# ఆమె అక్రమాస్తులు వేలకోట్లు!

ఓ నియంత

ఉజ్బెకిస్థాన్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో ఈమె పేరు ఇపుడు ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారుతోంది. ఒక నియంత కూతురు అయిన ఆమె రెండువేల కోట్ల ఆస్తులను కూడబెట్టారంటే రాజకీయ అధిపతులతోపాటు ప్రపంచ దిగ్గజాలు సైతం నోరెళ్లబెడుతున్నారు. రష్యా కూటమి విచ్ఛిన్నం తర్వాత స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన ఉజ్బెకిస్థాన్‌ను మూడుదశాబ్దాలపాటు పాలించిన ఇస్లామ్ కరిమోవ్ కుమార్తె గురించే ఈ ఆసక్తికరమైన చర్చ అంతా. ఇస్లామ్‌కరిమోవ్ తన అధికార పరిరక్షణ కోసం అత్యంత నియంతృత్వ పోకడలను అనుసరించారని ఉజ్బెక్ ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటారు. 1989 నుంచి 2016 వరకూ ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడుగా ఉన్న ఇస్లామ్‌కరిమోవ్ తన పాలనలో పాత రష్యా విధా నాలంటే పడిచచ్చేవారని వినికిడి. అంతేకాకుండా కెజిబి తరహాలోనే ఆయన ఇంటెలిజెన్స్ వ్యవస్థను కూడా నడిపారు. వేలాదిగా రాజకీయ ప్రత్యర్థులను జైళ్లపాలు చేసారు. తనపై విమర్శ అనేది కనపడకుండా మీడియాను సైతం తన ఆధీనంలోకి తెచ్చుకున్న కరిమోవ్ ఆధునిక నియంతగానే పేరుపడ్డారు. ఇపుడు ఆయన కుమార్తె గుల్నారా కరిమోవా పేరు ఎక్కడచూసినా ధ్వనిస్తోంది. పైగా లండన్‌నుంచి హాంకాంగ్ వరకూ రెండువేల కోట్లకు పైగా ఆస్తులను అక్రమ మార్గాల్లో కూడబెట్టిందని లంచం అవినీతితో కూడబెట్టిన సొమ్ముతో ఇల్లు, ఒక ప్రైవేటు జెట్ కూడా కొనుగోలు చేసిందని ఫ్రీడమ్‌ఫర్ యూరేసియా అధ్యయన నివేదిక వెలువరించింది. వాస్తవానికి ఇస్లామ్ కరిమోవా అధ్యక్షుడుగా ఉన్నపుడు గుల్నారా ఒక జ్యూయెలరీ కంపెనీని నడిపింది. స్పెయిన్ అంబాసిడర్‌గా కూడా పనిచేసి గూగూషా అనే పాప్ విడియోల్లో సింగర్‌గా కూడా పనిచేసింది. 2014నుంచి ఆమె బాహ్యాప్రపంచంలో కనిపించలేదు. ఆమె తండ్రి అధికారంలో ఉన్నపుడే అవినీతి ఆరోపణలపై నిర్బంధం కూడా చవి చూసింది. గృహనిర్బంధం నిబంధనలు ఉల్లంఘించిం దని గుల్నారాను జైలుకు పంపించారు. తదనంతరం ఆమె పై జరిపిన దర్యాప్తుల్లో భారీ సంపద విలువలు వెలుగులోకి వచ్చాయి. రష్యా, బ్రిటన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో పాటు 12 దేశాల్లో బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 8241 కోట్లకుపైగా ఆస్తులు కొల్లగొట్టినవారిలో గుల్నారా కూడా పాలు పంచుకున్నట్లు యూరేసియా నివేదికలు చెపుతున్నాయి. అవినీతి ఆస్తుల్లో కొంతమేర అమ్మేసిన కరిమోవా ఇప్పటికీ యుకె, స్విట్జర్లాండ్, దుబాయ్, హాంకాంగ్ వంటి దేశాల్లో ఈ నిధులతోనే 14కిపైగా ఆస్తులు కొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్క లండన్‌లోనే 501 కోట్ల విలువైన ఆస్తులు ఆమె కూడబెట్టింది. బల్‌గ్రేవియా, మైఫెయిర్ వంటి ప్రాంతాల్లోని ఆస్తులకు సమస్యలు వస్తాయని తెలిసి ముందే అమ్మేసుకుంది. ఆతర్వాతనే సీరియస్‌ఫ్రాడ్ అధికారులు కొన్ని ఆస్తులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా కరిమోవా ప్రియుడు రుస్తుమ్ మదుమరోవ్ పేరిట ఒక జెట్‌ను కూడా కొనుగోలు చేసిందని సమాచారం. అక్రమాస్తులు కొనుగోలు కోసం కరిమోవా ప్రమాదకరమైన వ్యూహాలను కూడా అనుసరించినట్లు ఫ్రీడమ్‌ఫర్ యూరేసియా సంస్థ ఉటంకించింది. 2017 వరకూ ఆమెపై ఎలాంటి దర్యాప్తులు లేకపోయినా కొన్ని దేశాలు మాత్రం కరిమోవా బ్యాంకు ఖాతాలు, ఆస్తులను స్తంభింపచేసాయి. నియంతపాలనలో ఒక కుమార్తె ఈస్థాయిలో సంపాదించిందంటే ఇపుడు ఇంకెంత మేరకు ఆస్తులను కూడబెట్టిందన్నది ఇపుడు ఉజ్బెక్‌తోపాటు ఇతర దేశాల్లోను ఆసక్తిగా మారింది. గుల్నారా తన తండ్రి హయాంలో స్పెయిన్ రాయబారిగా పనిచేయడంతోపాటు ఐక్యరాజ్యసమితిలో ఉజ్బెకిస్థాన్ తరపున శాశ్వతరాయబారిగా కూడా పని చేసారు. తండ్రి హయాంలోనే ఆమె అత్యంత శక్తివంతమైన నేతగా ఎదిగింది. తన వాణిజ్యసామ్రాజ్యం విస్తరించడంతోపాటు కుటుంబ లావాదేవీల్లోను ఆమెదే పైచేయిగా సాగింది. అయితే 2013 నుంచి ఆమె తండ్రితో విభేదాలు తీవ్రస్థాయికి రావడంతో ఆమె క్రమేపీ పట్టుకోల్పోతూ వచ్చింది. 2014నుంచి ఉజ్బెక్ రాజధాని తాష్కెంట్‌లో గృహనిర్బంధంలో గడిపింది. మనీలాండరింగ్ పరంగా స్విస్ ప్రాసిక్యూషన్ కూడా ఆమెపై నడిచింది. కరిమోవాతో ఎలాంటి లావాదేవీలు జరపకూడదని అమెరికా ట్రెజరీ బ్యాన్ విధించింది. తర్వాత పదేళ్లపాటు జైలుశిక్ష పడితే ఆ తర్వాత ఐదేళ్ల గృహనిర్బంధంగా మారింది. అయితే నిబంధనలు ఉల్లంఘించిందని మరోసారి ఆమెను జైలుకు తరలించారు. అఫ్ఘానీ ఉజ్బెక్ సంతతికి చెందిన అమెరికా వానయపారి మన్సూర్ మఖ్సూదిని వివాహం చేసుకుంది. 2001తర్వాత మక్సూదితో వేరుపడిన గుల్నారా తాను సొంతంగానే తన సామ్రాజ్యాన్ని చూసుకోసాగింది. రానురానను దర్యాప్తులు ముమ్మరం అయి గృహనిర్బంధం నుంచి జైలుకు తరలినపుడే స్లోపాయిజన్ ఇచ్చి అంతం చేసారన్న ఆరోపణలు కూడా వెల్వుడ్డాయి. 2016 నవంబరు ఐదో తేదీ కరిమోవా విషప్రభావంతో చనిపోయినట్లు మధ్య ఆసియా న్యూస్‌పోర్టల్ సెంటర్‌వన్ ప్రకటించింది. అంతేకాకుండా ఆమెను తాష్కెంట్‌లోని ఒక మైనర్ సిమెటరీలో సమాధి చేసినట్లు కూడా ఉటంకించింది. ఆశ్చర్యం ఏమిటంటే ఆమె మరణవార్తను కుటుంబ సభ్యులు నిర్ధారించలేదు. అలాగని ఆమె ఎక్కడ ఉంటున్నదన్న ఆధారాలు వారు చెప్పలేకపోతున్నారు. ఏది ఏమైనా ఒక నియంత కుమార్తె తన సామ్రాజ్య విస్తరణను వందలకోట్ల డాలర్లతో విస్తరించిందంటే నియంతపోకడలున్న దేశాల్లో వారసులు ఇంకెంత విస్తరణ కాంక్షతో ఉన్నారో అన్న సందేహాలు మరింతగా వ్యక్తం అవుతున్నాయి. వేలకోట్లు ఆర్జించినా చివరకు ఎక్కడో అనామకంగా చరిత్ర పుటల్లో వీరు కలుస్తారనడానికి గుల్నారా కరిమోవా ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పవచ్చు. ●



గుల్నారా కరిమోవా

# నూతన విద్యావిధానంతో సమ్మిళిత విద్య సాధ్యమేనా?

**మల్లాడి శ్రీనగేష్**

కేంద్రప్రభుత్వం ఆమోదించిన నూతన విద్యావిధానం దేశంలో ప్రాథమిక విద్యాస్థాయి నుండి అనుసరించాల్సి న వివిధ వ్యూహాలు మొదలుకొనిఉన్నతస్థాయి విద్య, సాంకేతికత, వృత్తివిద్య, గ్రామీణ, పట్టణస్థాయి విధివిధానాలను మేళవించి 1986లో రూపొందించిన విద్యావిధానానికి ఒక కొత్తరూపు, ఒక ఒరవడిని దిద్దడానికి రచించబడింది. ఈ విద్యావిధానం నిజమైన స్ఫూర్తితో రూపుదాలిస్తే దేశంలో పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యాల సవాళ్లకు ఒక సమాధానమేకాక ఉన్నతవిద్యలో విద్యార్థులు సులభంగా తాము అనుకున్న విద్యాలక్ష్యాలను సాధించడానికి తద్వారా దేశం సమ్మిళిత విద్యాచట్రంలో వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల అందరికీ నాణ్యమైన, సమాన విద్యాసామర్థ్యాలు సమకూర్చడానికి సానుకూలత ఏర్పడుతుంది. అంతేకాక ప్రభుత్వం విద్యార్థి తన మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కలిగించడం అంటే విద్యార్థి ప్రాథమిక, ఉన్నత విద్యవరకు తాను మాతృభాషలో చదువుకొనే అవకాశం ఏర్పరచింది. ఆంగ్లం లేదా స్థానికభాషలోనే చదవాలనే నిబంధన లేకుండా ఆయా రాష్ట్రాల భాషా బోధనలో తన నిర్ణయం తీసుకోవచ్చు. ఈ ప్రతిపాదనలన్నీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి, బాలలకు చదువుతోపాటు మనోబలాన్ని అందించడానికి చక్కటి వెసులుబాటు కలిగిస్తుంది. దీనికి తోడు విద్యార్థికి పటిష్టమైన పునాది ఏర్పరచడానికి ప్రాథమిక స్థాయిలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రాథమికపాఠశాలల్లో 2026-27వ సంవత్సరానికి విద్యార్థి మూడవ తరగతికి చేరే నాటికి అవగాహనతో చదవడం,రాయడం, గణిత సామర్థ్యాలు సాధించడం తద్వారా ఎలిమెంటరీ స్థాయికి విద్యార్థి చేరేనాటికి ప్రతి విద్యార్థి తమ తరగతి స్థాయి విద్యాసామర్థ్యాలు సాధించడం, తదనుగుణంగా ఉపాధ్యాయులను అన్ని స్థాయిల్లోనూ తగిన నైపుణ్యాలతో సంసిద్ధం చేయడం సమ్మిళిత విద్యాలక్ష్య సాధనలో నూతన విద్యావిధాన ప్రధాన భూమికయని చెప్పవచ్చు. ఈ ప్రక్రియలో పాఠశాలలు,తమపాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి నేపథ్యాన్ని, పరిగణనలోకి తీసుకోవడం, అనువైన బోధనా వ్యూహాలను రచించుకోవడం, తరగతిని ఛైల్డ్ ఫ్రెండ్లీ తరహాగా తీర్చిదిద్దడం, భారంలేని విద్యను అందించడం ద్వారా జాతీయ విద్యా చట్రం (నేషనల్ కరికులం ఫ్రేంవర్క్) ప్రధాన సూత్రాన్ని కూడా బోధనా విధానంలో తు.చ తప్పక పాటించడమే ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు. ఈ కీలకాంశాలను పాఠశాల యాజమాన్యాలు గ్రహించాలని,అందుకు విద్యావ్యవస్థలో ఉన్నవివిధ విభాగాలు ఉమ్మడిగా అకడమిక్ అభ్యున్నతికి కృషి చేయాలని నూతన విద్యా విధానం సమ్మిళిత విద్యాసాధనకు ఈ విషయాలను ఓ ప్రధాన భూమికగా నిర్వచించింది. ఇక సమ్మిళిత విద్యా లక్ష్యాలను పరిశీలిస్తే పిల్లల సామర్థ్యాల, వారు నేర్చుకొనే నేపథ్యంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతిపాఠశాల యాజమాన్యం తప్పక పరిగణనలోకి తీసుకోవాలి.అనగా సమ్మిళిత విద్య అనగానే ఒక దివ్యంగులైన విద్యార్థులే కాకుండా పాఠశాలకు వచ్చే వివిధ ఆర్థిక,సాంఘిక, సామాజిక నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల అభ్యసనా ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను తద్వారా పాఠశాల లేదా ఉపాధ్యాయుడు అనుసరించాల్సి న వ్యూహాలను తప్పక పరిగణనలోనికి తీసుకోవాలి. తద్వారానే సమ్మిళిత విద్యాలక్ష్యాలను సాధించడం సాధ్యమవుతుంది. సమ్మిళిత విద్య అంటే సమాజంలో ఉండే పిల్లలందరినీ ఒకే గొడుగు కింద ఉన్న పాఠశాలలో చేర్చినాణ్యమైన, సమాన విద్యను అందించడం. పాఠశాలలో చేరిన విద్యార్థులందరికి సమాన స్థాయిలో అనగా కుల,వర్గ, మత, లింగ, భాష, ప్రాంతీయ, ధనిక, పేద, గ్రామ,పట్టణ, సామాజిక వ్యత్యాసం, దివ్యాంగులు లేదా ఎటువంటి సామాజికపరమైన వివక్ష లేకుండా అందరికి కావలసిన వసతులు, బోధనావ్యూహాలను రచించి సమాన విద్యనందించడమేనని అందరూ గ్రహించాలి. ఈ దిశగా అన్ని పాఠశాలలు, తగిన వ్యూహాలను రచించడం అందుకు ఉపాధ్యాయులను సుశిక్షితులుగా తీర్చిదిద్దడం పాఠశాల యాజమాన్య ప్రధాన పాత్రగా గ్రహించాలి. ఈ విషయాలను పరిగణనలోనికి తీసుకొని పరిశీలిస్తే ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం సుమారు 120 మిలియన్ల మందిపిల్లలు ప్రాథమిక పాఠశాలల్లో నమోదు కాలేదు. సుమారు 30 మిలియన్ల మంది విద్యార్థులు బడిబయట ఉన్నట్లు గణాం



కాలు తెలియపరుస్తున్నాయి. వీరిలో ఎక్కువ శాతంమంది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారు బాలికలు, దివ్యాంగ పిల్లలున్నారు. అనగా గ్రామీణ ప్రాంతాలలో వలస అధికంగా ఉన్న పట్టణీకరణలో పనికోసం తమ పిల్లలను చిన్న పిల్లలకు సంరక్షకులుగా వ్యవహరిస్తున్న పిల్లలు ఎక్కువ శాతం బడిబయట ఉన్నట్లు తెలుస్తున్నది. మరోకవైపు భాష, సంస్కృతి వివిధ నేపథ్యాల వలన అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారిని వయసు,తరగతి వారీ విద్యాసామర్థ్యాలవైపు నడిపించడం మరొకసవాలు. వాస్తవాలను పరిశీలిస్తే, పిల్లల అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించడానికి కావలసిన తరగతి వ్యూహాల రచన కొరవడడం, ప్రాథమిక పాఠశాలల్లో బహుళ తరగతి, పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో లేకపోవడం, పిల్లల హాజరు తగ్గుదల, విద్యార్థుల సామర్థ్యాలను బేరీజు మాటకన్నా సిలబస్ ఆధారిత బోధన, మంచి ప్రగతి కనబరిచే విద్యార్థులు నిర్లక్ష్యం చేయబడతారని సామర్థ్యాలల్లో వెనుకబడిన విద్యార్థుల ప్రగతి కోసం ప్రత్యేకదృష్టి సారించకపోవడం,అందుకు తగిన సమయం లేకపోవడం వంటి వివిధ కారణాలు చదువులో వెనుకబడిన విద్యార్థి తన వెనుకబాటుతనంతో పై తరగతులకు చేరే నాటికి ఫలితాలు సాధించలేక ఎంతో న్యూనతా భావాలకు గురికావడం జరుగుతోంది.తద్వారా పాఠశాలపట్ల నిర్లక్ష్యం,బడి మానేయడం వంటి అనేక సందర్భాలు తరచూ కనబడే వాస్తవాలే. వాస్తవానికి అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులు తరగతిలో తక్కువ మంది ఉన్నప్పటికీ వారిని అందరితోనూ సమానంగా అభ్యసనవైపు నడిపించడానికి పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు తమ బోధనా ప్రక్రియలో మెరుగైన వ్యూహాలను అలవరచుకోవాలి. ఈ మధ్యకాలంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం సేవ్ ద చిల్డ్రన్, సిఫ్స్ సంస్థల భాగస్వామ్యంతో కొత్తగా రూపొందించిన లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమంలో కొన్ని ముఖ్యమైన వ్యూహాలను అనగా విద్యార్థుల అభ్యసనను పెంచడానికి, తగిన సామర్థ్యాలను పునఃప్రతిష్టించడానికి కొత్త పంథాలను సూచించారు. పాఠ్య బోధనతోపాటు విద్యార్థులకు ప్రాక్టీస్‌వైపు ఎక్కువ సమయాన్ని కేటాయించడం సబ్జెక్టు బోధన అంటే ప్రతిసబ్జెక్టులోనూ విద్యాసామర్థ్యాలు సాధించడానికి మూలమైన భాషా ప్రతిభను గ్రహించడం, భాషలో పటిష్టత గడించేలా విద్యార్థులను తయారు చేయడం అనగా చదవడం, రాయడం చదివిన పాఠ్యభాగాలను అర్థం చేసుకోవడం వంటి కీలకాంశాలను ప్రధానంగా గ్రహించాల్సి న అవశ్యకతల ఆధారంగా లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమం రూపొందించబడిందని చెప్పవచ్చు. ఈ విషయాలు పూర్తిగా పరిశీలిస్తే సిలబస్ పూర్తి చేయడం కన్నా నిర్ణీత సమయంలో విద్యార్థులందరూ అభ్యసనలో సహ పంక్తిలో ఉండేలా పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలి. ప్రణాళికలు రూపొందించాలి. అంతేకాక ఉపాధ్యాయుల పాఠ్యబోధనా ప్రణాళిక తరగతి గదిలో ఉన్న విద్యార్థుల వ్యక్తిగత ప్రొఫైల్ ఆధారంగా రూపొందించబడాలి.అందుకు తోడ్పడు బోధనా పరికరాలను ఉపాధ్యాయులు ముందుగానే రూపొందించుకోవాలి. దీనికి పాఠశాల యాజమాన్యం ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులుతప్పక అకాడమిక్ నాయకత్వం కలిగిఉండాలనేది వాస్తవం. అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలతోపాటు అకాడమిక్ పరంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కలిసిమెలిసి తమపాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు మెరుగైన ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ సమస్యలే ఎప్పటికీ పునరావృతం అయితే పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులు తరగతి వారీ లేదా వయసు వారీ విద్యాసామర్థ్యాలు సాధించలేకపోవడం అనేది ఒకసవాలు అయితే సమ్మిళిత విద్యా ఎజెండాలో బడుల్లో చేరిన, చేరుతున్న వివిధ నేపథ్యాలతో ఉన్న విద్యార్థుల ప్రగతి, వారిఅభ్యసన వంటివిషయాలు మరీ కీలకం. ఇటువంటి క్లిష్టతరమైన అంశాలపై ప్రభుత్వం,పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టిపెట్టాలి. అంతేకాక, సమ్మిళిత విద్యలో అందరూ మరిన్ని కోణాలవైపు దృష్టిసారించాలన్నది ప్రధానాంశం.ప్రత్యేకించి ప్రభుత్వపాఠశాలలకు వచ్చేపిల్లలు సాధారణంగా వివిధ నేపథ్యాల నుండి హాజరవుతారు.భాష,సంస్కృతి, వివిధస్థాయి కుటుంబాలు అనగా నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన, ఆర్థికంగా వెనుకబడి పిల్లల చదువుపట్ల అంతగా శ్రద్ధ కనపరచని తల్లిదండ్రుల బిడ్డలు ప్రభుత్వపాఠశాలలకు హాజరవుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఈవిధంగా పిల్లల చదువు బాధ్యత పాఠశాలపైనే ఆధారపడి ఉంటుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని నూతన విద్యావిధానం 2020సమ్మిళిత విద్యావ్యూహాల్లో అందరికీ నాణ్యమైన విద్యనందించడానికి ప్రత్యేకఎడ్యుకేషనల్ జోన్లను ఏర్పాటుతోపాటు బాలికావిద్యను బలోపేతం చేసుకోవడానికి ఒక ప్రత్యేక నిధి ఏర్పాటుకు కూడా ప్రతిపాదించింది. ఈ అదనపు సౌకర్యం వలన ఎక్కువ మంది పిల్లలు లాభపడే సువర్ణావకాశం నూతన విద్యావిధానం ద్వారా లభించబోతుందని చెప్పవచ్చు. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం 26 మార్చి 2023



## గవర్నర్ బండారు దత్తాత్రేయ నుంచి సంసద్ రత్న అవార్డును స్వీకరించిన విజయసాయిరెడ్డి



7లో

## ఎమ్మెల్యే గంటాతో ఎమ్మెల్సీ ఎన్నికల విధానాన్ని చర్చించిన ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి, రఘు



7లో

## కార్టూన్ ఫెస్టివల్‌లో పాల్గొన్న నగర మేయర్



**విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త**

కార్టూన్‌లు ఎన్నో భావాలను సంక్షిప్తంగా తెలియపరచడమే కాకుండా హాస్యం వినోదం రాజకీయ సంఘటనలు తెలియపరిచే విధంగా ఉంటాయని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె ప్రముఖ హోటల్‌లో జరిగిన కార్టూన్ వాచ్ కార్టున్స్ ఫెస్టివల్ 2023కు ముఖ్యఅతిధిగా పాల్గొని కార్టూన్ వాచ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఈ కార్టూన్స్ వాచ్ కార్టూన్స్ ఫెస్టివల్ మన విశాఖ నగరంలో నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని దానికి ఆహ్వానించినందుకు ఫెస్టివల్ నిర్వాహకులుకు ధన్యావాదాలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్టూన్ ఫెస్టివల్‌కి ప్రత్యేక అతిధులుగా విచ్చేసిన చతిస్గడ్ కార్టూన్ వాచ్ కార్టూన్ కుటుంబం ఎడిటర్ త్రయంబక శర్మను ఈ సందర్భంగా గైరవించుకో తగిన విషయమని తెలిపారు. చత్తీష్ఘడ్ ప్రముఖ టూరిజం ఎండీ అనిల్ సాహుని డివిఆర్ మూర్తి అతిధి స్పీకర్‌ను కార్టూన్లు ఎన్నో భావాలను తెలియజేస్తామని వినోదం రాజకీయం ఆహ్లాదం హాస్యం కలగలిపి ఉంటాయని వాటిని కార్టూన్స్‌గా చూడకుండా అందులోని భావాలను మనం అర్థం చేసుకోగలిగితే ఎంతో విలువలతో కూడిన అర్ధాలు ఉంటాయని తెలిపారు. శర్మ కార్టూన్లు చూడగానే పెదవులపై చిరునవ్వు ఉంటుందని అంతటి అద్దముగల కార్టూన్‌ను చిత్రీకరించడం ఎంతో గొప్పతనమని మిగతా 7లో


# జీవీఎంసీ బడ్జెట్ రూ.4,300 కోట్లు

**-ప్రాధమిక అంచనాతో రూ,4,063 కోట్లు - అంకెల గారడీయే అన్న ప్రతిపక్షాలు - వచ్చేదంతా జనరంజక పాలనే అన్న అధికార పార్టీ**

**-వార్డుల్లో కానరాని అభివృద్దిపై సభ్యుల ఆగ్రహం**











**విశాఖపట్నం మార్చి 25, ప్రభాతవార్త**

విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) 2023-24 ఏడాదికి ఏడాదిగా కాంట్రాక్టర్ సైతం లేకపోతే ఆయా ప్రాంతాల్లో సొమ్ములు ఖర్చుచేసినట్టు లెక్కలెలా చూపిస్తారని సభ్యులు లేవనెత్తారు పెరిగిన జనాభాకు అనుగుణంగా సిబ్బందిని పెంచాలన్నారు. 2023-24 కాలానికి 4,300 కోట్ల రూపాయలతో బడ్జెట్ అంచనా వేసింది ప్రాధమిక అంచనగా తొలుత రూ. 4,063 కోట్లకే ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్న సవరణలో పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మేయర్ మిగతా 7లో

# జి-20లో అభివృద్ధి పనులను పర్యటించి పరిశీలించిన మంత్రులు

**-మంత్రి ఆదిమూలపు సురేష్, గుడివాడ అమర్నాథ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి, నగర మేయర్ గొలగాని**

**-వైఎస్సార్ వ్యూపాయింట్ (సీత కొండ) అనే నామకరణ చేయ్యాలి : మేయర్**



**విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త**

మార్చి 28, 29 తేదీల్లో జరగనున్న జి 20 సదస్సు కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి విశాఖ నగరానికి విచ్చేస్తున్న ప్రతినిధులను అతిధులను ఆకట్టుకునేలా విశాఖ నగరాన్ని సుందరీకరణ పనులను మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి, జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అధికారులుతో కలిసి మేయర్ గొలగాని హరివెంకటకుమారి పర్యటించి పరిశీలించారు దీనిలో భాగంగా మాధవధారలో ఉన్న పంప్ హౌస్‌కు చేరుకొని దీనిద్వారా 24/7 నీటి సరఫరా ఆ ప్రాంత ప్రజలకు నిరాటంకంగా అందించడం జరుగుతుందని నీటి సరఫరాలో ఎక్కడ అంతరాయాలు లేకుండా వున్నాయని ఎలక్ట్రికల్ సిస్టం ద్వారా లైన్‌లోకి వెళ్లకుండానే తాగునీరు ఆపే విధానంతోపాటు ఎక్కడైనా లేఖలు ఉన్నట్లయితే తాగునీటి వృధా అవకుండా సిస్టం ద్వారా తెలుసుకుని అరికట్టవచ్చని ఈ పంప్ హౌస్ ఏడిబి నిధులతో ఏర్పాటు చేయడమైనదని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వారికి మిగతా 7లో



# నర్సీపట్నం చేరుకున్న సిఐడి పోలీసులు

**మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఇంటికి...**



**విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త**

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఇంటికి సీఐడి పోలీసులు రావడంతో మరోసారి నర్సీపట్నంలో రాజకీయ వేడి మొదలైంది. శనివారం నర్సీపట్నం సీఐడీ పోలీసులు చేరుకున్నారు. చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంటికి మంగళగిరి సిఐడి పోలీసులు గతంలో కేసు నమోదు చేశారు. చింతకాయల విజయ్ ఇంటి వద్ద లేకపోవడం అయ్యన్నపా త్రుని కలిసి మాట్లాడుతున్నారు. మరికొంత పూర్తి సమాచారం తెలియాల్సి వుంది.

# కాలుష్య రహిత ఆంధ్రప్రదేశ్ గా చూడాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

**నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు వెల్లడి**

**విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా కాలుష్య రహిత ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దడానికి తరగని ఇంధన వనరులు స్థిరమైన సాంకేతికతని అన్ని రంగాలలో పెద్దఎత్తున అమలు చేయడానికి ఈ ప్రభుత్వ సంకల్పిందని నెడ్ క్యాప్ చైర్మన్ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు అన్నారు. శనివారం ఆర్ కె బీచ్‌లో గల కాళీమాత గుడి వద్ద నుంచి ఏయూ కన్వెన్షన్ హాల్ సెంటర్ వరకు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీ) వారి సౌజన్యముతో గో విద్యుత్ క్యాంపెయిన రోడ్డు షోను కె కెరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెడ్ క్యాప్ జనరల్ మేనేజర్ (టెక్నికల్) సిబి జగదీశ్వరరెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రిక్





వెహికల్) కె శ్రీనివాసరావు జిల్లా నిర్వాహకులు నెడ్ క్యాప్ విశాఖపట ్నం, ఎం వి కె రాజు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శంకరరావు కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు కె వి యన్ శశికళ ఆళ్ల లీలావతి శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు నీలి రవి, దుప్పలపూడి శ్రీనివాస్ కో ఆప్సన్ సభ్యులు సేనపతి అప్పారావు వార్డు అధ్యక్షులు నీలి రవి, దుప ్పలపూడి శ్రీనివాస్, కె పి రత్నాకర్, యువజన విభాగం జోనల్ ఇంచార్జి యుం.సునీల్, డైరెక్టర్స్ రాయుడు శ్రీను, యన్ రవికుమార్, దిడ్డి రమేష్, ప్రసాద్, సురేష్, సీనియర్ నాయకులు గంగ మహేష్ బి గోవింద్, హరిపట్నాయక్ కె చిన్న బి కిరణ్, రాఘవుల వసంతల అప్పారావు, గురువోజీ సీనియర్ మహిళాలు పి పద్మ, రమణమ్మ, వరలక్ష్మి, దమయంతి, ఫీల్డ్ ఆఫీసర్ నెడ్ క్యాప్ అప్పారావు, ఎం విజయకుమార్, నెడ్ క్యాప్ విజయనగరం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వ్యాధుల పరీక్షా శిబిరం ప్రారంభించిన ఆడారి

**విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త**

లక్ష్మీనగర్ కమ్యూనిటీ హాలులో శనివారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపి ఎంఎస్ఎంఈ డిసి ఆడాది ఆనంద్‌కుమార్ చేతులో మీదుగా ఉచిత గుండె వ్యాధుల పరీక్షా శిబిరం ప్రారంబించారు. 90వ వార్డు అధ్యక్షులు చుక్కా ప్రసాదరెడ్డి, నమి ్మ శ్రీను సమక్షంలో ఏటిఆర్ ట్రస్ ్ట (ఆడారి తులసిరావు చారిటబుల్ ట్రస్ట్) సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వ్యాధుల పరీక్ష శిబిరం ప్రారంభించారు ఈ నేపధ్యంలో ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో వయస్సుతో సంబందం లేకుండా ప్రతి





ఒక్కరికి గుండె సంబంధిత వ్యాధులకు గురవుతున్నారు. కావున ముందు జాగ్రత్త చర్యగా మన నియోజకవర్గంలో ప్రజల సేవ కోరకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ శిబిరం నుండు గుండె సంబంధిత వ్యాధులు పరీక్షలను ఉచితంగా చేపట్టారు. ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ముందు శ్రీ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు చుక్క ప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు నమ్మి శ్రీను, నగర ప్రధాన కార్యదర్శి యల్లపు వెంకటేశ్వర రావు వార్డు ప్రధాన కార్యదర్శి దొడ్డివ సతీష్, రామకృష్ణ, సేవాదళ్ అధ్యక్షురాలు బేగం సచివాలయం కాన్వేంర్లు ఆర్‌పిలు వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాలతో తాండవ, రైవాడ రిజర్వాయర్లకు తీవ్ర నష్టం

**మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు**



7లో











పిఎం పాలెంలోని క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగిన సిసిఎల్ క్రికెట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్ బోజ్పూరి దబాంగ్ 72 పరుగులు చేశారు. తెలుగు వారియర్స్ 104 పరుగులు చేశారు. 32 పరుగుల ఆధిక్యంలో తెలుగు వారియర్స్ ఉన్నారు
(ప్రభాతవార్త, విశాఖపట్నం)

## కవలలులో ఒక బిడ్డకు జన్మనిచ్చి, మరో బిడ్డకు జన్మనిచ్చేలోపు.. ప్రసవవేదనతో గర్భిణీ మృతి

కొయ్యూరు, మార్చి 25, ప్రభాతవార్త



కవలపిల్లల్లో ఒకబిడ్డకు జన్మనిచ్చి మరోబిడ్డకు జన్మనిచ్చేలోపు ప్రసవవేదనతో గర్భిణీ మృతిచెందిన అరుదైన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బూదరాళ్లపంచాయితీ, లోయలపాలెం గ్రామానికిచెందిన గర్భిణీ విప్పలసీతమ్మకు నెలలు నిండటంతో శుక్రవారం భర్త రాజారావు, సంభంధిత వైద్యసిబ్బంది స్థానిక వైద్యసిబ్బంది సూచనమేరకు నర్సీపట్నం తీసుకెళ్లారు. శనివారం ఒకబిడ్డకు జన్మనిచ్చిన సీతమ్మ, కడుపులో మరోశిశువు ఉండటంతో మరలా ప్రసవం జరిగేలోపు ప్రసవవేదనతో మృతిచెందినట్టు కుటుంబీకులు తెలిపారు. సీతమ్మకు ఇది ఐదోకాన్పుగా తెలుస్తోంది. జన్మించిన మగబిడ్డ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నట్టు తెలుస్తోంది. శనివారం సీతమ్మ మృతదేహాన్ని 108 వాహనంపై స్వగ్రామమైన లోయలపాలెం తరలించినట్టు గ్రామస్థులు తెలిపారు.

## అగ్ని బాధితులకు ప్రభుత్వం నిత్యావసరాలు పంపిణీ



కొయ్యూరు, మార్చి 25, ప్రభాతవార్త

ఇటీవల అగ్నిప్రమాదంలో ఇళ్లుకాలిపోయి నిరాశ్రయులుగా మారిన మండలంలోని అంతాడ పంచాయితీ, కొత్తపల్లి గ్రామానికి చెందిన మూడు బాధితకుటుంబాలకు శనివారం ప్రభుత్వం ద్వారా నిత్యావసరసరుకులు పంపిణీ చేసారు. ఈమేరకు తహాశీల్దార్ తిరుమలరావు, రెవెన్యూ సిబ్బంది, విఆర్వోలు పండయ్య, నాగరత్నం తదితరులు స్వయంగా గ్రామానికివెళ్లి బాధిత మూడుకుటుంబాలకు బియ్యం, వంటపాత్రలు తదితర నిత్యావసరసరుకులు అందించారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన ఇతర ఆర్థికసాయాన్ని అందించేలా తమవంతు చర్యలు తీసుకుంటామని బాధితకుటుంబాలకు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుర్లచంద్రరావు, ఇతర గ్రామపెద్దలు, బాధితులు పాల్గొన్నారు.

## బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై భగ్గుమన్న ఆదివాసీ సంఘాలు, నేతల నిరసన

కొయ్యూరు, మార్చి 25, ప్రభాతవార్త



బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై ఆదివాసీ సంఘాలనేతలు భగ్గుమన్నారు. శనివారం మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో రోడ్డుపై రాస్తారోకోచేపట్టి నిరశన వ్యక్తంచేసారు. ఈ సంధర్భంగా ఆదివాసీ సంఘాల నేతలు మాట్లాడుతూ 50 లక్షల జనాభాగల బెంతొరియా, బోయవాల్మీకిలను ఎస్టీజాబితాలో రాష్ట్రప్రభుత్వం తీర్మానం చేయడాన్ని నిరసిస్తున్నామన్నారు. అధికార పార్టీలోని గిరిజననేతలు ఇప్పటికైనా కళ్లు తెరవాలన్నారు. తమ ఓట్లు, సీట్లుకోసం గిరిజనజాతికి అన్యాయం చేయడం తగదని, గొంతువిప్పి బోయవాల్మీకిలను ఎస్టీజాబితాలో చేర్చకుండా అడ్డుకోవాలని లేదంటే గిరిజనజాతి గ్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. రాష్ట్రప్రభుత్వానికి, సిఎం జగన్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆదివాసీజెఎసి మండల కన్వీనర్ మాకాడ బూర్గులయ్య, జిల్లానాయకురాలు శ్యామల వరలక్ష్మి, ఆదివాసీ ప్రజాచైతన్యసంఘ అధ్యక్షులు పాడి లోవరాజు, మండల కోకన్వీనర్ సాసుంవాణీప్రకాష్, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, కాకర చిన్నారావు, కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు, కాకూరువీర్రాజు, దిబ్బా రాజుబాబు పాల్గొన్నారు.

## జిసిసి అభివృద్ధికి మరింత కృషి : జిసిసి డైరక్టర్ తెల్లం చిన్నారావు



రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త

గిరిజన కోపరేటివ్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని డైరక్టర్ తెల్లం చిన్నారావు అన్నారు. శనివారం రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాలయం, సూపర్‌బజార్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాలయంలో ప్రభాతవార్తతో చిన్నారావు మాట్లాడుతూ జిసిసి ఉద్యోగులు ప్రమోషన్లు, హెల్త్‌కార్డులు, ఖాళీలు భర్తీ వంటి పలుసమస్యలను చైర్మన్ దృష్టికి బోర్డు మీటింగులో తీసుకుని వెళ్తామన్నారు. అరకు కాఫీకి గిరాకీ ఉందన్నారు. బ్రాంచ్‌లో ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్కౌండెంట్ గౌరమ్మ, కళింకోట బుచ్చిరాజు, దళే మాతయ్యమ్మ, లోసుల లక్ష్మి పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకుంటాను.. నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ అధినేత శివప్రసాద్

రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త



ఆపదలో ఉన్నవారు ఒక్క ఫోన్ చేసేనతన వంతు సహాయంగా ఆదుకొంటానని నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, అరకు యంపి భర్త కె.శివప్రసాద్ అన్నారు. ఇటీవల రాజవొమ్మంగి మండలం కొమరాపురం గ్రామానికి చెందిన లోసుల రాజశేఖర్ అనే వలంటీరుకుచెందిన తాటాకు ఇల్లు వర్షం కురుస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సర్వం కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ సమాచారం తెలిసి శనివారం రాజవొమ్మంగి శివప్రసాద్ బందువులు ఇంటి వద్ద కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. రాజవొమ్మంగికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన వజ్రపు చిన్నబ్బాయి కుటుంబాన్ని కె.శివప్రసాద్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబరు రామారావు, పాస్టర్ బర్నబాసు, వజ్రపు చిన్నబ్బాయి, వజ్రపు అప్పారావు, సోమాల కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ముగ్గురు డిబార్

రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త

శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఏపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో స్లిప్పులుతో ఉన్న ముగ్గురు విద్యార్థులను స్పెషల్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ యంఇఒ. కె.తాతబ్బాయిదొర పట్టుకుని డిబార్ చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఆర్ విజయ మోహనరావు తెలిపారు. జనరల్, ఒకేషనల్ కలిపి 350 మంది విద్యార్థులకు 13 మంది గైర్హాజరయ్యారని అన్నారు.

## వైఫల్యాలు వచ్చినప్పుడే కష్టపడి విజయం సాధించాలి

మాకవరపాలెం మార్చి 25 ప్రభాతవార్త



విద్యార్థులు వైఫల్యాలు ఎదురైనప్పుడు నిరాశపడకుండా కష్టపడి పనిచేసినప్పుడు విజయం వరిస్తుందని ప్రొఫెసర్ ఇ.అనిల్ కుమార్ (ఐఐటి,తిరుపతి) అన్నారు. ఈమేరకు శనివారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండవరోజు జాతీయ సాంకేతిక సదస్సు(స్పార్క్స్) ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అవంతి కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు సాంకేతిక నిపుణులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జె.రవికుమార్ (ఎన్ఐటి, వరంగల్) మాట్లాడుతూ గురువులకు తల్లిదండ్రులకు మీ మంచి కోరుకుంటారని వారి సూచనలు పాటించడం వలన విజయాలు సాధించగలరని హితవు పలికారు. మీరు తయారుచేసిన ప్రాజెక్టులు జూనియర్లకు వివరించడం వలన విస్తృతమైన ప్రాజెక్టులు చేయడానికి దోహదపడతాయన్నారు. అవంతి ప్రిన్సిపాల్ మోహన్‌రావు మాట్లాడుతూ స్పార్క్స్ ఈవెంట్ ముఖ్యఉద్దేశం విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడమన్నారు. విస్తృతన ఆలోచనలు ఎప్పుడూ భవిష్యత్తుకు బంగారుబాట అవుతుందన్న విషయం



ప్రతీ విద్యార్థి గుర్తించుకోవాలన్నారు. మరి నైపుణ్యం విద్యార్థులు కమ్యూనికేషన్‌లో నైపుణ్యం పెంచేందుకు ప్రముఖ విద్యావేత్తలను పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి ఉపన్యాసాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ సాంకేతిక సదస్సు ముగింపు సందర్భంగా ఎలక్ట్రానిక్ డిపార్ట్మెంట్ పేపర్ ప్రెజెంటేషన్‌లో 4వ ఇఇఇ నుంచి మొదటి బహుమతి సాయిగణేష్ రెండ బహుమతిగా బి.షణ్ముఖ అందజేయడం జరిగింది. ప్రాజెక్టు ఎక్స్పోలో ద్వితీయ డిప్లమో నుంచ యు.ప్రమోద్,సోమనాథ్‌లకు మొదటి బహుమతి అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్‌కుమార్ గరుడ ఎలక్ట్రానిక్స్ సిఇఒ, డాక్టర్ కిరణ్ విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో అవంతి కళాశాల పరిపాలనాధికారి దానియేల్‌రాజు వివిధ విభాగాల అధ్యాపకులు 2వేలమంది విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మూడు గుళ్ల అమ్మవార్ల ఆలయాలకు విరాళం

గాజువాక, మార్చి 25, ప్రభాతవార్త



తుంగ్లాంలోని శ్రీకుంచాలమ్మ తల్లి, శ్రీ దుర్గాలమ్మ తల్లి, శ్రీముత్యాలమ్మ తల్లి అమ్మవార్ల ఆలయాల నిర్మాణాలకు 1,00,116 రూపాయల విరాళంను సజ్జా పాండురంగ ప్రసాద్, యోజన దీపిక దంపతులు శనివారం వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ అమ్మవార్ల ఆలయాలకు విరాళం ఇచ్చిన దంపతులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవార్లను కోరుకుంటున్నామన్నారు.

## జాతీయ స్థాయి జూనియర్ త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు




గాజువాక, మార్చి 25, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి హైస్కూల్ నుంచి ఈ మధ్య కాలంలో నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డలో జరిగిన సెలక్షన్స్‌లో 8వ తేదీన జరిగిన ఎంపిక ప్రక్రియలో 7,8,9 తరగతుల విద్యార్థినీ, విద్యార్థులు జూనియర్ త్రోబాల్ పోటీల్లో అత్యంత ప్రతిభను కనబరిచిన 6గురు బాలికలు, 5గురు బాలురు ఎంపికయ్యారు. ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బిలాయిలో జరిగే త్రోబాల్ పోటీలలో పాల్గొనేందుకు పాఠశాల నుంచి వెళ్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు ఆ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షులు బొడ్డ గోవింద్, నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, సీహెచ్‌వీ రమణ, బొండా గోవిందరాజులు, ఆడారి శ్రీను, నరవ రమణ, గెద్దాడ నాగరాజు, రామిరెడ్డి, ఉపాధ్యా సిబ్బంది, స్కూల్ కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు, పీఈటీ మన్నాజీ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి

గాజువాక, మార్చి 25, ప్రభాతవార్త



కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇంటక్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్‌లో కార్మికులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాని అయిన యాజమాన్యం, గుర్తింపు సంఘం పట్టించుకోవడం లేదన్నారు. వేతన సవరణ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తుందన్నారు. కార్మిక సమస్యలపై యాజమాన్యం స్పందించాలని, లేని పక్షంలో పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కారు రమణ, బీఎంకె నాయక్, ఎస్‌ఏ నాయుడు, మొల్లి ఈశ్వరరావు, మంత్రి గోపినారాయణ, సుదర్శనం, మోహన్, గంగవరం గోపి పాల్గొన్నారు.

## టిబి నిర్మూలనకై యు.చీడిపాలెం వైద్యసిబ్బంది ర్యాలీ



కొయ్యూరు, మార్చి 25, ప్రభాతవార్త

ఈ శుక్రవారం టిబిడే సంధర్భంగా మండలంలోని మారుమూల యు.చీడిపాలెంలో ప్రాథమికారోగ్య కేంద్రవైద్యాధికారి డా.జయప్రకాష్ నేతృత్వంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా టిబి నిర్మూలనకై తీసుకోవాల్సిన చర్యలుపై పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా వైద్యాధికారి డా.జయప్రకాష్ మాట్లాడుతూ టిబి వ్యాప్తిచెందే విధానాలు, నిర్మూలనాచర్యలపై ప్రతీఒక్కరూ అవగాహన కలిగియుండాలని కోరారు. దగ్గు తదితర టిబి ప్రాథమికలక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది ఇఒ గంగరాజు, హెచ్‌వి విజయలక్ష్మి, ఎఎన్ఎం రాజకుమారి తదితర సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆసరా..పేదల జీవితాలకు ఆసరా..

### సిఎం జగన్ చిత్రపటానికి డ్వాక్రా మహిళల పాలాభిషేకం



కొయ్యూరు, మార్చి 25, ప్రభాతవార్త

సిఎంజగన్ అమలుచేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం నిరుపేదల జీవితాల్లో ఆర్థికవెలుగులు నింపుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. డ్వాక్రా గ్రూపులకు ఆసరా పథకం కింద సిఎంజగన్ సొమ్ము జమచేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండలంలోని రాజేంద్రపాలెం, మర్రివాడ తదితర పంచాయితీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో డ్వాక్రామహిళలు పెద్దఎత్తున పాల్గొని సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మర్రివాడలో సర్పంచ్ మాదల సత్యవతి, కార్యదర్శి ఆగూరు అశోక్‌కుమార్, డ్వాక్రామహిళలు అలాగే రాజేంద్రపాలెంలో పలువురు డ్వాక్రా మహిళలు, వెలుగుసిసిలు, విఒఎలు పాల్గొన్నారు.



## కొప్పిశెట్టి త్వరగా కోలుకోవాలి

నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త



శస్త్రచికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరిన నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ త్వరగా కోలుకోవాలని అలాగే అందరితో కలిసిమెలసి తిరిగి మునుపటి మాదిరిగానే సంతోషకర వాతావరణాన్ని అందరి హృదయాలలోనికి తేవాలంటూ తెలుగుదేశం కుటుంబ సభ్యులు అయినంపూడి అప్పలరాజు, వేంపాడు ఎంపిటిసి కుంచేమధు, ఉపాధ్యక్షుడు పల్లా రాంబాబు, పల్లానాగరాజు, గోరింట సోంబాబు, అల్లుపెద్దబ్బాయి, చందనాడ కొండయ్య, దేవర సత్తిబాబు, కమిడి వెంకటరమణ, మొల్లి గోవిందు, మెంబర్ పల్లానాగరాజు, కొర్రశ్రీను, కోనసాయి, కోన నాగేష్ వీరంతా వేంపాడు శ్రీకృష్ణుని ఆలయంలో భగవంతున్ని ప్రార్థించిన వారిలో ఉన్నారు.

## బోయి వాల్మీకిలను ఎస్టీలో చేర్చుతూ అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

### గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు - రాజవొమ్మంగిలో ఆదివాసీల నిరసనలు

రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త




బోయి వాల్మీకిలను ఎస్టీల జాబితాల్లో చేర్చుతూ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలంటూ అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శనివారం గిరిజన సంఘ రాష్ట్రఅధ్యక్షులు లోతా రామారావు ఆద్వర్యంలో అల్లూరి జంక్షన్ వద్ద ఆదివాసీలు, ప్రజాప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని చేసారు. ఈ సందర్భంగా గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి (ఏ)కు చెందిన 40 లక్షలు జనాబా గల బోయివాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేస్తుంటే ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఎందుకు మాట్లాడలేదన్నారు. అన్ని గిరిజన తెగలు కలిపి రాష్ట్రంలో 20 లక్షలు ఉంటే 6 శాతం రిజర్వేషను ఉండగా మరో 40 లక్షలు చేరితే భవిష్యత్‌లో గిరిజనులకు విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోతాయని అన్నారు. ఏడుగురు ఎమ్మెల్యేలు, ఒక యంపి స్థానాలలో వైసిపి పార్టీని గెలిపించిన గిరిజనులు పట్ల ముఖ్యమంత్రి జగనోహ్మన్‌రెడ్డికి ఎందుకంత అక్రోశమన్నారు. నాన్‌షెడ్యూల్ ఏరియాలో గిరిజన గ్రామాలను 5వషెడ్యూల్ ఏరియాలో చేర్పించాలని, జివో నెంబరు 3కి చట్టభద్రత కల్పించడంపై కనీసం ముఖ్యమంత్రి దృష్టి సారించలేదన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చిన బోయి వాల్మీకిల తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ రాష్ట్రఅధ్యక్షులు లోతా రామారావు, గిరిజన సంఘ నేతలు కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, పాండవుల సత్యనారాయణ, పొత్తూరి రాంబాబు, బుడమ బాబూరావు, పెయ్యల పాపారావు, జనుమూరి శ్రీను, వెంకటరమణ పాల్గొన్నారు.

## బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

### - ప్రభుత్వం నిర్ణయంతో భగ్గుమన్న మన్యం - అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ పార్టీలు - అర్ధనగ్నంతో పాడేరు పట్టణంలో భారీ ర్యాలీ - ప్రభుత్వ ప్రచార ప్లెక్సీలు దగ్ధం - తీర్మాణం వెనక్కి తీసుకునే వరకూ ఉద్యమం ఉదృతం చేస్తాం : జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి

పాడేరు, మార్చి 25,ప్రభాతవార్త



బోయవాల్మీకి, బెంతొరియాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీర్మాణం చేయడాన్ని నిరసిస్తూ తోణమే అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే గిరిజనుల ఆగ్రహానికి తురికాక తప్పదంటూ తీర్మాణాన్ని వెనక్కి తీసుకునే వరకూ ఉద్యమాన్ని తీవ్రతం చేస్తామంటూ అఖిలభారత గిరిజనుద్యోగుల సంఘం హెచ్చరించింది. బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ అసెంబ్లీలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీర్మాణం చేయడంతో గిరిజపన సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో వివిధ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు చేపట్టిన నిరసన ఆందోళనలతో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు లక్ష భగ్గుమంది. వైసిపి ప్రభుత్వం తీర్మాణాన్ని వెనిక్క తీసుకునే వరకూ ఉద్యమం ఆగదంటూ హెచ్చరికలుచేస్తున్నారు. శనివారం అఖిలభారత గిరిజనుద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,ప్రధానకార్యదర్శి బోయపల్లి సింహాచలం, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముందుగా అన్ని సంఘాల ప్రతినిధులతో, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం గిరిజన ఉద్యోగుల సంఘ భవనం నుంచి అర్ధనగ్న ప్రదర్శనతో కాగడాలతో అంబేద్కర్



జంక్షన్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద కాడగాలతో గిరిజన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిద పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మానవహారంగా ఏర్పాడి వాహనాలు రాకపోకలు స్తంభింప జేశారు. ఈ మెకాళ్లపై నిల్చోని మానవహారం చేస్తూ బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని వెనక్కి తీసుకుకోవాలంటూ.. సిఎం డౌన్‌డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేసారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ నుంచి పాడేరు ఐటిడిఎ వరకూ ర్యాలీగా వెళ్లి అక్కడ డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రభుత్వం ప్రచారం నిమిత్తం ఏర్పాటు చేసిన పెద్ద ప్లెక్సీ బేనర్‌ను చించివేసి ఆబేనర్‌ను రోడ్డుపై పడేసి దానిని ఆందోళన కారులు దగ్ధం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేసారు. ర్యాలీలో నినాదాలతో పాడేరు పట్టణం హోరెత్తిపోయింది. ఆర్టీసి కాంప్లెక్సు రోడ్డు వద్ద మానవహారంగా ఉంటూ కొంత సేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహచలం, మాజీ ప్రధానకార్యదర్శి సోమెలి సింహాచలం, మాజీ గిరిజన ఉద్యోగులు సంఘం అధ్యక్షులు సోనారి గంగరాజు, ఉద్యోగులు సంఘం మహిళా



ప్రతినిధి గిడ్డి విజయలక్ష్మి, ఆదివాసీ జెఎసి జిల్లా కన్వీనర్ రామారావుదొర, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, బొర్రా విజయరాణి, మత్స్యరాస వరహాలురాజు, కోడా సురేష్, జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య, బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చ అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, కార్యదర్శి కూడా కృష్ణారావు, అరకు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, రాష్ట్ర కార్యదర్శి శాంతకుమారి, లకే భాస్కర్, మహిళా ప్రతినిధి చిన్ని ఈ కాగడాల నిరసన ప్రదర్శనలో వివిద గిరిజన సంఘాలు, ప్రజా సంఘాలు, టిడిపి, జనసేన, బిజెపి తదితర పార్టీల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతున్నట్టు చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకునేవరకూ ఉద్యమాన్ని ఆపేదే లేదని ఇంకా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అల్లూరి జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి స్పష్టం చేశారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ





నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

గతనెల ఫిబ్రవరిలో జరిగిన ఎన్ఎంఎంఎస్ 2023 పోటీ పరీక్షలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చినదొడ్డిగల్లులో చదువుతున్న వెలగామౌనిక కృష్ణసత్యకు అనకాపల్లి జిల్లాస్థాయిలో 14వ ర్యాంకు, నక్కపల్లి మండల స్థాయిలో జనరల్‌కేటగిరిలో ప్రథమస్థానం సాధించింది. ఈ పరీక్షలో మొత్తం ఆమెకు 116 మార్కులను సాధించి మండలస్థాయిలో ఎన్ఎంఎంఎస్ 2023 స్కాలర్‌షిప్ పొందినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వై.అప్పారావు పరీక్షకు తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులు కెశాంతి, టిఅర్జమ్మ, ఇరత ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందించారు. పాఠశాల కమిటీ చైర్మన్ రౌతు లక్ష్మణరావు అలాగే ఇతర విద్యాకమిటీ సభ్యులు గ్రామపెద్దలు అభినందించారు. గత ఆరు సంవత్సరాలుగా పాఠశాల నుంచి సుమారు 8మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు సెలక్టు అయ్యారని తెలియజేశారు.

## ఎన్ఆర్‌జిఎస్ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

పాయకరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త




మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనుల నిర్వహణ తీరుపై సామాజికతనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషినల్ పిడి రాజారాణి, ఏపిడిశ్రీనివాస్, డివివి నిర్మలాదేవి, ఎపిఓ హేమలత, ఎండీఓ సాంబశివరావు, జేఈ కచేరి, నాగరాజు తదితరఅధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉపాధిహామీ కూలీలు హాజరై పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. ముఖ్యంగా ఎన్ఆర్‌జిఎస్ పథకం కింద రోడ్లుకు ఇరుప్రక్కలా మొక్కలు నాటిన వ్యక్తులు వాటిసంరక్షణకు సంభందించిన రికార్డులను చూపించకపోవడంతో అధికారులు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సానుకూలంగా పరిశీలిస్తున్నారు. అదేవిధంగా మండలంలోని అరట్లకోట గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద గారా చక్రమ్మ అనేమహిళ పనిచేస్తున్న ఆ సమయంలో పాముకాటుకుగురై మృతిచెందింది. ఆమెకు ప్రభుత్వం నుంచి ఇంతవరకూ భీమాసొమ్ములు గాని నష్టపరిహారంగాని అందలేదన్నారు. మరొకమహిళ చేతికి తీవ్రగాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరి నేటికి ఆరు నెలలు కావస్తున్నా ఆమె చికిత్సకు అయిన ఖర్చు ఇంతవరకూ ప్రభుత్వం చెల్లించలేదని అరట్లకోట గ్రామసర్పంచ్ అప్పలనర్స అధికారులకు తెలియజేశారు. మృతి చెందిన మహిళకు సంబందించి ఫ్యామిలీ మెంబర్షిప్ సర్టిపికెట్ పొందుపరచాలని, అదేవిధంగా గాయపడిన మహిళకు చికిత్సకు అయ్యేఖర్చు త్వరలోనే చెల్లిస్తామని అన్నారు. ఇంకా అనేక సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారు దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇపసరపు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘాల నేతల కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన

కొయ్యూరు, మార్చి 25, ప్రభాతవార్త



బోయవాల్మీకిలను ఎస్టీజాబితాలో చేర్చేందుకు రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానంచేయడాన్ని నిరశిస్తూ శనివారం రాత్రి గిరిజనసంఘం, ఆదివాసీ జెఎసినేతలు కొవ్వొత్తులతో నిరశన ప్రదర్శన చేసారు. రాష్ట్రంలో సుమారు 50 లక్షల జనాభాగల బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలోనికి చేర్చడంవలన ఎస్టీల రిజర్వేషన్లకు గండిపడుతుందని ఆందోళన వ్యక్తంచేసారు. ఈ సంధర్భంగా సిఎం డౌన్‌డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేసారు. వెంటనే తీర్మానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘంనేత సరుమూర్తి సూరిబాబు, ఆదివాసీజెఎసి మండలకన్వీనర్ మాకాడ బూర్గులయ్య, గూడెం లక్ష్మణ్, సాసుం వాణీప్రకాష్, కాకర గంగరాజు, కాకరచిన్నారావు, పిట్టలరాజుబాబు, కాకరబాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ ఇళ్ళ నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టాలి :ఎంపీడీవో సీతారామరాజు

### ఉపమాకలో జగనన్న ఇళ్ళ కాలనీ లేజెట్ పనుల పరిశీలన



నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

జగనన్న ఇళ్ళ కాలనీ నిర్మాణం పనులను త్వరితగతిన ప్రారంభించాలని స్థానిక ఎంపీడీవో డి.సీతారామరాజు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారి (ఈఓపిఆర్డి) పి. వెంకట నారాయణ, మండల గృహ నిర్మాణ సంస్థ ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి మండలంలోని ఉపమాక లే జెట్‌లో ఇళ్ళ నిర్మాణ పనులు జరుగుతున్న తీరు తెన్నులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జగనన్న ఇళ్ళ కాలనీ లబ్ధిదారులను కలిసి ఇళ్ల నిర్మాణం విషయమై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎంపిడివో సీతారామరాజు మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన లేటెట్‌లో ఇప్పటికే అన్ని సదుపాయాలు సమకూర్చినందున తక్షణం ఇళ్ళ నిర్మాణం పనులు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారులకు కాలనీ ఇళ్ళ నిర్మాణ పనులు చేపట్టిన వెంటనే అవసరం మేరకు ఇసుకతో పాటు పిక్క, ఇనుము, సిమెంట్ తదితర గృహ నిర్మాణ సామాగ్రిని అందజేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామరాజు గుర్తుచేశారు. కాలనీ ఇళ్ళ నిర్మాణం విషయమై ప్రభుత్వం నెల రోజుల పాటు గడువు పొడిగించిన విధించిన కాల పరిమితి లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీవో సీతారామరాజు విద్యుత్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడు, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థినుల ఎంపిక



నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో నక్కపల్లి బాలికొన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థినులు ఎంపిక య్యారు. శనివారం విడుదలైన ఫలితాల్లో 8వ తరగతి చదువుతున్న నక్కపల్లికి చెందిన బొడ్డుస్వాతి, మాడెం స్వప్నశ్రీలు ఈ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు బి.పుష్యరాగం తెలిపారు. ఎంపికైన ఇరువురు విద్యార్థినులను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ అమలకంటి దేవిలు, ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఉపసర్పంచ్ శీసం అచ్చిరాజులు అభినందించారు.

## ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన హెడ్‌కానిస్టేబుల్ కుమార్తె



నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

జాతీయస్థాయిలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాల ఎంపిక పరీక్షల్లో రోలుగుంట స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సురేష్‌కు స్వరూపల కుమార్తె శ్రీలత ఎంపికయ్యింది. ఎంపికైన శ్రీలతను రోలుగుంట ప్రధానోపాధ్యాయులు ఈ.అప్పారావు అభినందించారు. శ్రీలత ఒక్క విద్యార్థికి పాఠశాల నుంచి ఎంపికవడం తనకు తర్ఫీదు ఇచ్చిన సైన్సు ఉపాధ్యాయులు మాకిరెడ్డి నానిబాబులను ప్రశంశించారు. శ్రీలతను ఎంపిపి, జెడ్పీటీసీ, సర్పంచ్, స్కూల్ కమిటీ చైర్మన్‌లు అభినందించారు.

## మా కుటుంబ సభ్యులు పంచాయితీ రాజ్ ఉద్యోగులు : జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర

### అట్టహాసంగా ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ



నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగులు మా కుటుంబ సభ్యుల్లాంటి వారని ఉమ్మడి జిల్లాలో పని చేసే ఉద్యోగులు ఎంతో అనుభవజ్ఞులని వారి సేవలను ఎన్నటికీ మరచిపోలేమని, వారికి అండగా ఉంటామని జిల్లా పరిషత్ చైర్మన్ జల్లు సుభద్ర అన్నారు. విశాఖ జిల్లా పరిషత్‌లో ఏపి పంచాయితీ రాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల 2023 డైరీ, క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షులు ఎన్.సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి దెందుకూరి సీతారామరాజుల ఆధ్వర్యంలో అట్ట హాసంగా విడుదల చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుభద్ర మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకెళ్ల గలుగుతున్నామంటే అందులో పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల కృషి ఫలితమేనన్నారు. మీకు ఎప్పుడు అండగా ఉంటామని ఏ ఒక్కరూ నిరు త్సాహ పడనవసరం లేదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సీతారామరాజు, అధ్యక్షులు సత్తిబాబులు, మాట్లాడుతూ ఇలాంటి జిల్లా పరిషత్ చైర్మన్, సిఇవో, ఇతర అధికారుల ప్రోత్సాహంతో పనిచేయడం ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. సిఇవో పి.శ్రీరామమూర్తి, ఉపకార్యనిర్వహణాధికారి డి.సత్యనారా యణ, ఎపిఎన్‌జివో నాయకులు ఆర్.రవిశంకర్, ప్రకాష్, పి.అప్పలరాజు, టి.గోపాలకృష్ణలు ఉన్నారు.

## వడ్డీ వ్యాపారులు ఇబ్బంది పెడితే క్షమించేది లేదు : డిఎస్పీ ప్రవీణ్‌కుమార్

వార్త ప్రభావం



నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

నర్సీపట్నం డివిజన్ పరిధిలో అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తే క్షమించేది లేదని ఆ విధంగా వడ్డీ వ్యాపారుల నుంచి ఎవరికైనా ఒత్తిడి ఎదురైనా అధిక వడ్డీ వసూళ్లకు పాల్పడినా సంబంధిత స్టేషన్ పరిధిలోకి ఫిర్యాదు చేయవచ్చునని నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు. ప్రభాతవార్తలో పేట నియోజకవర్గంలో వడ్డీ వ్యాపారులు హల్‌చల్ అని ప్రచురితమైన వార్తపై స్పందించిన జిల్లా ఎస్పీ శాలినీ, డిఎస్పీ ప్రవీణ్‌కుమార్‌లు ఎస్పీ ఆదేశాల మేరకు సమాచారం విషయమై రంగంలోకి దిగారు. ఈ మేరకు డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సామాన్యుల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా ఆ విధంగా మోసానికి గురైనట్లయితే అటువంటి వారి వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. పూర్తి స్థాయిలో నిఘా పెడతామని అన్ని పోలీస్ స్టేషన్లకు ఆదేశించడం జరిగిందన్నారు. ప్రధానంగా సముద్ర తీర ప్రాం తాల్లో రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేశామని శనివారం తెలిపారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్స్ పంపిణీ

### విద్యార్థిలో ప్రతిభను గుర్తించిన వాడే నిజమైన ఉపాధ్యాయుడు : దుర్గా ప్రసాద్

భీమునిపట్నం, మార్చి 25, ప్రభాతవార్త


విద్యార్థిలో ప్రతిభను గుర్తించి ఆ విధంగా ప్రోత్సహించిన వాడే నిజమైన ఉపాధ్యాయుడని ప్రముఖ వ్యాపారవేత్త దుర్గప్రసాద్ అన్నారు. శనివారం చిట్టివలస జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాసే బాలికలకు ఆయన బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి పరీక్ష మెటీరియల్స్ దుర్గా రామారావు ట్రస్ట్ పేరు మీద పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయని సి.హెచ్.రోజామణి అధ్యక్షత వహించిన పంపిణి కార్యక్రమంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించి అందులో వారిని ప్రోత్సహించాలన్నారు. కార్పొరేట్ పాఠశాల మించి ప్రభుత్వ పాఠశాలలో మంచి వాతావరణం ఉందని ఇందులో చదువుతున్న విద్యార్థులు అదృష్టవంతులు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని రోజామణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష మెటీరియల్స్ అందించి బెస్ట్ ఆఫ్ లక్ చెప్పడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాసి దుర్గాప్రసాద్‌ని ఆనందింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.వసుందర, విజయరాణి, భాగ్యవతి, సంతోషి, సత్యవతి, సుమతీబాయి, పి.వి.లక్ష్మి పాల్గొన్నారు.

## నేడు శిల్పారామంలో సంగీత విభావరి

పీఎం పాలెం, మార్చి 25 ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 26న సాయంత్రం 6గం.కు జేమ్స్ ఇండియా గీత్ మాలా ఎంటర్‌టైన్‌మెంట్ విశాఖపట్నం వారిచే దేశభక్తి గీతాలు, తెలుగు, హిందీ మధురగీతాల సంగీత విభావరి నిర్వహించబడునని పరిపాలనాధికారి తెలిపారు.

## అంగటిదిబ్బలో డ్రైడే- ఫ్రైడే కార్యక్రమం



పీఎం పాలెం, మార్చి 25 ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల అంబటి దిబ్బ ఏరియాలో డ్రైడే - ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మంచి నీటి పై మూతలు సరిగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. డెంగ్యూ నివారణ పద్ధతులు, మలేరియా నిర్మూలన పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఓపెన్ డ్రైనేజీ శుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రైడే- ఫ్రైడే పాటించాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కలుగజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు నాగభూషణం, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




**స్థానిక గాయత్రీ విద్యాపరిషద్ డిగ్రీ, పిజి కళాశాలలో భావరాజు వెంకటరత్నం శతజయంతి ఉత్సవాల సందర్భంగా కళాశాలలో కస్తూర్బా మహిళా సెంటర్ ఆధ్వర్యంలో వింగ్స్ ఆఫ్ విమెన్ అనే అంశంపై చర్చా గోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు ప్రొ.ఎస్.రజని, యాజమాన్య సభ్యులు ప్రొ.పి.సోమరాజు తదితరులు పాల్గొన్నారు. (పీఎం పాలెం, ప్రభాతవార్త)**

## విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాలతో తాండవ, రైవాడ రిజర్వాయర్లకు తీవ్ర నష్టం

### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మార్చి 25ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాలతో తాండవ, రైవాడ రిజర్వాయర్లకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తాండవ, రైవాడ రిజర్వాయర్లు ఉన్నాయని, తాండవ కింద 54 వేల ఎకరాలు సాగు అవుతున్నాయని, రైవాడ రిజర్వాయర్ కింద16వేల ఎకరాలు సాగవుతుంద న్నారు. దాంతో పాటు విశాఖలో ఉన్న ప్రజలకు తాగునీటికి కూడా కొంత శాతం నీటిని అందిస్తున్నారన్నారు. డబ్బులకు ఆశ పడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అదాని కంపెనీ, షిర్డీ సాయిలకు ఏజెన్సీ ప్రాంతంలో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారన్నారు. దీంతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టులు కడితే ఈ రిజర్వాయర్లలో నీరు ఏమి రాదన్నారు. నీరు రాకపోతే పంటలు ఎలా పండుతాయని, విశాఖ ప్రజలకు తాగునీటిని ఎలా అందిస్తారని ప్రశ్నించారు. జిల్లా మొత్తం నష్టపోతుంటే జిల్లాలో ఉన్న రాజకీయ పార్టీల వారు ఆలోచన చేసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొండపై ఉన్న బొడ్డేరు వాగు, దారగిడ్డ నుంచి తాండవ రిజర్వాయరుకు నీరు వస్తుందని, షిర్డిసాయి పవర్ ప్రాజెక్టు వారికి దారగెడ్డపై ఒక ప్రాజెక్టు, బొడ్డేరు వాగుపై ఒక ప్రాజెక్టు మంజూరు చేశారన్నారు. అలాగే మాడుగుల ఏరియాలో అదాని వారు ప్రాజెక్టు కడుతున్నారని, దీంతో రైవాడ రిజర్వాయరుకు కూడా నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారు కూడా ఈ ప్రాజెక్టులకు వ్యతిరేకిస్తూ రిపోర్టు ఇచ్చినా వారిని బెదిరించి ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయించారన్నారు. ఇప్పటికి ఈ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత ఇరిగేషన్ ప్రాజెక్టులు ఒక్కటైనా పూర్తయ్యిందా అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు సుజల స్రవంతి మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే జగన్ అధికారంలోకి వచ్చి పనులు ఆపివేయించారన్నారు. చంద్రబాబు హయాంలో 75శాతం పోలవరం. ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే, అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా పూర్తి చేయని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా రైతులు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

## పేరుగాంచిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని యువత క్రీడల్లో రాణించాలి

వి.ఆర్.పురం, మార్చి 25, ప్రభాతవార్త

క్రీడలను ప్రాణంగా భావించి, క్రీడల్లో అగ్రస్తానానికి ఎదిగిన పలువురు క్రీడా కారులను యువత ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని, ఎంపిపి కారం లక్ష్మి, సర్పంచ్ సరోజిని అన్నారు. శనివారం రేఖపల్లిలో భద్రాచలం మాజీ ఎంఎల్ఎ సున్నం రాజయ్య మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపిపి లక్ష్మి, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి, ఎస్ఐ తెల్లం దుర్గాప్రసాద్, ఎఎస్‌డిఎస్ సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబులు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.

**ఏజెన్సీలో క్రీడా అభివృద్ధి కృషి : గాంధీబాబు.....**

ఏజెన్సీలో సరైన సదుపాయాలు లేక ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారులు గుర్తింపుకు నోచుకోలేకపోతున్నారని, మాజీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు, ఎఎస్ డిఎస్ సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు అన్నారు. క్రీడాకారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో తన వంతుగా క్రీడల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. తమ సంస్థ మొదటి నుండి ఏజన్సిలోని యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తూనే ఉందని ఆయన గుర్తుచేశారు.

**క్రీడలతో యువతకు సన్మార్గం : ఎస్ఐ దుర్గాప్రసాద్**

క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసంతోపాటు, సన్మార్గం లభిస్తుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని, క్రీడల్లో రాణించాలని ఎస్ఐ పిలుపు నిచ్చారు. విజేతలకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడవ బహుమతి రూ.10 వేల రూపాయల నగదు బహుమతులు ప్రకటించటం పట్ల ఎస్ఐ నిర్వాహకులకు అభినంధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నమటపల్లి ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, పార్టీ నాయకులు నాళ్ళారపు ప్రకాష్‌రావు, నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 15ఏళ్లు దాటిన వాహనాలు తుక్కుకే



మాధవధార, మార్చి 25 ప్రభాతవార్త

15 ఏళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలను ఏప్రిల్ 1వతేదీ నుంచి తుక్కుకు వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 15 ఏళ్లు దాటిన వాణిజ్య వాహనాలు, 20 ఏళ్లు దాటిన వ్యక్తిగత వాహనాలు సామర్థ్య పరీక్షల్లో విఫలమైతే తుక్కుగా మార్చే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకితేనుంది. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో 15 ఏళ్లు దాటినా వాహనాలను తుక్కుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారని వాహనం యొక్క ప్రారంభ నమోదు తేదీ నుంచి 15 ఏళ్లు దాటకుండా రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయబడిన వాహనాలు కూడా వాటి రిజిస్ట్రేషన్ 15 ముగిసిన వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేయబడి ఆ వాహనాలను కూడా రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ సౌకర్యం కలిగిన సంస్థ ద్వారా తుక్కునకు అమ్మేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయబడినవని కావున ఇది గమనించి 15 ఏళ్లు దాటిన వాహనాలను తుక్కు కింద అమ్మివేయాలని ఉప రవాణా కమిషనర్ తెలిపారు.

## ఎమ్మెల్యే గంటాతో ఎమ్మెల్సీ

### ఎన్నికల విధానాన్ని చర్చించిన ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి, రఘు

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవిరావు, ఎమ్మెల్సీ రఘువర్మ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నిక విధానాన్ని, ఇటీవల జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక విధానాన్ని గూర్చి చర్చించారు. అలాగే ఉత్తరాంధ్ర అన్ని నియోజకవర్గాలు తిరిగి ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## గోతులు బాబోయ్ గోతులు... కాలుజారితే కన్నీళ్ళే

### - బ్రేక్‌డ్యాన్సుల మాదిరిగా గోతుల్లో ప్రయాణికులు పల్టీలు
### - గోతులతో అధ్వాన్నంగా తయారైన పేట మెయిన్‌రోడ్
### - పట్టించుకోని అధికార యంత్రాంగం



పాయకరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త

పాయకరావుపేట మేజర్ సమస్యల్లో మెయిన్‌రోడ్ సమస్య ప్రధానంగా ఉంది. ఈ సమస్యపై అప్పుడప్పుడు అధికారులు ప్రజాప్రతినిదులు రోడ్డెక్కి చక్కెర్లు కొడుతూ మెయిన్‌రోడ్ సమస్యను పరిష్కరించేస్తున్నామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి వెళ్ళిపోతున్నారు. ఈ రాజకీయ నాయకులు అధికారులు చెప్పే మాయమాటలు ప్రజలు ఎప్పటికప్పుడు నమ్మి మోసపోతున్నారు. ఒకరోజు టేపుపట్టుకుని రోడ్డుమార్జిన్ కొలుస్తూ ఉంటారు. మరొకరోజు కొలతల మిషన్‌పెట్టి హడావడిచేస్తూ ఉంటారు. ఇవన్నీ ఒకటి, రెండు సంవత్సరాల నుండి చూస్తున్నవికావు, సుమారు ఎనిమిది ఏళ్ళ నుంచి మెయిన్‌రోడ్ విస్తరణ పేరుతో పాయకరావుపేట ప్రజలను ఇటు అధికారులు అటు రాజకీయనాయకులు చేస్తున్న మోసాలు. రోడ్డుమార్జిన్‌కు చిల్లరవర్తకుల సంఘం కోర్టులో కేసుతో ఆగిపోయిన ఈ మెయిన్‌రోడ్ విస్తరణ చిల్లరవర్తకులకు ప్రత్యామ్నాయం చూపి మెయిన్‌రోడ్ వేసుకోవచ్చుని కోర్టు చెప్పినప్పటికీ ఇటు అధికారులు అటు రాజకీయనాయకులు సమస్య ఈజీగా పరిష్కరించుకోవాల్సి ఉండిపోయి ఏవేవో లెక్కలు కట్టుకుంటూ ప్రయాణికులకు బొక్కలు పెడుతున్నారు. మెయిన్‌రోడ్ విస్తరణ చేయకపోయినా కనీసం మెయిన్‌రోడ్ మీద పడిన గోతులు అయినా తాత్కాలికంగా పూడ్చమని అధికారులు, రాజకీయ నాయకులను ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వీళ్ళకు కనికరమైనా ఉండటం లేదు. ఒకసారి గ్రామసభలో పంచాయితీ మెయిన్‌రోడ్ పూడ్చుకుంటున్నామని చెప్పి ఒకనాయకుడు చిన్నచిన్న చిప్పు బూడిదతో పూడ్చిన గోతులు బూడిద కొట్టుకుపోయి మళ్ళీపాత గోతులు దర్శనమిస్తున్నాయి. ఇదీ పాయకరావుపేట మెయిన్‌రోడ్ పరిస్థితి. కనీసం తాత్కాలికంగా మెయిన్‌రోడ్‌మీద ఉన్న గోతులు బూడిదతో కాకుండా తారువేసి వర్షంవచ్చినా కొట్టుకుపోకుండా రోడ్డు పూడ్చాలని ప్రయాణికులు మొరపెట్టుకుంటున్నారు. గౌతమ్ జంక్షన్‌నుంచి జాతీయ రహదారి వైజంక్షన్ వరకూ సుమారు రెండు కిలోమీటర్లు రోడ్డులో ప్రధానజంక్షన్‌లలో ఉన్న గోతులు ప్రయాణికుల గుండెలను గుబేల్‌మనిపిస్తున్నాయి. ఈ గోతుల్లోపడిన ప్రయాణికులు బ్రేక్‌డ్యాన్సుల మాదిరిగా ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఒక్కోసారి ఈ గోతుల్లో ప్రయాణికులు అదుపుతప్పి కాలు జారితే కన్నీళ్ళు పెట్టుకునే పరిస్థితులు ప్రత్యక్షంగా ఉన్నాయి. అనేకమంది ఈ గోతుల్లోపడి గాయాలపాలై కాళ్ళూచేతులు విరగ్గొట్టుకుని ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఈ మెయిన్‌రోడ్ విషయంలో ప్రజాప్రతినిదులు, అధికారుల తీరుపై పట్టణప్రజలు



అగ్గిమీద గుగ్గులం మాదిరిగా తీవ్రఆగ్రహంతో ఉన్నారు. సమయం వచ్చినప్పుడు అధికారుల భరతం ఎలా పట్టాలో రాజకీయనాయకులకు ఏరకంగా బుద్ధిచెప్పాలో ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ప్రభాతవార్త ఈ మెయిన్‌రోడ్డు విషయంపై అనేక కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ కథనాలు ఎన్నివచ్చినప్పటికీ ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధుల్లో చలనం రాకపోవడంపై పత్రికాముఖంగా మీరు చేయవలసింది మీరు చేస్తున్నారని వాళ్ళు స్పందించకుండా కనీసం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారంటున్నారు. పలు సంధర్భాల్లో ప్రభాతవార్తకు ఉన్న కనికరం అధికారులు ప్రజాప్రతినిధులకు లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డువిషయంలో ప్రజాప్రతినిధులు, అధికారుల తీరుతెన్నులపై ప్రజలు చీదరించుకుంటున్నారు.

## గవర్నర్ బండారు దత్తాత్రేయ నుంచి సంసద్ రత్న అవార్డును స్వీకరించిన విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు టూరిజం, ట్రాన్స్‌పోర్ట్ కల్చర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ విజయసాయిరెడ్డి శనివారం ప్రతిష్టాత్మక సన్సద్ ఢిల్లీలో శనివారం ప్రతిష్టాత్మక సన్సద్ రత్న అవార్డు అందుకున్నారు. స్థాయి సంఘం ఛైర్మన్ హోదాలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఢిల్లీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నుంచి ప్రతిష్టాత్మకమైన సంసద్ రత్న అవార్డును రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డికి అందజేశారు. తాను చైర్మన్‌గా ఉన్న స్థాయి సంఘానికి అవార్డురావడం సంతోషంగా ఉందని, అవార్డు గౌరవం సభ్యులందరికీ అలాగే పూర్వపు చైర్మన్‌కు దక్కుతుందని అన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ప్రజలతో సంతోషాన్ని పంచుకున్నారు.

## జి-20లో అభివృద్ధి పనులను పర్యటించి పరిశీలించిన మంత్రులు

5వ పేజీ తరువాయి

వివరించి ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్‌కు తెలిపారు. అనంతరం మూడసరలోవ రిజర్వేయర్‌లో ఉన్న సోలార్ ప్రాజెక్టు అను ఏర్పాటు చేసి విద్యుత్‌ను ఆదా చేయడమే కాకుండా కాలుష్యాన్ని నివారిస్తు ఆర్థిక లాభం జివిఎంసీ పొందుతుందన్నారు. 24 గంటలు ప్రజలకు మంచి నీటి సరఫరాను అందించడం జరుగుతుందన్నారు. వేస్ట్ వాటర్ మంచి నీటిని నగరంలో గల పరిశ్రమలకు సరఫరా చేయడం ద్వారా జీవీఎంసీకు ఆదాయం చేకూరుతుంది అని మంత్రి ఆదిమూలపు సురేష్‌కు అధికారులు వివరించారు. జి 20 సంబంధించి అభివృద్ధి పనులను సుందరీకరణ పనులను ఆయన పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయ్యాలని అధికారులను ఆదేశించారు. విశాఖ నగరాన్ని టాప్ 10 సిటీలలో ఒక సిటీగా ఉండేటట్లు తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంకల్పమని, ఆయన ఆదేశాల మేరకు విశాఖ నగరాన్ని మరింత సుందర నగరంగా అభివృద్ధి చేడయంతో పాటు పరిపాలన రాజధానిగా తీర్చిదిద్దాలనే స్థాయికి విశాఖ నగరం ముస్తాబ్ అవుతుందని తెలిపారు. అనంతరం సీతకొండ బీచ్ వద్ద వ్యూపాయిటు న్ డాక్టర్ వైఎస్ఆర్ వ్యూపాయింట్గా (సీతకొండ) దగ్గర అనే నామకరణం చేసేందుకు ప్రతిపాదనలను మంత్రి ఆదిమలకు సురేష్, గుడివాడ అమర్నాథ్‌కు తెలియజేశారు. ఈ సదస్సు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు రొయ్యి వెంకటరమణ, కె స్వాతి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్టూన్ ఫెస్టివల్‌లో పాల్గొన్న నగర మేయర్

5వ పేజీ తరువాయి

కొనియాడారు ఈ ఫెస్టివల్‌లో ముగ్గురు కార్టూనిస్టులను సత్కరించడం ఎంతో గౌరవంగా ఉందని ఏపీకు చెందిన ముగ్గురు సీనియర్ కార్టూనిస్టులను సత్కరించడం చాలా సంతోషంగా ఉందని లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఎం.శంకర్ రావు, టి వెంకట్‌రావు హరివెంకటరమణలను అందుకోవడం అభినందనీయమన్నారు.

## జీవీఎంసీ బడ్జెట్ రూ.4,300 కోట్లు


5వ పేజీ తరువాయి

గొలగాని హరివెంకటకుమారి ఆధ్వర్యంలో శనివారం జీవీఎంసీ కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్లు వాదోపవాదాల అనంతరం బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్టు కోరం ప్రకటించింది. వార్డుల్లో ఎక్కడా అభివృద్ధి కానరావడం లేదని మౌలిక సదుపాయాల కల్పన గాలికొదిలేశారని ఈ బడ్జెట్ అంతా అంకెల గారడీయేనని టీడీపీ బీజేపీ జనసేన తదితర ప్రతిపక్షాలు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేయగా భవిష్యత్తు అంతా జనరంజకంగానే ఉంటుందంట్రై వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు చెబుతూ బడ్జెట్ ఆమోదానికి మేయర్‌కు సూచించడంతో సమావేశం ముగిసినట్టయింది.

**ఎలక్ట్రికల్ ఖర్చు ఎలా చూపించారు:**

1955 మున్సిపల్ యాక్టు ప్రకారం బడ్జెట్ ప్రతిని మేయర్ చదివిన అనంతరం 86వ వార్డు కారొ ్పరేటర్ మాట్లాడుతూ వార్డుల్లో కనీసం పనులు జరగడం లేదని పెద్ద పెద్ద వార్డుల్లో సైతం పారిశుద్ధ్యం కార్మికులు కనీసం 50మంది కూడా లేరని గుర్తు చేశారు. ఒక్కో వార్డులో కనీసం 10మంది చొప్పున నియమించాలని డిమాండ్ చేయగా మిగతా సభ్యులు కూడా ఆయనకకు మద్దతు పలికారు. అదే విధంగా కొన్ని చోట్ల రూ. 1761.3 కోట్లు జమగా చూపించారు. అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన అమృత్ సహా వివిధ ప్రాజెక్టులకు కేటాయించిన రాబడి, ఖర్చుల వివరాలను చాలామంది చూపించారని ఇతర పద్దుల మాటేమిటన్నారు. రెండు సార్లు స్థాయిలో బడ్జెట్ లేకపోవడం దారుణం అన్నారు. వార్డుల్లో వాస్తవ పరిస్థితిని అధికారులు తెలుసుకోలేకపోయారని, కార్పొరేటర్లుతో కనీసం బడ్జెట కోసం చర్చించలేదని టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు ఆరోపించారు. ముడసర్లోవ రిజర్వాయర్‌కు గతేడాది రూ. 55కోట్లు నిర్వాహణ వ్యయం కింద చూపించగా ఈసారి రూ. 80 కోట్లుగా చూపించడంలో అంతర్యమేంటని ఆ ప్రాజెక్టును పీపీపీ కింద ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేశారుగా అని కార్పొరేటర్ వీరారావు ప్రశ్నించగా ఆ ఫైల్ ప్రభుత్వానికి పంపించామని లెక్కలన్నీ ప్రతిపాదలేనని మేయర్ సామధానమిచ్చారు. ఈ సారైనా పారిశుద్ధ్యం సిబ్బంది సంఖ్య పెంచి వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అంగన్‌వాడీ సెంటర్లు నాడు-నేడు పనులకు నిధులు వెచ్చించాలని సభ్యులంతా ముక్తకంఠంలో కోరారు. వచ్చే సెప్టెంబర్ నాటికైనా రూ. 15కోట్ల చొప్పున కేటాయించిన నిధుల్ని వార్డుల్లో పనులకు కేటాయించాలని కోరారు. సమావేశంలో మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ పి రాజాబాబు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఇదేం బడ్జెట్ : సీపీఎం గంగారావు**



ఈ బడ్జెట్ మోసపూరితంగా ఉందని కాగితాల్లో తప్పితే వేల కోట్ల బడ్జెట్ ఎక్కడా కనిపించడం లేదని సీపీఎం కార్పొరేటర్ డాక్టర్ బి,గంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితం నాటి ఆదాయ ఖర్చులే అంకెల మార్చేశారన్నారు. నవంబర్ 30, 2022లో స్థాయీ సంఘం సూచనలు మేరకు ఆదాయం రూ. 831 కోట్లుగా చూపించి ఖర్చును రూ.769 కోట్లుగా చూపించారని అలాంటప్పుడు అధికారులు పాలకవర్గం నేతలు చెబుతున్నట్టుగా రూ.4,063 కోట్లగా చూపించడం ఏంటంటూ మండిపడ్డారు. అదేవిధంగా రూ. 1250 కోట్ల కన్నా పెరగని బడ్జెట్‌ను రూ. కోట్లలో చూపిస్తున్నారంగూ ఆరోపించారు. ఇంజనీరింగ్ విభాగంలో అదే ఏడాదికి రూ. 596 కోట్ల ఆదాయం చూపిస్తే కేవలం మిగతా మొత్తాలు ఎటెళ్లిపోయాయని ప్రశ్నించారు. అదేవిధంగా ఏ వార్డులోనూ ఇస్తామన్న రూ. 1.5కోట్లు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని పనులే జరగనప్పుడు బడ్జెట్ ఎలా రూపొందిస్తారని టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు కౌన్సిల్‌లో అడిగారు. కాగా వివరణ ఇవ్వడంతో అధికారులకు సంబందం ఏంటని స్థాయి సంఘం సభ్యులు రెండుమార్లు సవరణ చేసి బడ్జెట్‌ను ప్రతిపాదించారు. కాబట్టి ఆ సభ్యులే సమాధానం చెప్పాలని జనసేన కారొ ్పరేటర్ పీతల మూర్తి యాదవ్ అడిగారు. సభలో కో-ఆప్షన్ సభ్యులు బెహారా భాస్కరరావు, కార్పొరేటర్ కంపా హనోకు మాట్లాడుతుండగా ప్రతిపక్ష సభ్యులు మండిపడ్డారు. రాజకీయాలకు ముడిపెట్టొద్దని హితవు పలికారు. అధికర పార్టీ సభ్యులు ఈ బడ్జెట్ సూపర్ అని చెబుతుండగా ప్రతిపక్షాల సభ్యులు వీరారావు, బొండా జగన్నాధం, రెయ్యి వెంకటరమణ, గాడు చిన్నకుమారి, శరగడం అప్పలనాయుడు తదతరులు తిప్పికోట్టారు. తొలుత ప్రజలకు అన్ని వసతులూ కల్పించాకే బడ్జెట్ గూర్చి మాట్లాడాలని టీడీపీ సభ్యులు ఉపదేశించారు.

## మూడో విడత వైఎస్ఆర్ ఆసరా వీక్షణలో మహిళలు కోలాహలం



రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి మూడో విడత వైయస్ ఆర్ ఆసరా (మహిళా సంఘాల రుణమాఫీ)ని శనివారం అమరావతిలో ప్రారంబించిన అధికారిక కార్యక్రమాన్ని వీక్షించడానికి ప్రతీ సచివాలయంలో మహిళలు కోలాహలంతో పండుగ వాతావరణంలా ఉంది. జెడ్డంగి సచివాలయంలో మండల సర్పంచులు సమైఖ్య అద్యక్షులు, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి, ఏపియం ఆదినారాయణ, ప్రజాప్రతినిధులు, మహిళలు టి.వి.కార్యక్రమాన్ని వీక్షించారు. మండలంలో మూడో విడత 7062 మందికి రూ.2కోట్ల 61 లక్షలు రుణమాఫీ జరిగిందని, మూడు విడతలు కలిపి రూ.7కోట్ల 84 లక్షలు మాఫీ జరిగిందని ఏపియం ఆదినారాయణ అన్నారు. మూడో విడత కార్యక్రమాన్ని అధికారికంగా మండలస్థాయిలో ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్ చేతుల మీదుగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, ఉపసర్పంచ్ లోతా దుర్గ, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, శింగిరెడ్డి రవి, దొంగర శ్రీనివాస్, మహిళలు, విఓఏలు పాల్గొన్నారు. దూసరపాము సచివాలయం సర్పంచ్ చీడి శివ అద్యక్షతన మహిళలు, ప్రజాప్రతినిధులు టివి కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో దూసరపాము సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, యంపిటిసి నల్లా సత్యనారాయణ, పంచాయతీ ఇన్‌చార్జి మంతెన ముసలయ్య, విఒఏ కొల్లు నూకరత్నం, మహిళలు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంచాలి

## రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు



నర్సీపట్నం, మార్చి 25 ప్రభాతవార్త

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువును పెంచాలని రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు కోరారు. ఈ మేరకు విశాఖ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమణమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుకు ఈ నెల 27వ తేదీ వరకు మాత్రమే గడువు ఇచ్చారని, ఇంకొంత సమయం పొడిగిస్తే ఎస్సీ నిరుద్యోగ యువతి యువకులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ 60 వేల సబ్సిడీ మాత్రమే ప్రకటించారని, దాన్ని పాత పద్ధతిలోనే లక్ష రూపాయలు ప్రకటించాలని కోరారు. ఈ విషయమై అధికారులు సానుకూలంగా స్పందించి సమయం పెంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పూడి మల్లేశ్వరరావు, కస్తూరి వెంకటరావు, కోస అరుణ రాణి, సిరుపల్లి లలితా కుమారి, త్రివేణి పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాల పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

నర్సీపట్నం, మార్చి 25 ప్రభాతవార్త



నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాలలో 1986వ సంవత్సరంలో పాలిటెక్నిక్ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సమ్మేళనంకు సుమారు 80 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. 1986 బ్యాచ్కు చెందిన 11 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి ఈ సమ్మేళనంకు వచ్చారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సి.నాగమణి ప్రోత్సహం, ప్రోద్భలంతో ఈ సమ్మేళన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒక కమిటీగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యలు జివి.రామచంద్రరావు ఈ కార్యక్రమం విజయవంతంకు సహకరించిన సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# బుచ్చింపేట హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ



నర్సీపట్నం, మార్చి 25ప్రభాతవార్త

రోలుగుంట మండలం బుచ్చింపేట గ్రామంలో నవతరం (మన ఊరు మన బాధ్యత) నవతరం సభ్యులు 3 సంవత్సరం పురస్కరించుకొని 4 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా బుచ్చింపేట హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము నవతరం ఆధ్వర్యంలో పరీక్షా మెటీరియల్ ఇస్తున్నారని ఇదే కాకుండా పోయిన సంవత్సరం పరీక్షలు రాసినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు వచ్చిన మార్కులను బట్టి మొదటి బహుమతి, రెండో బహుమతి, మూడో బహుమతి ఇవ్వడం జరిగిందని అలాగే నవతరం గ్రామాల్లోని చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమ ఎన్నో చేస్తాము మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న వారందరూ 100/100 తెచ్చుకోవాలని మీ తల్లిదండ్రులకు మీ ఉపాధ్యాయులకు ఊరికి మంచి పేరు తీసుకు రావాలని మా నవతరం కోరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెడ్మాస్టర్ ఆర్.వి నరసింహారావు పాఠశాల ఉపాధ్యాయులు, నవతరం సభ్యులు సబ్బవరపు చంటి, కర్రీ ఏరుకు నాయుడు, చిటికెల అనిమిరెడ్డి రమణ, మద్దాల భరత్ కుమార్, చిటికెల వెంకటరమణ, నక్కల రాజు నాయుడు, నవతరం సభ్యులు పాల్గొన్నారు.

# బెంతు ఒరియాలను, బోయ వాల్మీకులను ఎస్సీల్లో చేర్పు తీర్మానంపై నిరసన జ్వాలలు

## వైసిపి ప్రభుత్వం మాట తప్పి గిరిజనులకు మోసం చేస్తుందన్న ప్రతిపక్షాలు, గిరిజన సంఘం నాయకులు

గూడెంకొత్తవీధి, మార్చి 25 ప్రభాతవార్త



గిరిజన ఎస్టి కులస్తులను రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని మాట ఇచ్చి నట్టేట ముంచే కార్యక్రమం చేపడుతుందని అందులో భాగంగానే శాసనసభలలో తీర్మానం చేశారని గూడెంకొత్తవీధి మండలం ప్రతిపక్ష నాయకులు, ఉద్యోగ గిరిజన సంఘాలు, ఆదివాసి జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో, ఏ ఒక్కరి అభిప్రాయాలను సేకరించకుండా రాజ్యాంగాన్ని బేఖాతరు చేస్తూ గిరిజనుల స్వేచ్ఛను భంగం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన (ఎస్టి) ప్రజలపై వివక్ష చూపడం విడ్డూరంగా ఉందని పలువురు మండిపడ్డారు. శాసనసభలలో బెంతు ఒరియాలను, బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానాలు జరుగుతుంటే గిరిజన ప్రాంత వైసిపి నాయకులు కనీసం స్పందించకుండా నిమ్మకు నీరెత్తనట్టు మౌనం పాటించడం సబబు కాదని తీవ్ర వ్యతిరేకత చూపారు. ఓట్ల కోసం తిరిగే అధికార పార్టీ నాయకులకు గిరిజనుల సమస్యలు అంతు పట్టవా? అంతా చులకనగా కనిపిస్తున్నాయంటూ నిరసన తెలిపారు. గిరిజన సమస్యలు పట్టని వారికి భవిష్యత్తులో తగిన సమాధానం చెప్పడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా గిరిజన ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతీయకుండా గిరిజన ప్రాంత అధికార పార్టీ నాయకులు స్పందించి ప్రభుత్వం ఇచ్చిన తీర్మానానికి వ్యతిరేకంగా శాసనసభలలో గొంతు విప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు, గిరిజన సంఘం నాయకులు, ఉపాధ్యాయ ఉద్యోగ గిరిజన సంఘాలు, ఆదివాసి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# స్పందనలో ఇచ్చిన దరఖాస్తు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

## మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి డిమాండ్

గూడెంకొత్తవీధి, మార్చి 25 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ గూడెం కొత్తవీధి మండలం పరిధిలో చిన్న పెద్ద అగ్రహారాలు, చెరుకుంపాకలు నూతలు, నక్కలమెట్ట, చిన్నగొంది, దోసులుమ్ములు, వీరవరం, దేవరపల్లి పంచాయతీలో పెద్దపాడు, కొయ్యూరు మండలంలో పలు గ్రామాల సమస్యల పరిష్కారం కోరకు స్పందనలు ఇచ్చిన దరఖాస్తులను మొక్కం చూసి పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా మాజీ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి కోరారు. ఆయా గ్రామాల ప్రజలు సమస్యలు పరిష్కారానికై అధికారులకు ఇచ్చిన కాలపరిధి ముగుస్తున్నప్పటికీ ఇప్పటివరకు సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపకపోవడం బాధాకరమని అన్నారు. గిరిజన మారుమూల ప్రాంతాలలో సమస్యలను అధికారులకు తెలిపేందుకు స్పందన కార్యక్రమం ఎంతో మేలు చేకూరుస్తుందని భావించామని, అయినప్పటికీ ఇప్పటివరకు సమస్య కార్యరూపం దాల్చకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి చొరవ చూపాలని కోరారు. సీలేరు ఏపీ జెన్కోలో పదివేలు కోట్లు అంచనా వ్యయంతో

# పంప్ స్టోరేజ్ ప్రాజెక్టుకు ప్రజాభిప్రాయ సేకరణ

## గ్రామసభ నిర్వహించిన వివిధ పార్టీ నాయకులతో చర్చించిన సర్పంచ్ వల్లిప్రసాద్

గూడెంకొత్తవీధి, మార్చి 25 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం సీలేరు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ వల్లిప్రసాద్ అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు గ్రామపంచాయితీ ప్రజలు పాల్గొన్నారు. ఏప్రిల్ 1న పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణం పై ప్రజా అభిప్రాయ సేకరణ సీలేరులో జరుపనున్నారని జెన్కో ఉన్నత అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు గ్రామ సభ నిర్వహించారు. ఏప్రిల్ ఒకటిన జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా అధికారుల ముందు గతంలో తెలియజేసిన డిమాండ్లను ప్రజలకు చదివి వినిపించారు. ఇక్కడే పుట్టి పెరిగిన విద్యావంతులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. విద్య వైద్యం మంచినీరు విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించాలని డిమాండ్లలో పేర్కొన్నారు. గ్రామ ఇన్చార్జి సర్పంచ్ వల్లి ప్రసాద్ ఎంపీటీసీ పిల్ల సాంబమూర్తి గ్రామసభను ఉద్దేశించి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారంపై దృష్టి సారించి ఐక్యం గా పోరాడినప్పుడే ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. అనంతరం జెన్కో కార్యనిర్వహణ చదరం మారిబాబు మాట్లాడుతూ పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన ప్రజలకు ఏటువంటి నష్టం జరిగిన ఎదుర్కోవడానికి ముఖ్యంగా స్థానికులను గుర్తించి రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఉన్నవారు ఇప్పటికే స్థానికంగా ఉద్యోగా బ్రతుకు తెరువుకు వచ్చిన వారికి రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు మంజూరు చేయకూడదని తెలిపారు. సీలేరు సర్పంచ్, ఎంపీటీసీలు సభ్యులుగా నియమించారు. సభ్యులుగా లాల్ అంబిక, నాల్ల వెంకటరావు (వైసీపీ) చిటికెల రాము, కె.సన్యాసిరావు (టీడీపీ), చదరం మారిబాబు, నక్కా బాల, (బీజేపీ), కాకే శ్రీనివాస, వాసుపల్లి అప్పారావు (కాంగ్రెస్), కె.మనోజ్కుమార్, కె.సిరుపతి (గిరిజన సంఘం) ఎస్.విజయ్కుమార్, జి.పిలోన్ (ఎస్సీ సంక్షేమ సంఘం)లను సభ్యులుగా ఎన్నుకున్నారు.

తీర్మానం వెనక్కి తీసుకోవాలని పోరాటం ఉధృతం

# రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మాజీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం హెచ్చరిక

అరకులోయ, మార్చి 25 ప్రభాతవార్త

బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మాజీ కమిషన్ సభ్యుడు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు సివేరి అబ్రహం హెచ్చరించారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలనడం కోవడం తగదన్నారు. రాజకీయ లబ్ది కోసమే ఈ రకమైనటువంటి నిర్ణయాన్ని తీసుకున్నారని, ఆదివాసీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. ఇప్పటికైనా బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం నిరంతరం గిరిజన సమస్యలపై పోరాడుతుందని, ఆదివాసీలకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

# శాంతి సాధన పాఠశాలలో కన్నుల పండుగగా తల్లిదండ్రుల దినోత్సవ వేడుకలు

## తల్లిదండ్రుల కోరికలను నెరవేరుస్తూ భవిష్యత్తుకు బాటలు వేయండి : విద్యార్థులతో కరస్పాండెంట్ హరి ఫిలిప్స్



గూడెంకొత్తవీధి, మార్చి 25, ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం ఆర్వి నగర్ శాంతి సాధన పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. పిల్లల తల్లిదండ్రులు విచ్చేసి పాఠశాలలో తమ పిల్లల ప్రదర్శించిన కార్యక్రమాలను వీక్షించారు. ప్రతి విద్యార్థి తమ ప్రతిభను తల్లిదండ్రుల ముంగిట ప్రదర్శించారు. విద్యార్థులకు ఆటలలో, చదువులో, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవ్వడంలో, అన్ని ఫార్మాట్లకు ముందు ఉన్నవారికి స్కూల్ యాజమాన్యం సర్టిఫికెట్స్ని బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ హరి ఫిలిప్స్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ బద్ధంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకుంటేనే తల్లిదండ్రుల కష్టానికి ఫలితం ఉంటుందని, ఎన్ని కష్టాలు ఉన్న పిల్లలకు చదివించడంలో తల్లిదండ్రుల పాత్ర అమోఘమని అన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించడంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయరాదని సూచనలు సలహాలు ఇస్తూ, పిల్లల పట్ల వారికి ఉండవలసిన బాధ్యత గురించి వివరించారు. అనంతరం ఆత్మీయ విందుతో తల్లిదండ్రుల దినోత్సవ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. శాంతి సాధన పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కూనవరం రుద్రంకోట రేవు పాట ఖరారు

## రికార్డు స్థాయిలో 36 లక్షల 30 వేలకి వెళ్లిన రేవు పాట



కూనవరం,మార్చి 25 ప్రభాతవార్త

కూనవరం రుద్రంకోట మధ్య గోదావరి రేవు పాట రికార్డు స్థాయిలో 36 లక్షల 30 వేలకు ఖరారు అయింది. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో ఎనిమిది మంది పాటదారులు పాల్గొన్నారు. వీఆర్పురం మండలం రేఖపల్లి గ్రామానికి చెందిన పూనం ప్రదీప్ కుమార్ అత్యధికంగా పాడటం తో అధికారులు ఖరారు చేయడం జరిగింది. గత ఏడాది రూ.19 లక్షల 5 వేలకు వెళ్లిన రేవు పాట ఈ ఏడాది అధిక మొత్తంలో పాడటం గమనార్హం. రేవు పాటలో మనిషికి రూ.40, మోటార్ సైకిల్కి రూ.50 రేట్లు ఖరారు అయినట్లు కార్యదర్శి సురేష్ తెలిపారు. ఈ వేలం పాటలో డిఎల్పిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఫణీంద్ర కుమార్, కూనవరం సర్పంచి కట్టం రాజమ్మ, రుద్రంకోట సర్పంచి స్వర్ణలత, ఎంపీటీసీలు సాంబశివరావు, కొమ్మని అనంతలక్ష్మి, ఎస్సై వెంకటేష్, విఆర్ఓ నాగరాజు, ఈఓఆర్డి సురేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం





యలమంచిలి, మార్చి 25 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీగా అవతరించిన తరువాత మొట్టమొదటిసారిగా కౌన్సిల్ సమావేశం ప్రారంభమైన వెంటనే సమావేశం నుండి అధికారులు తీరుకు నిరసనగా సమావేశం నుండి మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి వెళ్లిపోయారు. యలమంచిలి మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ప్రారంభానికి ముందుగా కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టే ఎజెండాలు మీద తీర్మానం మీద సమావేశంలో చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ నేను గతంలో సమావేశంలో పట్టణంలో కొత్తగా గృహ నిర్మాణాలు చేసుకున్నారని వారిలో కొంతమందికి మీటర్లు ఇవ్వద్దని విద్యుత్శాఖ అధికారులకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కాపీలు పంపించారని కానీ వారిలో చాలామంది మీటర్లు విద్యుత్ శక్తి మీటర్లు ఏర్పాటు చేసుకున్నారని నేను చెబుతున్న మీరు సమావేశంలో తీర్మాన కాపీ ఎందుకు పెట్టడం లేదని ఆగ్రహించి సమావేశం నుండి అర్ధాంతరంగా వెళ్లిపోయారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ టిపిఓ చర్చించి మీదట తీర్మానం కాపీని తయారు చేయడంతో మధ్యాహ్నం మున్సిపల్ సమావేశం తిరిగి ప్రారంభించారు. ఈ సమావేశంలో పట్టణంలో, మున్సిపాలిటీ పరిధిలో కొన్ని ప్రాంతాలలో రోడ్లు నిర్మాణానికి డ్రైనేజీ నిర్మాణానికి తీర్మానం ఆమోదించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త వార్డ్ కౌన్సిలర్ మరణేశ్వరరావు మాట్లాడుతూ గత సమావేశంలో కొన్ని సమస్యల మినిట్స్లో వ్రాసుకున్నారని వాటిలో ఎంతవరకు చెప్పమని వాటిని ఎంతవరకు పరిశీలించారని మున్సిపల్ అధికారులను నిలదీయగా వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా గతంలో తడి పొడి ప్రమాదకరమైన చెత్త డస్ట్ బిన్లను పట్టణంలోని ప్రజలకు పంపిణీ చేశారని వాటిని ఎంతవరకు పంపిణీ చేశారు. ఎన్ని ఇంకా ఉన్నాయి వాటిని లెక్కలు తేల్చాలని లేనిపక్షంలో తానే స్వయంగా పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని, యలమంచిలి మున్సిపాలిటీలో ప్రజలు పన్నులు కడుతున్నారని వాటి రూపంలో ఒక్క పైసా నిరుపయోగంగా ఖర్చయినా ఎవరైనా దారి మళ్లించిన వదిలిపెట్టేది లేదని చెప్పడంతో వెంటనే చైర్పర్సన్ రమాకుమారి స్పందిస్తూ దీనిమీద కమిటీని వేసి విచారణ పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి ఆదేశించారు. వైస్చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు మున్సిపల్ కౌన్సిలర్లు, టిపిఓ శ్రీలక్ష్మి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారి ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు ఎంపికైన యలమంచిలి క్రీడాకారులు



యలమంచిలి, మార్చి 25 ప్రభాతవార్త

ఈనెల28 నుంచి 31వ తేదీ వరకు రాజస్థాన్లోని కోట యూనివర్సిటీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు యలమంచిలి నుంచి ఇద్దరు బాలికలు ఎంపికైనట్టు జిల్లా టైక్వాండో కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. ఇటీవల యలమంచిలిలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో బంగారు పతకం సాధించిన వట్టి సౌజన్య, మురుకుర్తి హర్షిత జాతీయస్థాయికి ఎంపికయ్యారన్నారు. క్యాడెట్ బాలికల విభాగంలో సౌజన్య అండర్-44 కేజీలు, హర్షిత అండర్-37 కేజీలు విభాగాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు తెలిపారు. క్రీడాకారులను న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అచ్యుత రెడ్డి, యలమంచిలి టైక్వాండో క్లబ్ గౌరవాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములంపాక అచ్చంనాయుడు, అభినందనలు తెలిపారు.

# సీతం కళాశాలలో ముగిసిన ఆంగ్లభాషా నైపుణ్యాలపై కార్యశాల



మాధవధార, మార్చి 25 ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఆంగ్లభాషా నైపుణ్యాలపై జరిగిన రెండు రోజు కార్యాశాలలో విద్య స్పోకెన్ ఇంగ్లీష్ సాఫ్ట్ స్కిల్స్ సంస్థ అధినేత, శిక్షకుడు కె.చంద్రశేఖర్ విద్యార్థులకు భూతకాలంలో జరిగిన విషయాలను మాట్లాడేటప్పుడు తప్పులు దొర్లకుండా మాట్లాడటంలో శిక్షణను ఇచ్చారు. అదేవిధంగా వేదిక మీద భయం లేకుండా మాట్లాడటానికి వివిధ శిక్షణ పద్ధతులను తెలిపారు. ప్రశ్నించడం ద్వారా క్రొత్త విషయాలు నేర్చుకోవడం గూర్చి వివరించారు. కార్యక్రమంలో లైఫ్ స్కిల్స్ ట్రైనర్ జెట్లి కూడా పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి. రామ్మూర్తి, ఆంగ్ల అధ్యాపకులు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

మాధవధార, మార్చి 25 ప్రభాతవార్త



బాల భాను విద్యాలయంలో ప్రైమరీ విభాగంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ జరిగాయి. ఎల్కేజీ యూకేజీ విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాలు, యూకేజీ విద్యార్థులకు గ్రాట్యూడ్ డే సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి జగద్గురు పీఠం ప్రధాన కార్యదర్శి, బాలభావన విద్యాలయం కరస్పాండెంట్ బి.రామకృష్ణ రాజు దంపతిను ప్రిన్సిపల్ ఎస్వి శుభశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ టి.మనోరమణి వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ రమణరావు యూకేజీ టీచర్ జ్యోతి ఎల్కేజీ టీచర్ భవాని, హేమలత ప్రవీణ, టీచర్స్ ఉషా, బాలభారతి, రోహిణి, మంగ, ఎం.లక్ష్మి, పద్మజ, పార్వతి, రజని, రాజేశ్వరి, ఏవిబి లక్ష్మి పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతి జగనన్నతోనే సాధ్యం : బొడ్డు సత్తెమ్మ

భీమునిపట్నం, మార్చి 25, ప్రభాతవార్త



భీమిలి మండలం, పెదనాగమయ్యపాలెం సచివాలయంలో జగనన్న 3వ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సత్తెమ్మతో పాటు లబ్ధిదారు మహిళలు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సత్తెమ్మ మాట్లాడుతూ ఇంటికి వంటింటికి పరిమితం అయిన నేను రిజర్వేషన్లో సర్పంచ్ కాగలిగాను అంటే అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వలనే అని పాదయాత్రలో ఆయన మహిళలు కష్టాలు విని ఏదైతే మాటిచ్చారో ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టు కొన్నారని గత ప్రభుత్వాలు మహిళలకు కేవలం ఎలక్షన్లో ఓటు బ్యాంకుగా చూసి గెలిచాక అలసత్వం చూపితే వైసిపి ప్రభుత్వంలో మహిళా పక్షపాతి అయిన రాజన్న బిడ్డ అన్ని రంగాల్లో మహిళలకు పెద్ద పీట వేసి సముచిత స్థానం కల్పించారని ఆయన ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలు వలన మహిళలు ఆర్థికంగా చిరు వ్యాపారులుగా కూడా ఎదిగారని మేమంతా ఆయన వెంటే ఉంటామని అన్నారు. ఎంపిటిసి తోట ఎల్లారావు, పంచాయితీ కార్యాచరణ వర్గం, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు వేలం

భీమునిపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

భీమునిపట్నం ఎస్.ఇ.బి.స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన 06 ద్విచక్రవాహనాలు, 01 ఆటో మొత్తం 07 వాహనాలకు 27న సోమవారం సాయంత్రం 4గం.కు భీమునిపట్నం ఎస్ఇబి స్టేషన్ ఆవరణలో, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, ఎస్ఇబి విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో బహిరంగ వేలం వేయబడునని కావున బహిరంగ వేలంలో పాల్గొనేవారు ముందుగా ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నామని వేలంలో హెచ్చు పాటదారుడు పాటలో పాడిన సొమ్ము, 18% జిఎస్టి కలిపి వెంటనే చెల్లించవలెనని ఇన్స్పెక్టర్, ఎస్ఇబి స్టేషన్, భీమునిపట్నం తెలిపారు.

# నిరుపేద విద్యార్థినికి ఆర్థిక చేయూత

భీమునిపట్నం, మార్చి 25 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రేవిడి జడ్పీహెచ్ స్కూల్లో తరగతి 9వ తరగతి చదువుతున్న వెంకటాపురం కల్లాలకు చెందిన చెందిన నిరుపేద విద్యార్థినీ కే రేవతి చదువుకునే నిమిత్తం రౌతుల పాలెం గ్రామానికి చెందిన గండ్రేటి శ్రీను అనే యువకుడు నగదుతో పాటు పుస్తకాలు బ్యాగు పెన్నులు చదువుకు అవసరమైన ప్రతి వస్తువును పాఠశాల ఉపాధ్యాయులు చేతుల మీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేవిడి జడ్పీహెచ్ స్కూల్ ఇంగ్లీష్ టీచర్ కాళ్ల శ్రీను పెద్ద ఉపాధ్యాయులు, విద్యార్థులు గండ్రేటి శ్రీనుకి అభినందనలు తెలిపారు.

# వ్యాధిగ్రస్తులకు ఉచితంగా చెప్పులు పంపిణీ

పద్మనాభం మార్చి 25 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలోని రెడ్డిపల్లి గ్రామ పంచాయితీలో ఉన్న కళ్యాణ మండపం వద్ద గ్రామంలో ఉన్న కుష్టి వ్యాధి, ఫైలేరియా కాళ్ల వాపు ఉన్నవారికి లేప్రా సొసైటీ సంస్థ ఫిజియోథెరపిస్టు వారి సహకారంతో, బిఈడిటి-ఆర్ఈ ఏసిహెచ్ సంస్థ డిసిఓ వి.గురునాథరెడ్డి సుమారు 50 మందికి ఎంసిఆర్ చెప్పులు రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సిరుగుడి ఆదిబాబు ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదిబాబు మాట్లాడుతూ ఈ వ్యాధిగ్రస్తులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అప్పుడే ఈ వ్యాధులను అదుపులో పెట్టగలమని అన్నారు. సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

లాభాపేక్షే ధ్యేయం కాకుండా సేవా భావంతో నడుపుతున్న న్యూ లైఫ్ స్కూల్

# ఫ్యాకల్టీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఏయూ డా.ఎస్.శ్యామ్ కుమార్



ఆనందపురం, మార్చి 25, ప్రభాతవార్త

లాభాపేక్షే ధ్యేయం కాకుండా గ్రామీణ ప్రాంతంలో నిరుపేద విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్న న్యూలైఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సేవలు ప్రశంసనీయమని ఆంధ్ర యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ ఫ్యాకల్టీ డా.ఎస్.శ్యాంకుమార్ అన్నారు. శనివారం మండలంలోని గొట్టిపల్లి న్యూలైఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 17వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మారుమూల గ్రామంలో ఒక కార్పొరేట్ విద్యా సంస్థ మాదిరిగా అన్ని వసతులు కల్పిస్తూ అతి తక్కువ ఫీజులతో ఆంగ్ల విద్యను అందించడమే కాకుండా తల్లిదండ్రులు లేని అనాధ బాలబాలికలను అక్కున చేర్చుకొని వారికి అన్ని వసతులు కల్పిస్తూ ఉచిత విద్యను అందిస్తున్న న్యూలైఫ్ విజనరీ, డైరెక్టర్ డా.కే.శ్యామ్ మాథ్యూస్, ప్రిన్సిపాల్ కే జయశ్యామ్కు ఆయన అభినందించారు. గ్రామీణ వైద్యుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం జోష్ మాట్లాడుతూ 2005 సం.లో మారుమూల గ్రామమైన గొట్టిపల్లిలో న్యూలైఫ్ ఇంగ్లీష్ మీడియం స్థాపించి పేద విద్యార్థులకు ఆంగ్ల విద్యను అందుబాటులోకి తెచ్చారని ఆయన అన్నారు. అంతేకాకుండా ఎంతోమంది అనాధబాల బాలికలను అక్కున చేర్చుకొని వారికి అన్ని వసతులు కల్పించి ఉచితంగా విద్యను అందించారని ఆయన అన్నారు. సర్పంచ్ గంటా జగదీశ్వరరావు మాట్లాడుతూ గొట్టిపల్లి పంచాయితీలో ఇటువంటి మంచి పాఠశాల నెలకొల్పి మండలాలలోనే గొట్టిపల్లికి ఒక గుర్తింపు తెచ్చారని ఆయన అన్నారు.

# బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి: పాడేరు గిరిజన సంఘం

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మతో శవ యాత్ర -అడ్డుకున్న పోలీసులు -పీకులాటలో మిగిలిన తలని దగ్ధం చేసిన గిరిజన సంఘం -తీర్మానాన్ని ఉపసంహరణ చేసుకొని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తాం: జాతీయ కార్యవర్గ సభ్యుడు అప్పలనర్స

పాడేరు, మార్చి 25, ప్రభాతవార్త



జీఓ నెంబర్ త్రీ రిజర్వేషన్పై అసెంబ్లీలో తీర్మానం చేయడంలో లేని శ్రద్ధ, బోయవాల్మీకిను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి జగన్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంలో ఎందుకనీ జగన్ ప్రభుత్వాన్ని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స ప్రశ్నించారు. పాడేరు జిల్లా కేంద్రంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆర్.టి.సి కాంప్లెక్స్ ఆవరణలో ర్యాలీతో పాటు ప్రభుత్వ దిష్టబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. తలార్సింగ్ పెట్రోల్ బంక్ సమీపంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ శవయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. గిరిజన సంఘం కార్యకర్తలు, పోలీస్ల మధ్య దిష్టిబొమ్మను ఇరువైపు లాగడంతో మిగిలిన తలభాగంను గిరిజన సంఘం నాయకులు దగ్ధం చేశారు. ఎస్ఐ లక్ష్మణరావు, సిబ్బంది ఎంత చెప్పినా వినకుండా నాయకులు చేతిలో మిగిలిన తభాగాన్ని పోలీసులు సమక్షంలోనే దగ్ధం చేశారు. అనంతరం అక్కడ నుండి ర్యాలీగా పాడేరు ఆర్.టి.సి కాంప్లెక్స్ చేరుకొని రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో వద్ద గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పల నర్స మాట్లాడుతూ బీసీ ఏ జాబితాలో ఉన్న బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలిపితే గిరిజనులకు తీవ్రమైన ఉద్యోగ, ఉపాధ్యాయ, ఉపాధి రంగంలో నష్టం ఉంటుందని, రాజకీయ భవిష్యత్తు కూడా గిరిజనులకు ఉండదని ఆయన విమర్శించారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించడం వల్ల రాజకీయ ప్రయోజన పొందాలని, గిరిజనుల ద్రోహం చేయడానికి జగన్ ప్రభుత్వం వైఖరిని గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. తక్షణమే అసెంబ్లీ తీర్మానం వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఆదివాసీలతో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు పి.లక్కు, సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి వి.ఉమామహేష్ రావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎల్.సుందర్రావు, పోతురాజు, సంఖర్, ఎస్.ఎఫ్. ఐ.నాయకులు పాపారావు, మత్స్యరాజు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 5న ఢిల్లీ కార్మిక ప్రదర్శన విజయవంతం చేయండి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు




పాడేరు,మార్చి25,ప్రభాతవార్త

కేంద్రంలో మోడీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసనగా కార్మిక కర్షక పెద్ద ఎత్తున ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగుతున్న పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం పాడేరు జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులను యజమానులకు బానిసలుగా చేసే మోడీ ప్రభుత్వం విధానాలను ఓడించాలని అన్నారు. కేంద్రంలో బిజెపి పాలన వచ్చిన దగ్గర నుండి కార్మికులు ఉద్యోగులు రైతులు వ్యవసాయ కూలీలు మధ్యతరగతి ఇలా అనేకమంది మోడీ విధానాల వల్ల ఇబ్బందులు గురువుతున్నారని తెలిపారు మోడీ విధానాలు ఆదాని అంబానీ ఆస్తులు పెంచుకోవడం కోసమే ఉపయోగపడుతున్నాయని తెలిపారు ఢిల్లీ ప్రదర్శనలో ఐదు లక్షల పైగా పాల్గొంటారని తెలిపారు. అనంతరం పోస్టర్ విడుదల చేశారు. జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్, అప్పలనాయుడు, సత్యనారాయణ, ఎస్వీ పోతురాజు, శంకర్రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శివ, ప్రభుదాసు, ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దుర్యోనాగమ్మ, మంజుల, లక్ష్మి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆసరా మూడవ విడత

## జిల్లాలో 8,471 సంఘాలలోని 83,291 మంది సభ్యులకు రూ.33.46 కోట్ల లబ్ధి


పాడేరు, మార్చి 25,ప్రభాతవార్త



ఏలూరు జిల్లా దెందులూరు నుంచి శనివారం వైఎస్సార్ ఆసరా పథకం కింద మూడవ విడత ఆర్థిక సహాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పరిషత్ చైర్పర్సన్ జే. సుభద్ర, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, స్థానిక ఎం.ఎల్.ఎ కే. భాగ్యలక్ష్మి, జిసిసి, ట్రైకార్, మార్కెట్ కమిటీ, వ్యవసాయ సలహా మండలి కమిటీల చైర్పర్సన్లు డా.శోభాస్వాతిరాణి, ఎస్.బుల్లిబాబు, కే.సూరిబాబు, ఎం.సరవతి, డిఆర్డిఎ పిడి మురళి, స్వయం సహాయక బృందాల సభ్యులు తదితరులు వీక్షించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం అనంతరం జిల్లాలో 8,471 సంఘాలలోని 83,291 మంది సభ్యులకు 33 కోట్ల 46 లక్షల 60 వేల లబ్ధి చేకూరుస్తూ నమూనా చెక్కును జిల్లా పరిషత్ చైర్పర్సన్ జే.సుభద్ర, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తదితర అతిధుల చేతుల మీదుగా అందజేశారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ జే.సుభద్ర మాట్లాడుతూ మహిళ బాగుంటే, కుటుంబం బాగుంటుందనే నమ్మకంతో ముఖ్యమంత్రి ఆసరా పథకం ద్వారా మహిళల ఆర్థిక సామాజిక ఎదుగుదలకు ఆస్కారం కల్పించారని చెప్పారు. జిల్లా కలక్టర్ సుమీత్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అక్క చెల్లెమ్మల జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకురావాలని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఆలోచనతో వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. జిసిసి చైర్పర్సన్ డా.శోభాస్వాతీరాణి ముఖ్యమంత్రికి గిరిజనులపై ప్రత్యేక మక్కువని, గిరిజనులకోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

# నిజమైన ఎస్టీలకు అన్యాయం చేస్తున్న సీఎం జగన్

పాడేరు, మార్చి25, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి వ్యవహారం ఉసరవెల్లి వ్యవహారమని, బోయ వాల్మీకి, బెంతో-ఒరియాలను, నిజమైన ఆదివాసుల జాబితాలో కలపడం, కేవలం ఓట్లకోసమేనని పూర్తిగా అందరకు అర్థమైపోయిందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఆడపా బొంజు నాయుడు ఆరోపించారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా బీ జగన్ రెడ్డి వ్యవహారం ప్రజలు వద్ద ఫలించదని బొంజునాయుడు అన్నారు. శాసనసభలో ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని అల్లూరి జిల్లాకు చెందిన ఆదివాసి శాసన సభ్యులు వ్యతిరేకించాలని, లేని పక్షంలో మీమీ పదవులకు రాజీనామాలు సమర్పించి, మీ మీ నియోజకవర్గాలకు రావాలని, లేని పక్షంలో ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి పరిపాలన సాగించకోవాలని బొంజు నాయుడు డిమాండ్ చేశారు.

## ఆధ్యాత్మిక చింతనే ఆనందానికి మూలం



**– మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ**

**గరివిడి, మార్చి 25 ప్రభాతవార్త :** ఆద్యాత్మిక చింతనే ఆనందానికి మూల మని మాజీ ఎంపీ, వైకాపా నాయకురాలు బొత్స ఝాన్సీ లక్ష్మీ అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆద్యాత్మికతత్వాన్ని అలవరుచుకోవాలని ఆమె ఆకాంక్షించారు. తిరుమల తిరుపతి దేవస్థానం మంజూరు చేసిన పది లక్షల నిధులు, గ్రామస్తుల ఆర్థిక భాగస్వామ్యంతో నిర్మాణం చేపట్టనున్న రామాలయంకి ఆమె విజయరాంపురంలో శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో ఆద్యాత్మికత వెల్లివిరుస్తోందని పేర్కొన్నారు. ఆలయాలు పల్లె ప్రజలకు భక్తితత్వాన్ని పెంపొందించేందుకు నిలయాలుగా నిలవడం ముదావహమని ఆమె అన్నారు. ప్రతీ ఒక్కరూ సన్మార్గంలో నడిచేందుకు, ఉత్తమ సమాజం ఆవిష్కరణకు భక్తే మూలమని ఝాన్సీ లక్ష్మీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, పాసి సన్యాసిరావు, మన్యాల త్రినాథరావు పాల్గొని రామాలయ భూమి పూజని నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.


## ఎస్ఆర్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇక భూస్థాపితమే!

**టీడీపీ పార్టీ ఇక తగ్గేదేలే – మాజీ ఎమ్మెల్యే కోళ్ల**



**శృంగవరపుకోట, మార్చి 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో టీడీపీపార్టీ ఇక తగ్గేదేలేదని రానున్న ఎన్నికల్లో వైసీపీపార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శనివారం మాజీ ఎమ్మెల్యే కోళ్ల పుట్టినరోజు సందర్భంగా ఎల్.కోటని ఆమె నివాసంలో భారీ ఎత్తున పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గంలో ఎస్.కోట,వేపాడ, కొత్తవలస, జామి, లక్కవరపుకోట మండలాలు నుంచి భారీగా టీడీపీపార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి మాజీ ఎమ్మెల్యే కోళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో టీడీపీ శ్రేణులు ఎంతో ఉత్సాహంతో ఉన్నారంటే అది పార్టీ అధినేత చంద్రబాబు నాయకత్వంలో ఇటీవలే ఎమ్మెల్సీలు సాదించిన విజయాలే కారణమని తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ పార్టీకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని చంద్రబాబు పాలనకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె తెలిపారు. టీడీపీపార్టీ ఎమ్మెల్సీల గెలుపుతో సీఎం జగన్‌కు ముచ్చెమటలు పట్టాయని తెలిపారు. వైసీపీపార్టీకు ధనబలం ఉంటే టీడీపీపార్టీకు జనబలం ఉందని తెలిపారు. ఇక రాష్ట్రంలో వైసీపీపార్టీ పతనం ప్రారంభమైందని వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న అవినీతి, అక్రమాలుపై చంద్రబాబు నాయకత్వంలో పోరాటాలు సాగిస్తామని అందుకు టీడీపీ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలో టీడీపీపార్టీ తగ్గేది లేదని నిరూపిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా నియోజకవర్గంలో పలు మండలాలు నుంచి వందలాది మంది వైసీపీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే కోళ్ల సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కోళ్ల కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పుట్టినరోజు వేడుకలు సందర్భంగా నియోజకవర్గ టీడీపీపార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కేకును కోళ్ల లలిత కుమారి కట్ చేశారు. మధ్యాహ్నం కోళ్ల నివాసం వద్ద భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీకు చెందిన మాజీ ఎంపీపీ,జడ్పీటీసీలు,మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, తెలుగు యువత, తెలుగు మహిళ, ఐటిడిపి,టిఎన్ఎస్ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యుటేషన్ల జారీలో జాప్యం వద్దు : జేసీ



**పార్వతీపురం,మార్చి 25 ప్రభాతవార్త :** మ్యుటేషన్ల జారీ విషయంలో జాప్యం తగదని సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్ తెలిపారు. భూముల రీసర్వే పక్కాగా నిర్వహించాలని ఆయన అన్నారు. రీ సర్వేకు సంబంధించి ప్రతి మండలానికి, గ్రామానికి ప్రత్యేకంగా నియమించిన సర్వేయర్లు, రెవిన్యూ అధికారులతో శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టరు మాట్లాడుతూ ప్రస్తుతం తయారు చేసిన సర్వే రికార్డులే రానున్న తరాలకు ప్రామాణికమని, పక్కాగా సర్వే నిర్వహించి సాగుదారు రైతులకు తప్పులు లేని భూహక్కు పత్రాలను అందించాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో భూమిపై సాగులో ఉన్నవారి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. మ్యుటేషన్స్, భూ పంపకాలు మొదలైనవి పూర్తిచేస్తే పని సులభతరమవుతుందన్నారు. మ్యుటేషన్స్ విషయంలో వేగవంతం ఉండాలని చెప్పారు. భూ రికార్డుల తయారీ, మ్యుటేషన్స్ విషయంలో గ్రామ రెవిన్యూ అధికారులు అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని ఆయన పేర్కొన్నారు. మ్యుటేషన్ల జారీలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, అయినప్పటికీ కొన్ని మండలంలో మ్యుటేషన్ల జారీలో జాప్యం జరుగుతోందని అన్నారు. ఇకపై ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి కె.హేమలత, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల, విలేజ్ సర్వేయర్లలు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను హరిస్తున్న మోడీ ప్రభుత్వం



**సాలూరు, మార్చి 25 ప్రభాతవార్త :** దేశంలో స్వాతంత్రం అనంతరం రాజ్యాంగపరంగా కార్మికులకు, కర్షకులకు, పేదవారికి, బలహీన వర్గాలకు అండగా ఉన్న చట్టాలను, రాజ్యాంగాన్ని నాశనం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంలో మోడీ పాలన ఉన్నాదని వీటిని వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు తెలిపారు. శనివారం ఉదయం ఆయన ఆధ్వర్యంలో కార్మికులు మోడీ విధానాలపై కరపత్రం కార్మికుల చేతుల మీదుగా విడుదల చేశారు. నాయుడు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా చట్టాలను మార్పు చేసి కార్మికులకు ద్రోహం చేయాలని చూస్తుందని, కార్మికుల సమస్యలపై ఏప్రిల్ 5న చలో ఢిల్లీ దర్నా కార్యక్రమానికి కార్మికులంతా కలసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంగ న్వాడి నాయకులు జానకి, ఈశ్వరమ్మ,గంగ తదితరులు పాల్గొన్నారు.

## లోగిశలో పోషక పక్వాడా వారోత్సవాలు



**గజపతినగరం మార్చి 25 ప్రభాతవార్త :** మండలంలోని లోగిస 2 అంగన్వాడి సెంటర్లో శనివారం పోషక పక్వాడా వారోత్సవాలు ఘనంగా జరిగాయి.లోగిస ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల కు పోషక విలువలపై అవగాహన కల్పించారు. జడ్పిటిసి గార తౌడు ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికలకు చిన్నతనములో వివాహాలు జరపరాదన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, దీనిని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలకు కేంద్రాల్లో ప్రభుత్వము పోషకాహారాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల, జిన్నాము, లోగేశ క్లస్టర్ లకు చెందిన అంగన్వాడీలు, సర్పంచ్ గార సూర్య కుమారి సూపర్వైజర్ సూర్యకుమారి, అంగన్వాడిల సంఘ అధ్యక్షురాలు సుభాషిని పాల్గొన్నారు.

## సఖీ గ్రూప్ పిల్లలకు అవగాహన



**బొబ్బిలి, మార్చి 25 ప్రభాతవార్త :** సఖీ గ్రూప్ పిల్లలకు పౌష్టికాహారం తీసుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎపిపి శంబంగి లక్ష్మి అన్నారు. శనివారం స్థానిక అన్ని ఉన్నత పాఠశాలకు సమావేశం ఏర్పాటు చేసారు. ఈసమావేశం లో ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ పోషణ పక్వాడాలో భాగంగా చిరు ధాన్యాలు వాడటం వల్ల ప్రయోజనాలు తెలియజేసారు. వాటికి సంబంధించిన స్టాల్స్ పెట్టి అవగాహన కల్పించారు. అలజంగి పాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు, ఉపాద్యాయులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి, మండలపార్టీ అద్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిడిఓ అల్లు బాస్కర రావు, ఎంఇఓ చెల్లా లక్ష్మణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖాదర్ దర్బార్‌లో దావతే ఇఫ్తార్..




**విజయనగరం టౌన్, మార్చి 25 (ప్రభాత వార్త) :** పవిత్ర రంజాన్ రెండో రోజు ఉపవాస దినాన్ని పురస్కరించుకుని హజరత్ ఖాదర్ బాబా ఔలియా దర్గా దర్బార్ షరీఫ్‌లో శనివారం సాయంత్రం దావతే ఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా జరిగింది. దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా.ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) ప్రేమతో అందరికీ ఇఫ్తార్ దావత్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం, ముస్లిమేతర సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రోన్ పైలట్ల శిక్షణకు డిజిసిఎ అనుమతి

**– సెంచూరియన్ విసి ప్రొఫసర్ రాజు వెల్లడి**



**నెల్లిమర్ల, మార్చి 25 ప్రభాతవార్త :** సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో డ్రోన్ పైలట్లకు రిమోట్ పైలట్ ట్రయినింగ్ ఆపరేషన్ (ఆర్‌పిటిఒ)లో శిక్షణ ఇచ్చేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) నుంచి అనుమతులు మంజూరు అయ్యాయని ఆ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు వెల్లడించారు. తన చాంబర్‌లో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. డ్రోన్‌ల తయారీతో పాటు పైలట్లకు శిక్షణ ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు. సెంచూరియన్ విజయనగరం, పర్లాఖిమిడి క్యాంపస్‌లలో వెయ్యి మంది పైలట్లకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మరో పక్క వ్యవసాయ రంగానికి ఉపయోగపడే కృషక్ డ్రోన్ తయారు చేసేందుకు కూడా ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు 16 లీటర్ల సామర్థ్యం గల కృషక్ డ్రోన్‌లను తయారు చేయడం వల్ల రైతులకు ఎక్కువ ప్రయోజనం ఉంటుందని వివరించారు.

**పరిశోధనలకు ప్రాధాన్యం :**

డ్రోన్ సామర్థ్యం పెంచేందుకు అవసరమైన పరిశోధనలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. దీని వల్ల రైతులకు, అటు ప్రభుత్వానికి మేలు కలుగనున్నదని అన్నారు. రానున్న ఖరీఫ్ నాటికి రైతులు తమ పొలాల్లో డ్రోన్ ల సహకారంతో ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేసుకునే వీలు కలుగుతుందని అన్నారు. ఈ డ్రోన్‌లతో ప్రభుత్వం కూడా రిమోట్ ప్రాంతాల్లో అవసరమైన సమాచారం సేకరించడానికి ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. డ్రోన్‌ల మరమ్మతుల కోసం హంగర్‌కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు వైసి రాజు వెల్లడించారు.

## సిఎంఎ ఫలితాల్లో ఆర్.ఎస్.అకాడమీ ప్రభంజనం



**విజయనగరం, మార్చి 25 ప్రభాతవార్త :** ప్రతిష్టాత్మకమైన సిఎంఎ ఇంటర్ ఫలితాల్లో నగరానికి చెందిన ఆర్.ఎస్. అకాడమి ఎప్పటిలాగే ప్రభంజనాన్ని సృష్టించింది. ఇటీవలనే ఈ ఫలితాలు వెల్లడయ్యాయి. కాస్ట్, మేనేజ్‌మెంటు అకౌంట్స్ (సిఎంఎ) ఇంటర్ పరీక్షలు ఈ ఏడాది జనవరిలో జరిగాయి. ఈ పరీక్షలకు ఆర్.ఎస్ అకాడమీ నుంచి పలువురు విద్యార్థినీ విద్యా ర్థులు హాజరయ్యారు. ఈ అకాడమీకి చెందిన 66శాతం మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. సి.హెచ్.సాహితి 800 మార్కులకు 441, పి.సాయిసందీప్ 412 మార్కులు, పి.శరత్‌చంద్ర 400 మార్కులు, పి.రత్నవినీక్య 400 మార్కులు, సి.హెచ్.అభిలాష 400 మార్కులకు 239 మార్కులు చొప్పున సాధించారు. అదేవిధంగా కె.నీలిమ 400 మార్కులకు 231 మార్కులు, ఎస్.శ్రావ్య 211 మార్కులు, డి.ఉపజ్ఞ 211 మార్కులు, కె.భావన 201, జి.భార్గవ్ 201 మార్కులు, కె.లావణ్య 200 మార్కులు చొప్పున సాధించారు. ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఆర్.ఎస్.అకాడమీ డైరెక్టర్ అంట్యాకుల రమేష్ సత్కరించి అభినందనలు తెలిపారు.

## వైయస్సార్ ఆసరాపై సీఎం వీడియో కాన్ఫరెన్స్

**వీక్షించిన డ్వాక్రా మహిళలు**



**గుమ్మలక్ష్మీపురం మార్చి 25 ప్రభాతవార్త :** వైయస్సార్ ఆసరా మూడో విడతను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా దెందులూరులో లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతు భరోసా కేంద్రంలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ మండల వెలుగు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కె దీనమయ్య, జడ్పిటిసి ఎం.రాధిక, వైస్ ఎంపీపీ లక్ష్మణరావు, ఎంపీడీవో సాల్మన్ రాజ్, వెలుగు ఏపిఎం ఆదయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, డ్వాక్రా సంఘాల మహిళలువెలుగు సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డీడీ



**మక్కువ, మార్చి 25 ప్రభాతవార్త :** ఎర్రసామంతవలస గిరిజన ఆశ్రమ పాఠశాలను మన్యం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సూర్యనారాయణ పాఠశాలను ఆకస్మికంగా శనివారం సందర్శించారు. త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షలపై మెరుగైన ఫలితాలు కోసం డిప్యూటీ డైరెక్టర్ విద్యార్థులకు సూచనలు చేశారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు పౌష్టికరమైన ఆహారం అందించాలని వార్డెన్ సాల్మన్ రాజుకు ఆదేశించారు. పాఠశాల స్థితిగతులను హెచ్‌ఎం విశ్వనాథంకు అడిగి తెలుసుకున్నారు ఏ విధమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని హెచ్‌ఎంకు డీడీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బోయ, వాల్మీకులను ఎస్టీలో చేర్చొద్దు

**– గిరిజనులు నిరసన**



**కురుపాం, మార్చి 25 ప్రభాతవార్త :** బోయ వాల్మీకులను ఎస్టిలో చేర్చొద్దంటూ గిరిజన సంఘం నాయకులు నిరసన తెలిపారు. శనివారం ఎం శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కురుపాం రావాడ జంక్షన్ వద్ద నిరసన తెలియజేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలో బోయ, వాల్మీకి జాతులు ఎస్టీలో కలిపేందుకు తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం గిరిజనులకు అన్యాయం చేయటమేనన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు, గిరిజన యువత పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**వేపాడ, మార్చి 25 ప్రభాతవార్త :** మండలంలోని బొద్దాం గ్రామంలో జనపు రెడ్డి ఈశ్వరరావు (38) క్యాన్సర్ వ్యాధి బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు వల్లంపూడి ఎస్.ఐ కె.రాజేష్ శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ శ్వరరావు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నాడు. ఈ పరిస్థితుల్లో వైద్యులను సంప్రదించగా ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని చెప్పడంతో బాధలు భరించలేక శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న కుటుంబీకులు హుటాహుటీన విశాఖ కెజీహెచ్‌కు తరలించగా శనివారం ఉదయం మృతి చెందినట్లు భార్యత జ్యోతి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 26 మార్చి 2023

## మహిళలు ఆర్థికంగా నిలదిక్కుకోవాలన్నదే సీఎం ఉద్దేశ్యం

**– వై.ఎస్.ఆర్.ఆసరా నిధుల విడుదలలో జిల్లాపరిషత్ ఛైర్మన్**


**– 3,92,613 మంది మహిళలకు వై.ఎస్.ఆర్.ఆసరాతో లబ్ధి**

**– మూడు విడతల్లో రూ.754.13 కోట్ల సహాయం అందజేత**



**విజయనగరం, మార్చి25 (ప్రభాత వార్త) :** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా నిలదిక్కుకోవాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. ఈ ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం గత మూడున్నరేళ్లలో చేపట్టిన ఏ పథకాన్నయినా, ప్రయోజనాన్నయినా మహిళల పేరుతోనే అందిస్తున్నారని పేర్కొన్నారు. ఏదైనా మాట ఇస్తే దానిని నిలబెట్టుకునే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులకు మూడో విడత వై.ఎస్.ఆర్.ఆసరా నిధుల విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఏలూరు జిల్లా దెందులూరులో శనివారం ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని 36,463 స్వయం సహాయక సంఘాల్లోని 3,92,613 మంది మహిళలకు రూ.251.30 కోట్ల మొత్తాన్ని మూడో విడత వై.ఎస్.ఆర్.ఆసరా సహాయంగా అందజేశారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక మహిళలకు రూ.213.32 కోట్లు, పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు రూ.37.98 కోట్లు మూడో విడత సహాయంగా అందజేస్తున్నట్టు జెడ్పీ ఛైర్మన్ వెల్లడించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో 4.85 లక్షల మంది మహిళలకు రూ.275 కోట్ల మూడో విడత ఆసరా సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని, ముఖ్యమంత్రి జగన్ 2019 ఏప్రిల్ నాటికి డ్వాక్రా మహిళలు చెల్లించాల్సి వున్న మొత్తం రుణాలను 4 విడతల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం సహాయం అందిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు ఇస్తున్న ముఖ్యమంత్రికి మహిళల అండదండలు, అభిమానం వుండాలన్నారు. మహిళలు రాజకీయంగా కూడా రాణించాలని, వారు సామాజికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వారికి 50 శాతం పదవులు కేటాయించి మహిళా సాధికారిత చేతల్లో నిరూపించారని చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని వర్గాలను సంతృప్తిపరచే కార్యక్రమాలను ప్రబుత్వం చేపడుతుందన్నారు. ఏదైనా వర్గాల్లో చిన్నచిన్న అసంతృప్తి వున్నప్పటికీ వాటిని తొలగించేవిధంగా చర్యలు చేపడతామన్నారు. అన్ని వర్గాల అండతో ఈ ప్రభుత్వం ఏర్పడిందని, అందరి సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. వై.ఎస్.ఆర్.కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పలువురు పాఠశాల విద్యార్థినులకు కంటి అద్దాలను జెడ్పీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, మేయర్ విజయలక్ష్మి తదితరులు అందజేశారు. జిల్లాలో ఇప్పటివరకు 3,821 మంది బాలికలకు కళ్లద్దాలను అందజేశామని కంటివెలుగు ప్రత్యేక అధికారి వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మెప్మా పి.డి. సుధాకర్, డిఆర్‌డిఎ ఏపిడి సావిత్రి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గూడెం సొసైటీ భవనాన్ని ప్రారంభించనున్న మంత్రి బొత్స



**గుర్ల, 25మార్చి ప్రభాతవార్త :** గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని ఈ నెల 27న రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ చేతులు మీదుగా ప్రారంభంచనున్నట్లు ఎంపిపి ప్రతినిది పొట్నూరు సన్యాసి నాయుడు తెలిపారు. గతంలో సొసైటీ అధ్యక్షులుగా ఉన్న బెల్లాన వెంకటరమణ భవనాన్ని సకాలంలో పూర్తి చేశారు. సుమారు 40లక్షలు రూపాయిలు సొసైటీ నిధులతో భవన సముదాయాన్ని నిర్మించారు. గత కొన్నేళ్లుగా భవనం లేక అద్దె భవనంలో విధులు నిర్వర్తించారు. అంతే కాకుండా ఎన్నో ఇబ్బందులు నడుమ సొసైటీ అధికారులు విధులు నిర్వర్తించే వారు ఎట్టికేలకు భవనం నిర్మాణంతో సొసైటీ పరిధిలో ఉన్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో తెట్టంగి, కెల్ల, జమ్ముపేట సొసైటీలకు స్వంత భవనాలు ఉన్నాయి. ఎట్టికేలకు గుడెం సొసైటీ భవనం పక్క భవనం నిర్మాణం పూర్తి అవడంతో ఈ నెల 27న మంత్రి బొత్స చేతులు మీదుగా ప్రారంభంచడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి



**గజపతినగరం, మార్చి 25 ప్రభాతవార్త :** మండలంలోని జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రమేష్ అన్నారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని గంగచోళ్ళ పెంట గ్రామంలో గల జగనన్న కాలనీలో నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను ఆయనతో పాటు మండల అధికారుల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడారు .సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పప్పు సుదర్శనం, తాసిల్దార్ మరడాన అరుణకుమారి హౌసింగ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గంగచొల్లపెంట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సఖీ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రమేష్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

**వైఎస్సార్ ఆసరా :**

2022 23 సంవత్సరానికి 3వ విడత వైయస్సార్ ఆసరా పథకం కింద రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంపిణీ చేస్తున్న కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రత్యేక అధికారి రమేష్, మండల అధికారులు తిలకించారు.

## ఎ.హెచ్.ఓ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం



**నెల్లిమర్ల, మార్చి 25 ప్రభాతవార్త :** విశాఖపట్నానికి చెందిన 'ఆల్వేజ్ హెల్పింగ్ అదర్స్' (ఎ.హెచ్.ఓ) ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శమని నగర పంచాయితీ వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. ఆ సంస్థ సమన్వయ కర్త కె.రాజేష్ ఆధ్వర్యంలో జరజాపు పేటలో శనివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. స్వచ్ఛంద రక్తదాన శిబిరం కూడా జరిగింది. ఈ శిబిరాన్ని వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎహెచ్‌ఓ ఫౌండేషన్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచిత వైద్య సేవలు నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. సుమారు 250 మంది రోగులు హాజరయ్యారు. వీరికి వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరానికి విశాఖ నుంచి మెడికోవర్, అనూ, సూర్తి ఐకేర్, పార్ధ డెంటల్ కేర్ ఆసుపత్రులకు చెందిన డాక్టర్ చిన్ని కృష్ణ, డాక్టర్ చరిష్మా, డాక్టర్ హేమ, డాక్టర్ భువన్ సాగర్ రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. శిబిరంలో 21 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సమన్వయకర్త రాజేష్‌తో పాటు సముద్రపు రామారావు,ఎస్ఐ పి.నారా యణరావు, ఎం.ఎం.నాయుడు, బోలే ఆదినారాయణ, పాండ్రంకి సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం తగదు




**పాచిపెంట, మార్చి 25 ప్రభాతవార్త :** బోయ వాల్మీక కులాలను ఎస్టీ జాబితాలో చేర్చినందుకు గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మండల కేంద్రమైన పాచిపెంటలో శనివారం నిర్వహించారు. వాల్మీకులను ఎస్టీ జాబితా లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం గిరిజన సంఘం మండల అధ్యక్షులు సూకురు అప్పలస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలుగా ఉన్న బోయ వాల్మీకులను ఎస్టీలో చేరుస్తూ అధికార వైసీపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనం కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణ యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 40 లక్షల మంది ఉన్న బోయ వాల్మీకులను ఎస్టీల్లో చేరిస్తే ఇప్పటికే ఉన్న గిరిజన తెగలు తీవ్ర అన్యాయానికి గురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు ఈ విషయంపైన స్పష్టంగా గిరిజనులకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం గిరిజన శాఖ సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొర దీనిపై స్పందిం చాలని గిరిజన పక్షాన నిలబడాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ తీర్మానాన్ని రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే జీవో నెంబర్ 3 ను పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమం అభివృద్ధి కోసం కేటాయించబడిన చట్టాలు హక్కులను అమలు చేయాల్సింది పోయి వాటిని తుంగలో తొక్కుతూ ఉండడం సరైనది కాదన్నారు. పోరాడి సాధించుకున్నటువంటి హక్కులు కాపాడడం కోసం గిరిజనులంతా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన సంఘం కొర్ర శ్రీనివాసరావు సొయారి లక్ష్మణరావు పాంగి ఉమా బోను శ్రీనివాసరావు దేవుడు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం



**సంతకవిటి, మార్చి 25 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలో శనివారం పదోతరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం (ఫేర్వెల్ పార్టీ) ఘనంగా జరిగింది. ఈ సంద ర్భంగా పదోతరగతి విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం దాసరి కృష్ణారావు మాట్లా డుతూ కొన్ని రోజుల్లో జరగబోయే పదోతరగతి పరీక్షలకు బాగా శ్రమించి చదవాల, పదోతరగతిలో మంచి మార్కులు సాధించాలని, పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పడం జరిగింది. భవిష్యత్తులో మీరు పోటీ పరీక్షలకు ప్రిపెరై మంచి ప్రభుత్వం ఉద్యోగాల్లో స్థిరపడాలని. శ్రమను ఆయుధంగా చేసుకుని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, మంచి స్నేహితులను సమకూర్చుకోవాలని, చెడు సహవాసాలకు, చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, కాలం విలువను తెలుసుకోవాలని, ప్రతి సెకండ్ కూడా విలువైనదని టైం మేనేజ్మెంట్ తెలియజేయాలని, భవిష్యత్తులో మంచి మంచి ఉద్యోగాలు సాధించి నలుగురికి ఉపయోగపడాలని హెల్పింగ్ నేచర్ను పెంచుకోవాలని, ఆధ్యాత్మిక ధోరణి కలిగి ఉండాలని తద్వారా మీకు మంచి నడవడిక ఉంటుందని నైతిక విలువలను పాటిస్తూ మంచి పౌరునిగా తయారు కావాలని విద్యార్థులందరికీ చెప్పడం జరిగింది. 2000 2001.లో ఈ పాఠశాలలో చదివిన పూర్వ 10వ తరగతి విద్యార్థులు ఇప్పుడు రాయబోయే 10వ తరగతి విద్యా ర్థులకు ఎగ్జామినేషన్ కిట్టును అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు. ఆదపాక దామో దర్‌రావు, ఎం.శివరామకృష్ణ, పి.గౌరినాయుడు, రాకోటి శ్రీనివాసరావు, వై.లక్ష్మి, నాగభూషణరావు ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**రాజాం, మార్చి 25 ప్రభాతవార్త :** జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ మెన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు రాజాం ప్రభుత్వ పాఠశాల ముగ్గురు విద్యార్థులు నైపుణ్యత పరీక్ష ల్లో ప్రతిభ కనబరిచారు. అకాడమిక్ సంవత్సరం 2022 - 23 సంవత్స రానికి గాను ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారికి 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 20వేల రూపాయలు స్కాలర్ షిప్ అందించడం జరుగుతుంది. పరీక్షకు 30 మంది హాజరుకాగా వీరిలో మొదటిసారిగా ముగ్గురు విద్యార్థులు నైపుణ్యత పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. వీరిలో భీంపల్లి కీర్తక (94), మొదటి స్థానంలో నిలవగా పాడాల మోజేష్ (93) ద్వితీయ స్థానం ఉషస్విని (84), మార్కులతో ఉత్తీర్ణత సాధిం చడంతో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి.నాగయ్య, సిబ్బంది పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అక్క చెల్లెమ్మలకు ఆసరా జగనన్న భరోసా



**సాలూరు, మార్చి 25 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో వైయస్సార్ ఆసరా మూడోవిడత సంబరాలు కమీషనర్ హనుమత్ శంకర్రావు ఆధ్వర్యంలో సిఎంఎం పుష్ప నిర్వహించారు. శని వారం ఉదయం కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన లైవ్ స్క్రీన్‌పై దెందులూరులో సీఎం జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్ చేయూత పథకాన్ని బటన్ నొక్కి ప్రారంభించే కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, వైస్‌చైర్మన్ జరజాపు దీప్తి స్క్రీన్‌పై తిలకించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ సీఎం అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మూడో విడతగా సుమారు 5.05 కోట్ల రూపాయలను నేరుగా వారి అకౌంట్లోకి పడుతుందన్నారు. దీని ద్వారా మహిళలకు వారు చేసే వ్యాపార అభివృద్ధికి ఆసరాగా నిలిచి వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటారని తెలియ జేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గిరి రఘు, రాపాక మాధవరావు, గొర్లె వెంకటరమణ, పప్పల లక్ష్మణ, మెప్మా సిబ్బంది గణపతి, ఆర్పీలు పాల్గొన్నారు.

## గొర్రె పందాలపై పోలీసులు దాడులు.. 9 మంది అరెస్టు



**వీరఘట్టం, మార్చి 25 ప్రభాతవార్త :** మండలంలోని కంబరవలస గ్రామ సమీప తోటలో గొర్రె పందేలు ఆడుతున్న శిబిరంపై శనిఆరం పోలీ సులు దాడులు నిర్వహించారు. వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహిం చామని ఇన్‌చార్జ్ ఎస్సై కిషోర్‌వర్మ విలేకర్లకు తెలిపారు. ఇందులో 6200 రూపాయల నగదు, 2 గొర్రెపోతులను స్వాధీనం చేసుకున్నామని, ఇందుకు సంబంధించి 9 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ఆరోగ్యం-పరిశుభ్రతపై అవగాహన



**రేగిడి, మార్చి 25 ప్రభాతవార్త :** మండలంలోని మునకలవలస గ్రామంలో జిఎంఆర్ ఐటి రాజాం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా 2వ రోజు గ్రామంలో ఆరోగ్యం-పరిశుభ్రత అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలను, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని విద్యార్థులు గ్రామంలో ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో రాజాం జిఎంఆర్ కేర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత జనరల్ వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 160 మంది రోగులు ఈ శిబిరంలో వైద్య సేవలు వినియోగించుకున్నారు. రోగులకు ఉచిత మందులు అందజేశారు. ఈ శిబిరంలో డాక్టర్ సతీష్ కుమార్, సిబ్బంది సేవలు అందించారు. అనంతరం స్థానిక ఎంపియుపి స్కూల్ విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి.చంద్రశేఖరరావు, హెచ్ఎం సూర్యకుమారి, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, గ్రామ యువత పాల్గొన్నారు.

## అవును.. వాళ్లంతా ఒకటయ్యారు..

### పంచాయతీ వేలంపాటలో సిండికేట్..



**గజపతినగరం, మార్చి 25 ప్రభాతవార్త :** అవును వాళ్లంతా ఒకటయ్యారు. ముందుగా రచించిన పథకం ప్రకారం పాటదారులంతా సమావేశం నిర్వహించు కుని ఒకేతాటిపై నడిచారు. వారనుకున్న ఒప్పందం ప్రకారం ఒకరికి వేలంపాట దక్కేటట్లు చేసుకోగలిగారు. గతంలో కంటే స్వల్ప మొత్తంలో వేలంపాట పెరిగిన పంచాయతీ ఆదాయానికి గండి పడినట్లేనని గుసగుసలు వినిపిస్తున్నాయి. పోటీ తీవ్రస్థాయిలో ఉంటే ఆదాయం ఎక్కువ మొత్తంలో పెరిగేదనే వాదన వినిపిస్తుంది. వివరాల్లోకి వెళితే.... పురిటి పెంట పంచాయతీ రోజువారి మార్కెట్‌కు పంచాయతీ కార్యదర్శి జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో సర్పంచ్ విజయలక్ష్మి అధ్యక్షతన వేలంపాట నిర్వహించారు. మొత్తం పాటదారులు 19 మంది 25 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొన్నారు అయితే పాట నిర్వహణ సమయంలో ఐదుగురు మాత్రమే పాటలో భాగస్వాములయ్యారు. చివరకు తామనుకున్న పాటదారునికి రెండు లక్షల అరవై ఒక్క వేల రూపాయలకు పాట దక్కేటట్లు చేసుకోగలిగారు. రేజేటి కూర్మారావు అనే పాట దారుడు వేలంపాట దక్కించుకున్నాడు. గతంలో రెండు లక్షల 25 వేల రూపాయలకు పాట వెళ్లగా, ఈ ఏడాది 36 వేల రూపాయలు స్వల్ప మొత్తంలో పంచాయతీకి ఆదాయం పెరిగినట్ల య్యింది. మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉన్నా ఉన్నతాధికారులకు ఆదాయం కొంత పెరిగిందని చూపించుకోవడానికి ఈ విధంగా చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఆసరాతో ఆర్థికంగా ఎదగాలి?



**గరివిడి, మార్చి 25 ప్రభాతవార్త :** వైఎస్సార్ ఆసరా సాయంతో మహిళా సంఘాల అక్కచెల్లమ్మలు ఆర్థిక స్వావలంభన సాధించాలని ఎంపిపి భర్త, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ మీసాల విశ్వేశ్వరావు, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు అన్నారు. జగన్మోహన్‌రెడ్డి సర్కార్‌లో మహిళలే సహయరాణులని మీసాల, వాకాడలు పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా నిధులు విడుదలను పురస్కరించుకుని ఏలూరు జిల్లా దెందులూరులో సి.ఎం.జగన్ సందేశాన్ని కోడూరు రైతు భరోసా కేంద్రంలో సోషల్ మీడియా ద్వారా అధికారులు, మహిళలతో వీక్షించిన మీసాల, వాకాడలు మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతీ ఒక్కరూ జగన్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. వైఎస్సార్ ఆసరాతో మహిళపక్షపాతిగా జగన్ నిలుస్తున్నా రన్నారు. మహిళలు సొంతంగా ఎదిగేందుకు వారు కాళ్ళమీద వారు నిలబడేందుకు, వారి జీవన విధానంలో పెనుమార్పులకు జగన్ సర్కార్ విభిన్న రకాలుగా ఆర్థిక చేయూత నందిస్తుందని మీసాల, వాకాడలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణమూర్తి, వైఎస్సార్ క్రాంతి పథకం ఎపిఎం లోపింటి పద్మ, గేదెల శంకరరావు, గేదెల కృష్ణవేణి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## కృషి పట్టుదల చాలా అవసరం గొంప క్రిష్ణ




**శృంగవరపుకోట, మార్చి 25 ప్రభాతవార్త :** ఏదైనా సాదించాలంటే కృషి పట్టుదల చాలా అవసరమని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు. వచ్చే నెల జరగ నున్న పదోతరగతి పరీక్షలు నేపథ్యంలో శనివారం ఎస్.కోట నియోజకవర్గం లోని ఎస్.కోట,జామి మండలాల్లో నున్న ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూలుకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన స్టేషనరీని గొంపక్రిష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు పదోతరగతి పరీక్షలే కీలకమని ప్రతీ ఒక్కరూ కృషి పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఒకప్పుడు నేను మంచి చదువులు చదువుకోవడం వలన మంచి ఉద్యోగం సంపాదించి అమెరికా వెళ్ళేనని విద్యార్థులకు తెలిపారు. ఇక చివరగా గొంపక్రిష్ణ విద్యార్థులందరకూ ముందుగా బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ కార్య క్రమంలో విశాఖ పార్లమెంట్ టీడీపీపార్టీ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్,ఎస్.కోట మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, మాజీ ఎంపీటీసీ కె.ఈశ్వరరావు,ఎస్.కోట ,జామి మండలాల టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శతశాతం ఉత్తీర్ణత సాదించేటట్లు చూడాలి



**వంగర, మార్చి 25 ప్రభాతవార్త :** మడ్డువలస బి.ఆర్.అంబేద్కర్ గురుకులకాలేజీ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాదించే టట్లు చూడాలని జిల్లా సాంఘిక సంక్షేమ సమన్వయకర్త, చంద్రావతి కాలేజీ ప్రిన్సిపాల్, టీచింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. శనివారం నాడు ఆమె మడ్డువలస బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కాలేజీని ఆకస్మికంగా సందర్శించారు. కాలేజీలో ఇంటర్ విద్యార్థులు, పరీక్షలు ఎలా రాస్తున్నారు, టెన్త్ విద్యార్థులు చదువు తీరు,తెన్నులను పరిశీలించారు. అనంతరం ఆమె టీచింగ్ సిబ్బంది, ప్రిన్సిపాల్‌కు కాలేజీ విద్యార్థులు, నూటికి, నూరుశాతం ఉత్తీర్ణత సాదించేటట్లు విద్యార్థులను తయారు చేయాలని సూచించారు. విద్యార్థులను ఒత్తిడికి,ఆందోళన కు గురి కాకుండా, ప్రశాంతంగా ఉండేటట్లు చూసి, వారిని చదివించేటట్లు అవసర మైన చర్యలు, చేపట్టాలని ఆదేశాలు జారీచేశారు. అంతే కాకుండావిద్యార్థినిలు అందరి ఆరోగ్యం విష యాలు వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు అందరినీ ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం హాస్టల్‌కు వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థినిలతో సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులు ఆహార పదార్థాలను వృథం చేయకూడదని, తిన్నంత ఆహారాన్ని వేసుకొని భోజనం చేయాలని సూచనలు చేశారు. రాబోయే టెన్త్ క్లాస్ పరీక్షలు ఎలా సన్నద్ధం అవ్వాలన్న విషయంపై చంద్రావతి విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె కాలేజీ సిబ్బంది, విద్యార్థులు మధ్య ఆమె ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## సీజ్ చేసిన వాహనాలకు వేలం పాట



**వీరఘట్టం, మార్చి 25 ప్రభాతవార్త :** నాటుసారాతో పట్టుబడిన నాలుగు వాహనాలను శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో డిఎస్పీ జీవి కృష్ణా రావు, సిఐ మురళీధర్ ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో ఒక ఆటో, మూడు ద్విచక్ర వాహనాలకు వేలం వేశారు. వీటిని సర్కార్ పాటగా 47వేల రూపాయలు నిర్వహించగా 48,300 రూపాయలకు వేలందారులు వేలం పాటలో దక్కించుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు 18 శాతం జిఎస్‌టి 8,694 రూపాయలు కలిపి 56,994 రూపాయలు ఆదాయం సమకూరింది. ప్రభుత్వం అనుకున్న ఆదాయం కంటే అదనంగా 9,994 రూపాయలు సమకూరింది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎస్సై కిషోర్‌వర్మ, ఎఎస్సై కృష్ణంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టిఎస్‌ఓ ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ



**బొబ్బిలి, మార్చి 25 ప్రభాతవార్త :** ఐఎన్‌టిఎస్‌ఓ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్ధులు ప్రతిభ కనబరిచారని పాఠ శాల ప్రిన్సిపాల్ మురళీధర్ తెలియ జేసారు. ఇటీవల జాతీయ స్థాయిలో ప్రతీ ఏడాది నిర్వహిస్తున్న ఇండియన్ నేషనల్ టాలెంట్ పరీక్షల్లో బొబ్బిలి శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి ఇద్దరు విద్యార్థులు, తృతీయ బహుమతి ఇద్దరు విద్యార్ధులు, నాలుగు,ఐదు స్థానాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 28 మంది బంగారు బహుమతుల143,మెరిట్ సర్టిఫికేట్లు 362 మంది సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గోనా చంద్రశేఖరరావు, ఇన్‌ఛార్జి ప్రసాద్,కోర్డినేటరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి నలుగురుకి గాయాలు





**గుర్ల, మార్చి25 (ప్రభాత వార్త) :** గుర్ల మండలం కొండ గండ్రేడు గ్రామంలో పిడుగుపడి నలుగురుకి గాయాలయ్యాయి. అందులో ఇద్దరు శ్వాస తీసుకోవటానికి ఇబ్బంది పడుతుండగా చీపురుపల్లి సిహెచ్‌సి హాస్పిటల్‌కి తరలించారు. తరాల జయ (35), పొట్నూరు లక్ష్మి (50), మంత్రి సింహాచలం (45), మంత్రి అప్పలరాము (46) అనే నలుగురు కొండ గండ్రేడు గ్రామం పొలాల్లో మొక్కజొన్న కంకులు విరుస్తుండగా పిడుగుపడడంతో గాయపడ్డారు. సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వీరిలో మంత్రి సింహాచలంకి సీరియస్‌గా ఉంది.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కండి

### - డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం, మార్చి25 (ప్రభాత వార్త) :** విద్యార్థులు సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో పదోతరగతి పరీక్షలకు సిద్ధం కావాలని, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం విద్యకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. పదోతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు రాయడంపై మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానికంగా ఒక ఫంక్షన్ హాలులో శనివారం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం ఒక కొత్త ఒరవడిగా పేర్కొన్నారు. దీనిని ఏర్పాటు చేసిన మున్సిపల్ విద్యాకమిటీని అభినందించారు. రాష్ట్రప్రభుత్వం విద్యకు, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యకోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా, సమస్తమూ ప్రభుత్వమే అందిస్తోందని చెప్పారు. చక్కని విద్యను అందించడంతో పాటు, మంచి పోషక విలువలతో కూడిన రుచికరమైన భోజనాన్ని కూడా ప్రభుత్వం అందజేస్తోందని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి, తమపై తల్లితండ్రులు, గురువులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ కాలం విలువను తెలుసుకోవడం విజయానికి మేలైన మార్గమని పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని, దానిని సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఏకాగ్రతను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇతర అంశాలకంటే చదువుకే ఎక్కువ విలువనివ్వాలన్నారు. కష్టాలకు, వైఫల్యాలకు కృంగిపోకుండా, ఆత్మహత్యల జోలికి వెళ్లకుండా, విశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు. ప్రతీఒక్కరూ ఉన్నత చదువులు చదువుకోవాలని, బాలికలు కూడా చిన్నవయసులోనే పెళ్లి జోలికి పోకుండా కనీసం డిగ్రీవరకు చదువుకొని, ముందుగా తమ కాళ్లమీద తాము నిలబడేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతతను అలవర్చుకోవాలని సూచించారు. ఆందోళన చెందకుండా పదొతరగతి పరీక్షలను రాయాలని కోరారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం ద్వారా తల్లితండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొనే వయసులో కష్టపడితే, జీవితంలో సుఖపడతారన్నారు. ఈ పదోతరగతి పరీక్షల్లో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ.25వేలు, రెండో విద్యార్థికి రూ.15వేలు, మూడో విద్యార్థికి రూ.10 వేలు నగదు బహుమానాన్ని ఇస్తానని ప్రకటించారు. ఈ సదస్సులో జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి, ఉప విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.తిరుపతినాయుడు, విద్యాకమిటీ సభ్యులు సంతోషికుమారి, బి.పద్మావతి, టి.సంధ్యారాణి, పార్టీ నాయకులు ఆశపు వేణు, ఉపన్యాసకులు రవికె మండా తదితరులు పాల్గొన్నారు.


## ఇద్దరు హెల్త్ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

### - జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి రమణకుమారి



**వంగర, మార్చి 25 ప్రభాతవార్త :** వంగర ప్రాదమికరోగ్య కేంద్రం పరిధిలో గల అరసాడ సబ్ సెంటర్ పరిధి లో గల ఇరువురు మెడికల్ సిబ్బంది పనితీరు బాగులేనందున ఇరువురుకు తీవ్రంగా హెచ్చరించి, వారికి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు జిల్లా వైద్యాధికారి రమణ కుమారి చెప్పారు. శనివారం ఆమె వంగర ప్రాథమికారోగ్య కేంద్రంను సందర్శించిన ఆమెను కలిసిన విలేఖర్లతో మాట్లాడారు. తాను వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వస్తుండే మార్గంలో ఉన్నటువంటి అరసాడ సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించానన్నారు. అక్కడ ఉన్నటువంటి ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం పనితీరు బాగులేదని, రికార్డులు మెంటినెన్సు సక్రమంగా లేవని, మెడికల్ మీద అవగాహనలేదని ఆమె తెలియజేశారు. పనితీరు సక్రమంగా లేనందున వారికి షోకాజ్ నోటీసు ఇచ్చిన ట్లు వివరించారు. ఇక నుంచైనా సిబ్బందిపనితీరు మెరుగు పర్చుకోవాలని ఆదేశాలు జారీచేసినట్లు తెలియజేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి రమణకుమారి వంగర పి.హెచ్ సిను సందర్శించారు. మండలంలో హెల్త్ సిబ్బందిపని తీరు మెరుగు,ప్రజలకు అవసరమైన వైద్య సేవలు మీదను మెరుగు పరిచే విధంగా అవగాహనపై రానున్న సోమవారం నాడు మండలంలో గల అందరు హెల్త్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలుచేయాలని ఆమె మెడికల్ ఆఫీసర్లుకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశం లో సిబ్బంది పని తీరు మెరుగు పడకపోతే,అటువంటి వారిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. నేను మళ్లీ వంగర మరికొద్ది రోజుల్లో వస్తానని,అప్పటికి పని తీరులో మార్పు రాక పోతే,అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆమె చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీలు, జరిపించాలని, ల్యాబ్‌లో అన్ని రకాల పరీక్ష, (టెస్ట్)లు చేయాలని వైద్యాధి కారులను, ల్యాబ్ టెక్నీషియన్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రక్త పరీక్షలు సక్రమంగా జరపలేదన్న ప్రశ్నకు ఆమె స్పందించి టెస్టులు చేయక పోతే చర్యలు తప్పవన్నారు. జిల్లాలో కొత్తగా 10 మంది డాక్టర్లను నియమించినట్లు ఆమె వివరించారురు. ఇందులో ఏడుగురు డాక్టర్లు జాయిన్ అయ్యారని, ఇంకనూ. ముగ్గురు వైద్యాదికారులు జాయిన్ కావాలన్నారు. వంగర మండలం నకు సంబంధించి నలుగురు డాక్టర్ ఉన్నారని, ఇందులో ఒక డాక్టర్‌ను సంతకవిటి డిప్యూటీషన్ మీద నియమించినట్లు తెలియ జేశారు. వంగర మండలంనకు ముగ్గురు మండలం వైద్యాధికారులు ఉంటారన్నారు. అనంతరం ఆమె హాస్పటల్లో గల రికార్డులను పరిశీలించారు. తదుపరి మందులు గదిని పరిశీలించి, మందులను పరిశీలించారు. మందులు సర్దుకోవటం సరిగా లేదన్నారు. ఆమె వెంట వైద్యాధి కారులు సుస్మితా దాయానా, సి.హెచ్.జ్యోతి, సిహెచ్ఓ చొక్కాకు రామారావు తదితరులు ఉన్నారు.

## మహిళల అభివృద్ధికి సీఎం కృషి : ఎంపీపీ



**శృంగవరపుకోట, మార్చి 25 ప్రభాతవార్త :** మహిళల అభివృద్ధికి సీఎం జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎంపీపీ సోమేశ్వ రరావు తెలిపారు. శనివారం ఏలూరు జిల్లా దెందులూరు సభలో సీఎం జగన్ ప్రారం భించిన వైఎస్సార్ మూడవ విడత ఆసరా ఆర్థిక సాయం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎస్.కోట మండలంలోని రైతు భరోసాకేంద్రాలు,సచివాలయాలలో టీవీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ సోమేశ్వరరావు ఈ సందర్భంగా మహిళలనుద్దేశించి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్ మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, ఇఓపీఆర్డీ శ్రీనువాసరావు, ఏపిఎం సురేష్, మహిళా సంఘాలు, పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27న బహిరంగ వేలం

**రామభద్రపురం, మార్చి 25 (ప్రభాతవార్త) :** మేజర్‌పంచాయతీ రామభద్రపురం గ్రామంలో అతి పెద్ద కూరగాయల మార్కెట్టులో ప్రతివారం ఆశీళ్ల వసూళ్లకై ఈ నెల 27న డివిజనల్ పంచాయతీ అధికారి సమక్షంలో బహిరంగ వేలం జరుగుతుందని పంచాయతీ ఈఓ సుప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలపాటలో పాల్గొన్న రోజూవారీ వసూళ్లకు రెండు లక్షలు, తహశీల్దార్ వారిచే ధృవీకరించిన ఎనిమిది లక్షలు విలువ చేసే సాల్వెన్సీ ధృవపత్రం సమర్పించాలని పేర్కొన్నారు.

## సేవాభావంతోనే నర్సింగ్ వృత్తిలో రాణింపు


### జిమ్సర్ ప్రోవిసి డాక్టర్ బి.గీతాంజలి



రుషికొండ, మార్చి 25, ప్రభాతవార్త

సహనం, సేవాభావంతో నర్సింగ్ వృత్తిని చేపట్టాలని అప్పుడే వృత్తిలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చి (జిమ్సర్) ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ లో వివిధ రాష్ట్రాలు నుంచి వచ్చి బి ఎస్సీ. నర్సింగ్ కోర్సులో ప్రవేశ పొందిన విద్యార్థులకు శనివారం నిర్వహించిన నర్సింగ్ వృత్తి ప్రతిజ్ఞ కార్య క్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు నర్సింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడం గీతం లక్ష్యం అని ఆయన తెలిపారు. వైద్య ఆరోగ్య రంగం విస్తరిస్తున్న కొద్ది నర్సింగ్ వృత్తికి డిమాండ్ పెరుగుతోందని, ప్రపంచ వ్యాప్తంగా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో నర్సింగ్ వృత్తికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి ప్రధాన వైద్య అధికారి డాక్టర్ వినోద్ ప్రేమసింగ్ మాట్లాడుతూ రోగుల పట్ల సహనం ప్రేమతో వ్యవహరించేవారు నర్సింగ్ వృత్తిలో విజయం సాధిస్తారని తెలిపారు. రోగికి స్వస్తత చేకూరడంలో నర్సింగ్ సేవలూ ముఖ్యమైనవి అన్నారు. జిమ్సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ జ్యోతి పద్మజ, గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి లక్ష్మమ్మ మాట్లాడుతూ ఆంధ్ర కేరళ, తమిళనాడు, ఒడిశా, మణిపూర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచే కాక నేపాల్ వంటి దేశాల నుంచి వచ్చిన విద్యార్థినులు తమ వద్ద నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా నర్సింగ్ విద్యార్థిని విద్యార్థులు వృత్తిని అంకిత భావంతో చేపడతామని కొవ్వొత్తులతో ప్రతిజ్ఞ చేశారు.

## దళిత క్రైస్తవులను షెడ్యూల్డ్ క్యాస్ట్ హోదాపై సిఎం తీర్మాణం



జగదాంబ, మార్చి 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళిత క్రైస్తవులను షెడ్యూల్డ్ క్యాస్ట్ హోదా పొందేవిధంగా అసెంబ్లీలో చేసిన తీర్మాణానికి రామాటాకీస్ సమీపంలో గల విజేత ఒకేషనల్ జూనియర్ కాలేజి ఈ ఆవరణలో కాలేజ్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ క్యాస్ట్ హదా పొందేవిధంగా అసెంబ్లీలో చేసిన తీర్మానానికి ధన్యవాదాలు తెలియచేస్తూ, ముదుగా కేక్ కట్‌చేసి అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ముందుగా సభాధ్యక్షత వహించిన సిఎంజాక్ ప్రెసిడెంట్ అనిల్‌పాల్ మాట్లాడుతూ దళిత క్రైస్తవుల పట్ల జగన్మోహన్‌రెడ్డి చూపిస్తున్న ప్రేమ ఆదరాభిమానాలకు దళిత క్రైస్తవులు అందరూ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డికి రుణపడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం దేశంలోని అన్ని రాష్ట్రాలకు స్ఫూర్తినిచ్చేవిధంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడానికి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న ఈ ప్రయత్నం అనిర్వచనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతి క్రైస్తవుడు బలపరిచిమరలా రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి క్రైస్తవ కుటుంబం మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డేనియల్ శ్యామ్, గాబ్రియల్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

### మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

ఎమ్మెల్యే నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేలను జగన్మోహన్‌రెడ్డి పార్టీ నుంచి నలుగురు సభ్యులను పార్టీ నుండి సస్పెండ్‌చేయడం ద్వారా వారంతా నాలుగు సంవత్సరాలుగా పంజరంలో నుండి పైకివచ్చిన వందలాగా ఆనందోత్సవాల్లో ఉన్నారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీష్ వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి నియంతలను మించిన నియంతలా మాట్లాడుతున్నారని చంద్రబాబునాయుడు వద్ద నుంచి 20 కోట్లకు కొనుగోలు చేశారని చెప్పడం ఈ సంవత్సరానికి ఒక పెద్ద జోక్ అని నాగజగదీష్ ఎద్దేవా చేశారు. నలుగురు తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యేలను 2019 ఎన్నికల తర్వాత ఎన్ని కోట్లు ఇచ్చి కొనుగోలు చేశారో ప్రజలకు చెప్పాలని సజ్జల నోరు నాలికకు అంతుఅంటూ లేదని ఏది తోస్తే అది మాట్లాడేస్తారని ప్రభుత్వంలో జరుగుతున్న సమస్యలపై పక్కతోవ పట్టించడానికి అవినీతి మరకలతో ప్రకటనలుచేసి తప్పించుకోవడానికి చూస్తున్నారన్నారు. సజ్జలకు జగన్‌రెడ్డికి మధ్య సఖ్యత లేదన్న కథలువస్తున్నాయని జగన్‌రెడ్డిని నిండా ముంచడానికి సజ్జల వ్యవహారశైలి ఉందని ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందారని, పట్టభద్రులు ఎన్నికల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమికి సమీక్షించుకోవాల్సింది పోయి పట్టభద్రులను ఎన్నికల కొట్టుమా పార్టీ వారిని కాదని చెప్పడం సజ్జల అహంకారానికి నిదర్శనమని పట్టభద్రులను అవమానించడమేనని నాగజగదీష్ వ్యాఖ్యానించారు. బీసీలకు ప్రాధాన్యతనిస్తున్న పార్టీ వైసిపి అని వారికి 50 శాతం పదవులు ఇచ్చామని చెప్పుకునే జగన్‌రెడ్డి ప్రభుత్వం ఒక బీసి మహిళ చేనేత కుటుంబానికి చెందిన పంచుమర్తి అనూరాధ గెలుపు ఈ ఎన్నికలు జగన్‌రెడ్డి సజ్జల జీర్ణించుకోలేకపోతున్నారని వైసిపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటమి విషయంపై లోలోపల ఆనందం పొందుతున్నారని జగన్‌ని స్వేచ్ఛగా ఉందని చాలామంది ఎమ్మెల్యేలు త్వరలో బయటికివచ్చే పరిస్థితి కనపడుతుందని నాగజగదీష్ అన్నారు. శాసనసభలో చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు జరిగాయని ప్రచారంచేసి తప్పా, జగన్‌రెడ్డి తండ్రి రాజశేఖర్‌రెడ్డి తల్లి విజయలక్ష్మి చంద్రబాబుపై అనేకమైన కేసులు హైకోర్టు సుప్రీంకోర్టులో వేసి తిరిగి కేసులు ఉపసంహరించుకున్న సంధర్భాలు జగన్‌రెడ్డికి తెలియకపోవడం విచిత్రం ఉండని ఒక జగన్‌రెడ్డి చంద్రబాబు 6 లక్షల కోట్లు సంపాదించారని ప్రచారం చేయడమే తప్ప అధికారంలో ఉండి నిరూపించలేకపోయారని ఇసగ్రపదల్సింపోయి అధికార మదంతో మంత్రులు, ఎమ్మెల్యేలు శాసనసభలో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపిని సాగనంపడానికి జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాగజగదీష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ ప్రధానకార్యదర్శి కోట్ని రామకృష్ణ, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ చోరీ చేసిన నకిలీ పోలీసుపై కేసు నమోదు

రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త

పోలీసు అంటూ మోటార్‌బైక్ తీసుకుని వెళ్ళి పరారీ అవుతున్న నకిలీ పోలీసుపై రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈనెల 23 తేదిన అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద ఉన్న తనను బైక్ ఒకసారి కావాలని, తాను మీబందువుతో బాటు పోలీసు అని చెప్పి తీసుకుని వెళ్ళి రాకపోవడంతో రాజవొమ్మంగి పోలీసులకు కొయ్యూరుకు చెందిన దూరి ఏసుప్రసాద్ పిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. తన బైక్ నెంబరు ఎపి.39 కె.0557పల్సర్ బైక్ అని పిర్యాదులో పేర్కొన్నట్లు వెల్లడించారు. ఏసుప్రసాద్ పిర్యాదుపై సెక్షన్ 406, 419 క్రింద శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. బైక్ చోరికి పాల్పడిన అనుమానిత వ్యక్తి కాకినాడ జిల్లా వేళంగికి చెందిన నకిలీ పోలీసు వెలుగుల వెంకటరమణగా దర్యాప్తు జరుగుతుందన్నారు.

## కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడిన సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు కనకారావు




జగదాంబ, మార్చి 25, ప్రభాతవార్త

దేశ పరువు ప్రతిష్టలు కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, కాన్ఫెడరేస్‌ఆఫ్ ఫ్రీ ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు ఎన్.కనకారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞానకేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జి-20 దేశాల సమ్మిట్‌లో మోడీ సర్కార్ అనుసరిస్తున్న విధానాలను ఖండించారు. ఇంటర్నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాన్ఫెడరేషన్ నిబంధనలకు లోబడే తమ వ్యవహరిస్తామని స్పష్టం చేసారు. కేంద్రప్రభుత్వం జి-20 సమ్మిట్ బిఎఇఎస్ కార్మిక సంఘం అధ్యక్షతన నిర్వహించాలని వివాదాస్పద నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపికి అనుబంధమైన బిఎంఎస్ కార్మిక సంఘానికి పెత్తనం అప్పగించడంపై మండిపడ్డారు. ఐటియుసికి అనుబంధ కార్మిక సంఘమైన కాన్ఫడరేషన్ ఆఫ్‌ఫ్రీ ట్రేడ్‌యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షతన జి.20 నిర్వహించాల్సి ఉందన్నారు. దేశంలోని గల బలమైన కార్మిక సంఘాలను కూడా భాగస్వామ్యం చేస్తూ జి-20 నిర్వహించాలని సూచించిన పట్టించుకోలేదని వాపోయారు. కేంద్రప్రభుత్వ తీరుతో దేశ పేర్పురతిష్టలకు, కార్మిక ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని కనకారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోడీ సర్కార్ మొండి వైఖరిని విడనాడి కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఇటీవలకేంద్ర ప్రభుత్వం పంజాబ్‌లోని మృత్‌సర్‌లో నిర్వహించిన సమావేశంలో దేశంలోని అతిపెద్ద కార్మిక సంఘాలు పాల్గొనలేదని చెప్పారు. ఈ సందర్భంగా నూతనకార్యవర్గ వివరాలను జాతీయ అధ్యక్షులు ఎన్.కనకారావు తెలిపారు. జాతీయ అధ్యక్షులుగా తనతో పాటు ప్రధానకార్యదర్శిగానీరజ్ చౌబే, కార్యనిర్వాహక అధ్యక్షులుగా నిస్సీ, మాయపాండ్యా, దాసరి సురేష్‌బాబు, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా కె.లక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శిగా టివి రమణ,ఎన్.సత్యనారాయణ, జనరల్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## 30న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయంలో...



విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

విశాఖ మెయిన్‌రోడ్డు నందు వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో ఈనెల 30వ తారీఖున (గురువారం) ఉదయం 9.35 నిమిషాలకు శ్రీ సీతారామకళ్యాణం అత్యంత వైభవంగా జరిపించబడునని, కావున రూ. 216 దేవస్థానం చెల్లించిన వారికి కళ్యాణం లడ్డు పులిహోర ప్రసాదం తలంబ్రాలు కళ్యాణం అనంతరం ఇవ్వబడునని దేవాలయం కార్యనిర్వహా ణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా మల్లికా మధుర స్వరాలు వార్షికోత్సవాలు

### పలువురు కళాకారులకు సత్కారం



విశాఖపట్నం మార్చి 25, ప్రభాతవార్త

మల్లికా మాధుర్యస్వరాలు కల్చరల్ అసోసియేషన్ పంచమి వార్షికోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో నిర్వహించిన సాంస్కృతిక సంబరాలు విశేషంగా ఆకుట్టుకుంది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు నన్నపనేని మల్లికా చైదరి సారధ్యం వహించిన సభలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న కళా సేవలకుల్ని ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో కె కోటపాడు సబ్ రిజిస్ట్రార్ బంగారి వెంకటేశ్వరరావు, రైటర్స్ అకాడమి చైర్మన్ వివి రమణమూర్తి, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, వ్యాఖ్యాత పి.రాజేంద్రప్రసాద్, సినీనటుడు ఆర్ యాదకుమార్, కళా రంగ ప్రతినిధులు కళారంగ ప్రతినిధులు మహ్మద్ ఖాన్ చెన్నా తిరుమలరావు మస్తాన్ రెడ్డి, సన్‌మూర్తి జెఎంఆర్ నెహ్రూ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తొలుత జరిగిన సంగీత విభావరిలో కె ఎస్ ప్రకాశ్ మల్లికా పాడిన ఈ మూగ చూపేలా రైల్వే రమణ మల్లిక పాడిన చల్లని గాలి, చంద్రశేఖర్ పాడిన రింజిమ్ హైదరాబాద్ బొమ్మిడి సత్యనారాయణ, మధురమైన గీతాలు శ్రావ్యంగా ఆలపించారు.

## నగరంలో సందడి చేసిన సినీనటి నమితాచౌదరి దంపతులు



ఆరిలోవ, మార్చి 25, ప్రభాతవార్త

సినీనటి నమిత చౌదరి దంపతులు విశాఖలో శనివారం సందడి చేశారు. ఆదర్శనగర్, మధురవాడ ప్రాంతంలో ఉన్న శ్రీకృష్ణగ్రామర్ స్కూల్ సిల్వర్‌జూబ్లీ వేడకులు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ సినీనటి నమితా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త శ్రీకృష్ణ గ్రామర్‌స్కూల్లో చదివినట్టు తెలిపారు. ఈ పాఠశాల క్రమశిక్షణకు, ఉన్నత విద్య, భవిష్యత్ పునాధులకు తోడ్పడుతుందని తెలిపారు. పాఠశాల అధినేత మోహన్‌కృష్ణకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. ముఖ్యంగా గోదా కళ్యాణం, సర్జికల్ స్ట్రైక్ ఆర్మీసాంగ్, సంబల్పురి, విజిటేబుల్ సాంగ్స్, భగవద్గీగ శ్లోకాలు, మాయాబజార్ అనే నాటకం అందరిని ఆకర్షించింది.

## 10వ వార్డులో రోడ్లు, కాలువలకు శంకుస్థాపన



ఆరిలోవ, మార్చి 25, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు పరిధిలోగల ఎస్ఐజీ నగర్‌లో శనివారం రోడ్లు, కాలువలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మిరాజశేఖర్ హాజరై పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. 21 లక్షల జీవీయంసీ నిధులతో రోడ్లు, కాలువలు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కార్యదర్శి కె. సత్యనారాయణ, శ్రీరామ సేవ సంఘం సభ్యులు బేజపు పైడిరాజు, శ్రీనివాసరావు, గణపతి, కొండమ్మ, ప్రభ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జన్యుపరమైన ఐవిఎఫ్ సమస్యల నివారణకు జెనిటిక్ సంస్థతో లండన్ ఐవిఎఫ్ ఎంఒయు



జగదాంబ, మార్చి 25, ప్రభాతవార్త

జన్యు సంబంధిత సంతాన ఉత్పత్తి విశ్లేషణ ఆధారంగా ప్రత్యేకచికిత్సల కోసం విశాఖ లండన్ ఐవిఎఫ్ సెంటర్ జెనిటిక్‌సంస్థతో (ఎంఇయు) ఒప్పందంచేసుకున్నారు. ఈ టెక్నాలజీ ద్వారా సంతానం లేని దంపతులకు అతి తక్కువ ఖర్చుతో చికిత్సఅందిస్తామని వైద్యులు డాక్టర్ కె.చంద్రరెడ్డి,ఐవిఎఫ్ స్పెషలిస్ట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. ముఖ్యంగా గర్భధారణ సమయంలో జన్యుపరమైన లోపాలను గుర్తించి సరిచేసి హత్తీబేబిని అందించడమే తమ లక్ష్యం అన్నారు. జీనోమిక్ ఫెర్టిలిటీ అనాలిసిస్‌లో రెండు పద్దతులు1జెని ఫెమినా (ఆడవారికిచేసే టెస్ట్), జెని అన్డ్రో (మగవారికిచేసే టెస్ట్) విధానం ద్వారా దంపతుల్లోసమస్యలనుగుర్తించి తగిన విధంగా మెరుగైన చికిత్సఅందిస్తామన్నారు.ముఖ్యంగా మూడు లక్ష్యాలతోఈ ఎంఒయు చేసుకున్నామని తెలిపారు. నూతన కుటుంబ సృష్టి, వచ్చే తరాలలో వ్యాధులబారినపడకుండాఉండే పిల్లలను అందించడం కొత్తపరిశోధనలుచేయడం అఈ మూడు అంశాల మీద పనిచేయబోతున్నామని తెలిపారు. విశాఖపట్నంతో పాటు మా ఇతర బ్రాంచీలు కాకినాడ, రామండ్రిల్లో కూడా విస్తరిస్తామన్నారు జెనెటిక్ ఫౌండర్, చీఫ్ సైన్స్ ఆఫీసర్ డా.అనురాధ ఉడుముడి మాట్లాడుత కుటుంబరమైన జను ్యసమస్యలపై పరిశొఓధనలుచేఆమని అన్ని రకాల మందులు అందరిలోఒకేలా పనిచేయవని కాబట్టి ఇనెఫర్టిలిటీ సమస్యలతో భాధపడుతున్న వారికి ముందుగా జన్యపరమైన పరీక్షలు జరిపి వారికి ఉన్న లోపాలను కనుగొని వారికి తగిన విధంగా చికిత్స (ట్రైలర్ మేడ్‌ట్రీట్మెంట్) చేయడం ద్వారా సత్ఫలితాలు ఎక్కువగా ఉన్నాచి.లండన్ ఐవిఎఫ్ వారితో భాగస్వామ్య ఒప్పందం జరగడం సంతోషంగా ఉందని తెలిపారు.

## ఒకే లక్ష్యం, ఒకే ఎజెండాతో ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల వర్క్‌షాప్



జగదాంబ, మార్చి 25,ప్రభాతవార్త

2024లో జరిగే రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో 3 అభ్యర్ధులను ఎఎఎఫ్ ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్ధులను గెలిపించుకొనడానికి ఈ వర్క్‌షాప్ ద్వారా నిర్మాణం చేస్తున్నామని అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ (అ.ఆ.ఫౌండేషన్) రాష్ట్ర అధ్యక్షుడు పినిపే రామకృష్ణ, రాష్ట్రకన్వీనర్ బైపా అరుణ్‌కుమార్‌లు తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ లో గల అల్లూరి విజ్ఞానకేంద్రంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లోవారు మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికల్లో ప్రతి పార్లమెంట్ పరిధిలో ఒక కాన్సిట్యూవన్సీ పరిధి ఎస్సీ, ఎస్టీ అభ్యర్ధులను పోటీలో గెలిపించడంకోసం ప్రయత్నం 7000 మంది ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులను, మేధావులైన గ్రూప్‌ఎ అధికారులు, ఐఎఫ్‌ఎస్, ఐఆర్‌ఎస్, ఐపిఎష్, రిటైర్డ్ జ్యుడిషియరీలో ఉన్న మాజీ జడ్జిలు, డాక్టర్లు ఇలా అన్ని రంగాల్లోని ఉన్న వారిని జిల్లాల వారీగా ఏకం చేయడానికి నిర్మాణం అయితే ఎస్సీ, ఎస్టీ వర్క్‌షాప్ ముఖ్యోద్దేశ్యంగా పేబ్యాక్ టు సొసైటీకోసం న్యాయవాదులు, మేధావులుకలిసికట్టుగా పనిచేసి ఎస్సీ, ఎస్టీలకు అన్నింటభరోసాకల్పించడం. జ్యూడీషియర్‌లోని నామినేటెడ్ పోస్టులు, హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్, నామినేటెడ్ పోస్టులో అన్నంట రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ జిల్లాజడ్జి వి.జయసూర్య,సీనియర్ న్యాయవాది జి.జయప్రకాష్‌బాబు, గుంటూరు పార్లమెంట్ అధ్యక్షుడు దాసరి శ్రీధర్, ఒంగోలుపార్లమెంట్ (ఎఎఫ్) అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ముందుగా అతిధులను వేదికపైకి న్యాయవాది వాగుపల్లి చిన్నారావు, ఆహ్వానించారు. వందన సమర్పణ డా.తిగురుపల్లి బోసుబాబు, విశాఖ పార్లమెంట్ మహిళా కన్వీనర్ నాగకుమారి పాల్గొని మాట్లాడారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు, కార్యదర్శి పైలా శ్రీనివాసరావుతో పాటుపలువురిని ఘనంగా సత్కరించారు.

## మిలీనియం శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వివేకానంద సభ్యులు



జగదాంబ, మార్చి 25, ప్రభాతవార్త

ఎపి ప్రభుత్వ సలహాదారులు, మిలీనియం సాఫ్ట్‌వేర్ అధినేత, మిలీనియం శ్రీధర్‌రెడ్డిని శ్రీస్వామి వివేకానంద సంస్థ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీధర్‌రెడ్డి వివేకానంద సంస్థ నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ కోచింగ్ క్లాసులకు రెండు కంప్యూటర్లు, అలాగే విద్యార్థులకు అవసరమైన స్టేషనరీని అందజేశారు. ఈ సందర్భగా వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సత్తిబాబు, పైడ్రాజు, ఉమాదేవి, సుజాత, శ్రీధర్‌రెడ్డిని కలిసి శ్రీరధర్‌రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా సూరాడ అప్పారావు మాట్లాడుతూ సంస్థకు రెండు కంప్యూటర్లు, విద్యార్థులకు స్టేషనరీని పలు సేవా కార్యక్రమాలకు సహాయం అందించిన శ్రీధర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

## అనకాపల్లి జిల్లాలో 34,395 సంఘాలకు రూ. 276.77 కోట్లు

### జిల్లాకలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



అనకాపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

వైఎస్సార్ కార్యక్రమం కింద మూడో విడతలో జిల్లాల 34,935 స్వయం సహాయక సంఘాలకు చెందిన3 లక్షల 63వేల 346 మందిసభ్యులకు రూ.276.77 కోట్లుఆసరా నిధులుజమ అయ్యాయని జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి తెలిపారు. ఏలూరు జిల్లా దిందులూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మాదుగా జరిగిన వైఎస్సార్ ఆసరా మూడవ విడదల నిధులు పంపిణీ జమ చేసినట్టు కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏరా ్పటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఎంపి డాక్టర్‌బివి సత్యవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతతో 34,686 సంఘాలకు చెందిన 3,61,148, మందిసభ్యులకు రూ.270.54 కోట్లు రెండో విడతలో 34,890 సంఘాలకు చెందిన 3,62966 మంది సభ్యులకు రూ.274.16 కోట్లుజమ అయ్యాయి. మొత్తం మూడు విడతల్లో రూ. 821.47 కోట్లు జమఅయ్యాని తెలిపారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ మహిళా అభివృద్ధితోనే రాష్ట్రం పురోగమిస్తుందనే సంకల్పంతో ముఖ్యమంత్రి మహిళలకోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.పేదల కలలు, సాకారం చేయాలనే తపనతో పేదలందరికి ఇళ్ళుపథకంలో మహిళల పేరిట ఇళ్ళుస్థాలిచ్చారన్నారు. అనకాపల్లి ఎంపిడాక్టర్ బివి.సత్యవతి, మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళల కష్టాలను అర్థం చేసుకుని వారికిన్ని విధాలా ఆర్థికంగా తోడ్పాటునందిస్తున్నారన్నారు. అక్క, చెల్లెమ్మలు అన్ని రంగాలలో అర్థికంగా అభవృద్ధి చెంది వారి కుటంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఆసరా వంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఆర్థికంగా ఎన్ని ఒడదడులు ఎదుర్కొంటున్నప్పటికి పేదలు, ముఖ్యంగా మహిళలకు పథకాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పథక సంచాలకులు లక్ష్మీపతి, మెప్మాపథక సంచాకులు సరోజిని, స్వయం సహాయ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో సమస్యలపై ధ్వజమెత్తిన ప్రెసిడెంట్‌లు

### -ఎంపిపి తీరుపై అసహనం వ్యక్తం చేసిన సభ్యులు

### సమావేశం మధ్యలోనే కొంతమంది అధికారులు ఇంటిబాట

అనకాపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

మండల ప్రజాపరిషత్ కార్యాలయం సర్వసభ్య సమావేశం సమస్యల ఆగ్రహం వ్యక్తం చేసిన పంచాయతీ ప్రెసిడెంట్‌లు, అనకాపల్లి మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరం ఎఇపిపి గొర్లె సూరిబాబు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం మంత్రి అమర్నాథ్ పాల్గొని ఆయన మాట్లాడిన తర్వాత ఆయన వెళ్లిపోయిన వెంటనే ఎపిటిసిలు, పంచాయతీ ప్రెసిడెంట్లు తమ సమస్యలను బహిరంగంగానే వినిపించడం చెప్పుకోదగ్గ విషయం.అనకాపల్లి మండలం పరిధిలో ఉన్నఅనేక గ్రామాల్లో జలజీవిన మిషన్ సక్రమంగా నిరవహణ జరగట్లేదని ప్రతి ఇంటికి వీధి కొళాయి వేయడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్ని పంచాయతీ ప్రెసిడెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌డబ్ల్యుసి ఇఇ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునానరని ముక్తకంఠంతో పంచాయతీ ప్రెసిడెంట్ ఆవేదన వ ్యక్తం చేశారు. అనకాపల్లి మండలం రూరల్ పంచాయతీ గ్రామంలో ఎక్కువ శాతొం పంచాయతీ ప్రెసిడెంట్‌లకు అధికారులు నిలువట్లేదని, పిహెచ్‌లో పరిధిలో ఎఎన్‌ఎంలురపజలు పట్టించుకోలేదని, అంగన్వాడీ సెంటర్లో గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందించడం చేతివాటం ప్రదర్శిస్తున్నారని పలువురు ప్రశ్నించారు. ఎంపిటిసి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సిబ్బంది మాకు జీతాలు ప్రభుత్వం ఇవ్వలేదు కనుక మీరే మాకు డబ్బులు ఇవ్వండి. స్టేషనరీ కొనిపిస్తున్నారని ఫిర్యాదుచేశారు. పంచాయతీలో ప్రెసిడెంట్లకు పంచాయతీ సెక్రటరీ ప్రోటాకాల్ పాటింట్లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

**సమావేశం జరుగుతుండగానే అధికారులు వెళ్లిపోవడం సిగ్గుచేటు...**

ప్రజల సమస్యలు చెప్పడానికి వచ్చిన ప్రజాప్రతినిధులు ఉండగానే కొంత మంది అధికారులు సమావేశం పూర్తికాకుండానే ఎంపిపికి బాబాయ్ చెప్పుకుంటూ వెళ్ళిపోయారు. ఎంపిపి అండదండలతో పంచాయతీ ప్రెసిడెంట్‌లకు ఎంపిటగిసిలకు విలువ ఇవ్వకుండా అధికారులు వెళ్ళిపోవడం సిగ్గుచేటని పలువురు పంచాయతీ ప్రెసిడెంట్లు వాపోయారు. ఎంపిపి నియంత్రణ దోని వివరిస్తే పార్టీకి చెడ్డపేరుని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు అందరూ సమావేశం జరిగేటప్పుడు పూర్తిగా సమావేశంలో ఉండేటట్లు చేయాలని గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు పంచాయతీ ప్రెసిడెంట్‌లకు ఓటోకాల్ పాటించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ZAREENA SHAIK W/O PAPPU KHAN R/O Fno.101, As Heights, Jawahar Nagar, Sriharipuram Vizag changing my name from Zareena Shaik to Zarina Khan W/O Pappu Khan henceforth being called as Zarina Khan for all purposes. (Ro.No.60176)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
అనకాపల్లి బ్రాంచి, అనకాపల్లి. ఫోన్: 08924-222361.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

[illegible]

తేది : 21.03.2023
స్థలం : అనకాపల్లి
సం/- అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

## న్యాయవాది డేవిడ్‌ను సత్కరించిన ధర్మశ్రీ



మాడుగుల, మార్చి 25 ప్రభాతవార్త

న్యాయవాది వైఎస్ఆర్సిపి లీగల్సెల్ కన్వీనర్ కే డేవిడ్ చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా శనివారం ఆయన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఘనంగా సత్కరించారు. సెక్రెటరీ కృష్ణవేణి కూడా ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం కోర్టులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని బార్ అసోసియేషన్ తరపున ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. అసంతృప్తిగా ఉన్న కోర్టు బిల్డింగును పూర్తి చేయాలనీ, లాయర్లకు, సిబ్బందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, బార్ రూమ్ ఏర్పాటు చేయాలని లాయర్లకు, సిబ్బందికి టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షులు డేవిడ్ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీని కోరారు. ఇందుకు శాసనసభ్యులు స్పందిస్తూ ప్రభుత్వం నుంచి అన్ని కార్యక్రమాలు కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

## రాష్ట్రంలో ప్రతి అక్క, చెల్లెమ్మ ముఖంలో సంతోషానికి కారణం సీఎం జగన్

### డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు

మాడుగుల, మార్చి 25, ప్రభాతవార్త





మహిళా రక్షణపై దృష్టి పెట్టిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడ లేదని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. దెందులూరులో శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్న ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయంగా మహిళలను ఆదుకోవాలని ఉద్దేశంతో వారికి 50శాతం నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని చట్టం చేశార న్నారు. మహిళా భద్రత కోసం దిశా యాప్ తీసుకొచ్చామని, 1.17 కోట్ల మంది మహిళల చేతుల్లో దిశా యాప్ ఉందని, ఇప్పటివరకు 26 వేల మంది మహిళల సాయం పొందారని తెలిపారు. గడిచిన 45 నెలల్లో మహిళలకు పథకాల ద్వారా 2.25 లక్షల కోట్లు అందించామన్నారు. ఇప్పటివరకు రెండు విడతల్లో రూపాయలు 12,758.28 కోట్లు ప్రభుత్వం జమ చేసిందని, ప్రతి కుటుంబానికి 5 నుండి 10 లక్షల ఆస్తి అప్పగించామని, తమది మహిళా పక్షపాత ప్రభుత్వం అన్నారు. ప్రతి రూపాయి అక్క చెల్లెమ్మలకు ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మహిళా సంక్షేమంలో ఇంత తపన పడుతున్న ప్రభు త్వం దేశంలో లేదన్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకం మూడో విడత కింద రాష్ట్ర వ్యాప్తంగా 78.94 లక్షల మంది పొదుపు సంఘాల మహిళల ఖాతాల్లో 6,419.89 కోట్ల మొత్తాన్ని సీఎం వైఎస్ జగన్ జమ చేయడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

## హస్త కళలను ప్రోత్సహించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్



పీఎం పాలెం, మార్చి25 ప్రభాతవార్త

హస్తకళలను ప్రోత్సాహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. మధురవాడలోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన గాంధీ శిల్ప బజారు, కళాత్మక చేనేత వస్త్రముల ప్రదర్శన, అమ్మకము) లను ఆయనతో పాటు ఆయన సతీమణి విశ్వాంజలి గైక్వాడ్‌లు శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని చెప్పారు. భారతదేశ కళలను సంరక్షించుటకు, కాపాడుటకు, అభివృద్ధి పరచుటకు సరియైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, వాటి ఉన్నతికి హస్తకళాకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుచుటకు వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ ప్రదర్శన హస్తకళల అభివృద్ధి కమిషనర్ కార్యాలయాలు, జౌళిశాఖ, కేంద్రప్రభుత్వం, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహాయంతో ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ) లేపాక్షి హస్తకళల ఎంపోరియమ్, విశాఖపట్నం వారి సౌజన్యంతో నిర్వహించబడుచున్నదని తెలిపారు. ఏపి హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ బి.విజయలక్ష్మి, హస్తకళల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వ మనోహర్, విశాఖ రూరల్ తహశీల్దార్ సనపల రమణయ్య, డిసి హెచ్ఎడి అపర్ణలక్ష్మి, ఎన్‌హెచ్ పిఓ ఎం సువర్చల, లేపాక్షి మేనేజర్ కె.విజయ గౌరి, ఇన్‌చార్జ్ మేనేజర్ బి.శైలజ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 5వ తరగతి, ఇంటర్మీడియట్ దరఖాస్తుల గడువు పెంపు



పీఎం పాలెం, మార్చి 25 ప్రభాతవార్త

డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2023- 24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈ నెల 31వరకు పొడిగించడం జరిగిందని ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోలేనటువంటి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 23న ప్రవేశ పరీక్ష జరుగుతుందని విశాఖపట్నం, అనకాపల్లి ఉమ్మడి జిల్లాల గురుకుల విద్యాలయాల సమన్వయకర్త ఎస్.రూపవతి తెలిపారు.

## గిరిజన ద్రోహానికి తలపడవద్దు

### గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్



చింతపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

గిరిజనులకు ద్రోహం తలపెట్టడం మంచిది కాదని ప్రభుత్వానికి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ హెచ్చరించారు. ఈనెల 24న వైసిపి ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని చేసిన తీర్మానంకు వ్యతిరేకంగా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చింతపల్లి మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఆచార సాంప్రదాయాలతో ఏ మాత్రం పొంతన లేని బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. సుమారు 40 లక్షల మంది బోయలను గిరిజన జాబితాలో చేరిస్తే గిరిజనులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, అసలైన గిరిజనులకు తమ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజల్లో ఆదరణ కోల్పోవడమే కాకుండా తన సొంత పార్టీలోనే వ్యతిరేకత మొదలు కావడంపై ముఖ్యమంత్రి బెంబేలెత్తిపోతున్నాడని అందుకోసం రాబోయే ఎలక్షన్లలో గెలవడానికి ఎవరినైనా ముంచుతామన్న పద్ధతిలో గిరిజనులను ద్రోహం తలపెట్టే విధానం అవలంభిస్తున్నారని దీనిని ఏ మాత్రం గిరిజనులు సహించే పరిస్థితుల్లో లేరని హెచ్చరించారు. గిరిజన ప్రజా ప్రతినిధుల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. గిరిజన సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి, గిరిజన సంఘం నాయకులు పాంగి జీవన్‌కృష్ణ, మజ్జి రాంబాబు పాల్గొన్నారు.

తోడు ది లోకుల గాంధీ ట్రస్ట్ నుండి మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే నగదు పురస్కారం

## బిజెపి మండల నాయకులు దుక్కేరి ప్రభాకరరావు



చింతపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

2022-23 విద్యా సంవత్సరానికి గాను మండలంలో 10వ,తరగతిలో ఎవరైతే అత్యధిక మెరుగైన మార్కులతో ఉత్తీర్ణులతో విజయం సాధిస్తారో అటువంటి విద్యార్థులను గుర్తించి తోడు ది లోకుల గాంధీ ట్రస్ట్ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ అందించనున్నామని బిజెపి మండల నాయకులు దుక్కేరి ప్రభాకరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వతరగతి పిల్లలకు తోడు ది లోకుల గాంధీ ట్రస్ట్ పురస్కారం గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పడి చదివితే సాధ్యం కానిది ఏదీ లేదన్నారు. ఉన్నత చదువులకు ఇదే పునాదన్నారు. 10వ తరగతిలో మెరుగైన మార్కులు సాధించి ఉత్తీర్ణులవుతారో అటువంటి వారిని గుర్తించి వారికి రూ.15 వేల నగదు బహుమతి, ధ్రువపత్రం, మెడల్ పురస్కారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అజాత శత్రువు వైసిపి నేత ఎంవి రమణకు కన్నీటి వీడ్కోలు



వి.ఆర్.పురం, మార్చి25, ప్రభాతవార్త

అజాత శత్రువు వైసిపి నేత మామిడి వెంకటరమణకు ఆయన అభిమానులు, కుటుంబసభ్యులు కన్నీటి వీడ్కోలు పలికారు. శుక్రవారం గుండెపోటుకు గురై హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన మామిడి వెంకటరమణ అంత్యక్రియలు, శనివారం ఆయన స్వగ్రామం రేఖపల్లి గ్రామంలో జరిగాయి. రమణ అంతిమ యాత్రలో పాల్గొవటానికి పెద్దసంఖ్యలో తరలి వచ్చిన ఆయన అభిమానులు కన్నీటి నివాళి అర్పిస్తూ చివరి మజిలి వరకు తోడు నడిచారు.

**మంచి నాయకుడిని కోల్పోయాం : చిచ్చడి మురళి......**

పార్టీలకు అతీతంగా అందరితో స్నేహపూర్వకంగా ఉండే, క్రమశిక్షణతో కూడిన నాయకుడు రమణని, అలాంటి మంచి నాయకుడిని కోల్పోయామని ఎస్టి కమీషన్ సభ్యులు, చింతూరు జడ్‌పిటిసి చిచ్చడి మురళి పేర్కొన్నారు. మామిడి వెంకటరమణ పార్థివ దేహంపై మురళి వైసిపి పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రమణ జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. రమణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. మురళి వెంట ఎస్‌సి, ఎస్‌టి ఎటపాక డివిజన్ మానిటరింగ్ కమిటి సభ్యులు చిన్నాలబాలు, వైసిపి నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు, నాయకులు రెడ్డిమళ్ళ శ్రీను, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు, మోడెం నరేష్ ఉన్నారు.

**సహచరుడిని కోల్పోయా మాచర్ల గంగయ్య......**

మామిడి వెంకటరమణ మృతిపట్ల ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు, వైసిపి సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య భావోద్వేగానికి గురయ్యారు. 40ఏళ్ళ తమ స్నేహ ప్రయాణంలో ఎన్నడు ఎడబాటు ఎరుగమన్నారు. తమ ఇద్దరి రాజకీయ ప్రయాణం, నిర్ణయాలు అలాగే సాగాయన్నారు. రమణ మరణం వారి కుటుంబ సభ్యులతోపాటుగా, తనకు తీరనిలోటని, బాధాతప్త హృదయంతో, సత్కరించిన కళ్ళతో బదులిచ్చారు. రమణ ఆశయ సాధన కోసం పనిచేస్తామన్నారు.

## బోయ వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్చడంపై నిరసన



హుకుంపేట, మార్చి 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కుర్ర తులసిరావు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ ఆధ్వర్యంలో బోయ వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్చడంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీర్మానం చేయడానికి నిరసనగా మండల రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మికి శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పలు నినాదాలు చేశారు. అనంతరం అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బోయవాల్మీకి ఎస్టీ జాబితాలో చేర్చడంపై తీర్మానం చేయడం అతి దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ తీర్మానం వైసిపి ప్రభుత్వం వెనుకకు తీసుకోకపోతే గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి గిరిజనకు అర్థమయ్యే విధంగా అవగాహనలు కల్పించి పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. టిడిపి జిల్లా నాయకులు పాండురంగ స్వామి అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్ తాడేపూడి సర్పంచ్ సోమరి లక్ష్మయ్య నాయకులు రాంబాబు నాగబాబు లక్ష్మణ్ రాంబాబు శతక బొంజుబాబు పొండోయి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన తీర్మానాన్ని తక్షణమే ఉపసంహరణ చేసుకోవాలని టిడిపి డిమాండ్



ముంచంగిపుట్టు, మార్చి 25 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలో గల జెడ్పి అతిథి గృహం నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ ధర్నా కార్యక్రమం నిర్వహించి నిరసనగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అరకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మండల అధ్యక్షులు కిలో బలరాం నీలకంఠం పాత్రో మహిళా నాయకురాలు సన్యాసమ్మ వనబసింగి సర్పంచ్ లక్ష్మణ్ కిలగాడ సర్పంచ్ శివశంకర్ టీఎన్ఎస్ఎఫ్ మండల అధికారి ప్రతినిధులు చిరంజీవి చిన్నిబాబు టిడిపి మండల నాయకులు కిముడు రామదాసు కొచ్చో రామదాసు కొండలరావు మండల ఉపాధ్యక్షులు బాబుజి క్లస్టర్ ఇన్‌చార్జి కిల్లో లైకోన్ అనిల్ కుమార్ సదానందం సిద్దు చైతోన్ మాణిక్యం సిబిఎన్ యువ నాయకులు కూడా సుబ్రహ్మణ్యం గురుమూర్తి ధనుంజయ సీతారాం రామన్న వెంకట్రావు కిషోర్ క్షేత్రపాలుడు జగన్నాథం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదు

### త్వరలోనే ఆసుపత్రిలో గైనకాలజిస్టు పోస్టు భర్తీ -అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ అస్తోష్ శ్రీనివస్తావ్ -ముంచంగిపుట్టు సిహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ



ముంచంగిపుట్టు, మార్చి 25 ప్రభాతవార్త

వైద్య సిబ్బంది విధుల పట్ల ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, ఎండాకాలం సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ అస్తోష్ శ్రీనివస్తావ్ వైద్య సిబ్బందిని సూచించారు. ముంచంగిపుట్టు మండలంలో శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ అస్తోష్ శ్రీనివస్తావ్ సుడిగాలి పర్యటన చేశారు. మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. సిహెచ్‌సీలో మందుల నిల్వలపై ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై వైద్యాధికారిణి మౌనికను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిహెచ్సిలో గైనకాలజిస్ట్ లేక గర్భిణీలు,బాలింతలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గైనకాలజిస్ట్ పోస్టుని వెంటనే భర్తీ చేయాలని వైద్యాధికారిణి మౌనిక జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ అస్తోష్ శ్రీనివాస్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని, ప్రస్తుతం ఎండ కాలం సీజన్ కావడం వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మలేరియా, టైఫాయిడ్, క్షయ, డెంగ్యూ తదితర విషజ్వరాల బారిన ప్రజలు పడకుండా అప్రమత్తం చేయాలని, అలాగే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేక గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారని త్వరలోనే ఆ పోస్టును సైతం భర్తీ చేస్తామని అన్నారు.

## ఆ..నాయకుడు త్వరగా కోలుకోవాలని టిడిపి కార్యకర్తలు ఆలయాల్లో పూజలు





నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ త్వరగా ఆరోగ్యం వంతుడుగా కోలుకోవాలని కోరుతూ ఆ పార్టీ అభిమానులు మండలంలోని నక్కపల్లి, రమణయ్యపేట, ముకుందరాజుపేట, వేంపాడు, తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేష్ గుండెకు సంబంధించిన ఆపరేషన్ జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం విశాఖపట్నం అపోలో ఆసుపత్రిలో ఉన్నారు. ఆయనకి సంపూర్ణ ఆరోగ్యం దేవుడు సిద్ధించాలని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో టిడిపి అభిమానులు అల్లాడి సన్యాసిరావు, తాతారావు, కోసూరు శ్రీను, మీసాలు బాబులతో పాటు పలువురు పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా అడ్వకేట్ కర్రీ ఆంజనేయులు, జిల్లా టిడిపి యూత్ నాయకుడు దార్ల కృష్ణ వారి గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

## ఉపమాక వెంకన్న ఆలయానికి భక్తులు తాకిడి





నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

కలియుగ వెంకటేశ్వరుడు ఉపమాక వెంకన్న ఆలయానికి శనివారం భక్తులు దర్శనాల కోసం బారులు తీరారు. శనివారం తెల్లవారు జాము నుంచే గోవింద నామస్మరణతో మారు మ్రోగింది. ప్రధానార్చకులు గొట్టు ముక్కల ప్రసాద్ ఆచార్యులు కుటుంబ సమేతంగా వచ్చిన భక్తుల పేర్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పూల అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు పలువురు అభినందనలు



నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాల పరీక్షలలో మండలంలోని డిఎల్ పురం ఉన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు ఎంపికైన ఏడిది నాగ చైతన్య, సేవ్వేటి స్వామిలను ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజుతో పాటు పలువురు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

## వికలాంగురాలికి ఆర్థిక సహాయం అందించిన జెడ్పిటిసి



రంపచోడవరం, మార్చి 25 ప్రభాతవార్త

రంపచోడవరం మండలం మడిచర్ల పంచాయితీ గుంజుగూడెం గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలికి జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి రామకృష్ణ ఆర్థిక సహాయం అందించారు. ఆమెకు కావలసిన వీల్‌చైర్, నిత్యావసర సరుకులతోపాటు బట్టలు కొంత నగదు అందించారు. ఈ సందర్భంగా పండా రామకృష్ణ మాట్లాడుతూ ఈమె పరిస్థితి ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లి పెన్షన్ త్వరగా వచ్చేలా చూస్తానని ఎటువంటి సహాయం కావాలన్నా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయశాంతి ఎంపిటిసి మంగయమ్మ పాల్గొన్నారు.

## డిఏవిలో విద్యార్థులకు వీడ్కోలు వేడుక



మోతుగూడెం, మార్చి25 ప్రభాతవార్త

సీలేరు కాంప్లెక్స్ మోతుగూడెంలో ఏ.పి.జెన్‌కో సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న డి.ఏ.వి పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభా కార్యక్రమాన్ని 9వ తరగతి విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎల్ఎంసి చైర్మన్ బి.శ్రీధర్ చీఫ్ ఇంజనీర్ విచ్చేసారు. ఎస్ఇ కె.వెంకటేశ్వరరావు ఇఇ బాబురావు డిఈ బి.బాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ స్కూల్ ప్రాయాం నుండి ఉన్నత చదువుల కోసం పై స్థాయికి వెళ్లటం జరుగుతుందని బాల్యం అంతా ప్రాథమిక స్థాయి చదువుల ఆటపాటలతో ఇక్కడ సాగిపోయిందని ఇకపై ఉన్నత చదువుల కోసం వివిధ దూరప్రాంతాలకు వెళ్లే పరిస్థితి నెలకొందని అక్కడ కూడా నూటికి నూరుశాతంతో మార్కులు వచ్చేలా చదవాలని ఉత్తీర్ణత అవ్వాలని భవిష్యత్తులో మంచి స్దాయిలో స్థిరపడాలని తెలిపారు. ఈ కార్య క్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం.వేణుగోపాలస్వామినాయుడు మాట్లా డుతూ గత విద్యా సంవత్సరాలలో పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు రికార్డులు సాధించి విజయ కేతనాన్ని ఎగురవేశారని అదేబాటలో నడిచి ఈ విద్యా సంవత్సరంలో కూడా ఫస్ట్ మార్కులు ర్యాంక్‌లతో ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని బహుమతులు అందజేశారు. అదే విధంగా తమకు చదువులు చెప్పిన గురువులకు గురు దక్షిణగా బహుమతులు అందించారు.

## క్షతగాత్రులను రక్షించేందుకు వినూత్న ప్రయోగం

### అందుబాటులోకి అంబులెన్సులు -ప్రత్యేక విభాగం ఏర్పాటు -ముందుకొచ్చిన టోల్ ప్లాజా -సంతోషం వ్యక్తం చేస్తున్న వాహనదారులు





నక్కపల్లి, మార్చి 25 ప్రభాతవార్త

జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరగని రోజంటూ ఉండదు. ప్రధానంగా రాష్ట్రంలోనే అత్యంత పెద్ద హైవేలో రెండో స్థానంలో ఉన్న నక్కపల్లి హైవే పరిధిలో ప్రమాదాలు తరచూ జరుగుతున్న పరిస్థితులు తెలుసు. ఆ పరిస్థితుల మధ్య గాయపడినవారిని రక్షించేందుకు అటు స్థానిక పోలీసులు ఇటు హైవే సిబ్బంది ప్రయత్నిస్తున్న ప్రయత్నాలు తెలిసినవే. కొన్నిసార్లు గాయపడిన వారిని హైవే మొబైల్‌లో మెరుగైన వైద్యం కోసం అటు కాకినాడ జిల్లా తుని ఇటు నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి తరలిస్తున్న విషయాలు తెలిసినవే. ఆ సమయంలో ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కొన్నిసార్లు సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు, ప్రమాదాల్లో క్షతగా త్రుల ప్రాణాలను రక్షించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా నక్కపల్లి టోల్‌ప్లాజా పరిధిలో ఉన్న జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్.హెచ్.ఎ.ఐ.) ఆధ్వర్యంలో రెండు అడ్వాన్స్ లైఫ్ సపోర్టు (ఎ.ఎల్.ఎస్.) అంబులెన్స్‌లు సమకూర్చాలని ఆలోచనతో ముందుకు వచ్చారు. ఒక ప్రాణాన్ని రక్షించడం వల్ల కుటుంబాన్ని రక్షించిన వాళ్ళమవుతామని నినాదంతో ఈ నూతన ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా తాజాగా రెండు అంబులెన్సులు అందుబాటులోకి తీసుకొచ్చారు. మండలంలోని కాగిత వేంపాడు టోల్‌ప్లాజా కేంద్రంగా అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలో సేవలు అందించనున్నారు. కాగిత టోల్‌ప్లాజా పరిధి అనకాపల్లి నుంచి కాకినాడ జిల్లా అన్నవరం వరకు సుమారు 90కి.మీ. పరిధిలో ఈ అంబులెన్సులు నిత్యం అందుబాటులో ఉంటాయి. తరచూ జరిగే ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోకుండా గాయపడిన వారిని సంబంధిత విభాగానికి సమాచారం అందిన వెంటనే దేశంలో ఏ ప్రాంతానికి చెందిన వారైనా వారి యొక్క మాతృభాషను బట్టి వివరాలు తెలుసుకొని, అక్కడికి అంబులెన్స్ వెళ్ళేటట్లు చర్యలు సిద్ధం చేశారు. ప్రాణాలు కోల్పోతుండగా, రెట్టింపు సంఖ్యలో గాయపడటం, వారిని రక్షించేందుకు ఘటనా స్థలాలకు అందుబాటులో ఉన్న 108 వాహనాలు వస్తున్నప్పటికీ ఒక్కోసారి రక్షించుకోగలుగుతున్నాము. ఒక్కోసారి రావడంలో జాప్యం జరగడం వల్ల కళ్ళముందే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఎదురవుతున్న సంఘటనలు ఎన్నో. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్.హెచ్.ఎ.ఐ. నుంచి అందుబాటులో అత్యవసర వైద్యసేవలు అందించే వాహనాలను గతంలోనే ఏర్పాటు చేసినప్పటికీ ఒక అడుగు ముందుకేసి ఆధునాతన వాహనాలు వచ్చాయి. కాగిత ప్లాజాకు కేటాయించిన రెండు వాహనాల్లో ఒకదాన్ని యలమంచిలి సమీపంలోని కొక్కిరాపల్లిలో, మరోదాన్ని అన్నవరం సమీపంలోని తేటగుంట యార్డు వద్ద ఉంచారు. అత్యవసర సమాచారం రాగానే ఇవి ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు వైద్యం అందిస్తూనే సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తాయి. ఈ వాహనాల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలున్నాయి.


**కాగిత టోలాజాకు రెండు అంబులెన్స్‌లు కేటాయింపు....**

**1033 నెంబర్ కేటాయింపు: శ్రీనునే శ్రీనివాస్**



నూతన అంబులెన్స్‌లు జాతీయ రహదారిపై అనకాపల్లి నుంచి అన్నవరం మధ్య జరిగే ప్రమాదాలు, ఇతర ఘటనా స్థలాలకు వెళ్లి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తూనే ఆసుపత్రులకు చేరుస్తాయి. శిక్షణ పొందిన సిబ్బంది విధుల్లో ఉంటారు. అధునాతన పరికరాలు ఉండటంతో 90 శాతం వరకు ప్రాణాలను కాపాడేందుకు ఆస్కారం ఉంటుంది. అత్యవసరమైనప్పుడు 1033 నంబరుగాని, పోలీసులకు గానీ సమాచారం అందిస్తే వెంటనే సంఘటన స్థలానికి అంబులెన్స్ చేరుకుంటుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఏజీఎం శ్రీనునే శ్రీనివాసరావు (ఎస్‌డబ్ల్యూసి) వేంపాడు టోల్‌ప్లాజా మేనేజర్ చిరంజీవి నాయుడులు ప్రభాతవార్తకు సంయుక్తంగా తెలిపారు.

## క్రైస్తవులకు ఎస్సీ హెూదా తీర్మానంపై హర్షం



మోతుగూడెం, మార్చి 25 ప్రభాతవార్త

దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని కోరుతూ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రక విజయం అని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దళిత క్రైస్తవులు అంతా రుణపడి ఉంటారని రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ జెర్రీ ఉమామహేశ్వరి తెలిపారు. ఆమె మాట్లాడుతూ దళితులు మరో మతంలోకి వెళ్ళినంత మాత్రాన జీవన స్థితిగతులు మారవని మతం మారినందుకు వాళ్ళకు రావాల్సిన ఎస్సీ హక్కులు రాకుండా పోవడం అన్యాయం అని ఆమె అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా.మేరుగ నాగార్జునకు యావత్ ఎస్సీ సామాజిక వర్గం తరఫున కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. ఇదే విషయంపై సుప్రీంకోర్టులో కేసు ఉన్నందున అసెంబ్లీలో దళిత క్రైస్తవుల తీర్మానం ఒక మైలురాయిగా చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని పార్లమెంటు కూడా ఆమోదించి చట్టం రూప కల్పన చేస్తారని యావత్ దళిత క్రైస్తవుల ఆశిస్తున్నారని ఆమె తెలిపారు.

## చిటపట వానలో... హుషారుగా ఎడ్ల పందాలు



గొలుగొండ, మార్చి 25 ప్రభాతవార్త

లింగంపేట శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహెూత్సవం సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పందాలు హుషారుగా సాగాయి. చిటపట వానను సైతం లెక్కచేయకుండా పందాలు కొనసాగించి ప్రజలను ఉత్సాహపరిచారు. శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహెూత్సవం గత ఐదు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఎడ్లబండి పోటీలు చైర్మన్ బొందల నూకరత్నం ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు, సర్పంచ్ తోకల సంతోష్ కుమార్ నిర్వహించారు. ఈ పోటీలను తిలకించేందుకు మండలంలో అన్ని గ్రామాల నుండి భారీగా జనం తరలివచ్చారు. ఈ పోటీల్లో 17 ఎడ్ల బండ్లు పాల్గొనగా చోడవరం, చీడికాడ, మాడుగుల, కోటపాడు మండలాల నుంచి ఎడ్లబండ్లతో పోటీ దారులు పాల్గొన్నారు. ఒకవైపు వర్షం కురుస్తున్నప్పటికీ ఎడ్ల పందాలు ఉత్సాహంగా సాగాయి. బోయంపాడు గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ ఎడ్లబండి మొదటి స్థానంలో నిలిచి బహుమతి రూ.15 వేలు గెలుచుకున్నారు. నరసయ్యపేట గ్రామానికి చెందిన రామకృష్ణకు ద్వితీయ బహుమతి 12 వేలు, వావిలాల పాడు గ్రామానికి చెందిన శ్రీ మరిడిమాంబ ఎడ్ల బండికి తృతీయ బహుమతిగా 10 వేలు, కేజీ పురం గ్రామానికి చెందిన మోహన్ రావుకు నాలుగవ బహుమతిగా 8 వేలు, నర్సీపేట గ్రామానికి చెందిన రామకృష్ణకు ఐదవ బహుమతి 6వేలు, కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజబాబుకు ఆరవ బహుమతిగా 4వేలు నగదుతో పాటుగా షీల్డును బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


## బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న తీర్మానాన్ని నిరసిస్తూ తెదేపా ఆందోళన



అరకులోయ, మార్చి 25, ప్రభాతవార్త

బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చేసిన తీర్మానాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆందోళన చేపట్టింది. దీనిలో భాగంగా ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్, రాష్ట్ర ఎస్టీ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దొన్ను దొర, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టేలి దాసుబాబు, పార్టీ అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావుతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించి, మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, సివేరి అబ్రహం, దొన్ను దొర, దాసుబాబు, వంతల నాగేశ్వరరావులు మాట్లాడుతూ రాష్ట్రంలో బోయ వాల్మీకి కులస్తులను గిరిజన తెగలో కలపడం చాలా దుర్మార్గమన్నారు. ఈ తీర్మానాన్ని నిరసిస్తూ తక్షణమే గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపిలు బాధ్యతగా రాజీనామాలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే బోయవాల్మీకి కులస్తులను గిరిజన తెగలలో చేర్చడానికి చేసిన తీర్మానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ గిరిజనులకు అండగా ఉండి పోరాడుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో వి.ఎల్.ఎస్.ఐ డిజైన్ నూతన సాంకేతికతలపై సెమినార్





మాధవధార, మార్చి 25 ప్రభాతవార్త

విజయనగరం గాజులరేగ పరిధిలో ఉన్న సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో వి.ఎల్.ఎస్.ఐ. డిజైన్ తాజా పురోగతులపై సెమినార్ జరిగింది. దీనికి వక్తలుగా, శామ్‌సంగ్‌లో అసోసియేట్ స్టాఫ్ ఇంజనీర్ శ్రీ కేశవరామ్ సత్యవరపు, ఎఫ్.ఎ.ఇ ఇంజనీర్ సీమెన్స్ వాసుదేవరావు కల్ల విచ్చేశారు. ముందుగా కేశవ రామ్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రాముఖ్యత, అందులో గల అవకాశాలను గురించి, డిజిటల్ వి.ఎల్.స్.ఐ సాంకేతికతల గురించి అందులో గల భవిష్యత్ అవకాశాల గురించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. తరువాత వాసుదేవరావు మాట్లాడుతూ వి.ఎల్.స్.ఐ డిజైన్ సాంకేతికత, దానికి ఉపయోగించే హార్డ్ వేర్ లాంగ్వేజస్ ప్రాముఖ్యత, అవి భవిష్యత్తులో ఉద్యోగాలు సంపాదించడానికి ఎలా ఉపయోగపడతాయి అని తెలిపారు. వీరిద్దరూ విద్యార్థులకు వి.ఎల్.ఎస్.ఐలో గల శిక్షణ కోర్స్‌ల గురించి వివరంగా తెలిపారు. కళాశాల సంచాలకులు డా.మజ్జిశశిభూషణరావు వీరిద్దరిని అభినందించి సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ మూర్తి, ఈ.సి.ఈ. విభాగాధిపతి డా.టి.డి.వి.ఎ నాయుడు, అధ్యాపకులు, ఈ.సి.ఈ. విద్యార్థులు పాల్గొన్నారు.

## మాధవధార తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, మార్చి 25 ప్రభాతవార్త

మాధవధార 11 కెవి విద్యుత్ ఫీడర్, 11 కెవి రాజీవ్ నగర్ ఫీడర్లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న కారణంగా కనకమహాలక్ష్మి టెంపుల్ రోడ్డు, శ్రీ శాంతి ల్యాండ్ మార్క్ ఏరియా, విజేత మార్ట్ ఏరియా, మాధవధార, ఆర్‌టిఏ ఆఫీస్ రోడ్డు, అంబేద్కర్ కాలనీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మహాత్మ కాలనీ పార్కు, వంశీ నగర్, జిఐఎస్ ఏరియా, వుడా అపార్ట్‌మెంట్స్, గంగా గోదావరి అపార్ట్‌మెంట్, అప్పయ్యనగర్ తదితర ప్రాంతాల్లో 27న ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 2గం. వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కే నాయుడు తెలిపారు.

# రసకందాయంగా నెల్లూరు రాజకీయం

## గుంభనంగా వైఎస్సార్సీపీ, వేచి చూసే ధోరణిలో టిడిపి

## నేతల బహిష్కరణ ప్రభావంతో పార్టీలలో మారనున్న సమీకరణాలు

## బీటలు వారుతున్న వైఎస్సార్సీపీ కంచుకోట

**నెల్లూరు, మార్చి25, ప్రభాతవార్త :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో రాజకీయం రసవత్తరంగా మారింది. వైసిపి ఎమ్మెల్యేల బహిష్కరణతో రాజకీయం వేడెక్కింది. ఈ ప్రభావం ప్రధాన పార్టీల్లో రాబోయే రోజుల్లో పడనుంది. ఫలితంగా జిల్లావ్యాప్తంగా రాజకీయసమీకరణలు కూడా పూర్తిగా మారిపోనున్నాయి. సార్వత్రిక ఎన్నికలు మరో 10 నెలలు ఉండగానే నెల్లూరు రాజకీయం కాక పుట్టిస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఏ నేతలు ఏ పార్టీ నుంచి బరిలో దిగుతారనే సందేహాలు ఏర్పడ్డాయి. వైసిపి సస్పెన్షన్ వేటు



పరిణామం ఏ మలుపు తిరుగుతుందోనని రాజకీయ పక్షాల నేతలు ఆసక్తిగా చూస్తున్నారు. వైసిపికి చెందిన శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని వైసిపి నుంచి బహిష్కరించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. అయితే నెల్లూరు జిల్లా రాజకీయాల్లో పూర్తిగా మార్పు జరగనుంది. ఈ అంశంపై వైసిపి నేతలు గుంభనంగా ఉన్నారు. ఎవ్వరూ పెదవి విప్పి మాట్లాడటం లేదు. మరోవైపు ప్రధానపక్షం తెలుగుదేశం నేతలు కూడా ఈ అంశంపై మాట్లాడటానికి వేచి చూసే ధోరణి అవలంభిస్తున్నారు.

**వైసిపి కంచుకోటకు బీటలు:**

ప్రధానంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాలు 2019 ఎన్నికల్లో వైసిపి చేజిక్కించుకుంది. ఒక్క సీటు కూడా ప్రధాన పక్షానికి దక్కలేదు. పైగా తిరుపతి ఉప ఎన్నికలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వైసిపిదే పైచేయిగా మారింది. ఈ తరుణంలో అధిష్టానం ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలను పట్టించుకోవడంలేదనే ఆక్రోశం ఆ పార్టీ నేతల్లో బలంగా ఏర్పడింది. ఇదే క్రమంలో మాజీమంత్రి, వెంకటగిరి శాసనసభ్యుడు ఆనం రామనారాయణరెడ్డి పలు వ్యాఖ్యలు చేసి తన మనస్సులో మాటను బయటపెట్టారు. సందర్భానుసారంగా అప్పటిమంత్రి అనిల్‌పై కూడా ఆయన విమర్శలు చేసి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ప్రతిపక్ష పార్టీకి ఊతమిచ్చారు. ఇది జరిగిన కొద్ది రోజులకు వైసిపి అధిష్టానం ఆనంతో మంతనాలు జరిపి దిద్దుబాటు చర్యలు చేపట్టినా అవి ఫలించలేదు. దీంతో ఒకరిపై ఒకరు అసమానాలు పెంచుకున్నారు. ఈ క్రమంలో ఆనం అడపాదడపా అధికారులను సాకుగా చూపి విమర్శలను పెంచసాగారు. వైసిపి నేతలు చిరెడ్డి వెంకటగిరి సమన్వయకర్తగా మాజీ ముఖ్యమంత్రి నెదురుమల్లి జనార్ధన్‌రెడ్డి తనయుడు రామ్‌కుమార్‌రెడ్డిని నియమించి ఆనంకు చెక్ పెట్టారు. ఇది సహించని ఆనం బహిరంగంగానే వైసిపిని టార్గెట్ చేయడం మొదలుపెట్టారు. జిల్లా మార్పుకు సంబంధించిన అంశంపై ఆశాస్త్రీయంగా జరిగిందని ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో ఆనం కూతురు తెలుగుదేశం అధిష్టానంతో సంప్రదింపులు జరిపారు. చంద్రబాబును కలిసారు. ఆమెను ఆత్మకూరు నుంచి పోటీ చేయిస్తారనే ప్రచారం జరిగింది. మంత్రివర్గ మార్పుల్లో తనకు చోటు లభించకపోవడంతో ఆనం పూర్తిగా వైసిపికి దూరంగా జరుగుతూ కనిపించారు. దీనికి తోడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కూడా వైసిపి నేతలపై ధ్వజమెత్తారు. గత రెండు నెలల నుంచి ఆయన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారు.

**సమన్వయకర్తలతోనూ కొరవడిన సమన్వయం:**

ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా వేరు కాపురం పెట్టారు. అధిష్టానంతో ఢీ కొట్టారు. స్థానిక నేతలను కొందరు వైసిపి నేతలు తనకు వ్యతిరేకంగా ప్రోత్సహించి పొగబెట్టారని ఆయన అలకబూనారు. మొదట కొడవలూరు ధనంజయరెడ్డిని ఉదయగిరి సమన్వయకర్తగా నియమించారు. ఆయన ఎమ్మెల్యే వ్యతిరేకవర్గంతో కలిసిపోయారని ఆరోపణలు గుప్పుమన్నాయి. దీంతో కొడవలూరు ధనంజయరెడ్డిని మార్చాలని మేకపాటి పట్టుబట్టారు. ఎట్టకేలకు ఆయన్ను మార్చి మెట్టుకూరు ధనంజయరెడ్డిని సమన్వయకర్తగా నియమించింది అధిష్టానం. కానీ మెట్టుకూరు ధనంజయరెడ్డి ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కడా కనిపించలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోనూ నియోజకవర్గంలో కనిపించలేదు. ఎమ్మెల్యే ఇష్టానుసారం సమన్వయకర్తలను మార్చుకుంటే.. ఇంక సమన్వయకర్తలు నియమించడం ఎందుకని.. వ్యతిరేకవర్గం బహిరంగంగానే విమర్శలు చేశారు. వివాదాస్పదమైన మెట్టుకూరు ధనంజయరెడ్డి ఇకస్సీ తనకు ఎందుకు అనుకున్నాడో.. ఏమో కానీ ఆయన నియోజకవర్గంలో ఇంతవరకు అడుగుపెట్టలేదు. అధిష్టానంపై అసహనంతో ఉన్న ఎమ్మెల్యే మేకపాటి అవకాశం కోసం ఎదురుచూశారు. శాసనమండలి ఎన్నికల్లో దెబ్బకొట్టారు. పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గెలవడం,వారికి ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు సహకరించారని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సమాచారం అందటం,ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం అసెంబ్లీలో శాసనమండలి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పనుమర్తి అనూరాధకు వీరు ఓటు వేశారని బాహాటంగా బహిష్కరించారు. ముందుగానే వైసిపి అధిష్టానం రాబోయే ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో అక్కడ పార్టీకి ఇబ్బంది లేకుండా సమన్వయ కర్తలను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే వీరు రాబోయే ఎన్నికల లోపు వారికి కేటాయించిన ప్రాంతాల్లో రాజకీయంగా పట్టు సాధిస్తే ఆ ఎన్నికల్లో వారినే పోటీకి దింపే ఆలోచనలో భాగంగా వారికి బాధ్యతలు అప్పజెప్పారు.

**ముగ్గురి రాజకీయ పయనం ఎటువైపు?**

ఈ తరుణంలో బహిష్కరణకు గురైన ముగ్గురు శాసనసభ్యుల రాజకీయ భవిష్యత్తుపై నీలిమేఘాలు కమ్ముకున్నాయి. వీరిలో ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు ముందుగానే టిడిపి నేతలతో సంప్రదింపులు జరిగిన తర్వాతే వారు తమ రాజకీయ వ్యూహం టిడిపితో ప్రస్థానం మొదలుపెట్టే ఆలోచనకు వచ్చారు. అయితే ఉదయగిరి ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి మాత్రం తన రాజకీయ భవిష్యత్తుపై ఎటువంటి వ్యాఖ్యలు చేయకపోవడం కొసమెరుపు. ఆనం రామనారాయణరెడ్డి జిల్లా వ్యాప్తంగా తనకున్న అనుచరగణంతో సమాలోచనలు జరుపుతున్నారు. తాను జరిపిన రాజకీయ నాయకుడిని కాదని, ఇంకా ఎన్నికలకు సంవత్సరం ఉందని, అపుడు ఏ పార్టీకి వెళ్లేది ఆలోచిస్తానని ఆయన సన్నిహితులతో అన్నట్లు సమాచారం.

బహిష్కరణపై ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయకుండా తన రాజకీయం ఏ పార్టీలోకి వెళ్లాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. ఇక కోటంరెడ్డి సోదరుడు తెలుగుదేశంలో చంద్రబాబు సమక్షంలో చేరారు. శ్రీధర్‌రెడ్డి తెలుగుదేశం తీర్థం అధికారికంగా పుచ్చుకోవడమే తరువాయి. ఇక మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాత్రం తన రాజకీయ భవిష్యత్తు ఆలోచనలో పడ్డారు. తన సోదరుడు మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే వైసిపిలో ఉండటం తన బహిష్కరణపై స్పందించకపోవడంతో చంద్రశేఖర్‌రెడ్డి ఆత్మపరిశీలనలో పడ్డారు. అయితే జిల్లాలో ఈ ముగ్గురు ఎమ్మెల్యేల బహిష్కరణతో ఇప్పటిదాకా ఒక రాజకీయం రాబోయే రోజుల్లో మరో రకంగా రాజకీయం ఉంటుందని రాజకీయ వేత్తలు పేర్కొంటున్నారు. ఇందు పార్టీల్లో వీరి ప్రభావం ఏ మేరకు ఉంటుందని వీరు కొత్త పార్టీలోకి రాక మూలంగా ఇప్పటిదాకా ఉన్న నేతలకు ఎసరు ఏర్పడుతుందోనని ప్రధాన పార్టీల నేతల్లో కలవరపడుతున్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యం

≫ మహిళల అభివృద్ధి కోసం వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అండగా ఉంటామని ఇచ్చిన హామీ మేరకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తుమన్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మహిళ సంక్షేమనికి వివిధ సంక్షేమ పథకాల రూపంలో 2లక్షల 25వేల కోట్లు రూపాయలు మహిళలకు అందించడం జరిగిందని అన్నారు.అదే విధంగా 2019సం.మార్చి31 నాటికి పొదుపు సంఘాలు బాకి ఉన్న రూ.25.516 కోట్లు మాఫి చేస్తామని హామి ఇచ్చి అందులో భాగంగా వైఎస్ఆర్ ఆసరా ద్వారా గత రెండు విడతలగా రూ.12758 కోట్లు నేరుగా పొదుపు సంఘాల ఖాతల్లో జామచేసామని అన్నారు,ఇప్పుడు ముడో విడతగా రాష్ట్రం వ్యాప్తంగా 78లక్షల94వేల 169 మహిళలకు వైఎస్ఆర్ ఆసరా ద్వారా నేరుగా వారి ఖాతాలకు రూ6419కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు.ఈ విధంగా ఇప్పటి వరకు వైఎస్ఆర్ ఆసరా పథకం కింద మహిళ పొదుపు సంఘాలకు రూ19178వేల కోట్లు నేరుగా బ్యాంకు ఖాతాలకు జమ చేసామని అన్నారు,మహిళలకు ఈ పథకం కింద విడుదలచేసే నిధులతో స్వయం ఉపాధి పోందాలంటే అందుకు అన్ని రకాలగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 9లక్షల86 వేల 616 మంది మహిళలను బ్యాంకులకు అనుసంధానం చేసి 4వేల355కోట్లు రుణాలు ఇప్పించి వ్యాపారాలు పెట్టుకునేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందని అన్నారు.గత టిడిపి ప్రభుత్వం హాయంలో 2014సం.నుండి2019సం.వరకు 14వేలకోట్ల రూపాయలు మహిళలకు బ్యాంకుల ద్వార రుణాలు ఇచ్చిందని అన్నారు.అయితే వైసిపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళ ఆర్ధిక పరిపుష్టికోసం పొదుపు సంఘాలకు బ్యాంకుల అనుసంధానం ద్వారా ప్రతి ఏటా రూ.30వేల కోట్లు రుణాలు అందించి మహిళల జీవన స్ధితిగతులు మెరుగు పరచడానికి మా ప్రభుత ్వం తమ పూర్తి సహకారాలు అందిస్తుందని అన్నారు.పొదుపు సంఘాలకు బ్యాంకుల ద్వారా అందించే రుణాలపై వడ్డి శాతం సైతం తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఇందులో భాగంగా రూ.3లక్షలు బ్యాంకు అనుసంధానం ద్వారా రుణం పొందిన వారికి 13శాతం వడ్డి ఉండగా దాన్ని 7శాతానికి తగ్గించామని అన్నారు.అదే విధంగా బ్యాంకు అనుసంధానం ద్వారా రూ.5లక్షల రుణం పొందిన వారికి 13 శాతం వడ్డి ఉంటే 9.5శాతం వడ్డి తగ్గిచండం జరిగిందని,త్వరలో ఈ వడ్డి శాతాన్ని మరింత తగ్గించేందకు బ్యాంకర్లతో చర్చిస్తున్నామని సిఎం జగన్ స్పష్టం చేసారు.పొదుపు సంఘాల ద్వారా మహిళలకు ఆర్ధిక అభివృద్ధితో దేశానికి ఆంధ్రరాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.అంతేకాకుండా ఆంధ్రరాష్ట్రంలో పొదుపు సంఘాలద్వారా మహళలు రుణాలు తిరిగి సక్రమంగా చెల్లించే విషయంలో 99.55శాతం తిరిగి చెల్లింపుల్లో ఆంధ్రరాష్ట్ర దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని అన్నారు.వైసిపి ప్రభుత్వం మహిళ సంక్షేమనికి,అభివృద్ధికి గత 45నెలలుగా వైసిపి ప్రభుత్వ చూపుతున్నా చిత్తశుద్ధికి ఇదే నిరదర్శమని అనా న్నరు.వైసిపి అధికారంలోకి వచ్చకా సున్నా వడ్డి పథకానికి రూ.3వేల36కోట్లు తిరిగి చేల్ల్ంచదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 82 లక్షల మంది విద్యార్థులకు అమ్మఒడి పథకం కింద రూ.19వేల674కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతల్లో జామ చేసామని అన్నారు.రాష్ట్రంలో 26లక్షల39వేల మందికి రూ.14వేల219కోట్లు చేయూత పథకం ద్వారా అందిచామన అన్నారు.అదే విధంగా కాపు నేస్తం పథకం ద్వారా 3లక్షల56వేల మందికి రూ.1518కోట్లు,ఈబిసి నేస్తం పథకం ద్వారా 596కోట్లు,విద్యాదీవేన పథకం ద్వారా 26లక్షల 99వేలమందికి రూ.9947కోట్లు,వసతిదీవేన పథకం ద్వారా 22లక్షల57వేల మందికి 3360కోట్లు నిధులు అందించడం జరిగిందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 22లక్షల మంది మహిళలకు ఇళ్ళ నిర్మాణం చెపట్టడం జరిగిందని త్వరలో వారి అందజేయడం జరుగుతుందని అన్నారు.మహిళలను అన్ని రంగల్లో అభివృద్ధి పథం వైపు నడిపించలనే కృషి చేస్తున్నా ప్రభుత్వం దేశంలో ఎక్కడలేదని అన్నారు.మహిళలకు అన్ని రంగల్లో 50శాతం అమలు విషయం చట్టరూపం దాల్చడమే కాకుండ ప్రముఖ వ్యాపార దిగ్గజ సంస్ధలలైన ఎల్ఎన్‌టి,రిలయన్స్,మహేంద్ర,హిందుస్థాన్ యూనిలివర్,అమూల్,ఐటిసి,పిఆండ్‌జి,పామగేర్,కాల్‌గుడి వంటి వ్యాపార సంస్ధలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోని ఈ సంస్ధలను బ్యాంకులకు అనుసంధానం చేసి మహిళలకు అపారమైన వ్యాపార మర్గాలు చూపడానికి ప్రభుత్వం శెరవేగంగా అడుగులు వేస్తుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల రక్షణకోసం దిశా యూప్‌ను ఎంతో ప్రతిష్మకంగా అమలు చేయడం పాటు 1కోటి 15లక్షలమందిని దిశా యాప్‌లో రిజిష్టేన్ చేసి వారికి అండగా నిలుస్తున్నామని అన్నారు.భవిష్యత్‌లో కుడా మహిళల సంక్షేమమ,అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సిఎం జగన్‌మోహనరెడ్డి స్పష్టం చేసారు.ముందుగా జ్యోతి ప్రజ్వాలజ చేసి వైఎస్ఆర్ ఆసారా పథకాన్ని సభ వేదిక నుండి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సభ వేదిక పై మంత్రులు సిఎం జగన్‌తో సెల్ఫీదిగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలోఉప ముఖ్యమంత్రులు కొట్టు సత్యనారయణ,బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర మంత్రులు తానేటి వనిత,ఆర్‌కె రోజా,కారుమూరి నాగేశ్వరరావు,ఉషాశ్రీచరణ్,పిలిపే విశ్వరూప్,ఎంపిలు కోటగిరి శ్రీధర్.మిధన్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులు పిల్లి సూభాష్‌చంద్రబోస్,ప్రభుత్వ చిప్‌విఫ్ మూదునూరి ప్రసాదరాజు,జడ్‌పి ఛైర్మన్ కవూరు శ్రీనివాస్,ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహన్,సెర్ప్ సిఈఓ ఇంతియాజ్,ఎంఎల్‌సి వంక రవీంద్ర,జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్,ఏలూరు రెంజ్ డిఐజి పాల్‌రాజు,ఎస్‌పి రాహల్‌దేవ్‌శర్మ,జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు,నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శరాజేంద్ర,ఎమ్మెల్యేలు ఆళ్ళ నాని,చెరుకువాడ శ్రీరంగనాథరాజు,కోటారి అబ్బయ్య చౌదరి,దూలం నాగేశ్వరరావు,మేకా వెంకటప్రతాప్ అప్పారావు,పుప్పాల వాసుబాబు,తెల్లం బాలరాజు,ఉన్నమట్ల ఏలిజా,తలారి వెంకట్రావు,పాముల పుష్పశ్రీవాణి,కురసాల కన్నబాబు,ఏలూరు అర్బన్ అధారిటి ఛైర్ పర్సన్ మాద్యానపు ఈశ్వరి,శెట్టిబలిజ కార్పోరేషన్ ఛైర్మన్ గుబ్బల తమ్మయ్య,సాహిత్య అకాడమి ఛైర్‌పర్సన్ పిల్లగోళ్ళల శ్రీలక్ష్మి, దెందులూరు జడ్‌పిటిసి ఘంటా పద్మశ్రీ,సిఎం పర్యటన పరిశీలకులు తలసీల రఘురాం అధికారులు ప్రజాప్రతినిధులు భారి సంఖ్యలో మహిళలు పాల్గోన్నారు.

# ఏప్రిల్ 13 నుంచి ఎస్ఎస్‌సి మూల్యాంకనం

## 11 జిల్లా కేంద్రాల్లో.. 18 సెంటర్లలో స్పాట్ వాల్యుయేషన్

## జిల్లా కలెక్టర్లు, డిఇఒలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన మూల్యాంకనం(స్పాట్ వాల్యుయేషన్)ను ఏప్రిల్ 13 నుంచి ప్రారంభించనున్నారు. మూల్యాంకనం ప్రక్రియను ఏప్రిల్ 21 వరకు ఒకే విడతలో పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎస్ఎస్‌సీ మూల్యాకంనాన్ని రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో మొత్తం 18 సెంటర్లలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను తెలియజేయడానికి ఏప్రిల్ 8న ఎగ్జిమినర్లకు సూచనలు, సలహాలు చేయడానికి ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు ఎస్ఎస్‌సీ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్లు, డిఇఒలతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఎస్ఎస్‌సీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. పరీక్షలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4,94,616 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వారి కోసం రాష్ట్రంలో 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశా రు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



## ఎర్ర కలువలు, మందారాలతో దుర్గమ్మకు పుష్పార్చనలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 25, ప్రభాతవార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో శనివారం వసంత నవరాత్రుల్లో నాలుగవ రోజు సందర్భంగా చిన్న రాజగోపురం శ్రీ లక్ష్మీ గణపతి స్వామివార్ల మందిరం ఎదురుగా శ్రీశ్రీశ్రీ అమ్మవారికి కనకాంబరాలు, ఎర్ర కలువలు మందారాలతో అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చనలు ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యములో శాస్త్రోక్తముగా అర్చకస్వాములు నిర్వహించారు. ఆలయ ఈవో దర భ్రముల్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు ఈ విశేష పుష్పార్చనలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ వేతనం పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 25:** కేంద్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనాలను పెంచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఇప్పటి వరకున్న రూ.257 కూలీని, రూ.272కి పెంచింది. ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అత్యధికంగా హర్యానాలో రూ.357,కేరళలో రూ.333, గోవాలో రూ.322.కర్ణాటకలో రూ.316,లక్షద్వీప్‌లో రూ.304, పంజాబ్‌లో రూ.303గా నిర్ధారించారు.

# 31 నుంచి ఇంటర్ మొదటి విడత మూల్యాంకనం ప్రారంభం

- ఇప్పటికే ప్రారంభమైన సంస్కృతం స్పాట్ వాల్యుయేషన్
- ఏప్రిల్ 20 వరకు మూల్యాంకనం పూర్తి

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల జవాబు పత్రాల మొదటి స్పెల్ మూల్యాంకనం ఈ నెల 31 నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 14 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని కొన సాగించనున్నారు. ఇప్పటికే ఈ నెల 24 నుంచే సంస్కృతంకు సంబం ధించిన మూల్యాంకనం ప్రారంభమైంది. మొత్తం 4 స్పెల్స్‌లో మూల్యాంకనం కొనసాగనుంది. ఏప్రిల్ 9న 4వ స్పెల్ ప్రారంభం కానుంది. ఏప్రిల్ 20తో మొత్తం మూల్యాంకనం ప్రక్రియ ముగిసే అవకాశం ఉంటుం దని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 24 నుంచే సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభించారు. రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు కొనసాగుతున్న విష యం తెలిసిందే. ఇప్పటి వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు 5 పరీక్షలు ముగియగా.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 4 పరీక్షలు ముగి శాయి. ఈ నెల 15న మొదటి సంవత్సరం విద్యార్థులకు.. 16న ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సంస్కృతంతోపాటు తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ, బెంగాలీ తదితర సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు జరిగాయి. వీటిలో సంస్కృతం జవాబు పత్రాలు సుమారు 7 లక్షలకుపైగా ఉంటాయి. వాటి మూల్యాంకనానికి సమయం పడుతుంది కాబట్టి ప్రతి ఏడాది కూడా వీటి మూల్యాంకనాన్ని మొదట ప్రారంభిస్తారు. ఈ ఏడాది కూడా అదే పద్ధతిలో 24 నుంచి సంస్కృతంకు సంబంధించిన జవాబు పత్రాలను మూల్యాంకనంను ప్రారంభించారు. మార్చి 31న మొదటి స్పెల్‌లో ఇంగ్లీష్ పేపర్-1, 2, తెలుగు పేపర్-1, 2, హిందీ పేపర్-1, 2, గణితం పేపర్-1ఏ, 1బీ.. పేపర్-2ఏ, 2బీ, పొలిటికల్ సైన్స్ పేపర్-1, 2 జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. సెకండ్ స్పెల్ ఏప్రిల్ 4 నుంచి ఫిజిక్స్ పేపర్-1, 2, ఎకనామిక్స్ పేపర్-1, 2 మొదలవుతాయి. థర్డ్ స్పెల్ ఏప్రిల్ 6న ప్రారంభం కానుంది. ఇందులో కెమిస్ట్రీ పేపర్-1, 2, కామర్స్ పేపర్-1, 2 మొదలవుతాయి. ఇక చివరి స్పెల్ ఫోర్త్ స్పెల్ ఏప్రిల్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఇందులో హిస్టరీ పేపర్-1, 2, బోటనీ పేపర్-1, 2, జువాలజీ పేపర్-1, 2 జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది.

**ఈ యేడాది ఆన్‌లైన్ మూల్యాంకనం లేదు!**

ఈ యేడాది నుంచి ప్రారంభించాలనకున్న ఇంటర్ జవాబుపత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం వార్షిక పరీక్షలకు జరిగే అవకాశం లేదు. ఇప్పటికే సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం కావడంతో వాటిలో ఆన్‌లైన్ మూల్యాంకనం లేదని స్పష్టమైంది. ఇక మిగిలిన సబ్జెక్టుల్లో ఈ ఏడాది తక్కువ జవాబు పత్రాలు ఉన్న వాటిలో చేస్తారని అనుకుంటే వాటిలో తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ, బెంగాలీ తదితర సెకండ్ లాంగ్వేజ్‌లుంటాయి. వీటి మూల్యాంకనాన్ని మొదటి స్పెల్‌లో ఈ నెల 31 నుంచి ప్రారంభించనున్నారు. అంటే మరో 6 రోజుల్లో ప్రారంభిస్తారు. ఈ 6 రోజుల్లో టెండర్లను ఫైనల్ చేసి వారితో నియమనిబంధనలను పూర్తి చేసుకొని.. ఆన్‌లైన్ మూల్యాంకనంకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకొని వాటిని అమలు చేయడం సాధ్యమా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మార్చిలో జరిగిన వార్షిక పరీక్షల జవాబుపత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం జరగదనేది స్పష్టమవుతుంది.

# 9 కాలేజీలకు అనుమతులు పొందేలా చూడాలి

- కొత్త మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలి
- రెండు, మూడు రోజుల్లో 1,442 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల మెరిట్ లిస్టు
- మెడికల్ కాలేజీల సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ యే డాది కొత్తగా ఏర్పాటు చేయబోయే 9 మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ ఏడాదికిగాను రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే మెడికల్ కాలేజీలపై వనివారం ఎంసీహెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో హెల్త్ సెక్రటరీ రిజ్వీ, డీఎంఈ రమేష్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, నిమ్స్ డైరక్టర్ బీరప్ప, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 87 మందికి ప్రమోషన్లు ఇచ్చినట్టు మంత్రి తెలిపారు. 210 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు వారం రోజుల్లో కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. 1442 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ చివరిదశకు చేరిందని,, రెండు మూడు రోజుల్లో ప్రొవిజనల్ మెరిట్ లిస్టు విడుదల చేసి, 10 రోజుల్లో తుది నియామక పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సెలింగ్ నిర్వహించి 9 మెడికల్ కాలేజీల్లో వీరిని నియమించాలన్నారు. 9 మెడికల్ కాలేజీల విషయంలో సమన్వయం కోసం మంత్రులు ప్రశాం త్‌రెడ్డి, గంగుల కమలాకర్, అజయ్ కుమార్ పలు జిల్లా కలెక్టర్లతో మంత్రి మాట్లాడారు. 9 కాలేజీల్లో వైద్య విద్యార్థులకు అవసరమయ్యే హాస్టల్ వసతి సహా అన్ని సౌకర్యాలను కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తరగతులు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు, సిబ్బందికి అవసరమైన ఫర్నీచర్, ఎక్విప్‌మెంట్ సిద్ధం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ దిశానిర్ధేశనంలో గత ఏడాది 8 మెడికల్ కాలేజీలు ఒకేసారి ప్రారంభించి రికార్డు సృష్టించామనీ, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కరీంనగర్, ఖమ్మం, కామారెడ్డి, వికారాబాద్, జనగాం, నిర్మల్, భూపాలపల్లి, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎంబీబీఎస్ అకడమిక్ ఇయర్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అన్ని కాలేజీలు కూడా నేషనల్ మెడికల్ కౌన్సిల్ నుంచి అనుమతులు పొందేలా సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్ఎంసీ నిబంధనలు సంతృప్తి చెందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను హరీష్ రావు ఆదేవించారు. పనులు వేగవంతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మంత్రి కోరారు. మెడికల్ కాలేజీల పనులు త్వరగా పూర్తి చేసేందుకు ఈ నెల 28న 9 మెడికల్ కాలేజీలకు సంబంధించిన జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్లర్లు, కాలేజీ ప్రిన్సిపాల్స, ఇంజనీర్లతో వీడియోకాన్ఫరెన్స్‌ను నిర్వహించబోతున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. వచ్చే వారం రోజుల్లో 9 మెడికల్ కాలేజీలను సందర్శించి పనులు వేగవంతం చేసలా చర్యలు తీసుకోవాలని డీఎంఈ రమేష్‌రెడ్డిని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. జులై నాటికి 9 కాలేజీలు ప్రారంభిస్తే రాష్ట్రంలో మొత్తం 26 మెడికల్ కాలేజీలు అవుతాయని తెలిపారు. దీంతో రాష్ట్రంలోని ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 3690కి పెరుగుతుందన్నారు. రాష్ట్ర ఏర్పాటు కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని ఇప్పుడు అవికాస్త 26కి చేరుకోనున్నాయని మంత్రి తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా 88.51 లక్షల మందికి కంటి పరీక్షలు

## 14.69 లక్షల మందికి రీడింగ్ గ్లాసుల పంపిణీ

## విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 88,51,164 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. వారిలో 14,69,533 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారి దృష్టిలోపాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రాష్ట్రంలో విజయవం తంగా కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావు అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప సంకల్పంతో జనవరి 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు దూరమవుతున్నాయని ప్రజలు సంబురపడుతున్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తుండటంతో కళ్లద్దాలు తీసుకున్న వారు మురిసిపోతున్నారు. కంటి చూపు సరిగా కనిపించక ఇబ్బందులు పడుతున్న వారు తమ దగ్గరకు వచ్చి కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించి తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి సల్లగుండాలని తమ దీవెనలిస్తున్నారు. శిబిరాలకు వచ్చే ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం మంచిదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కంటి వెలుగును జూన్ 15 వరకు కొనసాగించనున్నారు. సెలవు దినాల్లో మినహా సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ పరీక్షలను త్వరగా పూర్తి చేసేలా చొరవ చూపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 బృందాలతోపాటు బఫర్ బృందాలను కూడా ఏర్పాటు చేశారు. అన్ని మండలాల్లో, పురపాలక కేంద్రాల్లో పనిచేస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను యూనిట్‌గా తీసుకుని గ్రామాలను ఎంపిక చేశారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అధికారులు గ్రామాల్లో జనాభా వారీగా వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిదులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పురపాలక ఛైర్మన్, కమిషనర్లు, కౌన్సిలర్ల సహాయం తీసుకుంటూ ఆ ప్రాంతంలోని 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకునేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యంగా గ్రామ గ్రామాన ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసింది. మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే లక్ష్యంతో మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా మహిళా ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించింది. మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు మహిళా ఆరోగ్యన కేంద్రాలు దోహదపడుతు న్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం నిర్వహణపట్ల విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రాథమిక డయాగ్నస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషకలోపాలు, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, పీఐడీ, పీసీఓఎస్, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మోనోపాజ్ మేనేజ్‌మెంట్, లైగింక వ్యాధులు, శరీర బరువు అంశాలు ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేస్తున్నారు.



# ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి

గార, మార్చి 25 ప్రభాతవార్త



గారలో వంశధార నదిపై నిర్మించిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని గార మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు లోపింటి రాధాకృష్ణరెడ్డి, జల్ల రాజీవ్ కోరారు. శనివారం గార ఎత్తిపోతల పథకం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో 2.75 కోట్లతో నిర్మించడానికి అప్పటి శాసన సభ్యురాలు గుండ లక్ష్మిదేవి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. అప్పట్లో 75 శాతం పనులు పూర్తయ్యాయి. అప్పటి నుంచి ప్రస్తుత ప్రభుత్వం హయాంలో పనులు జరగలేదు. ఇదే నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యులు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు కనీసం చొరవ తీసుకోకపోవడం ఆశ్చర్యకరం. దీనిపై మంత్రి ధర్మానకు కనీసం శ్రద్ధ లేదని అన్నారు. దీంతో శివారు రైతాంగం నానా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రైతులు కష్టాలు తెలుసుకుని పనులు పూర్తి చేయాలని కోరారు. అనంతరం స్థానిక తహశీల్దార్‌కు విన్నపం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరాడ వెంకటరావు, వజ్జ సూరిబాబు, గోర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# 27న డ్వాక్రా సమావేశం

గార, మార్చి 25 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలలో భాగంగా ఈ నెల 25న జగన్మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలకు అందించే ఆసరా పథకం కింద లబ్ధిదారులకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా గారలో పంపిణీ జరుగుతుందని ఎంపిపి గాండు రఘురాం తెలిపారు. ఈ కార్యక్రమానికి గారకు సంబంధించి 11 పంచాయతీలకు చెందిన లబ్ధిదారులందరినీ తీసుకువచ్చే బాధ్యత సిఎఫ్‌లపై ఉందని అన్నారు. అందుకోసం ప్రతీ సిఎఫ్ లబ్ధిదారులను ఉదయం 9 గంటలకు ఎంపిడిఓ కార్యాలయానికి తీసుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శిమ్మ రామ్మోహనరావు, ఎపిఎం ముంజేటి కృష్ణమూర్తి, పీస శ్రీహరి, అరవల రామకృష్ణ, పీస గోపి, కొంక్యాన ఆదినారాయణ పాల్గొన్నారు.

# నేడు ఉచిత భారీ మెగా వైద్యశిబిరం

కొత్తూరు, మార్చి 25 ప్రభాతవార్త



ప్రముఖ విద్యావేత్త, పారిశ్రామికవేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు పుట్టినరోజును పురస్కరించుకుని ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ మెడికవర్ ఆసుపత్రి శ్రీకాకుళం వారి నేతృత్వంలో సిరిపురం తేజేశ్వరరావు మిత్రబృందం ఆధ్వర్యంలో పాతపట్నం నందు గల అంతరాబ-సరాలి రోడ్డు దరిలో గల సిరిపురం తేజేశ్వరరావు కార్యాలయ ప్రాంగణంలో వైద్య రంగంలో విశేష నైపుణ్యం, అనుభవం కలిగిన సుమారు 20 మంది ప్రముఖ వైద్య నిపుణులచే భారీ ఉచిత మెగా వైద్య శిబిరం జరగనున్నట్లు సిరిపురం మిత్రబృందం సభ్యులు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో భాగంగా మండలంలో ఆటో ప్రచారంతో గ్రామ గ్రామన హోరెత్తించడం విశేషం. అలాగే సిరిపురం మిత్రబృందం ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా భారీ ఉచిత వైద్య శిబిరానికి మండలంలోని అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభిస్తుందనడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. సిరిపురం జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంపులో అందరికీ ఒకేచోట అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ఒకే చోట పరిష్కారం లభజంచడం పట్ల నియోజకవర్గస్థాయిలో పెద్దఎత్తున హర్షం వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు సిరిపురం జన్మదినాన్ని పురస్కరించుకుని సుమారు6వేల మందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా చర్చనీయాంశంగా మారిందని చెప ్పవచ్చు. కావున పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు, హిరమండలం, ఎల్ఎన్‌పేట, పాతపట్నం, మెళియాపుట్టి మండలాలకు చెందిన వారంతా మెగా భారీ ఉచిత వైద్య శిబిరానికి హాజరై ప్రముఖ వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఆరోగ్య తనిఖీలు చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా సిరిపురం మిత్రబృందం సభ్యులు కోరారు. అదే మాదిరిగా ఆదివారం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న పాతపట్నం నియోజకవర్గనేత సిరిపురం తేజేశ్వరరావు పుట్టిన రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తడం విశేషం.

# జాతీయ స్కాలర్‌షిప్‌కు నిఖిల్ ఎంపిక

సోంపేట, మార్చి 25 ప్రభాతవార్త



మండలంలో సిరిమామిడి పంచాయతీ ఎర్రముక్కాం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి భర్తు నిఖిల్ జాతీయ ఉపకార వేతనాల ఎంపిక పరీక్షలో 23వ ర్యాంక్ పొంది జనరల్ కేటగిరిలో 131 మార్కులు సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ రమేష్ తెలిపారు. నిఖిల్‌కి ఐదు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 6వేలు రూపాయలు ఉపకార వేతనంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. నిఖిల్‌ను ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్, రాజశేఖర్, సాంబమూర్తి, చంద్రశేఖర్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పాపారావు, సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపిటిసి సరోజిని మాట్లాడుతూ పాఠశాల స్థాయిని నిఖిల్ మారు ప్రమోగించారని శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ 2023-24వ విద్యాసంవత్సరంలో 6వ తరగతి ప్రవేశాలు ఎక్కువ చేయాలని సర ్పంచ్ ప్రతినిధి కామేశ్వరరావు, ఎంపిటిసి ప్రతినిధి కూర్మారావు మరియు గ్రామపెద్దలు యువజన సంఘానికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజనుల సాగులో ఉన్న భూములకు వారికే సాగు హక్కులు ఇవ్వాలి


మెళియాపుట్టి, మార్చి 25 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం నందవ రెవెన్యూ పరిధిలోని పెద్దమడి గ్రామంలో గిరిజనులు సాగులో ఉన్న భూములకు వారికే సాగుహక్కులు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, సివిటియు జిల్లా కార్యదర్శి కె.నూరయ్య డిమాండ్ చేశారు. శనివారం నాడు పెద్దమడి, నందవ, కొత్తూరు గిరిజనుల సాగులో ఉన్న భూములను సిపిఎం ప్రతినిధి బృందం పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనుల బృందం వద్ద వారి గోడు విన్నవించారు. తరతరాలుగా గిరిజనుల సాగులో ఉన్న భూములు ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారి వద్ద కొనుగోలు చేశామని ఎవరో మాకు తెలియని వ్యక్తులు కొంత మంది వచ్చి ఈ భూములు మావని, పట్టాలు మాకు ఉన్నాయని తమ్ముడు పత్రాలున్నాయని మా భూములు గుంజుకోవడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలైనా అర్పిస్తాం కానీ భూములు మాత్రం వదలమని తెగేసి చెప్పారు. తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై ప్రభుత్వం దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని, గిరిజనుల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 3వ తేదీన మెళియాపుట్టి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం బృందం నాయకులు మాట్లాడుతూ గిరిజనులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారన్నారు. గిరిజనులు ఒంటరిగా లేరని వారికి అందరి మద్దతు ఉందని వారు తెలిపారు. గిరిజనుల సాగులో ఉన్న భూమికి గిరిజనేతరులకు పట్టాలు ఏ విధంగా వచ్చాయని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు జన్ని రామకృష్ణుడు, పోరాట కమిటీ కన్వీనర్ పి.బాలరాజు, ఎస్.విమలకుమారి, పి.హేమ, వలపతి, టి.మహాలక్ష్మి, పి.కృష్ణవేణి, ఎం.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కణితి

ఆమదాలవలస, మార్చి 25 ప్రభాతవార్త



ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కణితి విజయలక్ష్మి విజయం సాధించారు. శనివారం ఆమదాలవలస బార్ అసోసియేషన్‌లో ఎన్నికలు జరిగాయి. కణితి విజయలక్ష్మి, పైడి హరనారాయణరావుల మధ్య హోరాహోరీగా జరిగిన ఉత్కంఠ మధ్య ఎన్నికలు జరిగాయి. మొత్తం 56 ఓట్లు పోలవ్వగా కణితి విజయలక్ష్మికి 33 ఓట్లు, పైడి హర నర్సింహులుకు 23 ఓట్లు పోలయ్యాయి. 10 ఓట్లు మెజార్టీతో కణితి విజయలక్ష్మి గెలిచారని ఎన్నికల అధికారి సాధు ధనుంజయరావు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా దోలా రమణమూర్తి, కార్యదర్శిగా అల్లాడ విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా కరణం దామోదరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కణితి విజయలక్ష్మి బార్ అసోసియేషన్‌కు రెండవసారి ఎన్నికయ్యారు.

# అమెరికాలో రుంకువాసి మృతి

సంతబొమ్మాళి, మార్చి 25 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం రుంకు గ్రామానికి చెందిన టంకాల సుధాకరరావు (29) అనే యువకుడు అమెరికాలో మృతి చెందాడు. ఈ నెలాఖరికి ఇంటికి వస్తానని చెల్లి సుశీలతో ముందు రోజు చెప్పిన సుధాకరరావు మరుసటిరోజు మరణించిన వార్త రావడంతో కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయారు. న్యూజిలాండ్ నుంచి అమెరికాకు షిప్‌లో రాత్రి ఏమి జరిగిందో కానీ మృత్యువాత పడ్డాడు. ఆత్మహత్య లేక ఎవరైనా హత్య చేశారా అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సోదరుడు మరణించిన వార్త అన్న బాబురావుకు కంపెనీ నుంచి ఫోన్ ద్వారా సమాచారం వచ్చింది. ఇదిలా ఉండగా కంపెనీ వాళ్ళు మృతదేహాన్ని సొంత గ్రామం తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఎన్ని రోజులకు మృతదేహం ఇంటికి వస్తుందో పూర్తిస్థాయి సమాచారం ఇంకా తెలియదు.

# మెడ్‌టెక్ జోన్‌ను సందర్శించిన వెస్టర్న్ ఆస్ట్రేలియా ప్రభుత్వ బృందం

సరుబుజ్జిలి, మార్చి 25 ప్రభాతవార్త

గత కొద్ది రోజులుగా ఇండియాలో పర్యటిస్తున్న వెస్టర్న్ ఆస్ట్రేలియా ప్రభుత్వ బృందం ఆంధ్రప్రదేశ్‌లో మెడ్‌టెక్ జోన్‌ను శనివారం సందర్శించింది. జోన్‌ని పలు సంస్థలను పరిశీలించిన ఈ బృందం పలు కంపెనీల ప్రతినిధులు, స్టార్టప్‌లతో సమావేశమైంది. మెడ్‌టెక్ జోన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్టెఫెన్ డాసన్ (ఎంఎల్‌సి, మినిస్టర్ ఫర్ ఎమర్జెన్సీ సర్వీసెస్, ఇన్నోవేషన్ అండ్ డిజిటల్ ఎకానమీ, మెడికల్ రీసెర్చ్, వలంటీరింగ్), (ప్రొఫెసర్ పీటర్ క్లింకెన్ ఏసీ (చీఫ్ సైంటిస్ట్ – వెస్ట్రన్ ఆస్ట్రేలియా), నవీన్ చౌదరి ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడ్ కమీషనర్, వెస్ట్రన్ ఆస్ట్రేలియా ప్రభుత్వం, ఇండియా–గల్ఫ్ రీజియన్), డాక్టర్ జితేంద్రశర్మ (మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్) పాల్గొన్నారు. ఈ సదస్సులో స్టెఫెన్ డాసన్ మాట్లాడుతూ వెస్టర్న్ ఆస్ట్రేలియా మంత్రిగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వైద్య పరికరాలు, ఆవిష్కరణలు మనం ఆరోగ్యాన్ని జీవించేందుకు తోడ్పడుతున్నాయన్న ఆయన పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇది అత్యంత కీలకమైన సమయమన్నారు. ప్రస్తుతం పరిశోధకులకు మూడు, ఐదు సంవత్సరాల ఫెలోషిప్‌లను అందిస్తున్నామని, ఐదు మిలియన్ డాలర్ల ఈ కార్యక్రమంతో ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ పరిశోధనలు చేస్తున్న వారైనా ఆస్ట్రేలియాకు మారి అత్యున్నత నాణ్యతతో కూడిన వినూత్నమైన పరిశోధన కార్యక్రమాలు చేపట్టవచ్చన్నారు.

# సర్వసభ్య సమావేశంలో వ్యవసాయాధికారులపై సభ్యుల ధ్వజం

కొత్తూరు, మార్చి 25 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కొత్తూరు ఎంపిపి సవర సావిత్రి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా మండల వ్యవసాయాధికారుల తీరు పట్ల సమావేశానికి హాజరైన సభ్యులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసిన సంగతిని గుర్తు చేశారు. కానీ మండలంలో అందుకు భిన్నంగా వ్యవసాయాధికారులు తీరు ఉందని కుంటిభద్ర ఎంపిటిసి అగతముడి సుశీల ఆకులతంపర సర్పంచ్ నాగళ్ల అప్పన్నలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు విషయంలో వ్యవసాయశాఖ సిబ్బంది నిర్లక్ష్య ధోరణి సరికాదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన చాలా మంది రైతులు నష్టపోయారన్నారు. అలాగే ఇటీవల విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబ్‌ల విషయంలో కొత్తూరు మండల విద్యాశాఖాధికారి బోయిన శ్రీధర్ ట్యాబ్‌ల పంపిణీ సమయంలో ప్రజాప్రతినిధులకు కనీసం ముందస్తు సమాచారం కూడా ఇవ్వలేదని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావుతో సహా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా ఈ యేడాది గ్రామ సభల్లో గుర్తించిన కొత్తపనులు గురించి ఎపిఓ ప్రజాప్రతినిధులకు తెలియపర్చలేదని మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాకల శంకరరావు మరియు పొన్నుటూరు సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్‌కుమార్‌లు నిలదీశారు. విషయాన్ని ప్రజాప్రతినిధులకు తెలియజేస్తామన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదేమాదిరిగా వెలుగు ప్రాజెక్ట్ సిబ్బంది గ్రామాల్లో కొత్తగా స్వయం సహాయక సంఘాల ఏర్పాటులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు మెట్టూరు బిట్ సర్పంచ్ యర్లంకి ధర్మారావు, ఎపిఎం తర్లి త్రినాధమ్మను నిలదీశారు. ఇదే విషయమై సిబ్బందికి తగు సూచనలు అందిస్తామని ఆమె సమాధానమిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి ఎస్‌సావిత్రమ్మ, వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్‌లతో సహా ఎంపీడిఓ ఎం.పావని, ఈఓపిఆర్‌డి కృష్ణారావు వివిధ శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరయ్యారు.

# ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

కోటబొమ్మాళి, మార్చి 25 ప్రభాతవార్త



తన సుదూర పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్లసంజీవరావు అన్నారు. శనివారం 3వ విడత వైఎస్సార్ ఆసరా నిధులు విడుదల సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో డ్వాక్రా మహిళలతో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఆయన కూడా విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంసహాయక సంఘాల్లో ఉన్న మహిళల ఆర్థిక ఇబ్బందులను చూసి చలించిపోయారని తన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే అక్క చెల్లెమ్మల ఉన్న పొదుపు సంఘాల ఖాతాల ద్వారా నేరుగా అందిస్తామని చెప్పారని 2019 ఎన్నికల నాటికి అక్కచెల్లెమ్మలకు పొదుపు సంఘాల పేరిట ఉండే రుణాల మొత్తాన్ని నాలుగు పర్యాయాలు నేరుగా వారి చేతికి అందిస్తామని మాట ఇచ్చి అమలు చేస్తున్నారని అందులో భాగంగానే నేడు మూడో విడత నిధులు పంపిణీ చేశారని డ్వాక్రా మహిళలకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, బోయిన కృష్ణారావు, ఇర్రి చిరంజీవి, వెలుగు సీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## కోట్లాటలో ఆరుగురిపై కేసు నమోదు

కోటబొమ్మాళి, మార్చి 25 ప్రభాతవార్త

మండలంలోని తిలారు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన నీలాపు శ్యాంతో పాటు మరో ఇరువురు అలాగే నీలాపు శంకరరావుతో పాటు మరో ఇరువురు మామిడికాయలు తీసే విషయంలో చెట్టు విషయమై బహిరంగంగా కొట్లాటకు దిగడంతో అదే గ్రామానికి చెందినవారు 100కు శుక్రవారం ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఎస్సై ఎస్.కె.మహమ్మద్ ఆలీ ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 100కుసమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకునే సమయానికి వారు ఘర్షణ పడుతున్నారని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కంచిలి, మార్చి 25 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు కంచిలి పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అంపురం గ్రామానికి చెందిన మల్లార్పు అప్పారావు (58) ఆదివారం సంతలో కళాశీ పనులు చేస్తూంటాడు. ఎప్పటివలె శనివారం ఉదయం ఆదివారం సంత వద్ద గల షాపులకు చెందిన సరుకులు అన్‌లోడ్ చేయుటకు వస్తూ రోడ్డు దాటుతుండగా అదే సమయంలో ఇచ్ఛాపురం నుంచి పలాస వైపు వెళ్తున్న ఓడి 07ఎజె1154 నెంబరు గల మహేంద్ర బొలేరో అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వస్తూ అప్పారావును ఢీకొట్టింది. అప్పారావు తుళ్లి రోడ్డుమీద పడిపోగా తల వెనుక, ఎడమపక్క బలమైన గాయమైంది. అలాగే ఎడమపక్క కనుబొమ్మపైన, నుదురుపైన గాయాలయ్యాయి. తలకు గాయాలవ్వడంతో అప్పారావు అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. అప్పారావు భార్య మల్లార్పు తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కంచిలి ఎఎస్సై నర్సింగరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలకు ఆసరా

కంచిలి, మార్చి 25 ప్రభాతవార్త



డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా మూడవ విడత ఆసరా నిధులు విడుదలయ్యాయి. శనివారం కంచిలి బల్యాపుట్టుగ కాలనీలో గల ఆర్‌బికె కేంద్రంలో డ్వాక్రా మహిళలచే సమావేశం నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి వీడియోను మహిళలు తిలకించారు. కంచిలి మండలానికి గాను 1277 ఎస్‌హెచ్‌సి గ్రూపులకు 9కోట్ల 25లక్షల 95వేల 432 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, మెండ మురళి, ఎపిఎం పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అంటువ్యాధి

జలుమూరు, మార్చి 25 ప్రభాతవార్త



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రపంచ క్షయ నివారణోత్సవం సందర్భంగా ప్రపంచ క్షయ నివారణోత్సవము సందర్భంగా ఆరోగ్య సిబ్బంది, వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటు వ్యాధి అని, ఇది స్త్రీ, పురుషులు ఏ వయస్సులో వారికైనా రావచ్చని, శరీరంలో ఏ భాగానికైనా రావచ్చని తెలిపారు. వ్యాధి లక్షణాలు వ్యాధి వచ్చే వారిలో మూడు వారాలకు మించి దగ్గు తగ్గకపోవడం, సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి, బరువు తగ్గడం, ఛాతి నొప్పి ఉంటుంది. క్షయ నిర్ధారణ ఏ విధంగా నిర్ధారించుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వంశీ, హెచ్ఎస్‌లు చిన్నరాజులు, ఎఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పాతపట్నం, మార్చి 25 ప్రభాతవార్త



పాతపట్నం పెట్రోలు బంకు వద్ద బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. నరసన్నపేట నుంచి పర్లాఖిమిడి వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు లండ గణేష్ (20), జానకి రమేష్ (32)లు పర్లాఖిమిడి రెల్లి వీధికి చెందిన వ్యక్తులుగా గుర్తించడం జరిగింది. 108కి సమాచారం అందించగా వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స ఇస్తూ బాధితుల యొక్క అభిప్రాయం మేరకు పర్లాఖిమిడి జిల్లా ఆసుపత్రిలో జాయిన్ చేయడం జరిగింది. లండ గణేష్ తలకు తీవ్రమైన గాయం అవ్వడం వల్ల అపస్మారకస్థితిలో ఉన్నారు. 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కె.ఆఫీస్, పైలెట్ ఎస్.గోపాలకృష్ణ సేవలు అందించారు.

# అన్నం తినలేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

పాతపట్నం, మార్చి 25 ప్రభాతవార్త

పాతపట్నం మండలం కేంద్రంలో గల దువ్వారివీధి వద్ద ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా వచ్చిన బియ్యం కొత్తవిగా ఉండడం వలన విద్యార్థులు అన్నం తినడానికి నిరాకరిస్తున్నారు. కడుపునిండా తినలేక పోతున్నారు. గత మూడురోజులుగా అదే రకంగా ఉండటం వల్ల విద్యా కమిటీ చైర్మన్ పొందర రాము వెంటనే స్పందించి సదరు పాతపట్నం తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయగా తహశీల్దార్ రవిచంద్రన్, సిఎస్‌డిటి భీమారావు, ఆర్ఐ బాబీ పండి, విఆర్వో బాలరాజు, ఎంఈఓ మణికుమార్, సిబ్బంది విద్యార్థుల వద్దకు వచ్చి పరిశీలించి పాత బియ్యాన్ని పంపిస్తామని విద్యార్థులకు వాగ్దానం చేశారు. అలాగే మెనూను పరిశీలించడం జరిగింది.

# సచివాలయ వాలంటీర్లు, గృహసారధులతో సమావేశం

పాతపట్నం, మార్చి 25 ప్రభాతవార్త



మండలం బూరగాం సచివాలయ పరిధిలో బోరుభద్ర సీతారాంపల్లి బూరగాంలో గృహసారధులు, సచివాలయ కన్వీనర్లుతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జగనన్న సచివాలయ మండల కన్వీనర్ ఏను గుతల సూర్యం ఆధ్వర్యంలో భూరగాం సర్పంచ్ పొళ్ళై మాస్టారు, సీతారాంపల్లి సర్పంచ్ కుమార్‌రెడ్డి, బోరుభద్ర సర్పంచ్ శ్రీను, ఎంపీటీసీ మురళీ ఆప్టో కార ్యక్రమంలో పాల్గొని సచివాలయ వాలంటీర్లు మరియు గృహసారధుల యొక్క విధివిధానాలపై శిక్షణా తరగతులను నిర్వహించారు.

# బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం దురదృష్టకరం

పాతపట్నం, మార్చి 25 ప్రభాతవార్త



రాష్ట్ర శాసనసభలో మార్చి 24 శుక్రవారం బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తీర్మానం చేయడం చాలా దురదృష్టకరమని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని శ్రీకాకుళం జిల్లా ఆదివాసం జెఎసి ప్రధాన కార్యదర్శి గురాడి అప్పన్న డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 33 ఆదివాసి ఉప తెగలు ఉన్నాయని, సుమారు 35లక్షల మంది ఆదివాసి జనాభా ఉన్నారని, వీరిలో 55 లక్షలు ఉండే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన బోయ వాల్మీకి కులాలను ఆదివాసి తెగల్లో చేర్చడానికి చేసే తీర్మానం హేయమైన చర్యగా భావిస్తూ దీన్ని యావత్తు ఆదివాసి తెగలను రోడ్డున పడేసే పని అని, దీన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న యావత్తు ఆదివాసి సమాజం ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు తెలిపారు.





# వైఎస్సార్ ఆసరాతో మహిళ సంఘాలకు లబ్ధి

ఇచ్ఛాపురం, మార్చి 25 ప్రభాతవార్త



వైఎస్సార్ ఆసరా పథకంతో మహిళా సంఘాలకు లబ్ధి చేకూరుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి అన్నారు. కార్యాలయ ఆవరణలో రుణమాఫీ మూడవ విడత పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బెల్లుపడ 12, 13 వార్డుల సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతినిధి బుద్దెపు త్రినాథ్, మిషన్ మేనేజర్ జానకిరామారావు, సిఓలు సంతోష్, బాలరాజు పాల్గొన్నారు. 21, 22 వార్డుల సచివాలయం పరిధిలో పంపిణీ కార్యక్రమంలో కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్, కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ యాదవ్ పాల్గొన్నారు. 7వ వార్డు పరిధిలో 41 సంఘాల్లో గల 408 సభ్యులకు 113.46లక్షల రూపాయలు అందజేసినట్లు వైస్‌చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి చెప్పారు. టి.బరంపురం రైతుభరోసా కేంద్రంలో ఆసరా రుణమాఫీ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఇచ్ఛాపురం, మార్చి 25 ప్రభాతవార్త



విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ అన్నారు. ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం కార్యక్రమంజరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకం ద్వారా విద్యను ప్రోత్సహిస్తున్నారని పౌష్టికాహారం, నాడునేడుతో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార ్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నర్తు ప్రేమ్‌కుమార్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, హెచ్ఎం రాధాకృష్ణ, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు చీరపు నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికులక్షత్రియలకు అండగా ఉంటా

## ఎంఎల్‌సి నర్తు రామారావు

కవిటి, మార్చి25ప్రభాతవార్త:



అగ్నికులక ్షత్రియ(పల్లి)కులానికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తానంటూ ఎంఎల్‌సి నర్తు రామారావు అన్నారు. ఈమేరకు శనివారంనాడు జిల్లా అగ్నికులక్షత్రియ కులప్రతినిధులంతా కవిటిమండలం కొత్తపుట్టుగ గ్రామానికి చేరి ఎంఎల్‌సి నర్తు రామారావు స్వగృహంలో నర్తు రామారావుకు ఘనంగా సన్మానించి అబినందనలు తెలిపారు. ఈ సందర్బముగా రాష్ట్ర అగ ్నికులక్షత్రియ కార్పోరేషన్ డైరెక్టరు జుత్త నీలకంఠంతోపాటు జిల్లా అగ్నికులక్షత్రియ అధ్యక్షులు గొరకల వసంతకుమార్‌లు మాట్లాడుతూ ఆర్థిక సామాజిక, విధ్యా, రాజకీయ పరంగా వెనుకబడి ఉన్న అగ్నికులక్షత్రియులకు న్యాయం జరగాలంటూ కోరారు. దీంతో ఎంఎల్‌సి నర్తు రామారావు మాట్లాడుతూ అగ్నికులక్షత్రియలకు ముఖ్యమంత్రి జగనన్నతోపాటు జిల్లామంత్రులు అలానే ఇచ్ఛాపురం నియోజకవర్గం ప్రతినిధులు అండగా నిలుస్తామని ఇందులో ఎటువంటి ప్రలోబాలు లేవని ఘంటాపథం చెప్పారు. ఈ కార్యక్రమములో రాజకీయాలుకతీతం జిల్లా అగ్ని కుల క్షత్రియ ప్రతినిధులైన జిల్లా ప్రధానకార్యదర్శి పులకల శ్రీరాములు, దుమ్ము లక్ష్మణరావు, దున్న సత్యం, ఉపాధ్యక్షులు తిమ్మల విజయకుమార్, కోశాధికారి ఉమామహేశ్వరరావు, దున్న సత్యం, కీలు చంద్రశేఖర్, కీలు చంద్ర శేఖర్, బుడత మెహనరావులతోపాటు పలువురు జిల్లా అగ్నికులక్షత్రియ ప్రతినిధులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# అఖిలోత్కళ అగ్నికులక్షత్రియ కులరాజుగా నాగరాజు

కవిటి, మార్చి25ప్రభాతవార్త:



అఖిలోత్కళ అగ్నికులక్షత్రియ కులరాజుగా గిరిసోలకు చెందిన మర్ల నాగరాజు వర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు శుక్ర, శనివారంనాడు ఒరిస్సా, ఆంధ్రా ప్రాంతాలకు చెందిన అగ్నికులక్షత్రియ సంఘం ప్రత్యేక సమావేశాలు గిరిసోల గ్రామములో ఎంతో అరగరంగ వైభోగంగా ప్రత్యేక నియమాలతో నిర్వహించారు. ఈ సందర్భముగా శనివారంనాడు అఖిలోత్కళ అగ్నికులక్షత్రియ కులరాజుగా మర్ల నాగరాజును ఏకగ్రీవంగా ఎంపికచేసి వేలాదిమంది అగ్నికులక్షత్రియ ప్రతినిధులు అలానే కులపెద్దలు, వివిద గ్రామాలకు చెందిన పెద్దలు అలానే ప్రజలు, మహిళామఎణులు సమక్షంలో నాగరాజు ఘనంగా పట్టాబిషేకం చేసారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా అగ ్నికులక్షత్రియ జిల్లా ప్రతినిధులు కార్పోరేషన్ డైరెక్టరు జుత్తు నీలకంఠం జిల్లా అధ్యక్ష, కార ్యదర్శులు గొరకల వసంతకుమార్, పులకల శ్రీరాములు, దుమ్ము లక్ష్మణరావు, తిమ్మల ఉమామహేశ్వరరావు, పొల్లాయి లక్ష్మణమూర్తి, పొల్లాయి సింహాచలం, రామంబుడ్డి గణపతి, తిమ్మల విజయకుమార్, దుమ్ము లక్ష్మణరావు, బుడత మోహనరావు, దున్న పకీరు, తెప్పల పురుషోత ్తం, సుద్దల లోకేశం, బేతాళ నరసింహంతో పాటు ఒరిస్సా రాష్టం అగ్నికులక్షత్రి గ్రామాలకు పలువురు కులపెద్దల సమక్షంలో నాగరాజును తదుపరి ప్రతినిధులు ఘనంగా సన్మానించే కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భముగా కులరాజు నాగరాజు మాట్లాడుతూ ఎందరో ఇతర కులాలను పుచ్చుకున్న కుటుంబాలకు నేడు మరలా ఎదాస్థానానికి చేర్చి హిందూ మతంలో మరలా చేర్చికుంటూ వారంతా నేటినుంచి అగ్నికుల క్షత్రియులు కట్టుబాట్లలతో ముందుకు పోయే విధంగా చర్యలు చేపట్టామని ఇది మా కులం ఘనతగా పేర్కొన్నారు. ఇక అగ్నికులక్షత్రియ కులాబివృద్ధికి పూర్తిస్థాయిలో కృషిచేస్తానని ఘంటాపథం సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమములో ఒరిస్సా, ఆంధ్రా ప్రాంతాలకు చెందిన వేలాదిమంది అగ్నికులక్షత్రియ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కవిటి ఎఎస్ఐ బాస్కరరావు మృతి

కవిటి, మార్చి25ప్రభాతవార్త:



కవిటిమండలం కవిటిపోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ బాస్కరరావు శుక్రవారంనాడు రాత్రి గుండెపోటుతో ఇచ్ఛాపురంలో మృతిచెందారు. కవిటిలో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బాస్కరరావు గతంలో కవిటిల కానిస్టేబులుగా విధులు నిర్వహించి అనంతరం ప్రమోషన్‌పై ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. మరలా ఇటీవల కాలంలో ఎఎస్ఐ ప్రమోషన్‌తో మరలా రెండేళ్ళ క్రితం కవిటిలో విధుల్లో చేరి ఎస్ఐ ట్రైనింగ్‌కూడి వెళ్ళడం జరిగింది. అంతేకాక ఇటీవల కాలంలో సిఎం బందోబస్తు కార్యక్రమాములు పూర్తిచేసి తిరిగి ప్రయాణం చేస్తున్న సమయంలో శ్రీకాకుళంలో దగ్గరలో రోడ్డుప్రమాదానికి గురై నేటివరకు చికిత్సలు పొందుతున్నారు. అయితే విదులు నిర్వహిస్తూ చిక్సితలు పొందుతున్న బాస్కరరావుకు శుక్రవారంనాడు రాత్రి గుండెపోటు రావడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. ఈయనకు భార్యతోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. బాస్కరరావు మృతితో కవిటి ఎస్ఐ రాముతోపాటు కవిటి పోలీస్‌స్టేషన్‌లో విషాదచాయలు అములుకునా ్నయి. అంతేకాక స్వగ్రామము ఇచ్ఛాపురం బాస్కరరావు మృతిపై తీవ్ర ద్రిగ్బాంతికి గురయ్యారు.

# గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడానికే సమావేశం

ఆమదాలవలస, మార్చి 25 ప్రభాతవార్త




గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడానికి మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత ఉన్న లబ్ధిదారులకు అందజేయడానికి గ్రామాల్లోని నాయకులు కృషి చేయాలని సూచించారు. కుల, మత రాజకీయాలకు అతీతంగా అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధిహామీ పనులు వద్ద వేతనదారులు తగిన సౌకర్యాలను కల్పించాలని ఎపిఓకు సూచించారు. వేసవికాలం దృష్ట్యా తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో అవకతవకలు చోటు చేసుకుంటున్నా సంబంధిత సూపర్‌వైజర్లు స్పందించడం లేదని కొర్లకోట ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు తక్కువ పరిమాణం గల కోడిగుడ్లు సరఫరా చేయడంతో పాటు కుళ్లిన కోడిగుడ్లు చిన్నారులకు అందించడం వలన పలు ఇబ్బందులకు గురవుతున్నారని కేంద్రాలపై పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. జగనన్న కాలనీలో ఇంత వరకు ఇళ్ల నిర్మాణాలను జరపలేదని కణుగులవలస సర్పంచ్ నూకరాజు తెలియజేశారు. హౌసింగ్ సిబ్బంది నిర్లక్ష్యం వలన ఇళ్ల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను ఆర్‌అండ్‌బి శాఖ ద్వారా తొలగింపులు చేపట్టాలని అన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా మండలంలో 215 విద్యుత్ స్తంభాలను అదనంగా ఏర్పాటు చేసినట్లు ఎలక్ట్రికల్ ఎఇ బి.రవికుమార్ తెలిపారు. గ్రామాల్లో అవసరమైతే పంచాయతీ తీర్మానం చేస్తే విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. రాబోయే ఖరీఫ్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు ముందస్తుగా గ్రామ రైతు భరోసా కేంద్రాల నుంచి ఇండెంట్ పెడితే గ్రామాల్లోకి సరఫరా చేస్తామని ఎఓ మెట్ట మోహనరావు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ ఎం.రేణుక, ఎపిఎం కూర్మారావు, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటిసి బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెవర కృష్ణవేణి, ఎంపీటిసి సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



# తొలి టి20లోనే పాక్‌కు అఫ్గాన్ షాక్

## పాక్ జట్టుపై అవలీలగా గెలిచిన పసికూన

**షార్జా:** పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్ జట్లమధ్య జరిగిన తొలి టి20 మ్యాచ్‌లోనే పసికూన అఫ్ఘాన్ పాకిస్తాన్‌కు చుక్కలుచూపించింది. షార్జా వేదికగాజరిగిన ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్‌టీమ్ ఆఫ్ఘనిస్థాన్ బౌలర్ల దెబ్బకు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 92 పరుగులే చేసింది. లక్ష్యఛేదనలో అఫ్ఘాన్ టీమ్ 17.5 ఓవర్లలోనే నాలుగు వికెట్లనష్టంతో 98 పరుగులుచేసి పాక్‌కు చుక్కలు చూపించింది. టి20 క్రికెట్‌చరిత్రలో పాకిస్థాన్‌పై ఆఫ్ఘన్‌జట్టు గెలవడం ఇదే తొలిసారి. మ్యాచ్‌లో టాస్‌గెలిచిన పాక్ కెప్టెన్ షదాబ్‌ఖాన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కొన్నేళ్లుగా షార్జాలో పాక్ మ్యాచ్‌లు ఆడుతున్నా ఆఫ్ఘన్ బౌలర్లధాటికి టీమ్ బ్యాటర్లు చేతులెత్తేసారు. ఓపెనర్ మహ్మద్ హ్యారిస్ ఆరుపరుగులతో తొలివికెట్‌గా క్రీజువీడాడు. తర్వాత తాహిర్ 16 పరుగులు,ఇమాద్ వసీమ్ 18, షదాబ్‌ఖాన్ 12, ఆస్రఫ్ రెండు,నసీమ్‌షా రెండు పరుగులతోపాటు సాఫిక్, ఆజామ్‌ఖాన్‌లు పరుగులులేకుండానే పెవిలియన్‌కు చేరారు. టీమ్‌లో ఇమామ్ వసీమ్‌చేసిన 18 పరుగులే టాప్‌స్కోరుగా నిలిచింది. ఆఫ్ఘన్ బౌలర్లలో ఫరూఖీ, ముజీబ్, నబీ తలోరెండు అజ్రతుల్లా నవీన్ ఉల్‌హక్, రషీద్‌ఖాన్ ఒక్కో వికెట్‌తీసారు. లక్ష్యఛేదనలో ఆఫ్ఘన్‌టీమ్ కూడా మొదట తడబడింది.ఓపెనర్లు రహ్మతుల్లా216, ఇబ్రహీం తొమ్మిదితోపాటు గుల్బుద్దీన్‌నబీ పరుగులు లేకుడానే తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. మహ్మద్‌నబీ మాత్రం 38 బంతుల్లో మూడు ఫోర్లు ఒక సిక్స్‌తో 38 పరుగులు సాధించాడు. చివరివరకూ క్రీజులో నిలిచాడు. ఆతడికి కరీమ్ (7), నజీబుల్లా జర్దాన్(17) అండగా నిలిచారు. దాంతో 17.5 ఓవర్లలో ఆఫ్ఘనిస్తాన్ నాలుగు వికెట్లనష్టానికి 98 పరుగులతో విజయం సాధించింది. పాక్ బౌలర్లలో ఇస్రానుల్లా రెండు, నసీమ్‌షా, ఇమాద్‌వసీమ్ చెరో వికెట్ తీసారు.

# శ్రీలంకపై తొలి వన్డేలో కివీస్ సూపర్ విక్టరీ

## 198 పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి



**ఆక్లాండ్:** న్యూజిలాండ్‌గడ్డపై శ్రీలంకతో జరుగుతున్న వన్డేసిరీస్‌లో కివీస్‌జట్టు తొలి వన్డేలో విజయం సాధించింది. ఆక్లాండ్ వేకదిగా జరిగిన తొలి వన్డేలో కివీస్ బౌలర్ల దెబ్బకు శ్రీలంక టీమ్ 198 పరుగుల తేడాతో ఓటమి పాలయింది. మూడు వన్డేల సిరీస్‌లో 1:0తో కివీస్ ప్రస్తుతం ఆధిక్యంలో ఉంది. రెండో వన్డే మంగళవారం జరుగుతుంది. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన కివీస్‌జట్టు 49.3 ఓవర్లలో 274 పరుగులుచేసింది. జట్టులో ఓపెనర్ ఫిన్ అలెన్ 51పరుగులు చేసాడు. డారలనఈమిచెల్ 47, గ్లెన్ ఫిలిప్స్ 39, రచిన్‌రవీంద్ర 49 పరుగులతోచెప్పుకోదగిన స్కోరుచేసారు. మరో మూడు బంతులు మిగిలి ఉండగానే కివీస్ ఆలౌట్ అయింది. శ్రీలంక బౌలర్లలో కరుణరత్నే నాలుగు, రజిత లాహిరుకుమార రెండేసి వికెట్లు, మధుశంక, శనక చెరోవికెట్‌తీసారు. 275 పరుగుల లక్ష్యఛేదనలో శ్రీలంక టీమ్ మొదటినుంచి వికెట్లు నష్టపోయింది. ఓపెనర్లు నిశాంక తొమ్మిది, ఫెర్నాండో నాలుగు పరుగులుచేసి సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. తర్వాత వచ్చిన కుశాల్‌మెండిస్ 16 బంతులు ఆడినా పరుగులు రాలేదు. అసలంక తొమ్మిది, కెప్టెన్ శనక వంటివారు సైతం క్రీజును వీడారు. వనిందు హసరంగ రెండు, రజిత ఐదు, తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. ఏంజెలో మాథ్యూస్ 18 పరుగులుచేస్తే చమిక కరుణరత్నె 11, లాహిరుకుమార పదిపరుగులు మాత్రమే డబుల్ డిజిట్‌స్కోరును చేసారు. కివీస్ బౌలర్లలో హెనీ సిప్లీ ఐదు వికెట్లు తీస్తే డార్లీ మిచెల్,టిక్నర్ చెరో రెండు వికెట్లుతీసారు. ఓవరాల్‌గా 19.5 ఓవర్లలోనే శ్రీలంక 76 పరుగులకే ఆలౌట్ అయింది.



# బాక్సింగ్‌లో తొలిస్వర్ణం

## 48 కిలోల విభాగంలో నీతూఘంగాన్ విజయం

**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలోజరుగుతున్న మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తొలి స్వర్ణం సాధించింది. 48 కిలోల విభాగం ఫైనల్ బౌట్‌లో నీతూ ఘంగాన్ మంగోలియాకు చెందిన లుట్సాయ్‌ఖాన్ అల్‌టాంట్ సెట్‌సెగ్‌పై 5:0 తేడాతో విజయంసాధించి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో తొలి స్వర్ణం కైవసంచేసుకుంది. హర్యానాకు చెందిన 22 ఏళ్ల నీతూ 2022 బర్మింగ్ హామ్ కామన్వెల్త్ క్రీడల్లోనూ స్వర్ణం గెలిచి వెలుగులోకి వచ్చింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో తొలి బౌట్‌నుంచి ఆధిపత్యంతో ఉన్న నీతూ తొలిమూడు బౌట్‌లను రిఫరీమ్యాచ్‌ను నిలిపివేయడంతో (ఆర్ఎస్‌సి) విజయం సాధించింది. సెమీస్‌లో కజకిస్తాన్‌కు చెందిన అలువా బాల్కిబెకోవాపై 5:2 తేడాతో విజయం సాధించిన ఘంగాన్‌ఫైనల్‌లో మంగోలియా బాక్సర్‌ను మట్టికరిపించి పసిడిపతకం పట్టింది. ఈరోజే జరిగిన మరో పసిడిపోరులో సావిటీ బూరా 81 కిలోల విభాగంలో తన అదృష్టం పరీక్షించుకోనుంది. ఆదివారం జరిగే మరో రెండు పసిడిపోరాటాల్లో లవ్లీనా బోర్గోహైన్ 75 కిలోలు, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో వేరువేరు ప్రత్యర్థులతో తలపడనున్నారు.

# ఉప్పల్ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ ప్రాక్టీస్ షురూ



**హైదరాబాద్:** క్రికెట్ అభిమానులను ఎంతో అలరించే క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్ 2023 మరికొన్నిరోజుల్లోప్రారంభం అవుతుండగా జట్లు అన్నీ కూడా ప్రాక్టీస్‌సెషన్‌లో మునిగి తేలుతున్నాయి. ఆహ్మదాబాద్ వేదికగా తొలిమ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్, సీఎస్కే జట్లమధ్య జరుగుతుంది. ఇప్పటికే మెగా లీగ్‌కోసం జట్లు అన్నీ కూడా నెట్‌ప్రాక్టీస్‌చేస్తున్నాయి. అదేదారిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుసైతం ఉప్పల్ మైదానంలో నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్‌చేస్తోంది. జట్టు బ్యాటర్ హ్యారీబ్రూక్ నెట్‌ప్రాక్టీస్ విడియోను ఎస్సార్‌హెచ్ ట్వీట్‌చేసింది. నెట్స్‌లో ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్న బ్రూక్ భారీసిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇక ఐపిఎల్ 2023 మినీ వేలంలో ఇంగ్లండ్ విధ్వంసకర ఆటగాడు హ్యారీబ్రూక్‌ను 13.25 కోట్లభారీ ధర వెచ్చించి ఎస్సార్‌హెచ్ కొనుగోలుచేసింది. బ్రూక్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. తన సూపర్‌ఫామ్‌ను ఐపిఎల్‌లో కూడా కొనసాగించాలని ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఎస్ఆర్‌హెచ్‌తన తొలిమ్యాచ్ ఏప్రిల్ రెండున ఉప్పల్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది.



# మ్యాక్స్‌వెల్‌కు ఫిట్‌నెస్ సమస్య!

**బెంగళూరు:** పంజాబ్‌కింగ్స్ తరహాలోనే ఆర్సీబీ ఫ్రాంచైజీకి షాక్ తగులుతోంది. ఆర్సీబీ పవర్‌హిట్టర్ గ్లెన్ మాక్స్‌వెల్ తాను పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌తోలేనని స్వయంగాప్రకటించాడు. ఎడమకాలిగాయానికి గత ఏడాది సర్జరీచేయించుకున్న ఈ ఆసీస్‌క్రికెటర్ కొన్ని నెలలపాటు ఆటకి దూరంగా ఉన్నాడు. ఇటీవలే భారత్ ఆస్ట్రేలియా మధ్య ముగిసిన మూడు వన్డేల సిరీస్‌తో టీమ్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చినా ఒక్క మ్యాచ్‌లోమాత్రమే ఆడాడు. అదికూడా తొలి వన్డేలోకావడంతో మళ్లీ గాయపడినట్లు అనుమానాలు వచ్చాయి.

ఈనెల 31నుంచి ఐపిఎల్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో ఇప్పటికే బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ టీమ్‌ప్రాక్టీస్ ప్రారంభించింది. మాజీ కెప్టెన్ కోహ్లీతోపాటు సీనియర్లు శనివారమే బెంగళూరుకు చేరుకున్నారు.

ఆర్సీబీ టీమ్‌కి సుదీర్ఘకాలం ఆడిన ఎబి డివిలియర్స్, గ్రిస్‌గేల్‌లేని హాఫ్‌ఆఫ్‌ఫేమ్‌లో ఆజట్టు ఫ్రాంచైజీ చేర్చబోతోంది. వారి జెర్సీనెంబర్లు 17, మరోటి 333కి కూడా రిటైర్మెంట్ ఇస్తోంది. ఈ ఇద్దరితోపాటు ఈరోజు విరాట్‌కోహ్లీకూడా బెంగళూరుకి చేరాడు.

ప్రాక్టీస్‌లో ఉన్న గ్లెన్ మాక్స్‌వెల్ తన ఫిట్‌నెస్‌పై స్పందించాడు. తన కాలు బాగుపడినా పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌కు మరికొన్ని నెలలు పడుతుందని, టోర్నీ మొత్తం ఆడాలనే ప్రయత్నిస్తున్నట్లు తెలిపాడు. ఫిట్‌నెస్‌లేకపోవడంతోనే అన్ని మ్యాచ్‌ల్లో ఆడలేకపోయాడు.

# క్రెడిట్ స్యూయిస్‌పై యుబిఎస్ విలీనం ఎఫెక్ట్




**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికా బ్యాంకింగ్ రంగంలోకి వచ్చిన సంక్షోభం సెగలు అటుతిరిగి ఇటు తిరిగి ఇప్పుడు భారతదేశాన్ని కూడా తాకుతున్నాయి. అయితే ఈ క్రమంలో నష్ట పోతు న్నది మాత్రం వేల సంఖ్యలో ఉద్యోగులే. మరోపక్క ఈ గందరగోళం ఇన్వెస్టర్లకు భారీగా ఆర్థిక నష్టాలను కలిగిస్తోంది. తాజాగా యూరప్‌లోని అతిపెద్ద బ్యాంకు క్రెడిట్ స్యూయిస్ కుప్పకూలడంతో దానిని కాపాడేందుకు రెగ్యులేటరీలు చర్యలు చేపట్టాయి. దీంతో క్రెడిట్ స్యూయిస్-యుబిఎస్ విలీనమై ఒకే సంస్థగా మారిపోనున్నాయి. వివరాల ప్రకారం ఈ మెర్జర్ డీల్ 3.25 బిలియన్ డాలర్లకు జరిగిందని తెలు స్తోంది. స్విస్ అధికారులు దీనిని దగ్గరుండి పూర్తి చేసినట్లు సమాచారం. అయితే రెండు బ్యాంకులను విలీనం చేయాలనే నిర్ణయం భారతదేశంలోని ఉద్యో గాలపై పెద్ద ప్రభావాన్ని చూపుతోంది. దేశంలోని మూడు నగరాల్లో ఈ కంపెనీలకు చెందిన దాదాపు 14వేల మంది ఉద్యోగులు పనిచేస్తు న్నారు. దేశంలో యుఎస్‌బి, క్రెడిట్ స్యూయిస్ రెండింటి సాంకేతిక కేంద్రాలు స్విస్ ప్రభుత్వ మద్దతుతో స్వాధీనం చేసుకున్న తర్వాత భారీ దెబ్బకు గురవుతాయి. ఈ టెక్నాలజీ సెంటర్లలో దాదాపు 7వేల మంది భారతీయులు పనిచేస్తున్నారు. తాజా విలీనం తర్వాత ఖర్చులను తగ్గిం చేందుకు యుబిఎస్ దృష్టిసారించవచ్చని తెలు స్తోంది. ఉద్యోగుల కోతల గురించి కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయనప్పటికీ, 2027నాటికి కంబైన్డ్ కంపెనీ వార్షిక వ్యయాన్ని 8 బిలియన్ డాలర్లకుపైగా తగ్గించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మొత్తం గత సంవత్సరం క్రెడిట్ స్యూయిస్ చేసిన ఖర్చుల్లో సగం. చర్చలు ముగిసి డీల్ పూర్తియ్యేంత వరకు క్రెడిట్ స్యూయిస్ ఉద్యోగులను ప్రత్యర్థులుగానే చూడాలని, వారిని వ్యాపారానికి సంబంధించిన ఎలాంటి రహస్యాలను వెల్లడించొద్దని యుబిఎస్ సిఇఒ రాల్ఫ్ హామర్స్ ఉద్యోగులకు మెమో ద్వారా వెల్లడించారు. ఇదే సమయంలో బ్యాంకుపై ఎలాంటి ఆందోళనలు వద్దని క్రెడిట్ స్యూయిస్ చైర్మన్ ఆక్సెల్ లెమాన్, సిఇఒ ఉల్రిచ్ కోర్నర్ ఉద్యోగులను కోరారు.






# ఇంటెల్ సహ వ్యవస్థాపకుడు మృతి



**శాన్‌ఫ్రాన్సిస్కో, మార్చి 25:** ఇంటెల్ కార్పొరేషన్ సహ-వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ అయిన గోర్డాన్ మూర్ 94 సంవత్సరాల వయస్సులో మరణిం చినట్లు కంపెనీ ప్రకటించింది. శుక్రవారం హవాయిలోని తన ఇంట్లో కుటుంబ సభ్యుల సమ క్షంలో తుదిశ్వాస విడచి నట్లు గోర్డాన్, బెట్టీ మూర్ ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఎలక్ట్రా నిక్స్ సెమీకండక్టర్ చిప్‌ల రూపకల్పన, తయారీలో ముఖ్యమైన పాత్ర పోషిం చిన మూర్, సిలికాన్ వ్యాలీ మార్గదర్శకుడిగా, ఎలక్ట్రాని క్స్ ఉత్పత్తులలో కొత్త ఆవిష్కరణలకు నాంది పలికారు. మూర్, అతని సహచరుల రాబర్ట్ నోయిస్, ఆండ్రూ గ్రోవ్‌తో కలిసి జులై 1968లో ఇంటెల్‌ను స్థాపించారు. తర్వాత కాలంలో ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సెమీకండక్టర్ల తయారీ సంస్థగా ఎదిగింది. ప్రస్తుతం ప్రపంచంలోనే 80శాతం కంప్యూటర్లకు ఈ సంస్థే మైక్రోప్రాసెసర్‌లను సరఫరా చేస్తుంది. మూర్ 1975 వరకు ఇంటెల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా, 1979లో బోర్డ్ చైర్మన్‌గా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, 1997 వరకు చైర్మన్‌గా ఉన్నాడు. 2023లో ఫోర్బ్స్ మ్యాగజైన్ మూర్ నికర సంపదను 7.2బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. 2000 సంవత్సరంలో తన భార్యతో కలిసి, గోర్డాన్, బెట్టీ మూర్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. మూర్ 2002లో అప్పటి అమెరికా ప్రెసిడెంట్ జార్జ్ డబ్ల్యూడాట్ బుష్ నుంచి ఆ దేశ అత్యున్నత పురస్కారం మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను అందు కున్నాడు. మూర్ 1965లో రాసిన ఒక వ్యాసం ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందింది. ముఖ్యంగా రానున్న కాలంలో టెక్నాలజీ పెరుగుదలలో భాగంగా మైక్రోచిప్‌లపై ట్రాన్సిస్టర్ల సంఖ్య ప్రతి యేడాది పెరుగుతుందని, కంప్యూ టర్ల ప్రాసెసింగ్ సామర్థ్యం రెట్టింపవుతుందంటూ ఆయన చెప్పిన సిద్ధాంతం 'మూర్స్ లా' గా పేరుగాంచింది. అలాగే చిప్‌ల కారణంగా ఆటోమొబైల్, కంప్యూట ర్‌లు, కమ్యూనికేషన్‌తో సహా వివిధ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని అప్పుడే మూర్ తన వ్యాసంలో పేర్కొన్నాడు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.